మార్కండేయశర్మ, క.

ఆర్యవిద్యారహస్యము

గుంటూరు, 1914

Record no. 605

Mārkaṇḍēyaśarma, Ka.

Āryavidyārahasyamu

Guṇṭūru, 1914

Record no. 605

Bibliographic Record Target

మార్కండేయశర్మ, క.

ఆర్యవిద్యారహస్యము / క. మార్కండేయశర్మచేత సంపాదింపఁబడినది.- గుంటూరు : శ్రీవాణీనిలయముద్రాక్షరశాల, 1914.

(2), 148 p. ;20 cm.

Record no. 605

Mārkaṇḍēyaśarma, Ka.

Āryavidyārahasyamu / Ka. Mārkaṇḍēyaśarmacēta sampādimpam̐baḍinadi.- Guṇṭūru : Śrīvāṇīnilayamudrākṣaraśāla, 1914.

(2), 148 p. ;20 cm.

Record no. 605

"స్వధర్మే నిధనం శ్రేయః"

ఆర్యవిద్యారహస్యము.

క. మార్కండేయశర్మచేత
సంపాదింపఁబడినది.

శ్రీవాణీనిలయముద్రాక్షరశాలయందు ముద్రింపించి
క. మార్కండేయశర్మచేతఁ
బ్రకటింపఁబడినది.

వెల. 0-12-0.

1914.

భూమిక

భరతఖండమునందు చిరకాలమునుండి వ్యాపించియున్న విద్యలనుగూర్చి సంగ్రహముగ నొకగ్రంథమును వ్రాయుట కుపక్రమించితిని. కార్యాంతరమువలన బెజవాడకుపోవుట తటస్థించెను. అచట నామిత్రులగు బ్రహ్మశ్రీ కోటంరాజురామారావుపంతులుగారితో ప్రసంగవశమున నేనువ్రాయుచున్న గ్రంథమునుగూర్చి ముచ్చటించితిని. వారీమాటవిని తమసమీపమున నంతకుముందే వ్రాయఁబడియున్న ఒకగ్రంథమును నాకుఁ జూపించిరి. ఆగ్రంథమునందు గ్రంథకర్తృనామాదిక మేమియు లేదు. "అస్మద్గురుకృతగ్రంథమునుండి సంగ్రహింపఁబడినది." అని వ్రాసియున్నది గాని మఱేమియునందు వివరింపఁబడి యుండలేదు. ఆగ్రంథమును గ్రహించి పలుతావులందు విషయములను పెంచి ఈగ్రంథమును సమకూర్చితిని. శ్రీకోటంరాజు రామారావు పంతులుగారికిని వారికాగ్రంథము నొసంగినవారికిని కృతజ్ఞతాభివందనముల నొనర్చుచున్నాఁడను. వారి నామధేయము తెలియనందులకు చింతిల్లుచున్నాఁడను. ముద్రణసమయమునందు శోధ్యపత్రసంస్కరణము నొనర్చినట్టి మామిత్రులగు శతావధానులు బ్రహ్మశ్రీ పండిత పురాణం సూర్యనారాయణ తీర్థులవారికి వందనము లర్పించుచున్నాఁడను. ఇందు చేర్చవలసినవిషయము లనేకములు గలవు. వానిని రెండవముద్రణమునందు చేర్చెదను.

2-6-14.
గుంటూరు,
ఆనందజ్యేష్ఠ శుద్ధనవమి
శ్రీదీక్షితజయంతి.

ఇట్లు,
క. మార్కండేయ శర్మ.

విషయసూచిక.

శ్రీరస్తు.

శ్రీచిదానన్దసరస్వతీః శరణంభవతు.

శ్లో. మంగళాయ మహానస్తు చిదానన్దసరస్వతీః,
యేన నిష్కంటకీభూతో వేదపన్థాశ్చిరంపురః.

ఆర్యవిద్యారహస్యము.

ధర్మము, అర్థము, కామము, మోక్షము అను నాలుగుపురుషార్థములకాశ్రయభూతములయి చతుర్వేదములు విలసిల్లుచున్నవి. ఆవేదచతుష్టయమునకు :—

అంగములు. ౬
ఉపాంగములు. ౪
ఉపవేదములు. ౪
౧౪

గలవు. ఈపదునాలుగు వేదార్థమును వేదమహిమను తెలిసికొనుటకు సహాయమునుచేయును. అందులో అంగములనఁగా:—౧ శిక్ష. ౨ వ్యాకరణము. ౩ ఛందస్సు. ౪ నిరుక్తము. ౫ జ్యోతిషము. ౬ కల్పము. అను ఆఱయియున్నవి.

ఉపాంగములనఁగా:—౧ మీమాంస. ౨ న్యాయశాస్త్రము. ౩ పురాణము. ౪ స్మృతి. ఈనాలుగు అగును.

వేదము మధ్యకాయతుల్యము. అట్టివేదమను పురుషునికి శిక్షాదివడంగములు అంతరంగములు మీమాంసాదికములగు ఉపాంగములు బహిరంగములు.

౧. ఆయుర్వేదము. ౨. అర్థవేదము. ౩. ధనుర్వేదము. ౪. గాంధర్వవేదము. ఈనాలుగు నుపవేదములు. ఈయుపవేదములు ఋగ్యజుస్సామాథర్వనామపుఁడగుమహాప్రభువునకు సమీపమునందుండు ప్రధానులవంటివి.

ఈషడంగములు, ఉపాంగములు, ఉపవేదములుపదునాలుగు వేదమున కుపచరించురీతి వివరముగవ్రాసిన గ్రంథవిస్తరమగును. అయినను సంగ్రహముగ నిచట వ్రాయుచున్నాము.

౧. శిక్ష.

ఇందు అకారముమొదలు హకారముదనుక నున్న ౫౦ అక్షరములయొక్క పలికెడిరీతిని బోధించును. తద్బోధనమును స్వర, కాల, స్థాన, ప్రయత్న, అనుప్రధానము అనుప్రకారములుగ విభజించి విషయములను చక్కఁగా బోధించియున్నారు. ఈశిక్షలు దాదాపు నలుబదివఱకుఁ గలవు. శంభుశిక్ష, పాణినీయశిక్ష, వ్యాసశిక్ష, భారద్వాజశిక్ష, సర్వసమ్మతశిక్ష మున్నగు నామములతో నున్నవి. వీనిలో పాణినీయశిక్షయే బ్రహ్మయజ్ఞాంగముగఁ బరిగణింపఁబడుచున్నది.

౨. వ్యాకరణము.

సంహితయనఁగాఁ బదములయొక్క సంధి. వర్ణములయొక్క లోపము, ఆదేశము, ఆగమము, హ్రస్వదీర్ఘము మున్నగువానిచేతఁ గూర్చుటయగును. కూర్చుటయు, కూడియున్న పదములను విడిగాపలుకుటయును వ్యాకరించును కావున. (వ్యాకరించుటయనఁగా విధించుట) వ్యాకరణమనిపేరు. ఈవ్యాకరణము ఇంద్ర, చంద్ర, కాశకృత్స్నాది భేదములుగల తొమ్మండుగురు మహామునులచేత వేర్వేఱుగ రచింపఁబడినటుల ఐతిహ్యముగలదు. కాని ప్రబలప్రమాణములు గనంబడవు. ఈవ్యాకరణములలో ప్రకృతమున కొన్నియే గనంబడుచున్నవి. వీనికి భాష్యంబులు వేర్వేఱుగఁ బుట్టియున్నవి. ఇందువైదికములు లౌకికములు నగు రెండు తెఱంగులగు గీర్వాణశబ్దములయొక్క సంస్కరణము చక్కఁగ బోధింపఁబడియుండును. దేవేంద్రుఁడు బృహస్పతిదగ్గఱ నూఱుదివ్యవర్షములు శబ్దశాస్త్రము నధ్యయనముచేసెననియు, అంతకాలము అధ్యయనమొనర్చినను శబ్దసంఘమును సమగ్రముగ నెఱుంగలేకపోయెననియు, అంతట దేవేంద్రుఁడుతపమొనర్చి సులువుగ గ్రహించుటకుఁగాను శబ్దశాస్త్రము నొనర్చెననియు మహాభాష్యమునందును వేదమునందునుగలదు. ప్రకృతమున వ్యాకరణములు చాలవఱకు నామశేషములయియున్నవి. సారస్వత, శాకటాయన, ఐంద్ర, వ్యాకరణములుమాత్రము రూపము

తోఁ గనంబడుచున్నవి. సర్వసాధారణముగ నంతట వ్యాప్తమయియున్న వ్యాకరణము పాణినీయమొక్కటియే. ఈవ్యాకరణమును పణినమహామునికిని దాక్షీదేవికిని పుత్త్రుఁడగు పాణిన్యాచార్యుఁడు రచించెను. ఇంద్రుఁడే ఈరూపమున నవతరించెనని పలువురితలంపు. పిదప ప్రతిభావిశేషము కలుగుటకు పరమేశ్వరునిగూర్చి తపమొనర్పఁగా పరమేశ్వరుఁడు ప్రత్యక్షమై తానుపదేశించు శబ్దబ్రహ్మము నిత్యమయినదని తోఁపింపఁజేయుటకయి తాను చేతధరించియుండు సప్తకోటిమహామంత్రసంపుటీకరణాత్మకమగు డమరుకమును మ్రోయించెను. ఆమ్రోఁతయే "అఇఉణ్" మున్నగు పదునాలుగుసూత్రములుగ వెల్వడెను. ఆసూత్రములకు అక్షరసమామ్నాయ మనిపేరు. ఈసూత్రముల తాత్పర్యమతి గంభీరమగుటచేత నందికేశ్వరుఁడు ఈసూత్రములకు లఘువృత్తి నొనర్చెను. నందికేశ్వరుని యనుగ్రహమువలన పాణిని, వ్యాఘ్రపాదుఁడు మున్నగువారు స్ఫోటమను నామాంతరముగల శబ్దబ్రహ్మమునందు తాత్పర్యముపెట్టుకొని నాదబ్రహ్మమునుండి పుట్టినవర్ణములు వర్ణసమూహములయిన పదములు, పదసమూహములయిన వాక్యములు, వాక్యసమూహములయిన వేదములు లక్ష్యములుగాఁజేసికొని వీనిని సంస్కరించెడి వ్యాకరణమును ప్రవర్తింపఁజేసిరి.

సనకసనందనాదులు ఉపనిషత్ప్రతిపాద్యమయిన సచ్చిదానందరూపమగు పరబ్రహ్మమును లక్ష్యముగాఁ జేసికొని వేదాంతశాస్త్రమును జేసిరి.

ఉపమన్యుమహాముని మొదలయినవారు ప్రణవబీజాంకురమువలన పుట్టిన అకారాదివర్ణసమూహమే అక్షరసమామ్నాయము కనుక దానినే పృథివ్యప్తేజోవాయ్వాకాశబీజములుగాను తర్వాత రెండు మూఁడు మొదలయిన వర్ణములుకలసి ఆయాదేవతాబీజములుగాను ఆ బీజములతోఁగూడిన మహామంత్రములుగాను విభజించి మంత్రశాస్త్రమును ప్రవర్తింపఁజేసిరి.

ఇక శబ్దబ్రహ్మమునం దభిమానముగల యోగులు గాయకులు మున్నగువారు పై ప్రక్రియనే మన్నింపుచున్నారు. ఈ శబ్దబ్రహ్మవాదుల కందఱకును సచ్చిదానందాత్మకమయిన అర్థస్వరూపబ్రహ్మము

వాచ్యమనియు, దానికిఁ బ్రపంచస్వరూపమయిన శబ్దబ్రహ్మము వాచకమనియు వాచ్య వాచకముల రెంటికిని అభేదమనియున్నది గనుక నే లోకములో నొకమనుష్యుని వానిపేరున పిలిచిన వాఁడాపేరును తానుగా భావించుకొని నిద్రించుచున్నను పలుకుచున్నాఁడనియు పలుకుదురు. ఈమతమును తార్కికులు వేదాంతులు అంగీకరింపరు. అయితే వీరి పక్షములో దేశాంతరభాషతోఁగూడిన గాయత్రీమంత్రముతో బ్రహ్మసిద్ధియు, అట్టి మహావాక్యముతో సన్న్యాససిద్ధియు, అట్టిప్రణవముతో మోక్షసిద్ధియు, అట్టిమంత్రముతో యజ్ఞసిద్ధియు నొప్పికొనవలసివచ్చును. అప్పుడు వీరిలో కొందఱు వాదములో మాత్రము మొగమోడక శబ్దబ్రహ్మపక్షము నిందింతురు.

పాణినిమహామునికథ.

ఈపాణినిమహామునియొక్క చరిత్రము సమగ్రముగ నెచ్చటను లభింపదు. పారాశర్య పురాణమునందు విశేషముగ నితని చరిత్రము గలదఁట. కథాసరిత్సాగరమునందు ౧ లంబకము ౪ తరంగమందు ఇతని చరిత్రము సంగ్రహముగ చెప్పఁబడియున్నది.

ఈయన చేసిన వ్యాకరణము <u>అష్టాధ్యాయి</u> యనిపించుకొనును. అనఁగా ౮ అధ్యాయములు గలదియని యర్థము. ఒక్కొక యధ్యాయమునకు ౪ సి పాదములు. ఈపాణినిమహాముని దర్భపవిత్రపాణియు, ప్రాఙ్ముఖుఁడును, శుచియునై పరిశుద్ధమును విజనమును అగు ప్రదేశమునఁ గూర్చుండి సూత్రముల రచించె నని పతంజలికృతమహాభాష్యమునఁ గలదు. పాణిని సూత్రములను రచించుసమయమునందు కతకగోత్రోత్పన్నుఁడగు విష్ణుశర్మకు బ్రాహ్మణస్త్రీయందు జనించిన వరరుచిమహాముని నీవుచేయు సూత్రములలోఁ జాలవిషయములు చేర్చవలసియున్నయవి యని పలుకుచు ఆచేయఁదగిన వాక్యముల నుచ్చరించుచుండెనఁట. పాణినిమహాముని తనసూత్రములకు ఉక్తానుక్తదురుక్తచింతనరూపములును, వృత్తులు, వార్తికములు, అనిపించుకొనెడి వరరుచివాక్యములను విని తన సూత్రరచనకు విఘ్నమను తలంపుతో కొంతదనుక ఊరకున్నను తరువాత సహింపలేక బ్రహ్మరక్షస్సవుగమ్మని వరరుచిని శపించెను.

ఆవరరుచియు బ్రహ్మరక్షస్సయియుండి యొకమఱ్ఱిచెట్టుమీఁద ప్రవేశించి తనరక్తముతో నీపాణినిసూత్రములకు సమగ్రముగ వార్తికములను ఆచెట్టు ఆకులనిండ వ్రాసెను. తరువాత పాణినిమహాముని తనసూత్రములపై విచారణచేయు వరరుచిమహామునికి తాను శాపమిచ్చినందులకు పశ్చాత్తప్తుఁడై ఆవరరుచిశాపవిమోచనమునకును అతని వార్తికగ్రంథముల ప్రచార మతిశయించి లేకపోవుటకొఱకును బరమేశ్వరునిగూర్చి యేకాగ్రచిత్తమున తపమొనర్చుచు కన్నులుమూసికొనియుండి దోసిలి పట్టియుండఁగా శివునికంకణమగు ఆదిశేషుఁడు పరమేశ్వరునిప్రేరణమున చిన్నపామై దోసిలియందు పడెను.

అంతట పాణినిమహాముని దద్దిరిల్లి తననేలను విడిచి యులికిపాటుతో "కోర్భవాన్" యనిపలికెను, "కోభవాన్" అనుటకుమాఱుగా "కోర్భవాన్" అని దుస్సంధిగా అపప్రయోగముచేసినవిషయమును దోసిలినుండి క్రిందఁబడినవాఁడు అను విషయమువలన పతంజలి యను నామమును వహించిన యాదిశేషుఁడు "సర్పోఽహం" అని సమాధానమిచ్చెను. తిరిగి పాణినిమహాముని "రేఫఃక్వగతః" అని పలుకఁగా పతంజలి మఱల "త్వయాపహృతః" అని సమాధానమిచ్చెను. ఇందువలన తాను "కోర్భవాన్" అను అపప్రయోగమును ప్రయోగించినందులకు, లజ్జయును పరమేశ్వరుఁడీరూపమున సాక్షాత్కరించెను గదా యని సంతోషమును, పరమేశ్వరునిగూర్చి చేయవలసిన దండప్రణామాదికార్యములయెడ సంభ్రమము మున్నగునవి ముప్పిరిగొనఁగా నమస్కరించి స్తుతిచేయుచుండెను. ఈసమయమునందుఁ దన్ను పట్టుకొనునేమో యని భయపడు సర్పజాతి శిశుస్వభావము నభియింపుచు జబజబమిక్కిలి వడిగా ప్రాఁకి యొకపుట్టలోఁ జొరఁబడి కనంబడకపోయెను. పిదప పాణినిమహాముని మిక్కిలి యార్తితో వెంటఁదవిలి శరీర మలయుదనుక పరుగిడి యాపుట్టమీఁద ప్రాణాచారముపడి "నీవు కనంబడవలయును లేనియెడల నన్నుఁ జంపవలయును" అని ప్రార్థించుచుండఁగా ఆదిశేషుఁడు సహస్రఫణములుగల నిజరూపముతో ప్రత్యక్షమాయెను. పాణినిమహర్షి ప్రత్యక్షమయిన ఆదిశేషునకు నమస్కరించి తానొనర్చిన సూత్రములకు భాష్యమును చేయుఁడని ఆదిశేషుని యాచిం

చెను. తెరలోపలనుండి ఆదిశేషుఁడును సహస్రముఖములతో భాష్యమును చెప్పుచుండఁగా వేయిమందిమునీశ్వరులు వ్రాయుచుండిరి. తెరలో ఒకనాఁడు మధ్యాహ్నమునందు ఆహ్నికము సమాప్తి అయిన పిదప మునీశ్వరులందఱు ఉపనిషన్మంత్రములతో వందన పూర్వకముగ శాంతి చెప్పి తెరకు ప్రదక్షిణ నమస్కారము లొనర్చినపిదప పాణినిమహామునినదికి స్నానార్థమయి వెళ్లెను. పరమేశ్వరునకు అట్టివిస్తీర్ణమగుభాష్యము భూలోకమున వ్యాపింపఁజేయుటకు ఇష్టము లేకపోయినందువలన ఈశ్వరప్రేరణచేత నొకముని మెల్లగా తెరయెత్తెను. అందువలన శేషునకు ఆగ్రహమువచ్చి తీక్ష్ణముగాఁ జూచుటచేత పుస్తకములతోఁగూడ మునులందఱు భస్మమైపోయిరి. తరువాత పతంజలిముని పాణిని నదినుండి వచ్చులోపలనే అంతర్హితుఁడాయెను. పాణినియు మునుపటికంటె విశేషముగా నార్తినంది విలపించుచుండఁగా నొకపుట్టయందు కొద్దిగ తనతలను గనంబఱచెను. పాణినియు వెంటనే పుట్టకడకుపోయి దానిమీఁద ప్రాయోపవిష్టుఁడై పరుండఁగా పతంజలి యనుగ్రహము కలిగి "నేను వేయిమొగములతోఁ జెప్పిన గొప్పభాష్య మీశ్వరునకిష్టములేకపోయినది కనుక నిప్పుడు ఒకమొగముతో సూత్రకారమతమండనము, వార్తికకారమతఖండనమును చేయుచున్నానని చెప్పి యిరువదినాలుగువేల గ్రంథముగల "మహాభాష్యమును" చేసెను. అప్పుడు భాష్యకారులవారిదయచేత వరరుచిబ్రహ్మరాక్షసత్వము వదలెను. విష్ణుశర్మకు క్షత్రియస్త్రీయందుపుట్టిన విక్రమార్కుఁ డుజ్జయనీప్రభుత్వమును చేయుమని ప్రార్థించిన రాజ్యాధికారము తనశిష్టాచారమునకు బాధకముగా నెంచుకొని యంగీకరింపకపోయెను. శూద్రస్త్రీయందుఁ బుట్టినభర్తృహరి వయస్సున విక్రమార్కుని కంటెను భట్టికంటెను జ్యేష్ఠుఁడగుటచేత అతనికిప్రభుత్వము వచ్చినపిదప మున్నూరుభార్యలను పెండ్లియాడి వారితో నెల్లప్పుడును మన్మథసామ్రాజ్యమేలుచు రాజ్యపరిపాలనమును ప్రధానులయందుంచఁగా చెవియొగ్గివినకయుండెను. మంత్రులప్పుడప్పుడు రాజకాంతలదుష్ప్రవర్తనమును రాజునకు బోధింపుచు మనస్సును ద్రిప్పఁదలఁచిరి. కొంతకాలమునకు రాజే తనమనస్సునకుఁ దార్కాణముగ వారిదుష్ప్రవర్తము నెఱింగి వారలనుస్వేచ్ఛగా సంచరించుటకు

సెలవిచ్చి తానుసన్న్యసించెను. ఆస్త్రీలవలన మున్నూఱు విధములుగల కులములుగలిగెను. విక్రమార్కుఁడు రాజ్యమేలుచుండెను. భర్తృహరి వైరాగ్యసంపన్నుఁడై దేశాటనమొనర్చుచు కొన్నిదినములకు కాశియందు ప్రవేశించి గంగాఘట్టమును చేరెను. ఈమధ్యకాలమునందు గొప్పక్షామముచేత ప్రజలు నశించి గొప్పగొప్ప పట్టణములు గ్రామములు జనశూన్యములయ్యెను. జనశూన్యముచేత "ఈమహాభాష్యము" పఠనపాఠనములందు లేక అంతరించెను. సిద్ధుఁడొకఁడు లంకయందు రాతిబండయందు చెక్కఁయున్న మహాభాష్యమును వ్రాసి యాపుస్తకమును కాశీక్షేత్రమందుండు విద్వాంసులకిచ్చి యదృశ్యుఁడయ్యెను. ఆవిద్వాంసులుతమకుఁగల యితరశాస్త్రపాండిత్యసహాయమున నీభాష్యమును సమన్వయించుకొనుచు మధ్యమధ్య తాత్పర్యముగాక చిక్కులు పడుచుండిరి. వారియవస్థను అచట ఒకమూల ఒదిగియున్న భర్తృహరి చూచి జాలినందినవాఁడై యావిద్వాంసులకు సాష్టాంగదండప్రణామము లొనర్చి మహాత్ములారా! ఈగ్రంథతాత్పర్యము సంప్రదాయవేద్యము. బాల్యమునందు మాయన్నగారగు వరరుచిమహామునివలన నీగ్రంథతాత్పర్యమును విన్నాఁడను. కనుక దయచేసి నాకనుజ్ఞనిండు. నేనుచెప్పెదను. అనివిన్నపించఁగా ఆవిద్వాంసులందఱు నైమిశారణ్యమందు శౌనకాదిమహామునులు సూతునివలె మన్నించి ప్రార్థించఁగా ఆభాష్యతాత్పర్యమును బోధించెను. ఆభర్తృహరి బోధించినవిషయమే సపాదలక్షకారికారూపమగు వాక్యపదీయ మనుపేర నొప్పుచున్నది.

ఆకాశీవిద్వాంసులు వాక్యపదీయ వ్యాఖ్యాసహాయమున వ్యాకరణశాస్త్రమును పఠనపాఠనములలోనికిఁ దెచ్చిరి. కొంతకాలమునకు పైటీకకు "హేలారాజీయము" అనుపేరుతో నొకవ్యాఖ్యానము పుట్టెను. కొంతకాలమునకు గ్రంథవిస్తరముచేత పఠనపాఠము లశక్యములగుటచేత కాశ్మీరదేశమునందుండు సరస్వతీపీఠసంబంధియగు కయ్యటోపాధ్యాయుఁడు పైరెండుగ్రంథములతాత్పర్యము నిముడ్చి మహాభాష్యమునకు సంగ్రహవ్యాకరణముగ "భాష్యప్రదీపము" అనుపేరుతో పదివేల గ్రంథసంఖ్యగల గ్రంథమును చేసెను. తరువాత కాశియందు చిరకాలము విద్యాభ్యాసముచేసిన గరికపాటి అన్నంభట్టను విద్వాంసుఁడు

పాణినిసూత్రములకు "మితాక్షరి" యనుపేరుతో ౮ వేల గ్రంథసంఖ్యగల వృత్తినొనర్చెను. ఆకాలమునందే కాశియందుండు భట్టోజిదీక్షితుఁడను మహారాష్ట్రబ్రాహ్మణుఁడు భాష్యప్రదీపమును, ఉద్యోతమును, మితాక్షరవృత్తిని చక్కఁగపరిశీలించి ౭౨ వేల గ్రంథసంఖ్యగల "శబ్దకౌస్తుభము" అను గ్రంథమును పాణినిసూత్రములకు వ్యాఖ్యారూపముగ నొనర్చెను. దానియర్థమంతయు సంగ్రహముగ వచ్చురీతిగ "సిద్ధాంతకౌముది" యను ప్రక్రియాగ్రంథమునొనర్చి "ప్రౌఢమనోరమ" యను పేరుతో తద్వ్యాఖ్యానమునుగూడ నొనర్చెను. ఇవియేగాక వ్యాకరణమునందు "వైయాకరణసర్వస్వము, బృహద్వైయాకరణ భూషణసారము" మున్నగు వ్యాకరణగ్రంథములను "తత్త్వకౌస్తుభము, తంత్రాధికరణనిర్ణయము, తిథినిర్ణయోద్ధారము" మున్నగు ఇతరశాస్త్రగ్రంథముల నొనర్చెను. ఈయనకుమారుఁడగు హరిదీక్షితులు మనోరమకు "శబ్దరత్న"మను వ్యాఖ్యానమునొనర్చెను. ఈతని శిష్యుఁడగు నాగోజీభట్టు కయ్యటమను ప్రసిద్ధిగల భాష్యప్రదీపమునకు "ఉద్యోత"మను నొకనవీనవ్యాఖ్యను, కౌముదికి "బృహచ్ఛబ్దేందుశేఖరము, లఘుశబ్దేందుశేఖరము" అను గ్రంథములను వ్యాఖ్యానరూపగ్రంథములను, తర్క, మీమాంసా మతములను వ్యాకరణవిషయమునందు ఖండనార్థముగ "మంజూష"యను వాదగ్రంథమును "పరిభాషేందుశేఖర" మను ప్రకరణగ్రంథము నొనర్చెను. ఈతఁడు వ్యాకరణమునందేగాక అలంకారాది శాస్త్రములందును గ్రంథములను వ్రాసియున్నాఁడు. ఇపుడు వ్యాకరణము చదువుటయనఁగ సిద్ధాంతకౌముదిని ప్రథమమున చదువుటఅయియున్నది. చిరకాలమునుండి వ్యాకరణమునందు సుప్రసిద్ధపాండిత్యముగల విద్వాంసులొనర్చిన వ్యాఖ్యానగ్రంథములు వైయాకరణుల సంప్రదాయములు బోధించుగ్రంథములును అనేకములుగలవు. జయాదిత్యమిశ్రుఁడను నామాంతరముగల వామనుఁడు భాష్యమునకు కొన్నితావులందు స్వల్పముగ విరోధముకలుగురీతిగ "కాశికావృత్తి" యనుపేరుతో నొక వ్యాఖ్యానమును పాణిని సూత్రములకు చేసెను. జయాదిత్యుఁడును వామనుఁడును భిన్నులని పూర్వోత్తర మీమాంసల కేకశాస్త్రమును వాదించునెడల విశిష్టాద్వైతులు దృష్టాంతముగ వాదింతురు. అద్వై

తులు జయాదిత్యుఁడే కొంతకాలముదనుక కాశికావృత్తినొనర్చి వృత్తి సమగ్రముకాకపూర్వమే సన్న్యసించి వామనుఁడై శేషగ్రంథమును పూర్తిచేసెనని చెప్పుదురు. ఈకాశికావృత్తికి న్యాసమనునొక వ్యాఖ్య పుట్టెను. కాంచీపురీనివాసుఁడగు హరదత్తుఁడు "పదమంజరి" యనుపేరుతో మఱొకవ్యాఖ్యానమును కాశికావృత్తికి నొనర్చెను. ఈగ్రంథములు దక్షిణదేశమునందు విశేషముగ ప్రచారమునందున్నవి. కాశికావృత్తియు, తద్వ్యాఖ్యానగ్రంథములును "మహాభాష్యము" తదనుసారములగు నితరగ్రంథములు వీనియెదుట కొఱగాకపోయినను కొన్నియెడల వారు చెప్పినవిశేష వాక్యములు "తురీయేష్టి" యని క్రొందఱు కవీశ్వరు లంగీకరించి తదనుసారముగ ప్రయోగించుచున్నారు.

వ్యాకరణగ్రంథములలో సర్వత్ర ప్రచారము నందియున్న సిద్ధాంతకౌముదికి జ్ఞానేంద్రసరస్వతి యను సంయమివర్యుఁడు తత్త్వబోధిని యను పేరనొకవ్యాఖ్యానము నొనర్చియున్నాఁడు. భట్టోజిదీక్షితులకు బద్ధద్వేషులగు చక్రపాణి జగన్నాథుఁడు మున్నగువారు సిద్ధాంతరత్నాకరము, మనోరమాకుచమర్దనము, మున్నగు ఖండనగ్రంథములను చేసినను కౌముదికి ప్రతిష్ఠ హెచ్చుచున్నదియేగాని తగ్గుటలేదు. తరువాతఁగూడ సిద్ధాంతకౌముదికి వ్యాఖ్యానగ్రంథము లనేకములు పుట్టెను. అందు బాలమనోరమ, భావప్రకాశము, సరల యనునవి సుప్రసిద్ధములు. ప్రకృతమున శతాధికప్రబంధకర్తలును అనేకశాస్త్రగ్రంథనిర్మాతలును బహువిధభాష్యవ్యాఖ్యాతలును అగు బెల్లంకొండ రామరాయకవీంద్రులవారును "శరద్రాత్రి" యనుపేర నొకవ్యాఖ్యానమును సిద్ధాంతకౌముదికి చేసియున్నవారు. పాణిన్యాచార్యుఁడు చేసిన మూలగ్రంథములు నాలుగు:—అవి యెవ్వియనిన సూత్రపాఠము, గణపాఠము, ధాతుపాఠము, లింగానుశాసనము, ఈనాలుగు కౌముదియందు ప్రధానముగ పరిగ్రహింపఁబడినవి. పాణిన్యాచార్యుఁడు శిక్షయను నొకగ్రంథమునుగూడ చేసియున్నాఁడు. పాణిన్యాచార్యునకు పూర్వమందే శాకటాయనమహాముని యొనర్చిన ఋక్తంత్రవ్యాకరణములో పంచపాదియు భాష్యకారాంగీకృతవార్తికములును భీష్ముఁడొనర్చిన ఫిట్సూత్రములు (ఇయ్యవి నాలుగుపాదములుగల యొక అధ్యా

యము గలవి) ఒకానొక భాష్యసంగ్రహవ్యాఖ్యానము ఇటీవల జాలంభట్టి, భవదేవమిశ్రుఁడు మున్నగు భట్టాచార్యులును, పూర్వము, భోజుఁడు, మాధవాచార్యుఁడు, వాచస్పతిమిశ్రుఁడు మున్నగు వారొనర్చిన వ్యాకరణగ్రంథము లనేకములుగలవు. ఇవిగాక వ్యాసుఁడొనర్చిన "శబ్దబ్రహ్మనందిని" మున్నగుగ్రంథము లనేకములుగలవు. గ్రంథవిస్తరభీతిచేత వ్రాయమానితిమి. ఇప్పుడు వ్రాసినది సంప్రదాయానుసారముగ చెప్పుకొనఁబడుచున్న గాథల ననుసరించి వ్రాసితిమి. ఈవ్యాకరణమును గుఱించి చరిత్రానుసారముగ విషయముల నెఱుంగఁగోరువారు "మునిత్రయము" అను పేరుతో మేము వ్రాయుచున్న గ్రంథమును చూచుదురుగాక.

౩. ఛందస్సు.

ఛందస్సనఁగా నాలుగువేదములందుండుసకలమంత్రములకు పాదవిభజనమును, ఆపాదములందుండుగురులఘ్వక్షరసంఖ్యను బోధించునట్టిశాస్త్రము. ఈశాస్త్రము సకలవిద్యలకు ఈశ్వరుఁడగు నీశ్వరుని వలన ప్రథమమున నందికేశ్వరున కుపదేశింపఁబడెను. నందికేశ్వరుఁడు సనత్కుమార, అగస్త్య, బృహస్పతి, ఇంద్ర వాసుకి, పింగళు లను వారికి బోధించెను. వాసుకిపింగళులు సర్పరాజులు; పింగళాచార్యుఁ డొనర్చినఛందశ్శాస్త్ర మిప్పుడు బ్రహ్మయజ్ఞాంగముగ పఠింపఁబడుచున్నది. దీనియందు వైదికాధికారము, లౌకికాధికారమని రెండుభాగములు గలవు. ఈ గ్రంథమునకు పైలమహాముని భాష్యము నొనర్చెను. ఈ పైలమహాముని ఋగ్వేదశాఖలకు ప్రవక్తయు వేదవ్యాసులకు ముఖ్యశిష్యుఁడు నైయున్నాఁడు. ఇదిగాక ప్రాచీనములగుకాశ్యపఛందస్సు మున్నగునవి మఱికొన్ని గలవు. భట్టహాలాయుధుఁడు అను వారలురచించిన మృతసంజీవని యనునొకవ్యాఖ్యకూడకలదు. ఇటీవల నందులోనివైదికాధికారము ఋగ్వేదప్రాతిశాఖ్యాదులలో కారికారూపముగ వివరింపఁబడి యున్నది. కావున ఆవైదికాధికారమును విడిచి కేదారకవి ౧౩౬ గ్రంథసంఖ్యతోఁ గూడిన ౩ అధ్యాయములుగల "వృత్తరత్నాకరము" అనుగ్రంథము నొనర్చెను. ఆగ్రంథమే వేదవ్యతిరిక్తములయి పురుషప్రణీతములగు గ్రంథములకు ఛందస్సును బోధించునట్టి

శాస్త్రమయి విలసిల్లుచున్నది. దీనికి కనకసభాపతి మున్నగువా రొనర్చిన లలితము, ధీశోధిని, సేతువు అనువ్యాఖ్యానములు సుప్రసిద్ధములు. ఈమూఁటిలో శ్రీనాథుఁ డొనర్చిన "ధీశోధిని" యనువ్యాఖ్య మిక్కిలి బాగుగనున్నది. ఇదియునుగాక ఛందశ్శేఖరము, ఛందఃకౌస్తుభము, వాణీభూషణము మున్నగువి శేషగ్రంథములు గలవు.

వృత్తరత్నాకరమునకుఁగల ఆఱధ్యాయములలోనివిషయములు— ౧. సంజ్ఞాధ్యాయము. ౨. మాత్రావృత్తాధ్యాయము. ౩. సమవర్ణవృత్తాధ్యాయము. ౪. అర్ధసమవర్ణవృత్తాధ్యాయము. ౫. విషమవర్ణవృత్తాధ్యాయము. ౬. షట్ప్రత్యయాధ్యాయము.

వీనిలో ౨ అధ్యాయములందుఁ జెప్పిన వక్త్రవృత్తములు తప్ప తక్కిన ౪ అధ్యాయములలో చెప్పియున్న వృత్తరత్నములన్నియు సంస్కృతమునందుఁ దెనుఁగు మున్నగుభాషలందును కవీశ్వరులచేత వాడుకచేయఁబడుచున్నవి. అదియుఁగాక సీసము, గీతము, ఉత్సాహ, తరువోజ, అక్కర, ద్విపద, లయగ్రాహి, లయహారి, లయవిభాతి, త్రిభంగి మున్నగు కొన్నిపద్యములు తెలుఁగుభాషలో ననాదికవిసంప్రదాయము ననుసరించి వాడుకయందున్నవి. వేములవాడ భీమకవిరచించిన "కవిజనాశ్రయ"మను ఆంధ్రచ్ఛందోలక్షణశాస్త్రము ప్రసిద్ధిగ నున్నది. ఇట్టిపూర్వపద్యములు మహారాష్ట్ర, కర్ణాట, ద్రావిడాది దేశభాషలందు పుట్టియుండవచ్చును. ఇదిగాక శార్ఙ్గదేవాదిప్రణీత సంగీతరత్నాకరాది భరతశాస్త్రగ్రంథములందు సప్తతాళనిబద్ధము లయినసంగీతపదకవిత్వలక్షణములు చెప్పఁబడి యున్నవి. అయినను కేదారకవివ్యతిరిక్తులగు కవులు నిర్మించిన బహువిధములగు పద్యములు ఆకేదారకవిచెప్పిన షట్ప్రత్యయాధ్యాయములోనున్న ప్రస్తారమువలన ౨౬ ఛందములందు పుట్టిన పదుమూఁడుకోట్లనలుబదిరెండులక్షలపదియేడువేల యేడునూర్లయిరువదియాఱు (౧౩౪౨౧౭౭౨౬) సమవృత్తపాదములలోఁ జేరనిది యొకవృత్తమైనను రాఁగూడదు. కాని లయగ్రాహి మున్నగునవిమాత్రము పాదమునకు ముప్పదాఱింటికధికముగ వర్ణములు కలిగియున్నందున వలన దండకములోఁ జేరవలసివచ్చును. లౌకికచ్ఛందోమార్గమునందింత విస్తారము నవగాహించినందులకు ఫలము రసికజనసభారంజకము.

వైదికచ్ఛందోమార్గమునందు ౬ అక్షరముల పాదము మొదలుకొని ౧౩ అక్షరములదనుక పాదనిర్ణయముగల, గాయత్రి, ఉష్ణిక్, అనుష్టుప్, బృహతి, పంక్తి, త్రిష్టుప్, జగతియను సప్తచ్ఛందస్సులతోఁ గూడిన వేదమంత్రములఛందస్సులయొక్క ప్రస్తారములనుచక్కఁగ తెలిసికొని ఆమంత్రములతో నుపధానసంస్కారమును పొందింపఁబడిన యిష్టకలుగల గరుడచితిమొదలుకొని పురుషచితి పర్యంతమయిన పదునెనిమిదిచయనములఁ దెలిసికొని జీవద్దశలో పదియేనుచయనములనుచేసిన మహాహితాగ్నులకనుష్ఠానము లేకపోయినప్పటికిని గరుత్మంతుని రెక్కలరూపముగ భావింపఁబడు సప్తఛందస్సులయొక్క ప్రస్తారముశబ్దబ్రహ్మ కళేబరమనఁబడు వేదపురుషునిపూర్వకాయ మనఁబడుఉపనిషజ్జాలమను శిరస్సునకు కిరీటప్రాయమై ప్రణవవిమానముగల ఛందోరథమునందుండి సూర్యుఁడు తనకిరణములచేత సకలబ్రహ్మాండమునువలె వ్యాపించియున్న పరబ్రహ్మమును తెలిసికొని అనుసంధించెడి మహాత్ములకు కలుగుమోక్షఫలము మనోవాక్కులకు అగోచరము. ఈవిద్యయందింతప్రభావముగలదు. కనుకనే ఛందస్సూత్రకారుఁడగు పింగళాచార్యుఁడు భూమియందు సర్పరూపమున ప్రాకిపోవుచుండఁగా ఇతనిసవతితల్లికుమారుఁడగు గరుత్మంతుఁడు జ్ఞాతిద్వేషమునుపూని చంపవచ్చెను. అంతట పింగళుఁడీవిషయము నెఱింగి:— "ఓమహాత్మా! నీవుఛందోమయుఁడవు. శ్రీమన్నారాయణునివాహనమవు. నీవీ నాపాపిష్ఠమగుశరీరమును భక్షింపఁజూచుట నాకు చాలపుణ్యమే. అయినను నేనుచేయుమనవిని సావధానముగఁ జిత్తగింపవలయును. పరమశివునివద్దనుండి గురుసంప్రదాయానుసారముగ నాకులభించియున్న ఛందోవిద్యను మీరు నావలనవిని భూమియందు స్థాపింపుఁడు." అనఁగా గరుత్మంతుఁడును వల్లెయని సంతసించి పింగళాచార్యుఁ డుపదేశించుచున్న ఛందశ్శాస్త్రమును ఆలకించుచు పాదమొకటింటికి ఒక్కొకఅక్షరము చొప్పున ౨౬ అక్షరములుగల ఛందస్సులకును గలప్రస్తారమును ప్రాక్సముద్రమాదిచేసికొని పశ్చిమాబ్ధిదనుక ౧౩౪౨౧౭౭౨౬ సమవృత్తపాదములను ప్రస్తరించుకొనుచు వచ్చెను. ఇదియంతయు గరుత్మంతుఁ డాశ్చర్యముగఁ జూచుచుండెను. పింగళుఁడు పశ్చిమాబ్ధియందుపడి పాతాళలోకమునకుఁ బోయెను. గరుత్మంతుఁ డీవిషయమునుగాంచి కుపితుఁడై తనఱెక్కలచేత సముద్రోదకము నెగురఁగొట్టుటకు ప్రయత్నింపఁగా శ్రీమహావిష్ణువుచూచి గురుద్రోహముచేయుట నీకుతగదని వారింపఁగా సిగ్గుపడియూరకుండెను. ప్రాణభయము సంభవించినపుడీఛందోవిద్యచేత పింగళుఁడు తనప్రాణమును కాపాడుకొనెను.

ఈఛందశ్శాస్త్రమును బోధించుగ్రంథము లాంధ్రభాషయందు భీమనఛందము, కావ్యాలంకారచూడామణి, కవిలోకసంజీవని, కవిగజాంకుశము, అప్పకవీయము, సులక్షణసారము మున్నగునవి యనేకములు పుట్టియున్నవి. ఇందులో అప్పకవీయము తదితరగ్రంథములందుండు సారమంతయుఁ గలదియని చెప్పవచ్చును. ఇందు వృత్తప్రస్తారము మున్నగు షట్ప్రత్యయములవలన నిరువదియాఱు ఛందములందుచేరని లయవిభాతి, ఉత్సాహ, మున్నగువానికి లక్షణములు వివరింపఁబడియుండును.

ఈశాస్త్రమునకు సంబంధించిన ఆర్యాప్రస్తారలక్షణము, నష్టలబ్ధిప్రత్యయము మున్నగు చమత్కారవిషయములు చక్రములు మున్నగునవివ్రాసి వివరించినఁగాని చక్కఁగ తెలిసికొనఁజాలరు. కావున వానిని గ్రంథాంతమున చక్రములతోడను వివరణముతోడను ముద్రింపఁగలము.

౪. నిరుక్తము.

నిరుక్తమనఁగా నిర్వచనము. అనఁగా నిష్కర్షించి చెప్పుట(అనఁగా వ్యాకరణమునకు సాధ్యముగాని వ్యుత్పత్తులు గలశబ్దములకు సంప్రదాయము ననుసరించి వివరించి చెప్పు గ్రంథము) దీనిని యాస్కమహాముని యొనర్చెను. ఇయ్యది కాశ్యపమహర్షి యొనర్చిన వేదనిఘంటువునకు భాష్యరూపము. నిఘంటుభాష్యమునకే నిరుక్తమని నామధేయము కలిగియున్నది. ఈనిరుక్తము ౧౨ అధ్యాయములు గలది. పరిశిష్టరూపముగ నిపుడు రెండధ్యాయములుకూడ అధికముగఁ గనంబడుచున్నవి. నిఘంటుభాష్యరూపమగు నిరుక్తమునకుఁగూడ మరల ననేకవ్యాఖ్యానములు పుట్టియున్నవి. వానిలో దుర్గాచార్యకృత "ఋజువ్యాఖ్య"యు, "దేవరాజయజ్వవ్యాఖ్య"యు సుప్రసిద్ధముగ నున్నవి. నిరుక్తగ్రం

థము మనకు యాస్కకృతమయినది మాత్రమే లభించినను యాస్కుని కంటె పూర్వులగు శాకపాణి.............మున్నగు ఆచార్యులు నిరుక్తమునందే ప్రాచీనాచార్యులుగా పరిగణింపఁ బడియున్నారు. బ్రాహ్మణములందు శబ్దనిర్వచనము మున్నగువానిని గుఱించి గలదు. వానిననుసరించియే శాకపాణ్యాద్యాచార్యులు విస్తరింపఁజేసిరి. బ్రహ్మయజ్ఞమునందు మనము "సమామ్నాయ సమామ్నాతః" అని పఠించునది యాస్కకృత నిరుక్తములోని వాక్యమే. వేదార్థమునందీనిరుక్తము చాలసహాయము నొసర్చును.

౫. జ్యోతిషము.

జ్యోతిష మనఁగా జ్యోతిస్సులయొక్క శాస్త్రము. "జ్యోతిః" అనఁగా (ఆకాశమునందు) ప్రకాశించునది. అనఁగా నక్షత్రము. వానిని తెలిసికొనినందువలన మనకుఁ గలిగెడిఫల మేమనఁగా త్రుటిమొదలు కొని బ్రహ్మకల్పభేదమువఱకుఁ గల కాలభేదమును కొలుచుటకును ఇంకఁ బ్రపంచమునఁగల జీవులకు వెలుఁగు కలుగుటకును గ్రహనక్షత్రాదిమండలములు ఈశ్వరునిచేత నిర్మింపఁబడినవి. వీనిచేత, అహోరాత్రి పక్ష, మాస, ఋతు, అయన సంవత్సరాదు లేర్పడినవి. ఈశాస్త్రమువలన వేదమునందు విధించిన సంధ్యావందనాది విధులకు విధించిన కాలమును మన మెఱుఁగవచ్చును. ఇందువలననే దీనిని వేదాంగముగ గ్రహించిరి. దీనికి లగధమహాముని సూత్రకారుఁడు. ఈలగధసూత్రములకు భాష్యముగలదు. బ్రహ్మయజ్ఞమున కంగముగ దీనినే పఠింపుచున్నాము. ఈశాస్త్రమునుగూర్చియే సోమ, సూర్య, ఆర్యభట, బ్రహ్మ, రోమక, వ్యాస, పైల, వాసిష్ఠము లను అష్టసిద్ధాంతములును, వానివ్యాఖ్యానములను అనుసరించి భాస్కరాచార్యాదు లొనర్చిన గ్రంథములును అనేకములు గలవు. ఈశాస్త్రమునందు ప్రధానముగ ౪ విషయములుండును:—అవి సిద్ధాంతము, జాతకము, ముహూర్తము, ప్రశ్నము అనియుండును. జాతకవిషయమునందు జైమినిమహాముని రెండు అధ్యాయములుగల సూత్రముల నొనర్చియున్నాఁడు. ఇంతియగాక:—పారాశర్యము, కారికాగ్రంథము, కేరళము, సిద్ధాంతరహస్యము, జాతకాభరణము, జాతకసారావళి, కా

లామృతము, జ్యోతిషరత్నావళి, గ్రహలాఘవము, నృసింహము, కాశ్యప సంహిత, వృద్ధవాసిష్ఠము, బృహజ్జాతకము, దైవజ్ఞవిలాసము, కాలప్రకాశిక, ముహూర్తదర్పణము, ముహూర్తమార్తాండము, మాధవీయము, నక్షత్రకళావిలాసము, దైవజ్ఞాభరణము, మల్లినాథీయము, గణకానందము, శిష్యధీతంత్రము, ప్రకాశిక, జ్యోతిషాభరణము, జ్యోతిషసంహిత, జ్యోతిషార్ణము, ప్రభాకరీయము, సిద్ధాంతశేఖరము, మొదలగుగ్రంథము లనేకములుగలవు. వీనిలో ప్రాచీనులొనర్చిన గ్రంథములందుతప్ప తక్కిన నవీనులగ్రంథములందు అపశబ్దములు తఱచుగనుండును. కొన్నితావులందు అపశబ్దబాహుళ్యముచేత తాత్పర్యబోధకూడ కాకుండుటయుఁ గలదు. ఈజ్యోతిషశాస్త్రము నాలుగులక్షలపరిమితిగల గ్రంథముగలదని వాడుక గలదు.

౬. కల్పము.

కల్పించునది కావున కల్పమని చెప్పఁబడును. వేదమునందు విధింపఁబడిన దర్శపూర్ణమాసాది యాగములందలి క్రియలయొక్క అనుక్రమమును బోధించునదియని భావము. ఈకల్పసూత్రములు వేదచతుష్టయమునకు సంబంధించిన భిన్నభిన్నశాఖలను ఒక్కొక్కటిచొప్పున పుట్టియున్నయవి. యజుర్వేదమునకుఁగల నూటయొక్కశాఖలలో కాలనశముచేత నశించినవిపోఁగా ఇపుడు ఆపస్తంబ, బోధాయన, సత్యాషాఢ, ఔఖియవైఖానస, భారద్వాజ సూత్రములును, కాత్యాయన, మానవీయసూత్రములును నిల్చియున్నయవి. మాధవాచార్యులవారు కృష్ణయజుర్వేదమును వివరించునపుడు ఆపస్తంబ, బోధాయనసూత్రములను, శుక్లయజుర్వేదమునకు వ్యాఖ్యానమొనర్చునపుడు కాత్యాయనసూత్రమును గ్రహించి వివరించియున్నారు. ఆపస్తంబ శ్రౌతసూత్రము ౩౨ పన్నములనియు, బోధాయన శ్రౌతసూత్రము ౧౧౨ పన్నములు గలదనియు వాడుకగలదు. శ్రుతియనఁగా వేదము. శ్రుతియందువివరింపఁబడిన కర్మలు శ్రౌతములు. అవిప్రధానకర్మలు, తదంగకర్మలు అనిద్వివిధములు. వానివిధమును కల్పసూత్రాధ్యయనమొనర్చి చేయించువారలు ఋత్విక్కులు శ్రౌతులు అనిపిలువఁబడుదురు. యజుర్వేదకల్పసూత్రజ్ఞులు అధ్వర్యులని పిలువఁబడుదురు. ఋగ్వేదకల్పసూత్రజ్ఞులు

హోత లనివచింపఁబడుదురు. సామవేదసూత్రజ్ఞులు ఉద్గాతలని చెప్పఁబడుదురు. అథర్వవేదకల్పసూత్రవేదులు ఆగమికులు అని వచింపఁబడుదురు. ఈసూత్రములలో కొన్నిసూత్రములకు గృహ్యసూత్రములు, ధర్మసూత్రములు అనియు ప్రత్యేకశాఖలుగలవు. గృహ్యసూత్రములందు వివాహోపనయనాదిషోడశకర్మలయొక్క విధానముండును. ఇందు విధింపఁబడినకర్మలకు స్మార్తకర్మలని ప్రసిద్ధిగలదు. ఆపస్తంబకల్పసూత్రమునకు ధూర్తస్వామికృతభాష్యము గలదు. ప్రతికల్పసూత్రమునకు వేఱ్వేఱుభాష్యములు వ్యాఖ్యానములుగలవు. ఆపస్తంబమహాముని ఔర్ధ్వదైహికసంస్కారమును గుఱించినసూత్రమును చెప్పక తనశిష్యుఁడగు భరద్వాజమునిచేత తత్సంస్కారముమాత్రము సూత్రముచేయించి తక్కిన ౧౫ కర్మలకును అగ్నిహోత్రాద్యశ్వమేధాదిక్రతువులకును సూత్రమునొనర్చెనని వాడుకయందున్నది. కాని దక్షిణదేశమునందు గ్రంథాక్షరములతో ముద్రింపఁబడిన పితృమేధప్రశ్నమునందు తత్ప్రశ్నము ఆపస్తంబీయమే అనివ్రాయఁబడియున్నది. ఔర్ధ్వదైహిక సంస్కారములలో అనాహితాగ్నికి చేయుసంస్కారము, ఆహితాగ్నికి చేయుసంస్కారము వేఱ్వేఱుగఁ గలదు.

యజుర్వేదమునందు యజ్ఞమునకు వలయు ప్రధానమంత్రములుండును. అనఁగా హోమము మున్నగునవిచేయుమంత్రము లుండును. అట్టి హోమములందు హోమముచేయ నుద్దేంచిన దేవతల నాహ్వానమొనర్చుట కుపయోగించునవి మంత్రములు ఋగ్వేదమునందును ఒకదేవతను పొగడునట్టి ఋక్కులయొక్క సమూహము స్తుతము=స్తోమము అని చెప్పఁబడును. ఈఋక్కులలో నొకదాని నందుకొని వైదికములగు సప్తస్వరములతో పాడుట ఉద్గానమని చెప్పబడును. అదియే సామమనియు ప్రసిద్ధి. ఋగ్వేదమునకు ఆశ్వలాయనకల్పసూత్రము ప్రసిద్ధినందినది. సామవేదమునకు ఛాందోగ్యకల్పసూత్రము ప్రసిద్ధినందినది. ఈమూఁడువేదము లేకగ్రీవమై సకలశాఖలవారికి సకల క్రతువులను నెఱవేర్చును.

అథర్వవేదముమాత్రము వీనిని చెందక ప్రత్యేకముగ శ్యేనయాగమున్నగు ఆభిచారికకర్మలను శత్రుసంహారమే ప్రయోజనముగాఁగల జపహోమాదులను విధించుచుండును. ఆవేదమునందు అథర్వణభద్రకాళి మున్నగు ఉగ్రదేవతల ప్రార్థనములు పలుతావులఁగలవు. ఆమంత్రములకుఆకర్షణము, స్తంభనము, మారణము, మోహనము, వశీకరణము, ఉచ్చాటనము అను షట్ప్రయోగములు మున్నగువానిని బోధించుటకు దూర్వాసకల్పసూత్రము మున్నగునవి కలవు. ఇయ్యది మంత్రశాస్త్రము (ఆగమశాస్త్రము) అని చెప్పఁబడును. ఈయథర్వవేదమునకు కౌశికకల్పసూత్ర మనునొక సూత్రము గలదు. అయ్యది మనకు ఇప్పుడు లభించును.

షడంగవివరణము సమాప్తము.

ఉపాంగములు. ౪. ౧. మీమాంస.

మీమాంస యనఁగా విచారణ. దానిని చేయుశాస్త్రమునకు కూడ మీమాంస యనుపేరే. ఇయ్యది పూర్వమీమాంస యనియు, ఉత్తరమీమాంసయనియు ద్వివిధము. వీనిలో పూర్వమీమాంస యనునది జైమినిమునిచేత ౧౨ అధ్యాయరూపముగ సూత్రములుగా రచింపఁబడినది. ప్రతిఅధ్యాయమునకు ౪ పాదములు. ౩,౬,౧౦వ అధ్యాయములకు మాత్రము ౮ పాదములు గలవు. మొత్తముమీఁద ౧౨ అధ్యాయములకు ౬౦ పాదములు గలవు.

సూత్రములు ౨౭౪౫ అనియు అధికరణములు ౯౧౫ అనియు శ్రీమాధవాచార్యులవారు చెప్పియున్నారు. ఈగ్రంథమునకు శబరభాష్యము గలదు. ఈసూత్రార్థము వివరముగా గ్రహించుటకుగాను మాధవాచార్యులవారు "జైమినీయన్యాయమాలావిస్తరము" అను పేరుతో శ్లోకరూపముగను వాక్యరూపముగను రచించిరి. పూర్వమీమాంసయొక్క ముఖ్యతాత్పర్యము శ్రుత్యర్థమును నిశ్చయించుట అని చెప్పియున్నాను. వేదార్థమునందు సామాన్యముగ విరోధముగ తోఁచు సకలవిషయములు యుక్తులతో సప్రమాణముగ పరిష్కరింపఁబడి యుండుటచేతనే ఈశాస్త్రమునకు ఇట్టిగౌరవము కలిగియున్నయది.

అర్థవాదములు :—సదర్థవాదము, అసదర్థవాదము, భూతార్థవాదము అని త్రివిధము. వీనిలో అసదర్థవాదము లసత్యమైనట్టు మీమాంసకు లంగీకరించియు శిశువునకు పాలు త్రాగిన జుట్టు ఎదుగును.

మందు అంతయు బెల్లమునంటిదే అనుచెప్పునట్టిమాటలవలె హితమునందు ప్రవర్తింపఁజేయుటకై యున్నవని సమాధానమును చెప్పుచున్నారు. ఈవిషయమును కలికలుషాక్రాంతబుద్ధు లగువాఁరలు ఎఱుంగక వేదములను తదనుసారములగు పురాణములను ఆక్షేపించుట ద్విపాత్పశుత్వమును సమర్థించుకొనుటకుగాని మఱొకందులకుఁ గాదు. ప్రత్యక్షానుమానాదిప్రమాణములకు విరోధముగఁ గనుపించు వేదవాక్యార్థములను పురాణవచనములను మీమాంసకులు నిష్పక్షపాతముగ విమర్శించి బాధలు సవరించి పరిష్కరించి యున్నారు. బాధకముగ నితరులకు తోఁచినతావు లన్నియు విచారించి నిర్ణయించియున్నారు. కావున బుద్ధిమంతుఁడగువాఁడు సంప్రదాయజ్ఞుఁడైన విద్వాంసునివలన వేదాదులందుఁ గలసంశయములను అడిగి తెలిసికొని సందేహనివృత్తి చేసికొనవలయును గాని మూర్ఖులవచనములను విశ్వసించి నిందించుచు అప్రామాణ్యమును చెందఁదగదు.

వ్యాసులవారు వేదాంతసూత్రములను (దీనినే ఉత్తరమీమాంస యనియెదరును) చేసియున్నారు. ఇయ్యది యుపనిషత్తులందుఁ గలవిషయములను శాస్త్రానుసారముగ విమర్శించును. ఈయుత్తరమీమాంసాశాస్త్రము ౪ అధ్యాయములుగను, ప్రతి అధ్యాయము ౪ పాదములుగను ప్రతిపాదము కొన్ని సూత్రములుగను విభజింపఁబడినది. ఈ సూత్రములకు భాష్యము లనేకములు గలవు. వానిలో శంకర, రామానుజ, మధ్వభాష్యములు సుప్రసిద్ధములు. ఒక రొకసూత్రముగ పఠించినసూత్రమునే మఱొకభాష్యకర్త రెండుసూత్రములుగా పఠించుటచేతను, ఒకరు మఱొకవిధముగ సూత్రమును ఛేదించుటచేతను సూత్రసంఖ్యయు అధికరణసంఖ్యయు ఎచ్చుతగ్గులుగఁ గనంబడును.

శంకరభాష్యానుసారము	సూత్రములు.	౫౫౫	అధికరణములు.	౧౯౨
రామానుజభాష్యానుసారము	,,	౫౪౫	,,	౧౫౬
మధ్వభాష్యానుసారము	,,	౫౬౪	,,	౨౨౩

జ్ఞానమును బోధించుట ఉత్తరమీమాంసయొక్క ముఖ్యతాత్పర్యము. భారతీతీర్థులనువారొనర్చిన వైయాసికన్యాయమాలావిస్తరము ఇందులకు చాల నుపకరించును.

న్యాయశాస్త్రము.

న్యాయమనఁగా దృష్టాంతము. దీనివలన తెలియని గవయాది పదార్థములను తెలిసిన గోవుమున్నగుపదార్థములను గనంబఱచి గవయాదిపదార్థము లిట్టివే యని తెలుపవచ్చును. కావున ప్రమాణము మున్నగు షోడశపదార్థములం దొకటి యగు దృష్టాంతపదార్థమునకు నామమగు న్యాయశబ్దముతో శాస్త్రమునకుఁ బేరేర్పఱుపఁబడినది. ఈన్యాయముయొక్క బలముచేతనే పంచావయవవాక్యములుగల అనుమానప్రమాణము ప్రకాశించును. దానిచేత మనకుఁ గనంబడని ఆకాశాది బ్రహ్మాంతపదార్థముల సాధించుట. ఈశాస్త్రమునకే తర్కశాస్త్రమనియు ప్రమాణశాస్త్రమనియు వైశేషికశాస్త్రమనియు నామధేయములు గలవు. ఈశాస్త్రము ప్రమాణాది షోడశపదార్థములకు గురుతులను తెలుపును.

పురాణములు.

పురాణము అనఁగా పూర్వమునం దున్నది. (అనఁగా వెనుక జరిగినవిషయము.) అట్టిదానిని బోధించుగ్రంథమునైతము పురాణ మనంబడును. ఆపురాణమనునది కాలవశముచేత ఖిలము లయినవేదశాఖలయర్థమును బోధింపుచు వేదార్థమున కుపబృంహక మయి యున్నది. (ఉపబృంహక మనఁగా సమీపమునందుండి విశేషముగఁ జెప్పుట) ప్రభు వాజ్ఞాపించురీతిగ వేదము విధినిషేధములఁ దెలుపును. పురాణములుమాత్రము అటుల కాక దేవతలు, బ్రహ్మర్షులు, రాజర్షులు, మునులు మున్నగు మహాత్ములపుణ్యచరిత్రములను వినిపించుచు, తదాకర్ణనమునందు జనుల కభిరుచిని విశేషించి కలుగఁజేయుచు "ఇట్టిసుకర్మముల నొనర్చి పుణ్యలోకముల నంది నేఁటికిని మనచేత కొనియాడఁబడుచున్నారు. మనముకూడ నిదేరీతిగ చరించి సత్కీర్తిని గడింతము" అని సత్కర్మల నాచరింపఁజేయును. రాక్షసులు మున్నగు దురాత్ములొనర్చిన పాపకృత్యములు, వారు అనుభవించిన నరకబాధలు మున్నగువానిని తెలుపుచు చెడుపనులనుండి మనుజులను త్రిప్పును. ఇదియే వేదములకును పురాణములకును గలవిశేషము. ఇయ్యది వేదకల్పసూత్రాదులవలె అతిసంగ్రహముగ నుండక మిగుల విరివిగ నుండును. వే

దములందువలె నిందు స్వరోచ్చారణకష్టములేదు. స్త్రీశూద్రులు మన్నగువారు పఠించుటకుగా నుద్దేశింపఁబడుటచేత సంగ్రహించి విషయములు బోధింపక విస్తృతముగ బోధించియున్నారు. వీనిని వ్యాసమహర్షి రచించెను. ఇతఁడు సత్యవతీదేవికిని పరాశరమహర్షికిని జన్మించెను. ఇతనికి సాత్యవతేయుఁ డనియు, బాదరాయణుఁ డనియు, కృష్ణద్వైపాయనుఁ డనియు నామాంతరములు గలవు. ఇతఁడు తపంబు చేసి అతీతానాగతవర్తమానకల్పముల స్థితిగతులను కరతలామలకతుల్యంబుగ నెఱింగి పరశురామయుద్ధాది భయంకరజనమరణాదికముచేత ఉత్సన్నప్రాయము లయినవేదాదిశాఖలయభిప్రాయ మంతయు జనులయందు వ్యాపింపఁజేయుటకుగాను పురాణంబుల నొనర్చెను. ఇతఁడు శిష్యులనేకులకు వేదాదికమును పురాణజాతమును బోధించెను. అందు పైలుఁడనుశిష్యుని ౨౧ భేదములుగల ఋగ్వేదశాఖలకు ప్రవర్తకునిగాను, వైశంపాయనుఁడనుశిష్యుని ౧౦౧ భేదములుగల యజుర్వేదశాఖలకు ప్రవర్తకునిగాను, జైమిని యనుశిష్యుని ౧౦౦౦ భేదములుగల సామవేదశాఖలకు ప్రవర్తకునిగాను సుమంతుఁడను శిష్యుని ౯ భేదములుగల అథర్వవేదశాఖలకు ప్రవర్తకునిగను నియమించెను.

ఇతఁడు వేదశాఖలను చక్కఁగ వ్యాపింపఁజేసినాఁడు. కావున వేదవ్యాసుఁడను నామ మీరీతిగఁ గలిగెను.

రోమహర్షుఁడను నామాంతరముగల సూతునకు సకలవేదార్థోపబృంహకములగు పురాణముల నుపదేశించి వానిని బుద్ధియందు ధరించుటకును, శ్రోతలకు సమగ్రముగ వినిపించుటకును వలయు బుద్ధిసామర్థ్యమునుకూడ కలుగఁజేసెను. అష్టాదశపురాణములవిషయమై పురాణానుక్రమము ఒక్కొకపురాణవిషయమునం దొకవిధముగ నున్నది. పురాణశ్లోకసంఖ్యయు ఆయాపురాణములయొక్క మతభేదముచేత కొంచెమెచ్చుతక్కువగ నుండును. అందు కొన్నిపురాణములందు అనుక్రమమునుమాత్రమే చెప్పియున్నది కాని గ్రంథసంఖ్యనుగూడ చెప్పియుండలేదు. కొన్నిపురాణములం దుభయమును బోధించి యున్నారు. ఆద్వివిధములగు విషయములు సులభముగ తెలియుటకుగాను ఈక్రింద పథకమును వ్రాయుచున్నాఁడను.

ఈక్రిందిపురాణములందు పురాణక్రమ మీవిధముగ చెప్పఁబడియున్నది:—

	విష్ణుపురాణానుసారము	మార్కండేయపురాణానుసారము	లింగపురాణానుసారము	వారాహపురాణానుసారము	కూర్మపురాణానుసారము	పద్మపురాణానుసారము
1	బ్రాహ్మము	బ్రాహ్మము	బ్రాహ్మము	బ్రాహ్మము	బ్రాహ్మము	బ్రాహ్మము
2	పాద్మము	పాద్మము	పాద్మము	పాద్మము	పాద్మము	పాద్మము
3	వైష్ణవము	వైష్ణవము	వైష్ణవము	వైష్ణవము	వైష్ణవము	వైష్ణవము
4	శైవము	శైవము	శైవము	శైవము	శైవము	శైవము
5	భాగవతము	భాగవతము	భాగవతము	భాగవతము	భాగవతము	భాగవతము
6	నారదీయము	నారదీయము	భవిష్యము	నారదీయము	భవిష్యము	నారదీయము
7	మార్కండేయము	మార్కండేయము	నారదీయము	మార్కండేయము	నారదీయము	మార్కండేయము
8	ఆగ్నేయము	ఆగ్నేయము	మార్కండేయము	ఆగే యము	మార్కండేయము	ఆగ్నేయము
9	భవిష్యము	భవిష్యము	ఆగ్నేయము	భవిష్యము	బ్రహ్మవైవర్తము	భవిష్యము
10	బ్రహ్మవైవర్తము	బ్రహ్మవైవర్తము	బ్రహ్మవైవర్తము	బ్రహ్మవైవర్తము	లైంగము	బ్రహ్మవైవర్తము
11	లైంగము	నృసింహము	లైంగము	లైంగము	వారాహము	లైంగము
12	వారాహము	వారాహము	వారాహము	వారాహము	స్కాన్దము	వారాహము
13	స్కాన్దము	స్కాన్దము	వామనము	స్కాన్దము	వామనము	స్కాన్దము
14	వామనము	వామనము	కౌర్మము	వామనము	కౌర్మము	వామనము

15	కౌర్మము	కౌర్మము	మాత్స్యము	కౌర్మము	మాత్స్యము	కౌర్మము
16	మాత్స్యము	మాత్స్యము	గారుడము	మాత్స్యము	గారుడము	మాత్స్యము
17	గారుడము	గారుడము	స్కాన్దము	గారుడము	వాయవ్యము	గారుడము
18	బ్రహ్మాణ్డము	బ్రహ్మాండము	బ్రహ్మాండము	బ్రహ్మాండము	బ్రహ్మాండము	బ్రహ్మాండము

ఈక్రిందిపురాణములందు పురాణములక్రమము, శ్లోకసంఖ్యయు తెలుపఁబడియున్నది.

ఆపథకము నీక్రింద వ్రాయుచున్నారము.

	శివపురాణాను సారము	దేవీభాగవతాను సారము	శ్రీమద్భాగవ తానుసారము	నారదీయమతాను సారము	బ్రహ్మవైవర్తమ తానుసారము	మాత్స్య మతాను సారము
1	బ్రాహ్మము ౧౦౦౦౦	మాత్స్యము ౧౮౦౦౦	బ్రాహ్మము ౧౦౦౦౦	బ్రాహ్మము ౧౦౦౦౦	బ్రాహ్మము ౧౦౦౦౦	బ్రాహ్మము ౧౩౦౦౦
2	పాద్మము ౫౫౦౦౦	మార్కండేయము ౯౦౦౦	పాద్మము ౫౫౦౦౦	పాద్మము ౫౫౦౦౦	పాద్మము ౫౯౦౦౦	పాద్మము ౫౫౦౦౦
3	వైష్ణవము ౨౩౦౦౦	భవిష్యము ౧౮౫౦౦	వైష్ణవము ౨౩౦౦౦	వైష్ణవము ౨౩౦౦౦	వైష్ణవము ౨౩౦౦౦	వైష్ణవము ౨౩౦౦౦
4	శైవము, వాయు ౨౪౦౦౦	భాగవతము ౧౮౦౦౦	శైవము ౨౪౦౦౦	వాయుపురాణము ౨౪౦౦౦	శైవము ౨౪౦౦౦	వాయవీయము ౨౪౦౦౦
5	భవిష్యము ౧౮౫౦౦	బ్రాహ్మము ౧౦౭౦౦	భాగవతము ౧౮౦౦౦	భాగవతము ౧౮౦౦౦	భాగవతము ౧౮౦౦౦	భాగవతము ౧౮౦౦౦
6	మార్కండేయము ౯౦౦౦	బ్రహ్మాండము ౧౨౧౦౦	నారదీయము ౧౫౦౦౦	నారదీయము ౨౫౦౦౦	నారదీయము ౨౫౦౦౦	నారదీయము ౨౫౦౦౦
7	ఆగ్నేయము ౧౬౦౦ ?	బ్రహ్మవైవర్తము ౧౮౦౦౦	మార్కండేయము ౯౦౦౦	మార్కండేయము ౯౦౦౦	మార్కండేయము ౯౦౦౦	మార్కండేయము ౯౦౦౦
8	నారదీయము ౨౫౦౦ ?	వామనము ౧౦౦౦౦	ఆగ్నేయము ౧౫౪౦౦	ఆగ్నేయము ౧౫౦౦౦	ఆగ్నేయము ౧౫౪౦౦	ఆగ్నేయము ౧౬౦౦౦
9	భాగవతము ౧౮౦౦ ?	వాయుపురాణము ౧౦౬౦౦	బ్రహ్మవైవర్తము ౧౮౦౦౦	భవిష్యము ౧౪౦౦౦	భవిష్యము ౧౪౫౦౦	భవిష్యము ౧౮౫౦౦
10	బ్రహ్మవైవర్తము ౧౮౦౦ ?	వైష్ణవము ౨౩౦౦౦	భవిష్యము ౧౮౫౦౦	బ్రహ్మవైవర్తము ౧౮౦౦౦	బ్రహ్మవైవర్తము ౧౮౦౦౦	బ్రహ్మవైవర్తము ౧౮౦౦౦
11	లైంగము ౧౧౦౦౦ ?	వారాహము ౨౪౦౦౦	లైంగము ౧౧౦౦౦	లైంగము ౧౧౦౦౦	లైంగము ౧౧౦౦౦	లైంగము ౧౧౦౦౦
12	వారాహము ౨౪౦౦ ?	ఆగ్నేయము ౧౬౦౦౦	వారాహము ౨౪౦౦౦	వారాహము ౨౪౦౦౦	వారాహము ౨౪౦౦౦	వారాహము ౨౪౦౦౦

ఈక్రిందిపురాణములందు పురాణములక్రమము, శ్లోకసంఖ్యయు తెలుపబడియున్నది.
అవశ్యకము నిక్రింద వ్రాయుచున్నాము.

	శివపురాణాను సారము	దేవీభాగవతాను సారము	శ్రీమద్భాగవతానుసారము	నారదీయమతాను సారము	బ్రహ్మవైవర్తమతానుసారము	మాత్స్యమతాను సారము
13	స్కాందము ౮౪౦౦ ?	నారదీయము ౨౫౦౦౦	స్కాన్దము ౮౧౦౦౦	స్కాన్దము ౮౧౦౦౦	స్కాన్దము ౮౧౦౦౦	స్కాన్దము ౮౧౦౦౦
14	వామనము ౧౦౦౦౦	పాద్మము ౫౫౦౦౦	వామనము ౧౦౦౦౦	వామనము ౧౦౦౦౦	వామనము ౧౦౦౦౦	వామనము ౧౦౦౦౦
15	కౌర్మము ౧౭౦౦ ?	లైంగము ౧౧౦౦౦	కౌర్మము ౧౭౦౦౦	కౌర్మము ౧౭౦౦౦	కౌర్మము ౧౭౦౦౦	కౌర్మము ౧౮౦౦౦
16	మాత్స్యము ౧౮౦౦ !	గారుడము ౧౯౦౦౦	మాత్స్యము ౧౯౦౦౦	మాత్స్యము ౧౫౦౦౦	మాత్స్యము ౧౮౦౦౦	మాత్స్యము ౧౪౦౦౦
17	గారుడము ౧౯౦౦౦	కౌర్మము ౧౭౦౦౦	గారుడము ౧౯౦౦౦	గారుడము ౧౯౦౦౦	గారుడము ౧౯౦౦౦	గారుడము ౧౮౦౦౦
18	బ్రహ్మాండము ౧౨౨౦౦	స్కాన్దము ౮౧౦౦౦	బ్రహ్మాండము ౧౨౦౦౦	బ్రహ్మాండము ౧౨౦౦౦	బ్రహ్మాండము ౧౨౦౦౦	బ్రహ్మాండము ౧౨౨౦౦

ప్రమాణవచనములు.

౧. విష్ణుపురాణమునందు: —

అష్టాదశపురాణాని పురాణజ్ఞాః ప్రచక్షతే।
బ్రాహ్మం పాద్మం వైష్ణవం చ శైవం భాగవతం తథా॥
తథాన్యం నారదీయం చ మార్కండేయం చ సప్తమం।
ఆగ్నేయ మష్టమం చైవ భవిష్యం నవమం స్మృతం॥
దశమం బ్రహ్మవైవర్తం లైంగ మేకాదశం స్మృతం।
వారాహం ద్వాదశం చైవ స్కాందం చాత్ర త్రయోదశం॥
చతుర్దశం వామనం చ కౌర్మం పంచదశం తథా।
మాత్స్యం చ గారుడం చైవ బ్రహ్మాండం చ తతఃపరం॥

విష్ణు...తృతీయాంశ ౬ అధ్యా. శ్లో. ౨౦-౨౩.

౨. మార్కండేయపురాణమునందు: —

శ్లో. అష్టాదశపురాణాని యాని ప్రాహ పితామహః।
బ్రాహ్మం పాద్మం వైష్ణవం (చ) శైవం, భాగవతం, (తథా)॥
(షష్ఠం భవే) న్నారదీయం, మార్కండేయం, (చసప్తమం।
ఆగ్నేయ, (మష్టమం ప్రోక్తం) భవిష్యం (నవమంతథా)॥
(దశమం) బ్రహ్మవైవర్తం లైఙ్గ (మేకాదశం స్మృతం)।
వారాహం (ద్వాదశం ప్రోక్తం) స్కాన్ద (మత్ర త్రయోదశం)॥
(చతుర్దశం) వామనంచ కౌర్మం (పంచదశం స్మృతం)।
మాత్స్యం చ గారుడం చైవ బ్రహ్మాండం వాయవీయకం॥
అష్టాదశపురాణానాం నామధేయాని యః పఠేత్।
త్రిసన్ధ్యం జపతో నిత్య మశ్వమేధఫలం లభేత్॥

మార్కం॥ ౧౩౬ అధ్యా. శ్లో. ౧-౫.

ఇట్లే యితరపురాణములందును గలవు. గ్రంథవిస్తరభీతిచే ఒకపురాణమునందుండిమాత్ర మీశ్లోకముల నుదాహరించుచున్నాము.

మత్స్యపురాణమునందు: —

౧. బ్రాహ్మం తద్దశసాహస్రం (౧౦) పురాణం పరికీర్తితం। ౧౩.
౨. పాద్మం తు పంచపంచాశత్సహస్రాణి (౫౫) నిగద్యతే॥ ౧౪
౩. యత్రాహ ధర్మా నఖిలాన్ తదుక్తం వైష్ణవం బుధైః।

త్రయోవింశతిసాహస్రం (౨౩) తత్పురాణం విదుర్బుధాః ॥ ౧౮
౪. యదేత ద్వాయవీయం స్యా ద్రుద్రమాహాత్మ్యసంయుతమ్,
ద్వాదశైవ సహస్రాణి (౧౨) పురాణం తదిహోచ్యతే ॥ ౨౦
౫. తద్వృత్తాంతోద్భవం లోకే తద్భాగవత ముచ్యతే।

* * * * *

అష్టాదశసహస్రాణి (౧౮) పురాణం తత్ప్రకీర్తితమ్ ॥ ౨౫
౬. పంచవింశత్సహస్రాణి (౨౫) నారదీయం తదుచ్యతే ॥ ౨౬
౭. పురాణం నవసాహస్రం (౯) మార్కండేయ మిహోచ్యతే ॥ ౨౯
౮. వసిష్ఠాయాగ్నినా ప్రోక్త మాగ్నేయం తత్ప్రచక్షతే।

* * * * *

తచ్చ షోడశసాహస్రం (౧౬) సర్వక్రతుఫలప్రదం ౩౧
౯. చతుర్దశసహస్రాణి (౧౪) తథా పంచశతానిచ।
భవిష్యచరితప్రాయం భవిష్యం తదిహోచ్యతే ॥ ౩౫
౧౦. తదష్టాదశసాహస్రం (౧౮) బ్రహ్మకైవర్త ముచ్యతే ॥ ౩౯
౧౧. కల్పితం లైంగ మిత్యుక్తం పురాణం బ్రహ్మణా స్వయం,
తదేకాదశసాహస్రం (౧౧) ఫాల్గున్యాం యః ప్రదాపయేత్ ॥ ౪౨
౧౨. విష్ణునాభిహితం క్షోణ్యై తద్వారాహ మిహోచ్యతే।

* * * * *

చతుర్వింశత్సహస్రాణి (౨౪) తత్పురాణ మిహోచ్యతే ॥ ౪౪
౧౩. స్కాన్దం నామ పురాణం తన్నిర్మమే సత్రయోదశం।
సహస్రాణాం శతం (౧౧౩) చైక మితి మర్త్యేషు వర్ణ్యతే ॥ ౪౮
౧౪. త్రివర్గ మభ్యధాత్తచ్చ వామనం తత్ప్రకీర్తితం।
*చతుర్దశసహస్రాణి (౧౪) కూర్మకల్పానుగం శివం ॥ ౫౧
౧౫. కూర్మంతుషట్సహస్రాణి (౬) లక్ష్మీకల్పానుషంగితం। ౫౩
౧౬. తన్మాత్స్య మితి జానీధ్వం సహస్రాణి చతుర్దశ,(౧౪) ౫౬
౧౭. అధికృత్యాబ్రవీద్విష్ణు ర్గారుడం తదిహోచ్యతే।
† తదష్టాదశకం చైవ (౧౮) సహస్రాణీహపఠ్యతే ॥ ౫౯
౧౮. తచ్చ ద్వాదశసాహస్రం (౧౨) బ్రహ్మాండం ద్విశతాధికం ॥ ౬౧

పురాణవర్ణన శ్లోకం...౭౧ మత్స్య॥ ౫౪ అధ్యాయము.

* పురాణం దశసాహస్రం † సప్తదశసహస్రాణి.

ఉపపురాణములు ౧౮:—సనత్కుమారీయము, నారసింహీయము, స్కందపురాణము, శివధర్మము, దౌర్వాసనము, నారదీయము, కాపిలము, మానవము, ఔశనసము, బ్రహ్మాండము, వారుణము, కాళికాపురాణము, లైంగము, సాంబము, సౌరము, పారాశర్యము, మారీచము, భార్గవము.

ఈ ౧౮ ఉపపురాణములు మునులు కొందఱు రచించిరటుల తెలియవచ్చెడిని. పురాణములందంతట సర్గము, ప్రతిసర్గము, వంశము, మన్వంతరము, వంశానుచరితము, అను పంచలక్షణము లుండును. శ్రీ కృష్ణభాగవతమునందు ౧౦ లక్షణములు కలిగియున్నవి.

ఈపురాణము లన్నియు సులభశైలియందుండి చదువరులకు సులభముగ అర్థము తెలిసికొన వీలుకలిగి చదువునప్పుడు చదువువారి మనస్సులను తమయందు లీనముగ చేసికొనుటకు వీలగునట్టి గుణము కలిగి యున్నవి. కావుననే పురాణములు స్త్రీశూద్రులకుగాను రచింపఁబడిన వని మనగ్రంథములం దున్నను ఈకాలపు బ్రాహ్మణాదిద్విజాతులు వేదమునందుకంటె పురాణములందు ఎక్కువప్రవేశమును పొందియున్నారు. పలువురు వానిని దేశభాషలలోనికి పరివర్తనముచేసి జనులకు సనాతనధర్మమునందు ఆసక్తిని కలిగించుచున్నారు. ఇట్టి పురాణములే లేకున్న మనయార్యుల శౌర్య, ధైర్య, గాంభీర్య, దాతృత్వాదిగుణములను మన మెఱుంగఁజాలక గాఢాంధకారమున మునిఁగి యుందుము. ఇట్టివానిని లోకమునందు వ్యాపింపఁజేసిన ఆంధ్రకవిపుంగవులకు కోటి పర్యాయము నమస్కారము నొసర్చి ప్రకృతమునకు దిగెదము.

ఈవిధమున ఆయాపురాణములం దొక్కొకవిశేష ముండును. భగవంతునియందు (అనఁగా నారాయణునియందు) నిష్ఠగలది శ్రీభాగవతము. భగవతి (అనఁగా పరాశక్తి) యందు నిష్ఠగలది దేవీభాగవతము. ఈరెండుగ్రంథములకు స్కంధములు ౧౨ శ్లోకములు ౧౮ వేలు అను లక్షణము సమానముగ నున్నది. శైవులు శాక్తులు శ్రీభాగవతము ఉపపురాణముగాని పురాణము గాదని పలికెదరు. వైష్ణవులు అట్లే వైకదేశులు అందులకు వ్యత్యయముగ వాదింతురు. ఉభయులవివాదమును తీర్చునట్టివాక్యము మాత్స్యపురాణమునఁ గలదు గాని ఆవాక్య

మునకు తమతమవాదములకు సంబంధించురీతిగ అర్థములు పొసగుబాటు చేసికొని వాదించుచున్నారు. పురాణములలో ఒకదానియందుండు కథకును మఱొకదానియందుండుకథకును విరోధము తోఁచినపుడు బ్రహ్మదినమునకు కల్పమని పేరు కావున అట్టికల్పములో మనదినచర్యలవలెనే బ్రహ్మయొక్క సృష్ట్యాదివ్యాపారములుకూడ నొకదాని కొకటి చాల సరిగా నుండుటయు కొన్ని భేదించుటయుఁ గలదు కావున కల్పభేదమునం దటుల జరిగె నని సమాధానముకూడ మాత్స్యపురాణమునఁ గలదు. కావున కథలను సాకల్యముగ నవగాహించుకొనక సమాధానక్రమము నెఱుంగక పురాణము లప్రమాణము లనుట పండితాదరణీయము కాదు.

శివ, విష్ణు, శక్తి, సూర్య, గణపత్యాది మతస్థులలో శివవిష్ణుపక్షములవారు తమతమ దేవతలమహిమను చెప్పుపురాణములు సాత్త్వికము లనియు తక్కినవి రాజసతామసములు కావున ముఖ్యప్రమాణములు కావనియు వాదింతురు. వీరొకరి నొకరాక్షేపించుకాలమున తమతమప్రతిపక్షమతస్థులను బౌద్ధు లనియు, పాషండు లనియు, కొన్నితావుల శూద్రాదులనుగను నిందింతురు. కాని మ్లేచ్ఛులతో విరోధము వచ్చినపుడు దేవతావాదు లందఱు ఏకగ్రీవముగ వాదింతురు. వేదవ్యాసులవారి పరమతాత్పర్య మేమనఁగా:—సచ్చిదానందస్వరూపుఁడై ఉపనిషత్ప్రతిపాద్యుఁడగు అద్వితీయ పరబ్రహ్మమునకు శివవిష్ణ్వాదిరూపము లన్నియు లీలలే కావున ఆలీలల నభినయించునట్టి వేదవ్యాసులవారు ఇతర దేవతా నిరసనపూర్వకముగ ప్రకృతదేవతను వర్ణించుట ఆయనయభిప్రాయము. కాని దూషింపవలయు ననుతలంపుచేత కాదు. ఈవిషయమును ఆయామతములం దభినివేశముగల పండితులు ఎఱుంగక తగవు లాడెదరు. మహావిద్వాంసులకే ఈవిధముగా నుండఁగా పశుప్రాయులగు పామరులకును మ్లేచ్ఛాదులకును ఈవిషయము తెలియ లేదని మనము చింతింపనక్కఱలేదు.

పురాణముల నెఱింగినవారికిని చదివినవారికి పౌరాణికులని పేరు. వారు మీమాంసకు లంగీకరించిన ప్రత్యక్ష, అనుమాన, ఉపమాన, శబ్ద, అర్థాపత్తి, అనుపలబ్ధులను ౬ ప్రమాణములు గాక సంభవము

ఐతిహ్యము అను ప్రమాణద్వయమునుకూడ అంగీకరించియున్నారు.

వేదములందుండు అర్థవాదవాక్యములను (అనఁగా ఫలస్తావకవాక్యములు) కథారూపమున పురుషప్రరోచనార్థము చెప్పఁబడి యుండుటచేత పురాణములు ౪ లక్షలశ్లోకములు కలిగి యున్నవి. పురాణములలో కొందరిమతమున నొకపురాణమునకు కొంతసంఖ్యయు, కొందఱిమతమున మఱొకవిధమగు సంఖ్యయు కలిగియుండుటచేత సంఖ్యలో ౪ లక్షలకు కొంచె మెచ్చుతగ్గు లుండును. పురాణములను గుఱించి తెలిసికొనఁదగిన సకల విషయములు మేము వ్రాసిన పురాణవిమర్శము నందు చూచునది.

ఈ మహాపురాణోపపురాణములు గాక బసవపురాణము, చన్నబసవపురాణము, కన్యకాపురాణము, అనునవి కలియుగమునఁ బుట్టినవి. పురాణములను వినువారికి సత్కర్మానుష్ఠాన ప్రీతిపూర్వకముగ నాలుగు పురుషార్థములు కలుగును.

ధర్మశాస్త్రము.

ధర్మమనఁగా యజమానునిమనస్సహితాత్మయందు సంస్కారరూపమున నుండుగుణము. దానికి సాధనముగ శ్రుతిస్మృతులందు విధించియున్నక్రియకూడ ధర్మమనఁబడును. అట్టిధర్మము సంధ్యావందనము మొదలు అశ్వమేధపర్యంతముగల క్రియాకలాపము. ఈక్రియలు నిత్యనైమిత్తికకామ్యము లనుపేర త్రివిధముగ వేదమునందు విధింపఁబడి యున్నవి. అయినను ఆవిధులను చేయునప్పుడు మనుజుఁ డుండవలసిననియమవిశేషములు వివరముగను విస్తృతముగను వేదములందు తెలుపఁబడి యుండలేదు. అందులకుగాను ధర్మశాస్త్రము లనఁబడుఅష్టాదశస్మృతులును ఉపస్మృతులును పుట్టినవి. వీనియందు మనుష్యులకు అహితములను కలుగఁజేయునట్టియు నరకరోగాదిదుఃఖములను కలుగఁజేయు బ్రహ్మహత్యాదు లధర్మములు కావున వానిని చేయకుఁడని బోధించుచు స్వర్గఆరోగ్యసుఖాదికమును కలుగఁజేయు జ్యోతిష్టోమాదికమును చేయుఁడని ధర్మమునందు ప్రవృత్తిని బోధించుచుండును. ఇంతియే గాక అట్టి సత్కర్మల నాచరించునప్పుడు కచ్ఛ ఊడకూడదు, శిఖాబంధనము వీడఁగూడదు పరిశుద్ధిగ నుండవలయును, ఆద్యంతముల నాచమింపవలయును

మున్నగు చిన్నచిన్న విషయములు గంభీరార్థములను తెలుపుటయే అభిప్రాయముగాఁ గలవేదములందు వివరించియుండనందున తాను బ్రహ్మముఖమునుండి వినుపించిన శ్రుతితాత్పర్యములకు అవిరోధముగ స్వాయంభువమనువు మున్నగు ౧౮ గురుచేత వారి హృదయమునందు ప్రవేశించి పరమాత్మయే స్మరింపఁజేసెను. కావుననే వీనికి స్మృతులని పేరు. వానిననుసరించి కొందఱు మునులు స్మరించినవి ఉపస్మృతు లనుపేర వెలయుచున్నవి.

మూలస్మృతులు. ౧౮

౧. స్వాయంభువమనుస్మృతి.	౧౦. కపిలస్మృతి.
౨. బృహస్పతిస్మృతి.	౧౧. పరాశరస్మృతి.
౩. వసిష్ఠస్మృతి.	౧౨. వ్యాసస్మృతి.
౪. కశ్యపస్మృతి.	౧౩. కాత్యాయనస్మృతి
౫. భారద్వాజస్మృతి.	౧౪. ఆపస్తంబస్మృతి.
౬. గౌతమస్మృతి.	౧౫. ఆశ్వలాయనస్మృతి.
౭. యాజ్ఞవల్క్యస్మృతి.	౧౬. కణ్వస్మృతి.
౮. భృగుస్మృతి.	౧౭. అత్రిస్మృతి.
౯. నారదస్మృతి.	౧౮. హారీతస్మృతి.

ఇట్టిస్మృతులను ఉపస్మృతులను అనుసరించి పురాణములందు జరిగిన దేవతాసంవాద ఋషిసంవాదాది వాక్యములను ఈస్మృతులకు మూలభూతములయిన శ్రుతివాక్యములను బాగుగ పరిశీలించి హేమాద్రి కమలాకరుఁడు మున్నగువారలు హేమాద్రి, నిర్ణయసింధువు, ధర్మప్రవృత్తి, స్మృతిరత్నమహోదధి, స్మృతిచంద్రిక, షట్కర్మచంద్రిక మున్నగు అనేకస్వతంత్రగ్రంథముల నొనర్చియున్నారు. మనుస్మృతికి వ్యాఖ్యానము కుల్లూకభట్టీయము యాజ్ఞవల్క్యస్మృతికి వ్యాఖ్యానము విజ్ఞానేశ్వరీయము, సరస్వతీవిలాసము, పరాశరస్మృతికి వ్యాఖ్యానము పరాశరమాధవీయము, ఆపస్తంబస్మృతికి వ్యాఖ్యానము ఉజ్వలదత్తీయము, ఇటులనే ఇతరస్మృతులకును వ్యాఖ్యానములు పుట్టియున్నవి.

ప్రతిస్మృతియందును ఆచారకాండము, ప్రాయశ్చిత్తకాండము,

వ్యవహారకాండము, అను ౩ భాగములు గలవు.

౧. వీనిలో ఆచారకాండమనునది బ్రాహ్మణాదిచండాలాంతజాతులను ౧౮ వర్ణములుగ నేర్పఱచి ఆయావర్ణములవారు ఆచరించుకొనవలసిన సాధారణధర్మములను సత్యమున్నగువానిని వచించి ముఖ్యజాతులగు బ్రహ్మక్షత్రియ వైశ్యులను బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, పారివ్రాజ్యముల నెడిర ఆశ్రమములుగా నేర్పఱిచి ఆయాయాశ్రమములందు ఆచరింపవలసిన స్నానసంధ్యాదివిధానములను చక్కఁగా బోధించును.

౨. చెప్పినవిధముగా ఆచరింపనందువలన కలిగినదోషములకు క్షమాపణోపాయములను బోధించుభాగమునకు ప్రాయశ్చిత్తకాండ మని పేరు.

౩. వది వ్యవహారకాండము:—దేశాధికారి న్యాయసింహాసనాసీనుఁడై తాను పరిపాలించు దేశమునందలి జనులు ఒకరిచే ఒకరు అన్యాయమును పొంది తగవులాడుచు తనసమీపమునకు రాఁగా నిష్పక్షపాతముగ విమర్శించి అన్యాయ మొనర్చినవారిని శిక్షించి న్యాయమార్గమువానిని రక్షించుటకు ఏర్పఱిచినవిధానమునకు వ్యవహారమని పేరు. ఈకాండమునందు వ్యవహార పదములు ౧౮.

౧. ఋణాదానము.	౧౦. ద్యూతసమాహ్వయము.
౨. నిక్షేపము.	౧౧. వాక్పారుష్యము.
౩. సీమావివాదము.	౧౨. దండపారుష్యము.
౪. స్వామిపాలవివాదము.	౧౩. సాహసము.
౫. అస్వామికీయము.	౧౪. విక్రయాసంప్రదానము.
౬. దత్తాప్రదానికము.	౧౫. సంభూయసముత్థానము.
౭. క్రీతానుశయము.	౧౬. స్తేయము.
౮. సమయానపకర్మము.	౧౭. స్త్రీసంగ్రహణము.
౯. వేతనాదానము.	౧౮. స్త్రీపుంసయోగము.

ఈ ౧౮ వ్యవహారపదములు.

ఈవ్యవహారమునకే ఈకాలమునందు వ్యాజ్యమనుపేరు వాడుకలో నున్నది. ఇవి యొక్కొక టనేకభేదములను పొందియున్నది. వీనిని రాజెల్లప్పుడు పరిశీలించుచు దుష్టనిగ్రహశిష్టపరిపాలనములు చేయవల

యును. ప్రజలు తాము పండించుకొనిన ఫలసాయములో ఆఱవ పాలు రాజుల కియ్యవలయు నని మనశాస్త్రములందుఁ గలదు. ఈవ్యవహార కాండమును గూర్చి వంగదేశీయపండితులు ప్రభుపోషితు లయి సకల విధ సందేహనివృత్తికిగాను జగన్నాథ తర్కపంచాననీయము, జీమూత వాహనీయము మున్నగు ప్రబలగ్రంథములను చేసియున్నారు. మఱియు ఒక్కొకయంశమునకుగాను దత్తకచంద్రిక, దత్తపుత్రమీమాంస మున్నగు గ్రంథము లనేకములు పుట్టియున్నవి. ఈధర్మములు, ౧ జాతిధర్మములు. ౨ దేశధర్మములు. ౩ కులధర్మములు. ౪ గుణధర్మములు. ౫ ఆపద్ధర్మములు అని ౫ విధములయి యొప్పుచున్నవి.

ఉపాంగములవివరము సమాప్తము.

ఉపవేదములు = ఆయుర్వేదము.

ఆయువు = అనఁగా మనుష్యాదిజీవులు బ్రతుకునట్టికాలము, వేదము = అనఁగా తెలుపునట్టిది. ఈశాస్త్రమును ప్రథమమున క్షీరసముద్రమును దేవాసురులు మథించినప్పుడు వారికి విష్ణువు అమృతము నిచ్చుటకయి క్షీరసముద్రపు, ధన్వ (అనఁగా తెర) యందు, తరి = తేలినందున "ధన్వంతరి" యనుపేరు వచ్చెను. అట్టిదేవవైద్యునిచేత రచింపఁబడినశాస్త్రము ఆయుర్వేద మని పిలువఁబడుచున్నది. ఆవేదమునకు హేతుస్కంధము, లింగస్కంధము, ఔషధస్కంధము, అని ౩ భాగములు గలవు. అందు ప్రథమభాగమునందు వాతపిత్తశ్లేష్మములనెడి శరీరస్థదోషత్రయముయొక్క ప్రకోపనహేతువులగు భక్ష్యవస్తువులను తెలిపియున్నారు. రెండవదియగు లింగస్కంధమునందు రోగచిహ్నములు తెలుపఁబడియున్నవి. మూఁడవదియగు ఔషధస్కంధమునందు రోగమును నివారింపఁజేయు ఔషధములు మున్నగు వానివివరము తెలుపఁబడియుండును. ఈగ్రంథము నాధారముగా చేసికొని సూర్యపుత్త్రిలగు, అశ్వినీదేవత లిద్దఱును కశ్యపుఁడు అత్రి మున్నగువారలును విశేషముగ వివరించుచు గ్రంథముల నొనర్చియున్నారు. అత్రియొనర్చిన వైద్యశాస్త్రమునందు కాకోలము, కాలకూటము, హాలాహలము, సౌరాష్ట్రికము, శౌక్లికేయము, బ్రహ్మపుత్రము, ప్రదీపనము, దారదము, వత్సనాభము,

అను నవవిధవిషములయొక్క యుత్పత్తిస్థానములు, లక్షణములు వినియోగములు చెప్పఁబడియున్నవి. ఇదేవిధముగ తక్కినగ్రంథములందు వృక్షలక్షణము, పర్వతధాతులక్షణము, ద్రవ్యగుణపాఠము, శరీరసప్తధాతులక్షణము, కషాయాదిలక్షణము, రోగనిదానలక్షణము మున్నగునవి వివరింపఁబడి యున్నవి. ఈతీరున గ్రంథజాలము వృద్ధిచెందుచుండఁగా యోగశాస్త్రనిర్మాణముచేత చిత్తమాలిన్యరూపమగు తమమును పోఁగొట్టి పిదప అనతరించి పతంజలియనంబడి మహాభాష్యము నొనర్చి వాఙ్మాలిన్యాదిరూపములగు దోషములను పోఁగొట్టిన ఆదిశేషుఁడే చరకశాఖాధ్యాయిపరంపరయం దవతరించుటచేత చరకనామమును వహించి వైద్యసంబంధమగు సకలవిషయములు కలసివచ్చునటుల చరకతంత్రమనియు, వైద్యక మనియు, వైద్యపాతంజలమని పేరుగల చికిత్సాసూత్రగ్రంథమును రచించెను. దీనికి సుశ్రుతుఁడు భాష్యము నొనర్చెను. ఆభాష్యమునకు పిదప మఱికొన్ని వ్యాఖ్యానములు పుట్టినవి. ఆవ్యాఖ్యానాదికము లన్నియు గ్రంథవిస్తరము గలిగి తర్కవ్యాకరణమీమాంసాశాస్త్రాదియుక్తిజటిలము లయి యుండి సాధారణులకు తెలిసికొనుటకు అశక్యము లయి యుండ విదర్భదేశాధీశుఁడగు భోజరాజు "రాజమృగాంక" మను యుక్తిగ్రంథము నొనర్చి యున్నాఁడు. అది యంతయు క్రోడీకరించి వాహటుఁడను గొప్పపండితుఁడు "అష్టాంగహృదయసంహిత" అను పేరుతో కల్పస్థానము, శారీరస్థానము మున్నగు ప్రకరణములు కల గ్రంథమును రచించెను. ఆగ్రంథమునకు కూడ అనేక వ్యాఖ్యానములు పుట్టియున్నవి. అవియు దురవగాహము లగుటచేత చింతామణి, బసవరాజీయము, గుణపాఠము అను గ్రంథములు పుట్టినవి. పైగ్రంథములను చదివి అర్థము చేసికొనఁజాలనివార లీగ్రంథపాఠముతోనే తృప్తిచెంది ఔషధప్రయోగాదులను చేసెదరు. ఈశాస్త్రమున కనుగుణముగా ధన్వంతరినిఘంటువు, షడ్రసనిఘంటువు, పర్యాయార్ణవము మున్నగునిఘంటువు లనేకములు గలవు.

అన్నిటికంటె వైద్యున కుండవలసినగుణము లేవి యనఁగా:— రోగియొక్క నాడిమున్నగు అష్టస్థానముల నిదానించుట, రోగనిశ్చయము మున్నగువానియందు క్షీరనీరవివేచనముచేయు హంసబుద్ధివలెనే వెంటనే

ఫలానికోగమని గ్రహించునట్టి సూక్ష్మబుద్ధి, అమృతహస్తత్వము, సత్యవాదిత్వము, తృష్ణ లేకుండుట అనునవి. ఇట్టివైద్యునకు శాస్త్రముకూడ తెలియునేని బంగారమునకు పరిమళము కలిగినరీతిగ ప్రకాశించును. ఈశాస్త్రము ననుసరించి చరించుటవలన ఆయురారోగ్యాధికము కలిగి వేదవిహితకర్మల ననుష్ఠించు సామర్థ్యము గలవాఁడగును. కావుననే వేద మనుప్రభువుయొక్క సమీపమున నుండుయువరాజునుగా దీనిని చెప్పవచ్చును. ఇందువలననే దీనికి ఉపవేదమనుమాట సిద్ధించినది. ఇది న్యాయ్యముగాని స్తుతికై చెప్పినది కాదు.

ధన్వంతరిరచించిన గ్రంథమునందలి ఔషధస్కంధమునఁ జెప్పిన యౌషధములు :—

భస్మములు, చూర్ణములు, లేహ్యములు, రసాయనములు, ఘృతములు, తైలములు, ద్రావకములు, ఘుటికౌషధములు, అంజనములు, కషాయములు, ఆసవములు అని ౧౧ విధములు.

౧. భస్మములు = అగ్నిపుటమువలన నగునవి.

౨. చూర్ణములు = వేర్వేఱువస్తువులపొడినొక్కటిగాఁగూర్చినవి.

౩. లేహ్యములు = పంచదార మున్నగువానిపానకమున వస్తువులఁగూర్చి వండినవి.

౪. రసాయనములు = లేహ్యలక్షణముకలిగి రససువర్ణములతో కూడి ఘుటికౌషధములు కొన్నికూర్చి వండునవి.

౫. ఘృతములు = కొన్నివస్తువులను నేతితో కూర్చి వండునవి.

౬. తైలములు = కొన్నివస్తువులను నూనెతోను, ఆముదముతోను చేర్చి వండినవి.

౭. ద్రావకములు = అగ్నియొక్క వేఁడిచేత వస్తువులనుండి గలిగినద్రవము.

౮. ఘుటికౌషధములు = భస్మములు, రసములు, వస్తువులు మున్నగునవి గూర్చి మర్దనము చేసినవి.

౯. అంజనములు = కన్నులకు కాటుకవలె చేయుకలికము మున్నగునవి.

౧౦. కషాయములు = వృక్షమూలములు, తీఁగెలు కూర్చి నీళ్ళతో మరగఁగాచి ఇచ్చునవి.

౧౧. ఆసవములు = పుష్పఫలపత్రాదులతో తైలకషాయముల తీరునగాని నిర్మలోదకసమ్మేళనమాత్రంబున పానకముగగాని దించినపరిమళద్రవములు. ఇవిరుచికరము లయి పానయోగ్యములుగ నుండి చల్లదనమును, తృప్తిని కొంచెము మత్తును, సంతోషసాహసములను పుట్టించును. కొన్నిమధురముగను, కొన్నిపుల్లగను, గుణరుచిభేదములతో నుండును.

కొన్నియౌషధములపేరు లిందు వివరింపఁబడును :—

భస్మములు :—సువర్ణభస్మము, రజతభస్మము, తామ్రభస్మము, నాగభస్మము, వంగభస్మము, ఇదేవిధముగ లోహ, రస, గంధక, శృంగ, అభ్రక, తాళక, సౌవీర, ఇంగిలీక, శిలాజిత్తు, తుత్థ, పాషాణ, మున్నగువానిభస్మములు ఈజాతియందు చేరును.

చూర్ణములు :—పంచాగ్నిచూర్ణము, చిత్రకాదిచూర్ణము, ఇట్లే బడబానల, మాణిమండ, ఊరీచ్యాది, తాలీస, ఏలాది, కర్పూరాది, పంచబాణ, భృంగ్యాది, నాగరాది చూర్ణములు, మున్నగునవి.

లేహ్యములు :—బింబార్ద్రకలేహ్యము, క్షుద్రాభయాది, చతుష్షష్ఠిమరీచ్యాది, కుసుమార్ద్రాది, పిప్పల్యాది, బిల్వాది, ఖండార్జిత, భల్లాతకి, కుండల్యాది, పరంగ్యాది, మదనకామేశ్వరి, మున్నగునవి.

రసాయనములు :—నారికేళరసాయనము, ఇట్లే గుడనాగాది, శిగ్రుపుష్పాది, చూతఫల, సుకుమార, భల్లాతకి, సుదర్శన, వారాహి, విళంగాది, అమృత, లోహ, రసాయనములు మొదలగునవి.

ఘృతములు :—అశ్వగంధాదిఘృతము, ఐలేయక, షట్ఫల, ఇట్లే దూర్వాది, పంచగవ్య, ఆర్ద్రిక, కదళీకంద, కల్యాణ, తండులీయక, కూశ్మాండఘృతము మున్నగునవి.

తైలములు :—భృంగామలకతైలము, ఇట్లే, శంఖపుంఖాది, లక్ష్మీనారాయణ, లాక్షాది, ధన్వంతరి, పంచార్క, పాశ్చాత్యనింబ, విషముష్టి, కేతకి, స్నుహార్క, వాతాంతక, పూతికా, భూనాగ; కర్పూర, మట్టి, మైనపుతైలములు మున్నగునవి.

ద్రావకములు :—శంఖద్రావకము, మహాద్రావకము మొదలగునవి,

ఘుటికౌషధములు :—అగ్నికుమారకము, త్రైలోక్యచింతామణి, మోహాంతకరసము, రాజమృగాంకము, పూర్ణచంద్రోదయము, బాలసూర్యోదయము, వసంతకుసుమాకరము, వాతరాక్షసము, వాతవిధ్వంసనము, చంద్రహాసము, చంద్రభావితరసము, కందర్పాంకురరసము, షణ్ముఖరసము, కాలాగ్నిరుద్రరసము, కాళికేశ్వరరసము, ప్రతాపలంకేశ్వరము, చాతుర్థికగామబాణము, విష్ణుచక్రము, విశ్వంభరము, బడబానలరసము, నారాయణరసము, మదనభైరవరసము, భార్గవరసము, జ్వరాంకుశము, స్వచ్ఛందభైరవి, సంజీవనిరసము, భూపతి, చింతామణి, జోగినీరసము, నవగ్రహచింతామణి, రసభూపతి, ఆనందభైరవి, ఆనందభైరవీరసము. అతిసారకుఠారము, త్రైలోక్యడంబరము, కాలవిధ్వంసనీరసము, గండభేరుండరసము, రాజచండీశ్వరరసము, ఏకమూర్తిరసము, ద్విమూర్తిరసము, త్రిమూర్తిరసము, యోగిరాజరసము, సర్వరోగాంతకము, సన్నిపాతభైరవి, అమృతసంజీవనీరసము, త్రినేత్రరసము, సన్నిపాతవిధ్వంసరసము, బ్రహ్మవటీరసము, మృత్యూత్థాపనరసము, పంచవక్త్రరసము, జయమంగళరసము, వీరభద్రరసము, హేమగర్భపోటలీరసము, గుల్మాదిరసము, శ్వాసకుఠారరసము, బాలార్కము, సూర్యావర్తిఘుటిక, శంఖవటి, దినేశభైరవీరసము మొదలగునవి.

అంజనములు :—నారికేళాంజనము, ఇట్లే వీరభద్ర, నీల, గరుడ, కపోత, కర్పూర, ప్రబోధ, బాలసూర్యోదయ, భైరవ, విజ్ఞాన, ప్రకాశ, దివ్య, హరిద్ర, మాయ, నేత్రామృత, సౌవీరాంజనము మొదలయినవి.

కషాయములు :—భార్గ్యాదికషాయము, ఇట్లే వాశాది, ద్రాక్షాది, శీతజ్వర, మహాపంచకోల, దురాలభాది, బలామూల, వాతజ్వర, శ్లేష్మజ్వర, ద్వంద్వజ్వర, దోషజ్వర, విషమజ్వరకషాయము మున్నగునవి.

ఆసవములు :— ద్రాక్షాసవము, చూతాసము, సురాసవము చెంగల్వాసవము, పద్మాసనము, రుద్రపత్రాసవము, సునాముఖపత్రాసవము మధ్వాసవము, శర్కరాసవము, తింత్రిణ్యాసవము, మున్నగునవి.

కర్కోటకవిషంబున భస్మముగాఁ జేయఁబడినవృక్షంబును కశ్యపుఁడు తనవైద్య ప్రభావమువలన మఱల చిగురించినట్లుల నొనర్చెనని భాగవత పురాణమునఁ గలదు.

ఆయుర్వేదమను నామమును పొంది ధన్వంతరిచేత పోషితమయిన మనహిందూవైద్యశాస్త్రమును అభ్యసించి తత్సహాయముచేత చేయఁబడినయౌషధములచేత కుదర్చఁజాలని వ్యాధియే లేదని మనఋష్యాదులు అభిప్రాయపడి శిష్యసంఘమున కుపదేశించుచుండిరి. ఇట్టియౌషధములు సర్వరోగనివారకములు. ఈయౌషధములు చేయుమార్గము లనేకములు మనవైద్యశాస్త్రములందు వివరింపఁబడియున్నవి. మనశాస్త్రములందిట్టి విషయములు అనేకము లున్నను మనవైద్యులు హృద్యులు గాక కుటిలు లయి కూరగాయవైద్యములకు లోనై తత్వానుసారంబుగ ననుపానములఁగూర్చి యౌషధముల నొసంగుమర్యాద తెలియక శాస్త్రాజ్ఞానముచేత తమకు సంభవించినయవివేకమును సైతము నెఱుంగక ఇతరులవైద్యగ్రంథములే శ్రేష్ఠము లని పలుకుట చాల విచిత్రమయ్యెడిని. ఇయ్యది తమమూఢతయొక్కదోషమునుగా నెఱుంగక శాస్త్రమునం దారోపించుచున్నారు. చక్కఁగ శాస్త్రముల నభ్యసించి సత్యవాక్యమున్నగుసుగుణములు కలిగి శాస్త్రములందు విధించినవిధముగా అలసులుగాక ఆచరించిన మనవైద్యముచేత కుదురనివ్యాధి యుండదు. మనదేశములోనివారలకు మనదేశపువస్తువులతో మనదేశపుతత్త్వ మెఱింగినమనప్రాచీను లొనర్చినవిధానములే సరియగుటౌషధము లని మఱొక్కపర్యాయము వచించి ఈవిషయమును సమాప్తిచేయుచున్నాము.

పాకశాస్త్రము.

ఈపాకశాస్త్ర మాయుర్వేదమునం దొకభాగమయి యున్నది. పూర్వకాలమునం దీవిషయమును బోధించుగ్రంథము లనేకము లుండెను. అందునలభీమపాకములు సుప్రసిద్ధములు. నలుఁడు భీముఁడు మొదలగుకొందఱు పాకవిద్యయందుఁ జక్కని నైపుణ్యము కలిగియుండిరని లోకములో గొప్పవాడుక గలదు. ఈపాకవిద్యయం దొకవైచిత్ర్యము గలదు. సమస్త

రోగములకు ఔషధము లేక యేభక్ష్యపదార్థములందు ఉప్పు, పులుసు, కారము, మున్నగువస్తువులను సూక్ష్మాధికములుగ ప్రయోగించిన ఔషధసమానములయి ఆరోగ్యము నిచ్చుచుండును. వివిధవస్తువులగుణముల నెఱింగి వానిపాకములందు గలసూక్ష్మములగురీతుల నెఱింగి యొనర్చువారు చేసినవంటకముల భుజించుటవలన నయ్యది బహురుచ్యమై పథ్యమై ఔషధప్రాయమై యారోగ్యము నొసంగును. షడ్రసములన్యూనాధికసమభేదములచేత నొక్కొకపదార్థమును ౧౮ విధములుగ నలమహారాజు వంటకము నొనర్చె నని వాడుక గలదు. భీమసేనుఁ డొకనాఁడు ధర్మజుఁడు పేరోలగమున నుండగా వచ్చి పాకశుద్ధి నందినచారును తెచ్చి త్రాగు మనిన నతండు సభాస్థలియందు ఆచారును గ్రహింప సంశయింపఁగా భీమసేనుఁడు కోపించి ఆచారును సభయందు పారఁబోయగా క్రిందఁబడినచారుయొక్క చినుకులు అచ్చటి స్తంభములందు సోకి స్తంభముయొక్క దారువు చిగిరించె నని వాడుక గలదు. అట్టి శాస్త్రగ్రంథములు నశించిపోవుటచేత ఇప్పటివారు బుద్ధిసూక్ష్మమువలన పాకము చేయువారిపారంపర్యము ననుసరించి ఏదోవిధంబుగ చేయుచున్నవారలే కాని శాస్త్రమర్యాదను తెలిసి చేయుచున్నటుల గనంబడదు. భక్ష్యపదార్థములపేళ్లు కొన్ని ఈక్రింద వ్రాయుచున్నారము.

అపూపములు, లడ్డువులు, దోసెలు, అంగరపూవులు, జొత్తరలు, చక్కిలములు, మణుగుబువ్వలు, మోరుండలు, అతిరసములు, అరిసెలు, మండిగెలు, పీసెలు, సుకియలు, అమృతకలశములు, సోగులు, చక్కెరబుడగలు, కరిజలు, రవిశంగాయలు, తేమనములు, పాలకాయలు, మినపపోకలు, మనోహరములు, గారెలు, బూరెలు, అప్పములు, పూరీలు, గూళ్లపాపిరలు, అంగరుల్లెలు, పేణీలు, నీరువత్తిగలు, మడతలు, పప్పుబూరెలు, సజ్జబూరెలు, ఆమవడలు, సరడాలు, బరిడిగవ్వలు, ఏలకికాయలు, వెన్నరిగెలు, నీటికుడుకులు, సకకుడుకులు, ముత్తెపుచిప్పలు, చంద్రకాంతములు, గరిజకాయలు, బెడదలు, గోదబిళ్లు, గూడుపరిగెలు, తేలుపరిగెలు, తేనెతొనలు, నవనీతంపుఘుటికలు, జంతికలు, జీడెలు, చేగోడీలు, కుడుములు, ఇడ్డెనకుడుములు, ముద్దకుడుములు, సిప్పట్లు, బొబ్బట్లు, జిల్లేడుకాయలు, ఉండ్రములు, మోదకములు, రొట్టెలు,

పాకపుచలిమిడికాయలు, చిమ్మిలుండలు, అప్పడములు, వడియములు, పెరుగువడియములు, ఉక్కెరలు, దధిపిండఖండములు, మున్నగుఅనేకవిధములగు భక్ష్యములు, కేసరీభాత్, పులగము, పరమాన్నము, ఘృతాన్నము, క్షీరాన్నము, దధ్యోదనము మున్నగు అన్నవిశేషములును, బహువిధములగు కూరలు, వేపుళ్ళు, పచ్చళ్ళు మొదలగువానిని చేయువిధము లన్నియు పాకశాస్త్రమువలన తెలిసికొనవచ్చును. ఈభక్ష్యములు, అన్నవిశేషములు మున్నగువానిని చేయునప్పుడు మంచివస్తువులను నిర్మలోదకములను పరిశుద్ధములగు భాండములను శుచియై ఉపయోగించుకొనుచుండవలయును.

అర్థవేదము.

అర్థము = అనఁగా పొందఁబడునది లేక కోరఁబడునది అగు భూమి మున్నగు ధనసాధనవస్తువు, ధనము, దానియొక్క, వేదమనఁగా పొందుటకు తగినయుపాయమును బోధించునది. ఇదియే అర్థశాస్త్రము, నీతిశాస్త్రము, రాజనీతియు, దండనీతియు, అనియు, చెప్పఁబడును. దీనియందు చెప్పఁబడుముఖ్యాంశములు రాజవిద్యలు.

రాజవిద్యలు ౪ విధములు :—

౧. అన్వీక్షికి = అనఁగా సాంఖ్యయోగతర్కశాస్త్రాదివిద్య.
౨. త్రయి = అనఁగా ఋగ్యజుస్సామాథర్వవేదములు.
౩. వార్త = అనఁగా కృషివాణిజ్యపాశుపాల్యములు.
౪. దండనీతి = అనఁగా చతురంగబలముల ననుసయించుట.

---

౧. ద్వైధీభావద్వయము :—స్వతంత్రము, పరతంత్రము.
౨. శక్తిత్రయము :—ప్రభుశక్తి, మంత్రశక్తి, ఉత్సాహశక్తి.
౩. దండత్రయము :— వధము, అర్థహరణము, పరిక్లేశము.
౪. సిద్ధిత్రయము :—ప్రభావసిద్ధి, మంత్రసిద్ధి, ఉత్సాహసిద్ధి.
౫. ఉదయత్రయము :—క్షయము, స్థానము, వృద్ధి, ఇదియే త్రివర్గము.

౬. భేదత్రయము :— స్నేహరాగాపనయనము, సాంఘర్షోత్పాదనము, సంతర్జనము.

౭. చతురంగములు :— ఏనుఁగులు, గుఱ్ఱములు, రథములు, కాల్బలము.

౮. రాజవిద్యలు :— అన్వీక్షికి, త్రయి, వార్త, దండనీతి.

౯. ఉపాయములు :— సామము, దానము, భేదము, దండము.

౧౦. సామపంచకము :— పరస్పరోపకారదర్శనము, గుణకీర్తనము, అన్యోన్యబంధుప్రవచనము, ఆయతిసంప్రదర్శనము, సాధువాదము.

౧౧. దానపంచకము :— సంప్రాప్తము, ఉత్సర్గము, సంప్రాప్తధనోత్సర్గము, స్వయంగ్రాహము, ప్రతిమోక్షము.

౧౨. పంచతంత్రములు :— భేదతంత్రము, పరీక్షాతంత్రము, విశ్వాసతంత్రము, వంచనాతంత్రము, మిత్రకార్యతంత్రము.

౧౩. అంగపంచకము :— సహాయము, సాధనోపాయము, దేశకాలవిభాగము, వినిపాతప్రతీకారము, సిద్ధి.

౧౪. యానపంచకము :— విగృహ్యాయము, సంధానము, సంభూయము, ప్రసంగము, ఉపేక్షము.

౧౫. అరిషడ్వర్గము :— కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మత్సరము.

౧౬. షడ్గుణములు :— సంధి, విగ్రహము, యానము, ఆసనము, ద్వైధీభావము, సమాశ్రయము.

౧౭. సప్తాంగములు :— స్వామి, అమాత్యుఁడు, సుహృత్తు, కోశము, రాష్ట్రము, దుర్గము, బలము.

౧౮. సభాసప్తాంగములు :— విద్వాంసులు, కవీశ్వరులు, వందులు, గాయకులు, పరిహాసకులు, ఇతిహాసకులు, పౌరాణికులు.

౧౯. సప్తసంతానములు :— తటాకము, ధననిక్షేపము, బ్రహ్మస్థాపనము, శివాలయము, వనము, కూపము, కృతి.

౨౦. సప్తవ్యసనములు :— స్త్రీ, ద్యూతము, వేఁట, సురాపానము, కఠినదండనము, పలుకుప్రల్లదవము, వ్యర్థముగ సొమ్మును దుర్వినియోగము చేయుట.

౨౧. సప్తోపాయములు :— సామము, దానము, భేదము, దండము, మాయ, ఉపేక్ష, ఇంద్రజాలము.

౨౨. అష్టవర్గములు :— కృషి, వాణిజ్యము, దుర్గము, సేతుబంధనము, ఖన్యాదానము, వనాదానము, శూన్యనివేశనము,

౨౩. అష్టైశ్వర్యములు :— దాసి, భృత్యుఁడు, సుతుఁడు, బంధువు, వస్త్రము, వాహనము, ధనము, ధాన్యము.

౨౪. అష్టభోగములు :— సతి, స్నానము, భోజనము, వస్త్రము, గంధము, పుష్పము, తాంబూలము, సంయోగము.

౨౫. ద్వాదశరాజమండలము :— అరి, మిత్రుఁడు, అరిమిత్రుఁడు, మిత్రమిత్రుఁడు, అరిమిత్రమిత్రుఁడు, పార్ష్ణిగ్రాహుఁడు, ఆక్రందుఁడు, ఆక్రందాసారుఁడు, పార్ష్ణిగ్రాహాసారుఁడు, విజిగీషుఁడు, మధ్యముఁడు, ఉదాసీనుఁడు.

౨౬. షోడశసంధులు :— కపాలసంధి, ఉపహారము, సంతానము, సంగతము, ఉపన్యాసము, ప్రతీకారము, సంయోగము, పురుషాంతరము, అదృష్టతరము, ఆదిష్టము, ఆత్మామిషము, ఉపగ్రహము, పరిక్రియ, ఉచ్ఛిన్నము, పరదూషణము, స్కంధోపనేయము.

౨౭. వింశతివిగ్రహములు :— రాజ్యము, స్త్రీ, స్థానము, దేశము, జ్ఞానము, ధనాపహారము, నందనము, మానము, విషయపీడ, జ్ఞానార్థము, ప్రభుశక్తి, మంత్రశక్తి, ఉత్సాహశక్తి, దైవము, మిత్రుఁడు, అవమానము, బంధువినాశము, భూతానుగ్రహవిచ్ఛేదము, మండలదూషణము, ఏకార్థాభినివేశము.

ఈచెప్పఁబడిన పదార్థము లన్నింటికి మొదట నొక్కొకసమూహమునకు సాధారణలక్షణమును, పిదప విశేషలక్షణమును, అవాంతరభేదములును, పిమ్మట దేనివలన నేది పుట్టినదో అట్టికార్యకారణభావములును, వానివినియోగక్రమములును సాంగముగ నీశాస్త్రమున వివరింపఁబడి యున్నవి.

శక్తిత్రయసంపన్నుఁడగు రాజు షాడ్గుణ్యచింతనరూపమగు మంత్రముచేత కర్తవ్యక్రియను నిశ్చయించుకొని యోగ్యతానుసారముగ

చతురుపాయములను ప్రయోగించుచు పరగ్లానిపూర్వకముగ తనకు అభ్యుదయమును కలుగఁజేసికొనుట నీతి యని పిలువఁబడును. సామాద్యుపాయత్రయమునకు పరుఁడు తనకు లోఁబడనియెడల చతుర్థోపాయమగు దండము నుపయోగింపవలయును. సామాద్యుపాయత్రయసాధ్యునియందు దండము నుపయోగించుట నీతివిరుద్ధ మనంబడును. కావున మంత్రులతోఁ గూడి స్వయముగ నాలోచించుకొని నిశ్చయించుకొనిన పిదప పరునకు తెలియురీతిగ ప్రవర్తింపవలయును. దమధాతువునల్లఁగాని దండధాతువువలనఁగాని దండశబ్దము పుట్టినది. ధాతువునకు శిక్షించుటగాని అడ్డగించుటగాని అర్థమగును. ఆధాతువుమీఁదఁ బుట్టినశబ్దము భావవ్యుత్పన్నము, కరణవ్యుత్పన్నము, కర్తృవ్యుత్పన్నము, అని త్రివిధము. అనఁగా దండించుట, దండనము, దండము.

భావార్థము :—దండించుట.

కరణము :—దండించుటకు సాధనమగు కఱ్ఱమున్నగువస్తువు.

కర్తృ :—దండించెడువాఁడు దండుఁడు.

ఈమూఁడుదండశబ్దములు ప్రకృతోపయోగములే, ఎట్లనఁగా :—

౧. వధదండము :—దండార్హుని కొట్టుట.

౨. అర్థహరణదండము :—దండ్యునివలన సొమ్ము దండుగ గొనుట.

3. పరిక్లేశము :— దండ్యుని చెఱసాలయం దుంచుట మున్నగునవి.

దండమున్నగు నాయుధసాధనములచే దండనక్రియను జరుపువారలుకూడ దండు లనిపించుకొనియెదరు. ఆదండశబ్దము చెడి తెనుఁగున దండు అని అనిపించుకొనుచున్నది. దండనసాధనములతో జరుపఁబడునది దండన, దండనక్రియ చేతనగు దండుయొక్క అధీనముగా నున్నందున ప్రజలు తమకు చోరాద్యుపద్రవములు రాకుండ నివారించుకొనుట కశక్తులయి తమసంరక్షణమునకుగా నైకమత్య మవలంబించి పండించినపంట మున్నగువానిలో నాఱవభాగమును విడిగా తీసి యుంచి సమర్థుఁడగువాని కిచ్చుచుండిరి. అతఁడే రాజు. ఇట్టిధనమును అంతయు ఒకచోట చేర్చి దండుయొక్క మొనగాండ్రకును, ప్రధానులు మున్నగు

వ్యవహారస్థులకును దండునకును జీతములుగా నిచ్చుచు వారిని కూడఁగట్టి వారివలన రాజకార్యములను నిర్వహించుచున్నాఁడు. వశము తప్పి దండార్హుఁడైనవానిని తగినరీతిగ దండించుచు న్యాయముగ ప్రజలను పాలించుచున్నాఁడు కాని ద్రవ్యలాభము అయినకొలఁది కామక్రోధాద్యరిషడ్వర్గములకు లోనై తెలివి తప్పి కామజంబులగు ద్యూతము, వేఁట, పానము, స్త్రీలు, క్రోధజములగు వాక్పారుష్యము మున్నగువ్యసనముల నంది "రాజ్యాంతే నరకం ధ్రువం" అను వచనమునకు గురి కాకూడదు. దండముయొక్క నీతి దండనీతి అనఁగా, ఆన్వీక్షకి, త్రయి, వార్త, అనులోకస్థితిహేతువులగు రాజవిద్యాత్రయముయొక్క యోగక్షేమార్థము దండును నయించుటకు సాధన మయిన నాల్గవరాజవిద్యయై వెలయుచున్నది. ఈ దండనీతివిద్య ఇదివఱకు లభించని రాజ్యమున్నగువానిని సంపాదించుటకును, ఉన్న రాజ్యమును రక్షించుకొనుటకును చాల సహాయము నొనర్చును. ఇటుల సురక్షితముగాఁ జేయఁబడినదానిని బ్రహ్మవేత్తలగు తపోవంతుల కుపయోగించుట కని ఎఱుఁగవలయును. ఈదండునకు (సేనకు) నాయకులగు దండాధిపతులు చతుర్ముఖబ్రహ్మయొక్క యజ్ఞములో మర్యాదాస్థాపకుఁడగు దండదేవునియొక్క అభిమానమున కాస్పదములయిన వ్యష్టిరూపములని ఎఱుఁగవలయును. ఈదండనీతివిద్యయొక్క సంప్రదాయ మంతయు మహాభారతశాంతిపర్వమునందు కథాద్వయముచేత వివరింపఁబడియున్నది. ఎట్లనఁగా :—

౧. భీష్ముఁడు దండము దేవస్వరూప మనుటకు చెప్పినయితిహాసము.

పూర్వకాలమునందు అంగదేశాధిపతియగు వసుహోముఁడను రాజు ధర్మపత్నీసమేతుఁడై హిమవత్పర్వతమునకుఁ బోయి అందు ముంజీపృష్ఠమను శిఖరమునందు సద్వృత్తిచేత కాలము గడపుచు మునులకు మాననీయుఁడై యుండెను. అతనిసమీపమునకు మాంధాతయను రాజు వచ్చి వినయపూర్వకముగ నమస్కరించి అతనిచేత సత్కరింపఁబడెను. తరువాత మాంధాత వసుహోమునితో తాను దండస్వరూపమును తెలిసికొనుటకై వచ్చితి నని ప్రార్థించి చెప్పఁగా వల్లెయని వసుహోముఁడు చెప్పఁదొడఁగెను. :—

బ్రహ్మ ఒకయజ్ఞము చేయఁదలఁచి తనకు సమానుఁడగు ఋత్విజుని గానక సహస్రసంవత్సరములు తప మొనర్చెను. ఇటుల తపస్సు చేయుచుండఁగా అతనికొకనాఁడు తుమ్ము వచ్చెను. ఆతుమ్మువలన క్షుతుఁడనువాఁడు పుట్టెను. అతనిని ఋత్విజునిగా నేర్పఱచుకొని ప్రజాపతి యజ్ఞము చేయుచుండఁగా, మర్యాదాస్థాపకముగా నుంచఁబడిన దండము కామచారి యగుటచేత నంతర్హిత మయ్యెను. దానివలన యజ్ఞక్రియాకలాపమునకు మర్యాద పోయి యజ్ఞవిఘ్నము సంభవించెను. ప్రజాపతి యందులకు చింతించి విష్ణుసమీపమునకుఁబోయి ఈస్థితిని విన్నవించెను. తరువాత బ్రహ్మయు విష్ణువును గలసి ఈశ్వరునిసమీపమునకుఁబోయి ఈవిషయమును విన్నవింపఁగా ఈశ్వరుఁడు వారియందు దయ కలిగి దండములేనందువలన లోకము కలతపడుచున్నవిషయమును చక్కఁగా నెఱింగి తనప్రభావమునే దండముగా కల్పించి దండనీతి కాశ్రయుఁడై ప్రకాశించెను. అప్పుడు ఋగ్వేదముమొదలుకొని యర్థశాస్త్రమువఱకుఁగల ౧౮ విద్యలలో దండనీతివిద్య ప్రధానమనియు తక్కిన ౧౭ విద్యలు తచ్ఛేషములనియు దండనీతివిద్యయొక్క విస్తారవివరణరూపము లనియు చెప్పి విష్ణువునకు అధీనముచేసెను. విష్ణువు బ్రహ్మకు మఱల దండనీతిని దయచేయఁగా బ్రహ్మయాగము సంపూర్ణమాయెను. సకలలోకములును సంతసించెను. పిదప విష్ణువీదండనీతిని అంతయు బ్రహ్మమనుమఁడును అంగిరసునికుమారుఁడు నగు బృహస్పతి కిచ్చెను. బృహస్పతి ఇంద్రమరీచుల కిచ్చెను. మరీచి భృగువున కిచ్చెను. భృగువు మునులనేకుల కుపదేశించెను. ఈదండదేవుఁడు శివస్వరూపియు విష్ణుస్వరూపియు నైయున్నాఁడు. దండనీతి వాణీలక్ష్మీగౌరు లనెడిశక్తిత్రయస్వరూపిణి. ఈదండదేవుఁ డాయుధముల ధరించి పాపాత్ములను దండించుచుపుణ్యాత్ములను రక్షింపుచుండును. పూర్వకాలమునందు దండనీతిగలరాజుండి ధర్మార్థములను విమర్శించుచుండలేదు. ఇఁక నేమన ధర్మమతమని వ్యవహరించుచు ఒకరికొక రుపద్రవకాలములందు రక్షకులుగా నుండికార్యములకు గతి నొనర్చుచుండిరి. క్రమక్రమముగ జనులందు లోభగుణము ప్రవేశించి అధర్మాసక్తులగుచుండఁగా ప్రజలకు రక్షకుఁడగువాఁడు లేక దీనస్థితిని పొందుచుండిరి. యజ్ఞయాగాదికర్మలు భూమియందు

లోపించెను. ఇంద్రాదిదేవతలకు హవిర్భాగములు శూన్యము లయ్యెను. హవిర్భాగాభావమువలన దేవతలు కలతఁజెంది బ్రహ్మదేవునిసమీపమునకు పోయి అతనితో మొఱఁబెట్టుకొనిరి. బ్రహ్మదేవుఁడు వారి కభయ మిచ్చి, స్వామ్యమాత్యసుహృత్కోశరాష్ట్ర, దుర్గబలములనెడు సప్తాంగరూపమగు నీతిశాస్త్రము పదార్థజాతములను నిర్మించి ధర్మార్థకామమోక్షము లను పురుషార్థచతుష్టయమునకు సాధక మగునటుల నొనర్చెను. పిదప శివకేశవులయనుగ్రహమున తానింతకుముందు శతసహస్రాధ్యాయవిస్తారముగ పొందిన దండనీతివిద్యను లోకమునందు వ్యాపింపఁజేయఁ దలఁచి శివుని ధ్యానించఁగా ఆపరమశివుఁడు బ్రహ్మలలాటమునుండి విశాలాక్షనామమున నావిర్భవించెను. ఆవిశాలాక్షుఁ డీదండవిద్యను గ్రహించి ఇట్టివిస్తృతగ్రంథమును అల్పాయుష్కులగు మర్త్యులు అభ్యసింపఁజాల రని తలంచి ౧౧ వేల అధ్యాయములతో వైశాలాక్ష మనుపేర గ్రంథమును సంగ్రహించెను. త్రివర్గములనుగుఱించియు బోధించియున్న ఈగ్రంథమునందు ధర్మశాస్త్రభాగమును స్వాయంభువమనువును, అర్థశాస్త్రభాగమును బృహస్పతియు, కామశాస్త్రభాగమును నందికేశ్వరుఁడును, మోక్షశాస్త్రభాగమును సనకాదులును గ్రహించిరి. అర్థశాస్త్రమును ఇంద్రుఁడు ౫ వేల అధ్యాయములుగను, బృహస్పతి ౩ వేల అధ్యాయములుగను సంక్షేపించెను. శుక్రుఁడు ఔశనస మనుపేరుతో ౧ వేయి అధ్యాయములుగా సంగ్రహించెను. పిదప మునీశ్వరులు కొందఱు రాఁబోవుమనుజులయసామర్థ్యమును గుర్తెఱింగి మూఁడునూఱు అధ్యాయములుగా సంగ్రహించిరి. పిదప అంగదేశాధిపతి యగు వసిష్ఠునికాలమునందు కామందకుఁడనువాఁడు ౧౦౦౦ శ్లోకములకు లోపుగా దండనీతిశాస్త్రమును సూత్రించెను. ఈగ్రంథమునందుండు సర్గలు ౨౦.

౧. ఇంద్రియజయాధ్యాయము.
౨. విద్యాసముద్దేశము.
౩. ఆచార్యవ్యవస్థ, దండనీతి.
౪. సప్తప్రకృతిభాగము.
౫. సేనాధర్మము.
౬. కంటకశోధనవిధి.
౭. ఆత్మరక్షణవిధి.
౮. మండలవికల్పము.
౯. సంధివికల్పము.
౧౦. విగ్రహవికల్పము.

బ్రహ్మ ఒకయజ్ఞము చేయఁదలఁచి తనకు సమానుఁడగు ఋత్విజుని గానక సహస్రసంవత్సరములు తప మొనర్చెను. ఇటుల తపస్సు చేయుచుండఁగా అతనికొకనాఁడు తుమ్ము వచ్చెను. ఆతుమ్మువలన క్షుతుఁడనువాఁడు పుట్టెను. అతనిని ఋత్విజునిగా నేర్పఱచుకొని ప్రజాపతి యజ్ఞము చేయుచుండఁగా, మర్యాదాస్థాపకముగా నుంచఁబడిన దండము కామచారి యగుటచేత నంతర్హిత మయ్యెను. దానివలన యజ్ఞక్రియాకలాపమునకు మర్యాద పోయి యజ్ఞవిఘ్నము సంభవించెను. ప్రజాపతి యందులకు చింతించి విష్ణుసమీపమునకుఁబోయి ఈస్థితినివిన్నవించెను. తరువాత బ్రహ్మయు విష్ణువును గలసి ఈశ్వరునిసమీపమునకుఁబోయి ఈవిషయమును విన్నవింపఁగా ఈశ్వరుఁడు వారియందు దయ కలిగి దండములేనందువలన లోకము కలతపడుచున్నవిషయమును చక్కఁగా నెఱింగి తనప్రభావమునే దండముగా కల్పించి దండనీతి కాశ్రయుఁడై ప్రకాశించెను. అప్పుడు ఋగ్వేదముమొదలుకొని యర్థశాస్త్రమువఱకుఁగల ౧౮ విద్యలలో దండనీతివిద్య ప్రధానమనియు తక్కిన ౧౭ విద్యలు తచ్ఛేషములనియు దండనీతివిద్యయొక్క విస్తారవివరణరూపము లనియు చెప్పి విష్ణువునకు అధీనముచేసెను. విష్ణువు బ్రహ్మకు మఱల దండనీతిని దయచేయఁగా బ్రహ్మయాగము సంపూర్ణమాయెను. సకలలోకములును సంతసించెను. పిదప విష్ణువీదండనీతిని అంతయు బ్రహ్మమనుమఁడును అంగిరసునికుమారుఁడు నగు బృహస్పతి కిచ్చెను. బృహస్పతి ఇంద్రమరీచుల కిచ్చెను. మరీచీ భృగువున కిచ్చెను. భృగువు మునులనేకుల కుపదేశించెను. ఈదండదేవుఁడు శివస్వరూపియు విష్ణుస్వరూపియు నై యున్నాఁడు. దండనీతి వాణీలక్ష్మీగౌరులనెడిశక్తిత్రయస్వరూపిణి. ఈదండదేవుఁ డాయుధముల ధరించి పాపాత్ములను దండించుచుపుణ్యాత్ములను రక్షింపుచుండును. పూర్వకాలమునందు దండనీతిగలరాజుండీ ధర్మార్థములను విమర్శించుచుండలేదు. ఇఁక నేమన ధర్మమతమని వ్యవహరించుచు ఒకరికొక రుపద్రవకాలములందు రక్షకులుగా నుండికార్యములకు గతి నొనర్చుచుండిరి. క్రమక్రమముగ జనులందు లోభగుణము ప్రవేశించి అధర్మాసక్తులగుచుండఁగా ప్రజలకు రక్షకుఁడగువాఁడు లేక దీనస్థితిని పొందుచుండిరి. యజ్ఞయాగాదికర్మలు భూమియందు

లోపించెను. ఇంద్రాదిదేవతలకు హవిర్భాగములు శూన్యము లయ్యెను. హవిర్భాగాభావమువలన దేవతలు కలతఁజెంది బ్రహ్మదేవునిసమీపమునకు పోయి అతనితో మొఱఁబెట్టుకొనిరి. బ్రహ్మదేవుఁడు వారి కభయమిచ్చి, స్వామ్యమాత్యసుహృత్కోశరాష్ట్ర, దుర్గబలముల నెడు సప్తాంగరూపమగు నీతిశాస్త్రము పదార్థజాతములను నిర్మించి ధర్మార్థకామమోక్షము లను పురుషార్థచతుష్టయమునకు సాధక మగునటుల నొనర్చెను. పిదప శివకేశవులయనుగ్రహమున తానింతకుముందు శతసహస్రాధ్యాయవిస్తారముగ పొందిన దండనీతివిద్యను లోకమునందు వ్యాపింపఁజేయఁ దలఁచి శివుని ధ్యానించఁగా ఆపరమశివుఁడు బ్రహ్మలలాటమునుండి విశాలాక్షనామమున నావిర్భవించెను. ఆవిశాలాక్షుఁ డీదండవిద్యను గ్రహించి ఇట్టివిస్తృతగ్రంథమును అల్పాయుష్కులగు మర్త్యులు అభ్యసింపఁజాల రని తలంచి ౧౦ వేల అధ్యాయములతో వైశాలాక్షమను పేర గ్రంథమును సంగ్రహించెను. త్రివర్గములనుగుఱించియు బోధించియున్న ఈగ్రంథమునందు ధర్మశాస్త్రభాగమును స్వాయంభువమనువును, అర్థశాస్త్రభాగమును బృహస్పతియు, కామశాస్త్రభాగమును నందికేశ్వరుఁడును, మోక్షశాస్త్రభాగమును సనకాదులును గ్రహించిరి. అర్థశాస్త్రమును ఇంద్రుఁడు ౫ వేల అధ్యాయములుగను, బృహస్పతి ౩ వేల అధ్యాయములుగను సంక్షేపించెను. శుక్రుఁడు ఔశనసమను పేరుతో ౧ వేయి అధ్యాయములుగా సంగ్రహించెను. పిదప మునీశ్వరులు కొందఱు రాఁబోవుమనుజులయసామర్థ్యమును గుర్తెఱింగి మూఁడునూఱు అధ్యాయములుగా సంగ్రహించిరి. పిదప అంగదేశాధిపతి యగు వసిష్ఠునికాలమునందు కామందకుఁడనువాఁడు ౧౦౦ శ్లోకములకు లోపుగా, దండనీతిశాస్త్రమును సూత్రించెను. ఈగ్రంథమునందుండు సర్గలు ౨౦.

౧. ఇంద్రియజయాధ్యాయము.
౨. విద్యాసముద్దేశము.
౩. ఆచార్యవ్యవస్థ, దండనీతి.
౪. సప్తప్రకృతిభాగము.
౫. సేనాధర్మము.
౬. కంటకశోధనవిధి.
౭. ఆత్మరక్షణవిధి.
౮. మండలవికల్పము.
౯. సంధివికల్పము.
౧౦. విగ్రహవికల్పము.

౧౧. యానవిధి. ౧౬. యాత్రావిధి.
౧౨. మంత్రవికల్పము. ౧౭. స్కంధావారనివేశవిధి.
౧౩. దూతవికల్పము. ౧౮. ఉద్యోగవిధి.
౧౪. ప్రకృతివ్యసనవిభాగము. ౧౯. యుద్ధసన్నాహవిధి.
౧౫. రాజవ్యసనభేదము. ౨౦. వ్యూహవిభాగాది.

వీనియందు మఱికొన్ని యంశములు కూడ చేరి యున్నవి.

ఈకలియుగమునందు యుధిష్ఠిరశకములో ౧౧౧౫ సంవత్సరముల కాలమునందు విష్ణుగుప్తుఁడు, మల్లనాగుఁడు, కౌటిల్యుఁడు, అనునామాంతరములుగల చాణక్యుఁడను బ్రాహ్మణుఁడు చంద్రవంశపుతుదిరాజగు నందుఁడను క్షత్రియోత్తముని పట్టాభిషేకానంతరమునందు మాయోపాయములచేతఁ జంపించి చంద్రగుప్తుఁడనుశూద్రుని రాజునుగా చేసెను. పిదప తానొకనీతిశాస్త్రమును చేసెను. ఆశాస్త్రమునకు లక్ష్యభూతముగ నందునిప్రధానమంత్రియు, రాజభక్తిగలవారిలో ఉత్తముఁడును స్వామిద్రోహి యగుచాణక్యుని చంపి తనప్రభుభక్తిని వెల్లడిచేయుటకుగాను అదృశ్యుఁడై యనేకమాయోపాయముల నొనర్చుచున్న రాక్షసుని తననీతిప్రభావముచేత చంద్రగుప్తునిచేత మరణాంతశిక్షకు లోఁబఱిచి వశవఱుచుకొని పరస్పరాలింగనముల నొనర్చుకొని ఆరాక్షసునే చంద్రగుప్తునకు మంత్రిగా నొనర్చెను. ఇతనినీతిశాస్త్రప్రయోగమును రాక్షసుఁడు మెచ్చుకొనెను. ఈచాణక్యరాక్షసులనుగూర్చిన కథయంతయు ముద్రారాక్షసమనుపేరుగల నాటకమునందు సమగ్రముగ వర్ణింపఁబడియున్నది. ఇట్టినీతిశాస్త్రమే పంచతంత్ర హితోపదేశము లనెడి ప్రకరణములయందుఁ గూడ వెలయుచున్నది. ప్రకృతమున ఔశనసము మున్నగు నీతిశాస్త్రములు వాడుకలో లేవు. కామందకీయముమాత్ర మరుదుగా వాడఁబడుచున్నది. భారతమునందు విదురనీతులు, భీష్మనీతులు, మున్నగుతావులందును శుక్రబృహస్పత్యాది మతభేదములతో కొంతవఱకు నీతిశాస్త్రము విశకలితముగాఁ గలదు. ఏవిధముగానైనను ధనమును సంపాదించవలయునని అక్కడక్కడ బోధించుచున్న ఈనీతిశాస్త్రము వైదికకర్మలకు విరోధము గదా! ఇట్టియర్థశాస్త్రమును ఉపవేదముగా గ్రహించుట

ఎట్లని సందేహించినను వేదవిహితములగు యజ్ఞాదిక్రియలకు వలయు దక్షిణలు, ఆజ్యము, చరువు, పురోడాశము, క్షీరాదులు, ద్రవ్యసాధ్యములు గాని ఇతరసాధ్యములు కావు. అట్టియర్థమును సాధించుటకయి యుపాయమును బోధింపుచు వేదోపకారక మగుటచేత ఉపవేద మని అనిపించుకొనును.

కామము.

కామము = అనఁగా మనస్సు మొదలగు ఇంద్రియములచేత నపేక్షింపఁబడు విషయానుభవసుఖమును గోరుట. ఇది మన్మథదేవతాకమయి ధర్మార్థములకంటె నిహపరలోకసాధకమయి మోక్షకరంబయి యుండును. శ్రీకృష్ణులవారు భగవద్గీతలయం దీవిధమున వచించియున్నారు:—

"శ్లో. బలం బలవతాం చాహం కామరాగవివర్జితమ్ ।
ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ ॥"

భగవద్గీత. ౭. ౧౧.

ధర్మశాస్త్రావిరుద్ధముగ భూతములందుఁగల కామము భగవత్స్వరూప మని సిద్ధించుచున్నది. స్వకాంతయందు ఋతుకాలగమనము వలనఁ గలిగినసంతానము పరలోకప్రాప్తికి సాధనమగుచున్నది. పుత్త్రుఁడనఁగా "పున్నామ్నో నరకా త్త్రాయత ఇతి పుత్త్రః" నరకబాధనుండి రక్షించువాఁడని యర్థము. పుత్త్రసంతతివలన పుణ్యలోకము కలుగువిషయమును భారతము ఆదిపర్వమునందు పాండురాజుకథవలనను, జరత్కారునికథవలనను మనము తెలిసికొనవచ్చును.

పాండుభూపాలుఁడు శతశృంగపర్వతంబునందు తపంబు సలుపుచుండి యొకనాఁడు దివ్యవిమానము లెక్కి వచ్చుచుఁ బోవుచున్నట్టియు, బృందారకబృందములు నిండియున్నస్వర్గలోకమార్గంబున పుణ్యలోకంబులకనాయాసంబుగ నుత్తరాభిముఖులగుచు నరుగుమునులం గాంచి మీ రెచటికేఁగెదరు అనఁగా వారు నేఁడమవస కావున బ్రహ్మాండమునందుండు మునులును పితరులును బోవుచున్నారు. మేమును అందులకుఁ బోవుచున్నా మని పలికి పోవుచుండిరి. 'పాండురాజును భార్యాద్వయస

మేతుఁడై వారివెంట నడువఁజొచ్చెను. అతనిం గాంచి మునులు "రాజా! నీవు సుకుమారుఁడవు. దుర్గమం బగునీదేవమార్గమున కేల వచ్చెద"వని వారింపఁగా పాండుభూపాలుఁడు "అపుత్రస్య గతి ర్నాస్తి" యనువేద వచనంబున సంతానరహితులగు మునులకుఁగూడ నీమార్గంబు దుర్గమం బన మునిశాపంబున అపుత్త్రిండ నగు నాకెట్లు గమ్యమని చింతించుచు మునీశ్వరుల బ్రార్థింపఁగా వారు యోగబలంబున సర్వమును విచారించి కొలఁదికాలములో నీకు దేవతానుగ్రహంబువలన సంతానము కలుగు ననియు దానిచేత పుణ్యలోకసుఖంబు ననుభవింపఁగల వనియు చెప్పినట్లు గలదు.

జరత్కారుఁ డనుమునిపుత్త్రిని ఆతనిపితృదేవతలు గాంచి ఆశ్రమచతుష్టయములో గృహస్థాశ్రమము ముఖ్యమయినది కావున నీవీయాశ్రమము నొంది సంతానవంతుఁడనయి మాకు పుణ్యలోకసుఖంబును కలుగఁజేయు మని చెప్పినటుల నున్నది.

కాశీఖండమునందు విశ్వానరునికథయందు గృహస్థాశ్రమము శ్రేష్ఠమని చెప్పఁబడి యున్నది. గ్రంథస్థములగు ఇట్టికథలను విశ్వసించి నిత్యనైమిత్తికకర్మంబుల నొనర్చుచు స్వభార్యయందు కామశాస్త్రానుసారంబుగ విషయానుభవ మనుభవించుచు పరదారరతి మున్నగు నిషిద్ధకార్యముల పరిత్యజించుట ఇహపరలోకసుఖదాయకము.

ఇట్లు చరించుటవలన తానాచరించు కర్మలఫలము పరమేశ్వరార్పణ మగుచుండుటచేత చిత్తశుద్ధికలిగి మనఃప్రసన్నతకలిగి చతుర్థపురుషార్థమగు మోక్షము సిద్ధించుటలో సందియము లేదు.

ఈశాస్త్రోత్పత్తిక్రమము అర్థవేదభాగమునందు చెప్పినవిధముగా బ్రహ్మలలాటమునందు పుట్టినవిశాలాక్షునివలన చేయఁబడిన వైశాలాక్షమను దండనీతిశాస్త్రములో నొకభాగమయిన కామశాస్త్రము కృతయుగమునందు ౧౦౦౦ అధ్యాయములుగ సంగ్రహింపఁబడెను. త్రేతాయుగమునందు శ్వేతకేతుమహాముని చేత ౫౦౦ అధ్యాయములుగ సంగ్రహింపఁబడెను. ద్వాపరయుగమున బాభ్రవ్యమహాముని చేత ౧౫౦ అధ్యాయములుగ సంక్షేపింపఁబడెను. పిదప దత్తక, చారాయణ, సువర్ణనాభ, ఘోటకముఖ, గోనర్దీయ, ఘోణికాపుత్ర, కూచిమార,

మునులచేత వైశిక, సాధారణ, సాంప్రయోగిక, కన్యాసంప్రయుక్త, భార్యాధికార, పారదారిక, ఔపనిషదికములను సప్తాధికరణములుగ బాభ్రవ్యునిచేత నేర్పఱచి చెప్పఁబడినవాని నొక్కొక్క రొక్కొక్క యధికరణమునుమాత్ర మందుకొని కొందఱు విస్తారముగను, కొందఱు సంక్షేపముగను సూత్రములను రచించుటవలన నుత్సన్నప్రాయమైన కామసూత్రమును చాణక్యుఁడే (వాత్స్యాయనుఁడను నామాంతరముతో) (ముప్పదినాలుగధ్యాయములుగల సప్తాధికరణశాస్త్రమును రచించెను. ఈశాస్త్రమునకు, వజ్రఖడ్గధరాచార్యభాష్యము, భాస్కరనృసింహశాస్త్రికృతవృత్తియు, జయమంగళవ్యాఖ్యయు పుట్టియున్నవి. పిదప నీగ్రంథము ననుసరించి కొక్కోకము, రతిరహస్యము, అనంగరంగము, కామకళానిధి మున్నగుశ్లోకగ్రంథములు పుట్టియున్నవి.

ఈశాస్త్రమునందుఁగల స్త్రీపురుషభేదములు, జాతిభేదములు, దూతీభేదములు, నఖక్షతములు, దంతక్షతములు, చుంబనములు, ఆలింగనములు, చిహ్నములు, అవస్థలు, రతిధ్వనులు, బంధములు, మున్నగువానిపేరు లీక్రిందవ్రాయఁబడును.

౧. నాయకత్రయము :—దేవనాయకుఁడు, మనుష్యనాయకుఁడు, ఉభయనాయకుఁడు.

౨. పురుషజాతిచతుష్టయము :—పాంచాలుఁడు, కూచిమారుఁడు, భద్రుఁడు, దత్తుఁడు.

౩. అవాంతరజాతిత్రయము :—శశజాతి, వృషభజాతి, తురగజాతి.

౪. శృంగారనాయకచతుష్టయము :—అనుకూలుఁడు, దక్షిణుఁడు, ధృష్టుఁడు, శఠుఁడు.

౫. నాయకసఖులు :—విటుఁడు, విదూషకుఁడు, పీఠమర్దుఁడు, చేటుఁడు.

౬. స్త్రీజాతులు :—పద్మిని, చిత్రిణి, శంఖిని, హస్తిని.

౭. అవాంతరజాతులు :—హరిణీజాతి, తురగి, హస్తిని.

౮. ప్రకృతిత్రయము :—శ్లేష్మప్రకృతి, పైత్యప్రకృతి, వాతప్రకృతి.

౯. ద్వాదశసత్వలు :—దేవసత్వ, మనుజసత్వ, [illegible]సత్వ, యక్షసత్వ, గంధర్వసత్వ, పిశాచసత్వ, కాకసత్వ, వానరసత్వ, గార్ధభసత్వ, మునిసత్వ, రాక్షససత్వ, కిన్నరసత్వములు.

దేశస్త్రీలు :—లాట, ఆంధ్ర, కోసలోత్తర, పాటల, మహారాష్ట్ర, ద్రవిడ, వంగ, గౌళ, కామరూప, ఉత్కల, కర్ణాట, మళయాళ, అంగ, ఘూర్జర, బాహ్లీక, సింధు, అవంతి, అనూప, మలయ, సౌవీర, పౌండ్ర, కాశ్మీర, గాంధార (దేశస్త్రీలు)

యౌవనభేదములు :—౭వ సంవత్సరము మొదలు. ౮ వఱకు మొలకజవ్వనము, కన్యక.

	౯ వ	,,	లేతజవ్వనము, గౌరి.
	౧౨వ	,,	నెరజవ్వనము, బాల.
	౨౦వ	,,	నిండుజవ్వనము, ముగ్ధ.
	౩౦ వ	,,	మించుజవ్వనము, విదగ్ధ.
	౪౦ వ	,,	బలజవ్వనము, ప్రగల్భ.
	౫౦ వ	,,	పీకుజవ్వనము. ఇచ్ఛామతి.
మతాంతరము :—	౧౬వ సంవత్సరమువఱకు		బాల.
	౩౦ వ సంవత్సరమువఱకు		యౌవని.
	౫౦ వ	,,	ప్రౌఢ.
	౧౧౦వ	,,	లోల.

దూతీచతుష్టయము :—సారిక, చతురిక, సహాసంచారిక, దూతిక. ఇందులకు మతాంతరములు 3 గలవు. అందు:—

మొదటితరములో ౬ రు :—ప్రాతివేశిని, శిల్పిని, కారువు, లింగిని, సఖి, తనుప్రజాత.

౨. వ దానిలో ౮ రు :—ప్రహిత, ఉద్విహిత, పత్రహారి, భావక, పత్రికా, మూక, స్వయం, భావదూతిక.

3. వ దానిలో ౧౬ రు :—బానిసె, కన్యక, చెలికత్తె, విధవ, చాకలది, గంధమమ్మునది, పువ్వులమ్మునది, మాఱుఁదల్లి, ఇంటిపెత్తనకత్తె, నీళ్ళమ్మకొనునది, చిత్తరువులువ్రాయునది, భార్య, రతిప్రవేశముగలది, కథలుచెప్పునది, చిలుక, గోరువంక.

చతుర్విధప్రీతులు :—అభిమానప్రీతి, విభవప్రీతి, సత్యశప్రీతి, విషయప్రీతి.

మోహచతుష్టయము :—లజ్జామోహము, విభవమోహము, కరుణామోహము, నిజమోహము.

మతాంతరము :—ఉత్తమము కూర్మమోహము, మధ్యమము మత్స్యమోహము, అధమము మృగమోహము.

జాతి.	అనుకూల పురుషుఁడు.	ఇష్టమగు జాము.	ఇష్టమగు బంధములు.	కళాస్థానము	ప్రియతిథులు	దేవతా స్త్రీ మనుష్యస్త్రీ.
పద్మిని.	పాంచాలుఁడు.	౪, వజాము.	పంకజాసనము.	పెదవులు, నాభి, తొడ	మంచితిథి.	శచి దేవతాస్త్రీ రుక్మిణి మనుష్య
చిత్రిణి.	కూచిమారుఁడు.	తొలిజాము.	నాగరాఖ్యము.	నొసలు, ముంగురులు కన్నులు.	౨,౪,౫,౬, ౮,౧౦,౧౨ తిథులు.	మేనక దేవతా ద్రౌపదిమనుష్య
శంఖిని.	భద్రుఁడు.	౩వ, జాము.	వేణుదారణము.	పెదవి, పిక్కలు, చెక్కులు.	౩౦,౧,౧౧,౧౩, ౧౪,తిథులు	తార, దేవతా సత్యభామ, మ
హస్తిని.	దత్తుఁడు.	౨ వజాము.	స్కంధపాదయుగము.	కుచములు, కక్షులు.	౩,౭,౯,౧౫ తిథులు.	తిలోత్తమ దేవ రాధ, మనుష్య

బంధములు:—ఉత్తానకరణంబులు, తిర్యక్కరణములు, స్థితకరణములు, ఉత్థితకరణములు, వ్యానకరణములు, విపరీతకరణము అనిబంధములు ఆరువిధములు. ఇందు మొదటి ౫ ను పురుషకృత్యములు, ౬ వది స్త్రీయొనర్చునది.

ఉత్తానకరణబంధములు ౪౧ :—గ్రామ్యము, నాగరాఖ్యము, ఉత్ఫుల్లకము, విజృంభితము, ఇంద్రాణికము, ఇంద్రకము, పార్శ్వసంఘటితము, ఉత్తానసంఘటితము, పీడితము, వేష్టితము, బాడబికము, ఉద్భగ్నకము, ఉరస్ఫుటనము, అర్ధాంగనిపీడితము, జృంభితము, ప్రసారితము, వేణువిధారితము, శూలచితము, కార్కటకము, ప్రేంఖాయితము, పద్మాసనము, అర్ధపద్మాసనము, బంధురితము, నాగపాశము, సంయమ

నము,కూర్మకము, పరివర్తనము, నిపీడితము,సమపాదము, త్రివిక్రమము, వ్యోమపదము, స్మరచక్రము, అవిదారితము, సౌమ్యము, అజృంభితము, నౌకాఖ్యము, ధనుర్బంధము, కరపాదము, సాచీముఖము, అర్ధచంద్రము, ఉపాంగము.

౨ తిర్యక్కరణబంధములు ౮:— సముద్గకము, పరివర్తితము, సమాంగము, అభిత్రికము, సంపుటము, వేణుకాఖ్యము, కుక్కుటము, మానితము.

౩ స్థితికరణబంధములు ౮:— యుగపదము, వితర్దితము, మార్కటము, ఘట్టితము, సమ్ముఖీకరణము, ప్రస్ఫుటము, ఉద్గ్రీవము, జాఘనము.

౪ ఉత్థితకరణబంధములు ౬:— జానుకూర్పరము, సింహవిక్రమము, కీర్తిబంధము, ద్వితలము, పార్శ్వవేష్టితము, ధృతాఖ్యము.

౫ వ్యానకరణబంధములు ౨౧:— అందులో.

అదూషితములు ౧౦:— వ్యానతము, నివతము, నిఘాతకము, చటకవిలసితము, జుష్టము, వరాహఘాతకము, వృషాభిఘాతకము, శ్యైనుకము, ఐభము, మార్జారము.

భావదూషితములు ౧౧:— సార్గాలము, గార్దభము, ఔష్ట్రియము, పౌండరీకము, విపరీతము, ఐణము, పారావతము, మాయూరము, మూషకము, భేరుండము, గారుడము.

ఉత్తానకరణములు	౪౧
తిర్యక్కరణములు	౮
స్థితికరణములు	౮
ఉత్థితకరణములు	౬
వ్యానకరణములు	౨౧
మొత్తము.	౮౪

౬ వదియగు విపరీతకరణబంధములు ౪:—పురుషాయితము, భ్రమరము, ఉద్గతము, ప్రేంఖావతి.

చిత్రబంధములు ౨:— సంఘాటకము, ఉపపదము.

నఖక్షతములు ౬:— వర్ధిష్ణుత, అనువినుత, మృదుత, ఉజ్జ్వలత,

నిరేఖత, స్ఫుటత.

నఖక్షతస్థానములు ౯:— చేతులు, తొడలు, చంకలు, గజ్జలు, పక్కలు, పిఱుదులు, మెడ, వక్షస్సు, స్తనములు.

చుంబనములు ౧౫:— సమితము, స్ఫురితము, ఘటితము, భ్రాంతము, తిర్యగము, పీడితము, విఘటితము, అధరచుంబనము, ఉత్తమము, సంపుటము, అనదరనము, అన్వర్థము, ప్రాతిబోధకము, ఛాయికము, క్రాంతికము.

చుంబనస్థానములు ౯:— అధరము, కుచములు, కంఠము, చెక్కులు, నాసికము, లలాటము, చంకలు, భగము, నాభి.

దంతక్షతములు ౭:— మూఢకము, ఉచ్ఛూనకము, ప్రవాళమణి, బిందుకము, మణిబిందుమాలిక, ఖండాభ్రకము, కోలచర్చితము.

దశావస్థలు ౧౦ :—చూచుట, మనస్సంగము, తలంచుట, జాగరము, కృశత్వము, అరుచి, సిగ్గువిడుచుట, ఉన్మాదము, మూర్ఛ, మృతి.

రతిధ్వనులు ౯ :—హుంకృతి, సీత్కృతి, ఉత్కృతి, ఫూత్కృతి, శ్వసితము, రోదితము, స్తనితము, మణితము, భూత్కృతి.

చిహ్నములు ౮:— పట్టు, విడువు, కొట్టు, ప్రాణమురక్షించు, నీకులోఁబడితిని, ఇఁకనేమి చేతునని మ్రొక్కును, ఏడ్చును, ముట్టనీయకుండును.

కూజితములు ౫ :— నెమలి, హంస, లకుముకి, కోకిల, పావురము.

తాడనములు ౨ :— సమతలతాడనము, ముష్టితాడనము.

తాడితాంగములు ౫:— శిరము, ఱొమ్ము, పార్శ్వము, వీఁపు, యోని.

ప్రేమపంచకము ౫ :—అభ్యాసయోగము, అభిమానజము, సంప్రత్యయోగము, వైషయికము, స్వభావసాత్వము.

ఆలింగనములు ౨:—అజాతస్మరాలింగనము, జాతస్మరాలింగనము.

అజాతస్మరాలింగనము ౪ :— స్పృష్టకము, విద్ధకము, ఘృష్టకము, పీడనము.

జాతస్మరాలింగనము ౮ :—లతావేష్టితము, వృక్షాధిరూఢము, తిలతండులము, నీరక్షీరము, ఊరూపగూహనము, జఘనోపశ్లేషము, కుచాశ్లేషము, లాలాటకము.

కళలు ౬౪ :—ఔపరిష్టము, దంతక్షతము, నఖక్షతము, సంప్రవేశనము, గళస్వనము, పురుషలీల, చుంబనము, ఆలింగనము ఇవి ౧-కి ౮ విధములయి ౬౪ భేదములగును. పాడ్యమి మొదలు ౧౬ దినములందు కళలుండుస్థలములు :—

౧ తల	౯ పిఱుఁదు
౨ ఎదురురొమ్ము	౧౦ వీఁపు
౩ చేతులు	౧౧ చంకలు
౪ కుచములు	౧౨ యోని
౫ తొడలు	౧౩ మోఁకాళ్ళు
౬ నాభి	౧౪ పిక్కలు
౭ నొసలు	౧౫ పాదములు
౮ కనుపు	౧౬ బొటనవ్రేలు

శుక్లపక్షమున బొటనవ్రేలు మొదలుగ నెక్కుచు కృష్ణపక్షమున శిరముమొదలుగ దిగుచుండును. ఇట్టిశాస్త్రము నెఱింగి స్వస్త్రీరతియందాసక్తులయి పుత్రసంతతి నొంది ఇహపరలోకసుఖంబుల నందెదరు. కావున ఇట్టికామము ఇహపరలోకశ్రేయస్సాధనము.

ఇట్టి ధర్మార్థకామములు ౩ త్రివర్గ మనఁబడును. ఇయ్యది మోక్షముతోఁగూడిన చతుర్వర్గ మనఁబడును.

చతుర్వర్గప్రతిపత్తి జనకచక్రవర్తి మున్నగుమహాత్ములకు తగిపోయెను గాని తక్కినవారికి చెల్లదు. తక్కినమహారాజులు మొదలగుసామాన్యగృహస్థులవఱకు ప్రతివారికిని ధర్మార్థకామములుమూఁడును సమానముగ సేవింపఁదగినవి. సన్న్యాసికి మోక్షము సేవ్యము.

ఈత్రివర్గమునందు కామము ముఖ్యము, తక్కినవి తదంగములని వాత్స్యాయనుఁడు శ్లోకసూత్రముతో చెప్పెను. అయ్యది కామశాస్త్రమును స్థాపించుటకయి చెప్పినమాటగాని ధర్మానుగుణము గాదు. కామాసక్తుఁడు ధర్మమును నశింపఁజేయును గావున సప్తవ్యసనములందు మనస్సును చేర్పరాదని చెప్పియున్నారు. ఈరీతిగా కేవలము అర్థపరత్వముకూడ మంచిది కాదు. ఎందువలన ననఁగా అర్థాసక్తివలన అన్నదమ్ములు మున్నగువారలు పోరాడి చత్తురు. కావున న్యాయముగా ధన

మునార్జించి ఆధనములో నైదవవంతుధనము కూడఁబెట్టుచు కొంత తనకుటుంబభరణమునకును, కొంతయజ్ఞార్థమునకును వ్యయము చేయుచు నిష్కామబుద్ధిచేత పర్వాదికాలములందు యజ్ఞాదిసత్క్రియలు చేయుచు అప్రతిషిద్ధరాత్రులందు స్వభార్యతో భోగింపుచు శత్రుభీకరముగ దండాధికారమును గూడ కాలోచితముగ జరపుచు మతస్థాపకులను, ఆచార్యులుమున్నగువారిని బాగుగ మన్నింపుచు చక్కఁగ జీవయాత్రను గడపి, కొనుట నీతియని తెలిసికొనవలయును.

ధనుర్వేదము.

ధనుః (అనఁగా అంబులపొదులు గలవారిచేతఁగోరబడెడిసాధనము) విల్లు మొదలగువానియొక్క వేదము = అనఁగా ధరించుట గ్రహణము, ఆకర్షణము, బాణసంధానము, విసర్జనము మున్నగు క్రియలను బోధించునది. దీనిపేరు ధనుర్విద్యావిలాస మనియు వాడుక గలదు. దీనియందుండు ప్రమేయములు నలుబదాఱు. వానియొక్కవివరమును తెలుపుచున్నాఁడను.

౧. గురుసంకీర్తనము.
౨. శిష్యవివరణము.
౩. విద్యాప్రభావసూచనము.
౪. ధనుర్ద్రవ్యనామోద్దేశము.
౫. ధనుర్నిర్మాణాదివిశేషము.
౬. బాణభేదపరిగణనము
౭. బాణనిర్మాణాదికము.
౮. పుంఖోపసంఖ్యానము.
౯. పక్షపరిమాణప్రశంస
౧౦. నిషంగరచనాప్రవచనము
౧౧. మౌర్వీవిధానకరణము
౧౨. అంగుళీత్రాణకీర్తనము.
౧౩. జ్యారోపణప్రకరణము
౧౪. ధనురూర్ధ్వాధరభాగనిర్ణయము
౧౫. ముష్టిప్రకరణము
౧౬. స్థానోపసంఖ్యానము
౧౭. శరగ్రహణహస్తప్రతిపాదనము
౧౮ సంధానక్రమవివరణము
౧౯ ఆకర్షణహస్తప్రస్తావము
౨౦ బాణహస్తక్షేత్రనిరూపణము
౨౧ దృష్టిలక్షణాన్వేషణము (ము
౨౨ ధనురాకర్షణ కౌశలోపన్యాస
౨౩ పుంఖోద్వేజితవిభజనము
౨౪ చాపముష్టిప్రేరణవివరణము
౨౫ శరమోచనప్రకారము
౨౬ చాపోచ్చరణలక్షణము
౨౭ శరాభ్యాసోచిత మాసోపన్యాసము
౨౮ శరవ్యాపారయోగ్యతిథివారాదివివరణము

౨౯ ఖురళికారంగప్రసంగము
౩౦ రంగప్రవేశలక్షణనిర్దేశము
౩౧ ధనుశ్శరపూజాయోజనము
౩౨ గురుప్రణామస్థేమము
౩౩ శరశరాసనగ్రహణపౌర్వాపర్యసూచనము
౩౪ లక్ష్యశుద్ధిలాభము
౩౫ లక్ష్యవేదికారచనావివేచనము
౩౬ నారాచమోచనప్రకారసూచనము
౩౭ చిత్రలక్ష్యభేదనోపాయప్రతిపాదనము (ము
౩౮ శాబ్దిలక్ష్యశరాభ్యాసవిలాస
౩౯ దూరనికటస్థలక్ష్యభేదనలక్షణము (భ్రామణము
౪౦ రథారోహణశరాభ్యాసవిశేష
౪౧ గజారోహణశరప్రయోగవిభాగము (లక్షణము
౪౨ హయారోహణశరమోక్షణ
౪౩ దూరపాతిశరాభ్యాసవిస్తారకీర్తనము (రూపణము
౪౪ శరప్రయోగసముయాసమయని
౪౫ శరగమనగుణదోషవిభాగము
౪౬ దివ్యాస్త్రమంత్రతంత్రప్రయోగవిస్తరప్రస్తావము

ఈ ౪౬ ప్రమేయములకు ఉద్దేశలక్షణములు ద్రోణాచార్యుల చేత రచింపఁబడిన ధనుశ్శాస్త్రమునందుఁ జూచునది.

మంత్రప్రయోగయుక్తములగునవి యస్త్రము లనంబడును. మంత్రప్రయోగము లేక ప్రయోగించునవి శస్త్రము లనంబడును.

అస్త్రములు :— ౧ దండచక్రము, (కాలచక్రము, విష్ణుచక్రము)
౨ ఐంద్రాస్త్రము (వజ్రాస్త్రము)
౩ శైవశూలము
౪ బ్రహ్మశిరోస్త్రము
౫ ఐషీకము
౬ బ్రహ్మాస్త్రము
౭ శిఖరిగద (మోదకీగద)
౮ ధర్మపాశము (వరుణపాశము, కాలపాశము)
౯ వారుణాస్త్రము
౧౦ శుష్కాశని, ఆర్ద్రాశని
౧౧ పైనాకాస్త్రము
౧౨ నారాయణాస్త్రము
౧౩ ఆగ్నేయాస్త్రము
౧౪ శిఖరాస్త్రము
౧౫ వాయవ్యాస్త్రము
౧౬ ప్రమథాస్త్రము
౧౭ హయశిరము
౧౮ క్రౌంచాస్త్రము
౧౯ శక్తి
౨౦ కంకాలము
౨౧ మౌసలము
౨౨ కాపాలము

౨౩ కంకణము
౨౪ విద్యాధరాస్త్రము
౨౫ నందనాస్త్రము
౨౬ అసిరత్నము
౨౭ గాంధర్వాస్త్రము
౨౮ మానవాస్త్రము
౨౯ ప్రస్వాపనము
౩౦ ప్రశమనము
౩౧ సౌరము
౩౨ దర్పము
౩౩ శోషణము
౩౪ సంతాపనము
౩౫ విలాపనము
౩౬ దమనము
౩౭ కాందర్పము
౩౮ పైశాచము
౩౯ మోహనము
౪౦ * తామసము
౪౧ * సౌమనస్యము
౪౨ సంవర్తనము
౪౩ సత్యాస్త్రము
౪౪ మాయావస్త్రము
౪౫ * సర్వమాయాదమనము
౪౬ తేజఃప్రదము
౪౭ తేజోపకర్షణము
౪౮ సోమాస్త్రము
౪౯ త్వాష్ట్రికము
౫౦ సుదామనము
౫౧ గభస్త్యస్త్రము
౫౨ శివేషుమానవాస్త్రము
౫౩ * ముసలము

*ఈగుర్తుగలవి వాల్మీకిరామాయణమున లేవు.

శస్త్రములు :—
౧ సత్వవంతము
౨ సత్యకీర్తి
౩ ధృష్టి
౪ రభసము
౫ ప్రతిహారతరము
౬ పరాఙ్ముఖము
౭ అవాఙ్ముఖము
౮ లక్షాక్షవిషమము
౯ దృఢనాభము
౧౦ సునాభము
౧౧ దశాక్షము
౧౨ శతవక్త్రము
౧౩ దశశీర్షము
౧౪ శతోదరము
౧౫ పద్మనాభము
౧౬ మహానాభము
౧౭ సునాభకము
౧౮ దుందునాభము
౧౯ జ్యోతిషము
౨౦ కృశనము
౨౧ నైరాశ్యము
౨౨ విమలము

౨౩ యౌగంధరము
౨౪ హారిద్రము
౨౫ దైత్యము
౨౬ ప్రశమనము
౨౭ శుచిర్బాహువు
౨౮ మహాబాహువు
౨౯ నిష్కలి
౩౦ విరుచి.
౩౧ సార్చిర్మాలి
౩౨ ధృతిర్మాలి
౩౩ వృత్తిమంతము
౩౪ పితృసౌమనసము
౩౫ విధూతము
౩౬ మకరము
౩౭ కరవీరకము
౩౮ ధనధాన్యము
౩౯ కామరూపము
౪౦ కామరుచి
౪౧ మోహనము
౪౨ మారణము
౪౩ జృంభకము
౪౪ సర్వనాభము
౪౫ సంతానము
౪౬ వరణము
౪౭ రుచిరము

ఈయస్త్రశస్త్రములన్నియు కామరూపములనియు భృశాశ్వుని పుత్రులనియు శ్రీమద్రామాయణము బాలకాండములో విశ్వామిత్రమహర్షి శ్రీరామచంద్రున కుపదేశించినట్లు చెప్పఁబడియున్నది.

ఆయుధములు ౩౨:—

౧ బాణము.	౯ భిండివాలము.	౧౭ పాశము.	౨౫ క్రకచము.
౨ ఖడ్గము.	౧౦ పరిఘము.	౧౮ చక్రము.	౨౬ కుంతము.
౩ తోమరము.	౧౧ పరశ్వథము.	౧౯ ముసుండి.	౨౭ పరశువు.
౪ స్తోమము.	౧౨ గద.	౨౦ దండము.	౨౮ శంకువు.
౫ చేరి.	౧౩ ప్రాసము.	౨౧ వజ్రము.	౨౯ వేణువు.
౬ సృగము.	౧౪ ముద్గరము.	౨౨ అశని.	౩౦ తోత్రము.
౭ శక్తి.	౧౫ ముసలము.	౨౩ హలము.	౩౧ కుసూలము.
౮ యష్టి.	౧౬ శూలము.	౨౪ అరిష్టము.	౩౨ త్రిశూలము.

బాణము మున్నగు ౩౨ ను ఆయోధించుటకు (అనఁగాఁ బోరుటకు) సాధనము లగుటచేత ఆయుధము లాయెను. ఈ ౩౨ ఆయుధములలోఁ జిల శత్రువులతోఁ గలియఁబడకుండ భూమియందు నిలుచుండి కాని రథము, గుఱ్ఱము, ఏనుఁగుమున్నగు వాహనములందుండి కాని, వే

యవచ్చును కావున బాణము ముఖ్యమయినది. విసరివేయునట్టి ఆయుధంబులు కొన్నియున్నను ఇట్టిగౌరవము గలవికావు. ఇట్టి ప్రధానాయుధ మనంబడునట్టి బాణములలోఁ బురుషజాతి, స్త్రీజాతి, నపుంసకజాతి యనంబడు భేదములు ౩ గలవు.

బాణాగ్రములు ౧౦ తెఱఁగులు.

౧ ఆరాముఖము.	౬ క్షురప్రము.
౨ ద్విభల్లకము.	౭ గోపుచ్ఛము.
౩ వత్సదూతము.	౮ అర్ధచంద్రము.
౪ కర్ణికము.	౯ సూచీముఖము.
౫ కాకతుండము.	౧౦ భల్లము.

ఇట్టిబాణముయొక్క సంధాన విసర్జనాదిక్రియలకు ఆస్పదమైనది కార్ముకము. ఇయ్యది చాపము, ధనుస్సు, కోదండము అని త్రివిధము. బ్రాహ్మణునకు ఉపనయనకాలమునందు యజ్ఞోపవీతధారణంబుమాడ్కి క్షత్రియునకు వామభుజాగ్రమునందు ఆ ర్తరక్షణ దీక్షాపూర్వకముగా ధరింపఁదగినదిగా వేదవాక్యములచేత విధింపఁబడి యున్నది. దీనిని పూర్వయుగమున విశ్వామిత్ర, జమదగ్ని, పరశురామ, కృప, ద్రోణాశ్వత్థామాదులగు బ్రాహ్మణోత్తములు సైతము శత్రుసంహారార్థమగు సధర్వవేదమునకు శేషభూతముగ నంగీకరించిరి కాని వారి కిదిముఖ్యము కాదు. ఏల యనఁగా:—

"శ్లో. అగ్రత శ్చతురో వేదాః పృష్ఠత స్సశరం ధనుః,
ఇదం బ్రాహ్మ మిదం క్షాత్రం శాపాదపి శరాదపి."

అను న్యాయము ననుసరించి వారాతీరున చరించిరి. వారు తాము అస్త్రశస్త్రముల నెఱింగియు తాముచేయు సత్కర్మలను నాశనము చేయుచున్న రాక్షసులను సంహారము చేయుటకు శ్రీరాముఁడు మున్నగు క్షత్రియులకు అస్త్రాదికముల నుపదేశించి వారిచేతనే శత్రుసంహారాదికమును చేయించుకొనుచు తాము నిర్విఘ్నముగ యజ్ఞాదులను నెరవేర్చుకొనుచుండిరి. వారిశిష్టాచారమును గాంచి కొందఱు దండనాథులు ప్రధానులు మున్నగు అధికారములను వహించి రాజులకు దిగ్విజయయాత్రాదికాలములందు సహాయమును చేయుచువచ్చిరి. కలియుగము

నందు ఉత్తమక్షత్రియులగు వారివంశీయులు దురాచారపరులు కాఁగా కలిపురుషప్రేరణముచేత దుష్కృత్యము లొనర్చుచు సమూలముగా నశించిరి. కొందఱున్నను శూద్రప్రాయులయిరి. అట్టి శూద్రప్రాయులగు రాజులసమీపమునందును మ్లేచ్ఛులసమీపమునందును కొందఱు బ్రాహ్మణులు దివానులు సరదారులు మున్నగు అధికారముల వహించుచున్నవారు. అయినను వారు వేదవిహితములగు సత్కర్మలను మాత్రము ఆచరింపక భ్రష్టులగుచున్నారు. లౌకికవ్యాపారములందు సర్వదా నిమగ్నులయి యుండువారు సత్కర్మముల నాచరించుట అశక్యమని తలంచియే "బ్రాహ్మణుఁడు పరీక్షార్థముగనైనను ఆయుధమును పట్టకూడదు" అని ఆపస్తంబాదిమునులు ధర్మశాస్త్రములందు విధించిరి. క్షాత్రముగలవాఁడుక్షత్రియుఁడు బ్రాహ్మణాది ఇతరజనులను క్షతమువలన రక్షించువాఁడు కావున క్షత్రియుఁ డనంబడును. ఇతనికి క్షత్రియస్త్రీయందు జనించినవాఁడు క్షత్రియుఁ డగును. ఇతఁడే దుష్టనిగ్రహ శిష్టపరిపాలనాపూర్వకముగ శిష్టులను రజింపఁజేసికొనిన రాజని పిలువఁబడును. ఈ రాజక్షత్రిశబ్దములు కృతయుగమునందు పృథుచక్రవర్తికి ముఖ్యముగా దక్కినవి. తరువాత తక్కిన సూర్యసోమవంశములరాజుల కందఱకును యోగ్యతాతారతమ్యానుసారముగా దక్కినవి. క్షత్రియత్వసాధకము, ధనుర్విద్య. దీనినిధరించినవాఁడేదండనీతిధారకుఁడే రాజ్యమును పరిపాలించవలయునని శాంతిపర్వములో భీష్మయుధిష్ఠిరసంవాదమునఁ గలదు:—

ఇంద్రాదిదేవతలు విష్ణుదేవునివలన దండనీతివిద్యను పొందిరి. కాని తాముభూసంచారులు కానందువలన నీవిద్యను భూలోకమునందు ప్రయోగింపలేకపోయిరి.పిదప ఆవిష్ణుదేవునే ఈవిద్యనుపొంది తదనుసారము భూమిని పరిపాలించుసామర్థ్యముగలవాని నొకనిని దయచేయుఁడని వేఁడఁగా స్వతేజస్సువలన విరజుఁడను మానసపుత్రుని నిర్మించి యిచ్చెను. ఆవిరజుఁడు విరక్తుఁడై రాజ్యేచ్ఛను చెందకపోయెను. అతనిపుత్రుఁడగు కర్దముఁడును తండ్రివలెనే తపంబు సేయ వనంబునకుఁ బోయెను. అతనిపుత్రుఁడగు అంగుఁడు దండనీతి నవలంబించి కొంతకాలము రాజ్యమును పాలించెను.అంగునిపుత్త్రుఁడు సునీతియను నామాంతరము గలవేనుఁడనువాఁడు రాజ్యమునుగైకొని బ్రాహ్మణులను దిట్టుచు వారిశాపము

వలన మరణమును పొందెను. అరాజకమగు అప్పటిస్థితిని గాంచి మహర్షులందఱు భూభరణసామర్థ్యముగల క్షత్రియుని పుట్టించుటకుగాను ఆవేనునితొడను మథించఁగా కాలినకొఱవివలె నల్లనై నకుఱుచయగుశరీరము ఎఱ్ఱనికన్నులు గల అపరిశుద్ధుఁడగు పురుషుఁడు పుట్టెను. ఋషులు వానిని గాంచి "నిషీద" అనిరి. నిషీద యనఁగా నీచుఁడుగా నుండు, నశువు, చంపుము, అనిగాని యర్థము. ఋషులచేత ఆవిధమున పలుకఁబడుటచేత నిషాదుఁ డనిపించుకొనెను. వీనివంశమునఁ బుట్టినవారలు క్రూరులయి వింధ్యాదిపర్వతప్రదేశముల వర్తించిరి. పిమ్మట ఆఋషులు వేనుని కుడిభుజమును మథించగా ప్రకాశించుచున్న కవచము, ధనుస్సు, అంబులపొదియుఁ గలిగి పుట్టుకతోడనే వేదవేదాంగములను ధనుర్వేదమును పొంది మంచియాచారముగల చక్కనిపురుషుఁ డొక్కఁడు పుట్టెను. అప్పుడు దండనీతియంతయు ఆపురుషు నాశ్రయించెను. ఆవేనునిపుత్రుఁడు తండ్రివలె బ్రాహ్మణోత్తములను దూషింపక దోసిలియొగ్గి బ్రాహ్మణుల కెదురుగా నిలిచి మహాత్ములారా! నాసూక్ష్మబుద్ధికి ధర్మార్థతత్త్వము లన్నియు గోచరము లగుచున్నవి. మీ రెద్ది యాజ్ఞాపింతురో దాని నొనర్తును. అని పలుకఁగా ఆమహర్షులు విని హర్షించినవార లయి రాజా! నీవు కామక్రోధాదిదుర్గుణముల నొందక దయాసత్యశౌచాదిసద్గుణములు గలిగి దండనీతి నవలంబించి వేదశాస్త్రపద్ధతులను వర్ణాశ్రమధర్మములను దప్పనీయక రాజ్యమును పరిపాలింపుము, అని పలికిరి. అంతట ఆరాజు "బ్రాహ్మణులు సహాయ మొనర్చిన అట్లే సలిపెదను" అని పలుకఁగా బ్రాహ్మణులును సహాయ మగుట కంగీకరించిరి.

అంతట బ్రహ్మవిష్ణువులు దేవతలతోడ నచ్చటికి వచ్చి బ్రాహ్మణులతోఁగలసి యతనికి సామ్రాజ్యపట్టాభిషేకము నొనర్చిరి. అతనికి శుక్రుఁడు పురోహితుఁడుగను, వాలఖిల్యులలో చేరిన సారస్వతగణము ప్రధానులుగను, గర్గమహాముని జ్యోతిష్కుఁడును ఐరి. ఆపృథుచక్రవర్తియిష్టానుసారము ఇంద్రాదిదేవతలు వలయువస్తువులను ఆకాశంబునుండి వర్షించుచుండిరి. భూమిమాత్రము నిమ్నోన్నతములు గలిగి విషమముగా నుండఁగా రాజు కోపించి విల్లెక్కుపెట్టి బాణమును

ప్రయోగింప నుంకించఁగా భూదేవత గోరూపమున ప్రత్యక్షమయి మేరుపర్వతము దోగ్ధగను హిమవంతుఁడు వత్సముగను ఏర్పడఁగా గొప్పగొప్పరత్నములు ఓషధులు మున్నగువానిని పిదికెను. ఈయర్థమునే భర్తృహరి:—

"శ్లో. రాజన్ దుధుక్షసి యది క్షితిధేను మేనాం
త్వం నాథ వత్సమివ లోక మముం పుషాణ,
తస్మింశ్చ సమ్య గనిశం పరిపుష్యమాణే
నానాఫలం ఫలతి కల్పలతేవ భూమిః."

అని చెప్పియున్నాఁడు. పృథువుచేత ఉపదేశింపఁబడి ఆయార్తన్నాదికము నిచ్చినదికావున భూమికి పృథివి యనుపేరు వచ్చెను. ధార్మికునిమనమునం దింతమహిమ గలదు. ఇట్టిమహిమ విష్ణుతేజము లేనివానియం దుండదు.

ధనుస్సులలో నీశ్వరునకు పినాకము, విష్ణువునకు శార్ఙ్గము, రామునకు వజ్రకము, ద్రోణాచార్యునకు ద్రుణము, అర్జునునకు గాండీవము, కర్ణునకు కాలపృష్ఠము అని వారివారిధనుస్సులకు విశేషనామము లుండును.

ఈధనుర్విద్యను కృతయుగమునందు ప్రథమమున శివునిసమీపమునఁ గుమారస్వామియు, పరశురాముఁడును అభ్యసించిరి. కుమారస్వామివలన కొందఱు శ్రీవిద్యను పొందిరి. ఆగురుశిష్యపరంపర క్రమక్రమముగ వ్యాపించెను. పరశురాముఁడు తనతండ్రిని కార్తవీర్యార్జునుఁడు సంహరించె నను క్రోధముచేత ఇరువదియొక్కమాఱు వెదకి వెదకి క్షత్రియసమూహమును సంహరించి భూమిని నిష్కంటకముగా జేసి కశ్యపప్రజాపతికి దానమిచ్చెను. పిదప ద్రోణుఁడు వెళ్ళి పరశురాములను యాచింపఁగా ధనుర్బాణములును దేహము మిగిలియున్నవి. ఇందులో నీవు కోరినది ఇచ్చెదను, కోరుము అని చెప్పఁగా అతనియభిప్రాయమును గ్రహించి ధనుర్విద్యను ప్రసాదింపవలయు నని యాచించెను. అతనికోర్కి ననుసరించి సమర్మకముగా ధనుర్విద్య నుపదేశించెను. పిదప ఆవిద్యను పొందిన ద్రోణుఁడు అర్జునున కుపదేశించెను.

కృతయుగమునందు త్రిపురసంహారాదులచేత కోదండదీక్షాగురివను ప్రసిద్ధి ఈశ్వరున కయ్యెను. పిమ్మట క్రౌంచభేదనమువలన కుమారభార్గవులకు కలిగెను. త్రేతాయుగమునందు శ్రీరాములవారికి కలిగెను. ద్వాపరయుగములో అస్త్రవిద్యాగురుఁ డనునామము ద్రోణాచార్యునకు చెల్లెను. భీష్మునకు కృపునకుఁగూడ కొంత ప్రసిద్ధి కలిగెను. వీరిని జయించుటచేత ఆకీర్తి యర్జునునకు కలిగెను. ఈవిద్య వెనుకఁ జెప్పినతీరుగా వేదమును దండనీతిని పాలించుటచేతను శత్రునిరాసనముచేతను ఉపవేదముగాఁ జెల్లినది.

"చ. హరుఁ డధికుండు వింటికిఁ బురాంతకుకంటెఁ గిరీటి మేటి శం
కరపురుహూతనందనులకంటెను రాముఁడె యెక్కు డిందుశే
ఖరకపికేతుభార్గవులకంటెఁ గుమారుఁడు మేటి యంబికా
వరనరజామదగ్నిశిఖివాహుల కెక్కుడు రాఘవుం డిలన్."

సేనాలక్షణము, వ్యూహలక్షణము, గజశాస్త్రము, హయలీలావతి మొదలగు అశ్వశాస్త్రములును రథశిక్షాదులును మల్లశాస్త్రమును ధనుర్వేదమున కంగములై యున్నవి.

మల్లశాస్త్రము.

ఈశాస్త్రవిషయకగ్రంథము లంతరించినను కొన్నివిషయములు లోకానుచారంబుగ నున్నవి. వాని నిందు వివరించుచున్నాను:—

౧౦. దండలు:—సమదండ, గజదండ, భృంగిదండ, ఎడమపరదండ, కుడివరదండ, భృంగిపటలము, వేసరపుదండ, సింగపుదండ, పాదలికదండ, అడుగడుగుకుపాదలికదండ, మద్దెలసంచుదండ, కుక్కుటపుదండ.

౧౧. గతులు:—హరిగతి, గజగతి, వ్యాఘ్రగతి, మహిషగతి, జంబుకగతి, కుక్కుటగతి, మార్జాలగతి, హరిణగతి, చటకగతి, పక్షిగతి, తాండవగతి, నరగతి.

౧౨. పరువుళ్ళు:—ఎడమయడుగుపరువడి, కుడియడుగుపరువడి, కదలుపరువడి, దాఁటుపరువడి, కోపుపరువడి, ఒంటియడుగుకత్తెర, సర్పబంధుకత్తెర, చిట్టడుగుకత్తెర, జాగినకత్తెర, పాదలికకత్తెర, పాపురపుపావులు, జాగినపావులు.

౧౨. మొనలు :—లోమొన, వెలిమొన, ఉసిమొన, చతురుమొన, పుణ్యాంపుమొన, పాపంపుమొన, చాటుముగుమొన, దాటుముగుమొన, కదలుమొన, అరమీటుమొన, నెఱమీటుమొన, సరితాళంపుమొన.

౧౩. కాయమానములు :—విష్ణుచక్రము, రామబాణము, నాగబంధము, తొలుకరిమెఱుపు, అల్లిమత్తు, విస్సందు, హస్తాభరణము, పదఖండనము, ఉరిత్రాడు, లోబిత్తరి, వెలిబిత్తరి, సర్పాంకుశము.

౧౪. విసరులు :—ధారు, ధాణు, ధోడ, ఉద్దడ, అంత్రటీక, టీక, నాట్య, ధారుధాణు, ఝాటు, ధాణుకపాలు, ధారకపాలు, ధాణుధారు, కధాక, ధాణుధాక.

౧౫. ఉపవీడములు :—దండనిలుకడ, కదలునిలుకడ, కదలుమెలకువ, విదళింపునిలకడ, దిశావదిశలు, పాదపుపారుప్పు, హస్తపుపారువు, దేహపుపారువు, నయపుపారువు, పీవ, రాకడ, ఏకసర, పైసర, ఝాపు, ఫిక్కు, కరలాఘవము.

౧౬. విన్నాళములు :—కక్కు, కొక్కుస, డొక్కుస, ముత్తెర కుమ్మరింపు, జోడింపు, సందుసీసకము, గొంతుడూరును, సమసీసము, సురాటంబును, చేవ, కరదనము, కల్లంబు, తొట్టి, కిల్లి, బరిపోటి, రొండివేటు, పణము, కర్ణాతు, సుభారము, చొంగణము, పెట్లాగు, రూణింపు, సరిబిత్తరము, వాటీళము, లాగు, సింగిణి, పాదనివారణము, పదగళాప్తి, గళకత్తెర, నృసింహము, కాశనిల్కడ.

౧౭. ప్రచారములు :—భ్రాంతము, ఉద్భ్రాంతము, అప్లుతము, అవిష్కృతము, ఆహింకము, అవిధము, ఆకరము, అవికరము, వికృతము, మిశ్రితము, మానవము, నిర్మర్యాద, చిత్రకము, భిన్నము, సవ్యజానువు, అపసవ్యజానువు, క్షిప్రము, ద్రుతము, సవ్యబాహువు, వినీతబాహువు, త్రిబాహువు, సవ్యోత్తరము, ఉత్తరము, సవ్యకరము, తుంగబాహువు, పరిథితము, యాధికము, అపృష్టపరివాహరణము, వల్గితము, కుంచితము, స్వస్తికము, గుడంబము.

౧౮. నడకులు :—లోవెలినడుకు, గుజ్జరిధుముకు, చూరణనడుకు ఇట్టిరానిలక్షణము లనేకము లీశాస్త్రమువలనఁ దెలిసికొనవచ్చును. రథ

శిక్షాదిశాస్త్రము లిప్పుడు నశించిపోయినవి కావున వానివివరణ మిచట చేయలేదు.

గజశాస్త్రము.

గజములనుగూర్చి మృగచర్మీయము, పాలకాప్యమునికృతహస్త్యాయుర్వేదము, మున్నగుగ్రంథములందు వివరింపఁబడి యున్నది. గజములు భద్రము, మంద్రము, మృగము, అని త్రివిధములు, గభీరవేది యని భద్రమున నొకలక్షణము గానంబడుచున్నది :—

శ్లో. త్వగ్భేదాత్ శోణితస్రావా న్మాంసస్య చ్యవనాదపి,
ఆత్మానం యో నజానాతి తస్య గంభీరవేదితా. ౧
చిరకాలేన యో వేత్తి శిక్షాం పరిచితామపి,
గభీరవేదీ విజ్ఞేయ స్స గజో గజవేదిభిః. ౨

"సీ. పొగడపూవంటికంపులమదాంబువులును మధువర్ణదంతశంబములు మెఱయ । భీకరస్వరచారుబృంహితంబులుఘనాం గారకగ్రహకాంతి కన్నులమర । నిలఁజుట్టువడు తుండములుమించుపూర్వాంగమెత్తరంబై పిఱుందత్తమిల్లఁ । గటములుత్కటకములై నిటలముల్ బటువులై సిబ్బెంపుమొగముల నుబ్బుమీఱ॥
గీ. స్వర్ణకక్ష్యాంకుశప్రాస శరధిశార్ఙ్గ । ఖేటకుథఘంటికాద్యలంకృతులు చెలువ । మెఱఁగుగంభీరవేదిభద్రేభశతము । నల్లుడకు నిచ్చె గంధర్వవల్లభుండు."

అని అల్లసానిపెద్దనగారు వచించిరి. గ్రంథవిస్తరభీతిచేత నీవిషయమును సంక్షేపముగా వ్రాసితిమి.

వ్యూహశాస్త్రము.

ఇది కామందకమునఁ జెప్పియున్నవిధముగ నిందు వివరింపఁబడుచున్నది.

ప్రకృతివ్యూహములు ౪ :—దండవ్యూహములు, భోగవ్యూహములు, మండలవ్యూహములు, అసంహతవ్యూహములు.

వానిలో దండవ్యూహములు ౧౭ :—ప్రతోదరము, దృఢకేశము, శ్వావత్తు, శ్వావత్కుక్షి, ప్రతిష్ఠము, సుప్రతిష్ఠము, శ్యేనము, విజయము, సంజయము, విశాలము, అవిజయము, సూచి, స్థూణాకర్ణము,

చమూముఖము, రథాస్యము, వలయము, దుర్జయము.

భోగవ్యూహములు ౫ :—గోమూత్రికము, అభిసారి, శకటము, మకరము, పతంతకము.

మండలవ్యూహములు ౨:—సర్వతోభద్రము, దుర్జయము.

అసంహతవ్యూహములు ౬ :—అష్టానీకము, ద్వితీయము, ప్రథమము, సర్వతోముఖము, అర్ధచంద్రకము, శృంగాటకము.

ప్రధానవ్యూహములు ౬ :—శ్యేనము, సూచి, వజ్రము, శకటము, మకరము, ధ్వజము, పద్మవ్యూహము, క్రౌంచవ్యూహము మొదలగు మరికొన్నివ్యూహములు గ్రంథాంతరములందుఁ గలవు.

గురుమతమున వ్యూహాంగములు ౭ :—వక్షము, పక్షములు, మధ్యము, పృష్ఠము, ప్రతిగ్రహము, కోటి.

శుక్రమతమున వ్యూహాంగములు ౫ :—వక్షము, మధ్యము, పృష్ఠము, ప్రతిగ్రహము, కోటి.

సేనాలక్షణము.

పత్తిమొదలు అక్షౌహిణీ పర్యంతమగు సేనకుగల రథగజాశ్వపదాతి సంఖ్యావివరము.

సేన పేరు	గజములు.	రథములు	అశ్వములు,	పదాతులు.
పత్తి	౧	౧	౩	౫
సేనాముఖము	౩	౩	౯	౧౫
గుల్మము	౯	౯	౨౭	౪౫
గణము	౨౭	౨౭	౮౧	౧౩౫
వాహిని	౮౧	౮౧	౨౪౩	౪౦౫
పృతన	౨౪౩	౨౪౩	౭౨౯	౧౨౧౫
చముపు	౭౨౯	౭౨౯	౨౧౮౭	౩౬౪౫
అనీకిని.	౨౧౮౭	౨౧౮౭	౬౫౬౧	౧౦౯౩౫
అక్షౌహిణి	౨౧౮౭౦	౨౧౮౭౦	౬౫౬౧౦	౧౦౯౩౫౦

వీని ప్రమాణములు గ్రంథవిస్తరభీతిచేత నిందు వ్రాయలేదు.

అశ్వశాస్త్రము.

అశ్వములకుఁ గలుగు ఆవర్తములు, వానిస్థానములు, వర్ణములు, వానిఫలములు, గతులు, స్థానములు, శిక్షాకాలములు, సంచారమార్గములు, మున్నగు లక్షణములను లక్ష్యములను దెలియఁజేయు హయలీలావతి, భోజరాజీయము, రేవంతోత్తరము, అశ్వశాస్త్రము, హాలాస్యమాహాత్మ్యమున నొకప్రకరణము, మున్నగుగ్రంథములు సమగ్రముగ లభించుటయరుదు. కావున వానియొక్క లక్షణాదికములను సమగ్రముగ నెఱుంగుట దుశ్శకము. అయినను కొన్నివిషయములనుమాత్రము క్రింద వివరించుచున్నాఁడను.

ఆవర్తములు శుభములనియు, అశుభము లనియు రెండువిధములు. శుభావర్తములలో దశధ్రువములు సుప్రసిద్ధములు. ధ్రువస్థానములు౧౦:-

శ్లో. ద్వావురస్యౌ శిరస్యౌ ద్వౌ ద్వౌద్వౌరంధ్రోపరంధ్రయోః,
ఏకః ఫాలేప్రపానేచ దశావర్తా ధ్రువాస్స్మృతాః.

౨ వక్షస్థలమున, ౨ శిరమున, ౨ మలద్వారమున, ౨ మూత్రద్వారమున, ౧ లలాటమున, ౧ క్రిందిపెదవియందును ఉండును. వీనికి దశధ్రువలు అనిపేరు.

౮ ఆవర్తరూపములు :—శుక్తి, ఆవర్తము, సంఘాతము, పాదుక, అర్ధపాదుక, అవలీఢము, శతపది, ముకుళము.

దశధ్రువలు గాక మిగిలినశుభావర్తములకు ఆగంతుకము లని నామములు :—

౧ రోచమానము, ౫ శ్రీవృక్షము, ౧ దేవమణి, ౨ మేఖల, ౨ వృషభములు, ౨ అంగదములు, ౨ యమళములు, ౩ త్రేతాగ్నులు, ౪ చాతుర్దంతికము, ౩ నిశ్రేణికము, ౨ కేశాంతజములు, ౧ స్తువజము, ౨ సృక్విజములు, ౪ కంఠాభరణములు, ౧ శతపది, ౨ లింగముఖలు. వీనిలో రోచమానము, దేవమణి, మేఖల శ్రేష్ఠములు, శ్రీవృక్షము శ్రేష్ఠతమము.

"శ్లో. వక్షోభవావర్తచతుష్టయంచ కంఠే భవేద్యస్యతు రోచమానః,
శ్రీవృక్షకో నామ హయస్స భర్తుస్సపుత్ర పౌత్రార్థవివృద్ధయే స్యాత్"

హయలీలావతి.

అశుభావర్తములు:—౧ ఉత్తరోష్ఠావర్త, రెండు నాసాపుటావర్త, ౩ ప్రపానోత్తరప్రదేశావర్త, ౧ ప్రోథావర్త, ౨ గండావర్త, రెండు అశ్రుపాతావర్త, ౨ నేత్రకూటావర్త, ౧ భ్రూమధ్యావర్త, ౨ కర్ణాగ్రావర్త, ౨ విద్యావర్త, ౩ కటావర్త, ౨ శంఖావర్త, ౨ ఘోటావర్త, ౨ హన్వావర్త, ౧ క్రోడావర్త, ౧ ఘోణావర్త, ౧ సేవన్యావర్త, ౨ కుక్ష్యావర్త, ౨ పార్శ్వావర్త, ౨ జాన్వావర్త, ౨ జానుపృష్ఠావర్త, ౨ జానుపార్శ్వావర్త, ౨ మందరావర్త, ౪ జంఘావర్త, ౪ కళావర్త, ౪ కూర్చావర్త, ౪ కుష్టికావర్త, ౨ కక్షావర్త, హృదయావర్త, ఉదరావర్త, ౧ నాభికావర్త, ౪ కుక్షిస్ఫురణావర్త, ౨ మన్యావర్త, ౧ గ్రీవావర్త, ౧ గళావర్త, ౨ స్కంధావర్త, ౨ మహావర్త, ౧ కాకసావర్త, ౧ కకుదావర్త, ౧ ఆసనావర్త, ౧ త్రికావర్త, ౧ జఘనావర్త, ౨ పుచ్ఛావర్త, ౧ గుదావర్త, ౨ స్థూలావర్త, ౨ బీజావర్త, ౨ కోశావర్త, ౨ భాసలావర్త, ౨ స్ఫిగావర్త, ౨ పాదావర్త.

ఈనామములందావర్తము లని యుండుట యుక్త మయినను లోకమునం దున్న వాడుక ననుసరించి ఆవర్త యని వ్రాసినారము.

వర్ణములు ౩:—వర్ణము, అనువర్ణము, చిత్రవర్ణము.

వర్ణములు ౪:—కర్కము, హేమము, హారితము, శోణము.

అనువర్ణములు ౧౨:—గంగాజలవర్ణ, మేఘవర్ణ, కపిలవర్ణ, శుకవర్ణ, నీలోత్పలవర్ణ, కుముదవర్ణ, నీలవర్ణ, మధుపుష్పవర్ణ, సితాసితవర్ణ, అంజనవర్ణ, రక్తపాటలము, సింధువారము.

చిత్రవర్ణములు ౩౦:—పంచకల్యాణము, అష్టమంగళము, శ్యామకర్ణము, చతుర్భద్రము, దివావైజయికము, నిశావైజయికము, రక్తాగ్రకర్ణ, శ్వేతబాహువు, త్రిభద్రము, శ్వేతఖురి, హరితదక్షిణపాది, ఊర్ధ్వానేకరేఖప్రోథ, త్రిరేఖప్రోథ, దీర్ఘైకరేఖావిశిష్ట త్రిరేఖప్రోథ, శ్రీకారరేఖాప్రోథ, వామహనురేఖ, వాలవామభాగరేఖ, దక్షిణాగ్రశ్వేతి, వామకర్ణాగ్రశ్వేతి, జానుశ్వేతి, అండశ్వేతి, మేఢ్రశ్వేతి, కంఠశ్వేతి, కక్షశ్వేతి, నాభిశ్వేతి, వక్షశ్వేతి, మార్జాలవర్ణ, సారంగవర్ణ, హరితాగ్రకర్ణ, నీలాగ్రకర్ణ, వల్గ (ముఖరజ్జువు = వాగె)

౧౪ గతులు;—ఉత్క్షిప్త, శిథిల, ఉత్తరవతి, మందవైహాయస, విక్షిప్తైకకక్ష, అర్ధకంధర, సమ, ఉత్కీర్ణ, విభక్త, అత్యుత్క్షిప్తతల, ఉద్ధృత, వ్యాఘ్రాక్ష, గోకర్ణికములు.

౧౨ శిక్షాకాలములు:—ఉపవేశకాలము, నిద్ర, స్ఖలితము, దుష్టచేష్ట, బడబాలోకనౌత్సుక్యము, వితతహేషితము, సంత్రాసము, దురుత్థానము, విమార్గగమనము, భయము, శిక్షాత్యాగము, చిత్తచాంచల్యకాలము.

౩ గుణములు:—సత్వము, రజము, తమము.

ఈమూడుగుణములు సాధ్వసస్ఫురితము, సతతోత్థితమను భేదముల నాఱువిధము లగును.

వీధులు (అనఁగా అశ్వసంచారమార్గములు) ౯:—సమ, ఉన్నత, విషమాంబుకీర్ణ, శుద్ధ, నతాగ్ర, తృణవిరుదాఢ్య, స్థాణుప్రకీర్ణ, ఉపలసంప్రకీర్ణ, పార్శ్వోన్నతములు.

వీథిలోగతివిశేషములు ౯:—ఉరశ్చాలి, శిరశ్చాలి, పృథులము, బధ్యమానకము, ఆలీఢము, ప్రత్యాలీఢము, ఉపధ, పాదచారి, సర్వగము.

ధారలు (నడకలు) ౫:—ఆస్కందితము, ధౌరితకము, రేచితము, వల్గితము, ప్లుతము. మతాంతరమున:—గతి, పుల, చతుష్క, మధ్యజవ, పూర్ణవేగములు; వీనికి తెలుఁగునందు పేళ్లు:—రవగాలు, జోడన, పేరెము, చౌకళింపు, దువాళము.

ధారలలో భేదములు ౩:—లఘ్వీ, మధ్య, దీర్ఘ.

శ్లో. ప్లుతాం ప్లవంగికామాహుర్యాధారా తులనాభిధా ।
పునరేనాంచ డోలాయాంపులా మిత్యాహదేశికః ॥

శ్లో. క్షితిపతిసమవిశేషా నుత్క్షిపన్నగ్రపాదా
ప్రసరతిపురతోఽశ్వస్సాచ ధారా పులాఖ్యా,
విలసితసమపాదోత్క్షేపణాకుంచనానాం
కరణమిహగతిజ్ఞాః ప్రాహురన్యేపులాఖ్యామ్.

హయలీలావతి.

శ్లో. సృక్వాధరోష్ఠసితఫేనలవాభిరామం
ఘ్రాతార్కవాయుపద మున్నతకంధరాగ్రమ్,

నతోన్నతకుంచితముఖం నవరోమాసాధ్య
మశ్వంచతుష్క సమ యేముఖసిద్ధమాహుః.

రేవంతోత్తరము.

శ్లో. పంక్తీకృతానామశ్వానాం నమనోన్నమనాకృతిః,
అతివేగసమాయుక్తా గతిర్మార్మిరుదాహృతా.

వైజయంతి.

ఇట్టి శుభలక్షణములుగల యశ్వములు పతిభుపులకు పుత్రపౌత్ర రాజ్యార్థ భోగాదిసుఖముల నొసంగును. కావున ఈశాస్త్రము సకలశ్రే యస్సాధనమని యెఱుంగునది.

ఇందు వర్ణములలో వర్ణియనియును, కర్ణియనియు, పాదియని యును, లోకమందలివాడుక ననుసరించి వ్రాయంబడెను.

సాముద్రికశాస్త్రము.

నారదుండును, ప్రహ్లాదుండును, సముద్రుండును, కాత్యాయనుండును, వరాహమిహిరుండును, వరరుచి మున్నగువారలు చేసినగ్రంథములందును, బ్రహ్మాండ, బ్రహ్మ, స్కాందపురాణములలో కొన్నిస్థలములందును, ఈవిషయమును వివరించియున్నారు. ఈశాస్త్రమునందు స్త్రీపురుషులకు కలుగంబోవు సుఖదుఃఖాదివిషయములను తెలిసికొనుటకుగాను, ఆయా గుర్తులు వివరింపంబడును. పురుషునకు దక్షిణభాగ లక్షణములును, స్త్రీకి వామభాగ లక్షణములును ప్రశస్తములు.

ఇందులక్షణాంగములు ౫౮:—

౧ పాదతలరేఖలు.	౯ జంఘలు.	౧౭ శోణితము.
౨ పాదతలములు.	౧౦ రోమములు.	౧౮ కటి.
౩ పాదనఖములు.	౧౧ జానువులు.	౧౯ నాభి.
౪ పాదాంగుళములు.	౧౨ ఊరువులు.	౨౦ కుక్షి.
౫ ప్రపదములు.	౧౩ అండములు.	౨౧ మధ్యము.
౬ పార్ష్ణులు.	౧౪ లింగము.	౨౨ వళులు
౭ గుల్ఫములు.	౧౫ మూత్రము.	౨౩ స్తనములు.
౮ గతి.	౧౬ శుక్లము.	౨౪ చూచుకములు.

౨౫ వక్షము.	౩౭ కంఠము.	౪౯ శ్వాస.
౨౬ జత్రులు.	౩౮ ముఖము.	౫౦ కపోలములు.
౨౭ స్కంధములు.	౩౯ చుబుకము.	౫౧ నేత్రములు.
౨౮ భుజములు.	౪౦ అధరోష్ఠము.	౫౨ తారలు.
౨౯ కక్షములు.	౪౧ దంతములు.	౫౩ భ్రువులు.
౩౦ మణిబంధములు.	౪౨ తాలువులు.	౫౪ కర్ణములు.
౩౧ హస్తపృష్ఠములు.	౪౩ జిహ్వ.	౫౫ లలాటము.
౩౨ హస్తతలములు.	౪౪ స్వరము.	౫౬ శిరము.
౩౩ హస్తాంగుళములు.	౪౫ హసితము.	౫౭ శిరోరుహములు.
౩౪ హస్తనఖములు.	౪౬ ఉత్తరోష్ఠము.	౫౮ దేహము.
౩౫ హస్తరేఖలు.	౪౭ శ్మశ్రువులు.	
౩౬ పృష్ఠము.	౪౮ నాసికము.	

వీనియొక్క వివరణము.

౧ పాదతలరేఖలు:— ధ్వజ, వజ్ర, అంకుశ, ఛత్ర, శంఖ, పద్మ, కలశ, హల, మత్స్య, కుండలములు మున్నగు రేఖలున్న శ్రీపతియు భూపతియు నగును రేఖలు రక్తవర్ణములై లోతుగనున్న శుభప్రదము.

౨. పాదతలములు:— ఎఱ్ఱదామరలంబోలు రక్తిమయు, మృదుత్వముకలిగి చెమటలేకయుండునేని ఐశ్వర్యప్రదము. చేటలవలె నుండి చెమటకలిగి వ్రేళ్ళ సందులుకలిగి తెల్లనైయున్న దారిద్ర్యదుఃఖము లనుభవించును.

౩ పాదనఖములు :—రక్త తామ్ర వర్ణము లయిన రాజగును.

౪ పాదాంగుళములు :—పొడుగులయి సమములయినునుపులయి అసితములయిన సుఖియగును. వ్రేళ్ళకొనలు సమములయి వంకరలేకున్న రాజగును. నరములు గనుపించుచు శుష్కములయి కుటిలములయివిరళములయిన దుఃఖియగును. బొటనవ్రేలు విస్తారమైన దుఃఖియగు. రెండవవ్రేలు బొటనవ్రేలికన్న అధికమైన స్త్రీభోగియగును. మూడవవే లధికమయిన భార్యకు హానియగును. నాల్గవవ్రేలు హ్రస్వమయిన పరస్త్రీలోలుండగును. ఈవ్రేలు దీర్ఘమయిన విద్యాభోగములు కలుగును. చిటికినవ్రేలు హ్రస్వమయి సన్నమయిన భోగియగును. బొటనవ్రేళ్ళు,

రెండవమూఁడవ వ్రేళ్ళు సమములయిన ఉత్తముఁ డగును. చిటికెన వ్రేలు పొడవై వ్రేళ్ళెడములగుచు కురుచలయిన దాసత్వము నందును.

౫ ప్రపదములు (మీఁగాళ్ళు) :—కూర్మోన్నతములయి రక్తవర్ణములయిన రాజగును మచ్చయున్న భోగి యగును.

౬ పార్ష్ణులు :—మడమలు సమములయి రక్తవర్ణములయిన నుత్తముఁ డగును.

౭ గుల్ఫములు (చీలమండలు.) :—సమములయి స్వల్పములయిన ప్రశస్తములు.

౮ గతి (నడక) :—వృషభము, సింహము, శార్దూలము, గజము, హంస వీనిగతిగలిగిన రాజగును. శుకగతికలిగిన భోగియగును. శ్వాన, ఉష్ట్రి, మహిష, సూకరగతులయిన భాగ్యహీనుఁడగు. నీటితరగలగతి దవ్యహీనుఁడగు. కాకగతి దుఃఖము. ఉలూకగతి రోగకరము.

౯ జంఘులు (పిక్కలు) :—తురగజంఘులయినధనియగు. మృగజంఘులయిన దీర్ఘాయువగు. స్థూలజంఘులయిన మార్గమునడుచుచుండువాఁడగును. సింహజంఘులయిన ధనప్రదము. వ్యాఘ్రజంఘులయిన కీర్తిప్రదము. సృగాలజంఘులును రోమరహితజంఘులునైనయెడల దరిద్రుఁడగును. మకరసూకరజంఘులయినయెడల లక్ష్మి స్వయముగ వరించును. సూక్ష్మజంఘులయిన ఐశ్వర్యభోగియగును. ఉష్ట్రిజంఘులైన భాగ్యహీనుఁడగును. కాకజంఘులైన రాజగును. కరికరజంఘులయిన శ్రీమంతుఁడగును.

౧౦ దేహరోమము :—ఒకటియైన రాజగు. రెండైన ధనవంతుఁడగు. మూఁడైన పండితుఁడగు. బహురోమమయిన దరిద్రుఁడగును.

౧౧ జానువులు(మోఁకాళ్ళు) :—నునుపుకలిగి వర్తులములయి సమములయి బలసియున్న నుత్తముఁడగును.

౧౨ ఊరువులు (తొడలు) :—పొడవులయి మాంసయుక్తములయి లావులయి రోమరహితములయి శల్యములు కానరాకున్న దేశాధిపతియగును.

౧౩ అండములు (వృషణములు) :— సమములయినచిరాయువు. హ్రస్వములయిన అధికరాజ్యపరిపాలనము, వక్రములయిన దాసత్వము.

ఒక్కటియైననీటిగండము. నిర్బీజములగునేని పౌరుషహీనతఇవికలుగును.

౧౪ లింగము :—వలపలవ్రాలిన లక్ష్మీవంతుఁడును, పుత్రవంతుఁడునుఅగును. డాపలవ్రాలిన పుత్రీవంతుఁడును, నిర్ధనియునగు. నీలవర్ణముకలిగి స్థూలమైన దుఃఖియగు. దీర్ఘమయిన దరిద్రుఁడగును. కృశమైన భాగ్యవంతుఁడగును. సూక్ష్మమైనను రక్తవర్ణమయినను రాజగును. ప్రలంబవక్రమైన సుఖియగు. ధవళవర్ణమయిన నిర్ధనుఁడగును.

౧౫ మూత్రము :—విరివిగ దక్షిణావర్తముగ నొకధారయయిన రాజగు. రెండుధారలయిన ధనియగును. బహుధారలయిన దరిద్రుఁడగును. ధ్వనియుక్తమయిన సుఖియగు. నిశ్శబ్దమయిన దరిద్రుఁడగును.

౧౬ శుక్లము :—స్ఫటికమువలె తెల్లనై సుగంధమయినను, పద్మగంధమైనను మదిరాగంధమయినను నృపతియగును. తేనెవాసనయైనను మత్స్యగంధమయినను స్త్రీసంతతికలుగును ధనవంతుఁడగును. దుగ్ధగంధమయిన పశువులుగలవాఁడగును. లాక్షాగంధమయిన భోగియగును. మాంసగంధమయిన దొంగయగును. వసాగంధమయిన వ్యవసాయకుఁడగును. కటుగంధమయిన దుర్భగుఁడగును. దుర్గంధమయినను క్షారగంధమయినను నిత్యదరిద్రుఁడగును. శీఘ్రముగ శుక్లపతనమయిన దీర్ఘాయువగు. చిరకాలపతనమయిన అల్పాయువగును.

౧౭ శోణితము (రక్తము) :— లత్తుకవలెనున్న ధనియు భోగియునగును. పగడమువలె నునుపుగలిగిన రాజగును. పద్మపత్రసమమయిన బహుకన్యకలు కలిగి సతతదుఃఖి యగును. గోమయవర్ణము, శ్వాన, ఉష్ట్రి, మహిషరక్త సమరక్తమయిన నిర్ధనుఁడగును.

౧౮ కటి (పిఱుఁదు) :—సింహ, అశ్వ, వ్యాఘ్ర, వృకసమమై మాంసము కలిగి బలిసియున్న భూపాలుఁడగును. విశాలమయి నునుపుకలిగిన బహుపుత్రవంతుఁడగును. వానరసమ మయియున్న శోభాహీనము.

౧౯ నాభి :—దక్షిణావర్తమయి వర్తులమయి అతిగంభీరమైన ప్రశస్తము. వామావర్తమై మిక్కిలి లోఁతుకలిగిన పాపాత్ముఁడగును. ఉత్తానవిరళమయిన దుఃఖప్రదము.

౨౦ కుక్షి :—గంభీరమయిన రాజగును. మృగోదరమయిన ధన్యుఁడగును. మయూరోదరము, మండూకోదరము అయిన రాజగును.

వ్యాఘ్రోదరమయిన గజపతియగు. సృగాలోదరమయిన నధముండగు. నరసింహోదరమయిన ధాన్యధనసమృద్ధి యగును.

౨౧ మధ్యము :—సింహమధ్యమయిన ప్రశస్తము.

౨౨ వళులు (కడుపుపై ముడతలు) :— ఒకటి కలిగిన శస్త్రహతుండగును. రెండుకలిగిన స్త్రీలగెల్చును. మూండుకలిగిన స్త్రీసుఖము నందును. నాలుగు కలిగిన పుత్రవంతుండై పరాక్రమశాలి యగును. పార్శ్వముల వంకలయి యున్న సంతోషి యగును.

౨౩ స్తనములు :— ఉన్నతములయి నునుపుకలిగిన శూరుండగును. నిర్మాంసములయి కురూపములయియున్న దుఃఖియగును. మధ్యభాగ మెడమైయున్న దీర్ఘాయువగును. స్వల్పమైయున్న అల్పాయువగును. గుంతలుగ నున్న రాజగును.

౨౪ చూచుకములు (చనుమొనలు) :— లోతు మంచిది.

౨౫ వక్షము :—దృఢమయి విశాలమయిన ధనధాన్యసంపన్నుండగును. సమమయిన ధనాధిపతియగును. నరములు గనంబడుచు గుంటమైయున్న దుఃఖకరమగును.

౨౬ జత్రువు (మూంపులకు మెడకు కలుగుసంధులు) :—గూఢములయిన ప్రశస్తములు.

౨౭ స్కంధము (మూంపు) :—వృషస్కంధమయిన మహాభోగియగును. గజస్కంధమయిన ధన్యుండగును. కదళీస్కంధమయిన రాజతుల్యుండగును.

౨౮ భుజములు :—కరికరసమములయి మోంకాళ్ళవఱకు పొడవులయిన భూపాలుండగును. కురుచలయిన దాసజీవియగును.

౨౯ కక్షములు (చంకలు) :—ఎచ్చుతగ్గులయిన దుఃఖియగును. సమములయిన శుభకరమగును. కేశరహితములయిన దరిద్రుండగును.

౩౦ మణిబంధములు (ముంజేతులు) :—ముసుసులు గనంబడుచున్న దుఃఖియగును. మిక్కిలి కురుచలైన రాజగును. మూండు రేఖలున్న మణిఖచితభూషణంబుల ధరించును.

౩౧ హస్తపృష్ఠము :— హస్తపృష్ఠముపై ముచ్చయున్న కులక్షయమగును.

౩౨ హస్తతలములు (అరచేతులు) :—కఠినములయి యున్న స్త్రీలోలుండగును. మృదువులయిన దరిద్రుండగును. పనిచేయకయే చేతులు స్వభావముగ కఠినములయిన ధనియగును. మోదుగపూవుకాంతిగలిగి చదరమైయున్న రాజగు. లోంతుగ ఉన్న ధనియగును. మెరుంగులేకయున్న దరిద్రుండగును. సమములుగాక రూక్షములయిన ధనభాగ్యహీనుండగును.

౩౩ హస్తాంగుళములు :—చేయిసగము వచిన వ్రేళ్ళు సందులు లేకున్న శుభలక్షణవంతుండగును. వంకరలయి యెడములయిన దరిద్రుండగును. కురుచలయి నరములు గనుపించిన పాపకర్ముండగును.

౩౪ హస్తాంగుళనఖములు :—వంకరలయి తెల్లనైన దుఃఖియగును. పుప్పికలిగిన దుశ్శీలుండును, కామభోగవర్జితుండును అగును. పచ్చగనున్న బ్రహ్మఘ్నుండగును. ఆర్ద్రిపురుగులవలె నునుపుగలిగి తామ్రవర్ణములయిన రాజగును. వర్తులములయిన ఐశ్వర్యప్రదము. పుషితములయిన సుభగత్వము. మొనలు వంకరలయి త్రికోణసమములయి అవిసియున్న దరిద్రుండగును.

౩౫ హస్తరేఖలు :—చిటికెనవ్రేలి మొదటినుండి అఖండముగానాయుష్యరేఖ రెండవవ్రేలిమొదటికిం జేరిన ౧౦౦ ఏండ్లును, ఈ రేఖయే మూండవవ్రేలిమొదటికిం జేరిన ౮౦ ఏండ్లును, ఈ రేఖయే నాల్గవవ్రేలి మొదటికిం జేరిన నరువది యేండ్లును బ్రతుకుదురు. మణిబంధమునడుమనుండి బొటనవ్రేలు రెండవవ్రేలునడుమకు కలుగు రేఖ పురుషరేఖ, పురుషరేఖకు ఆయుష్యరేఖకు నడుమనుండి పురుషరేఖతోంగూడునది స్త్రీరేఖ. చిటికెనవ్రేలిపార్శ్వము మొదటను ఆయుష్యరేఖసందుననుండు రేఖలు భార్యలయొక్క సంఖ్యలను తెలుపును. ఆయుష్యరేఖకు దిగువను మణిబంధమునకుమీందను కరపార్శ్వమందలి రేఖలు సంతానసంఖ్యను తెలుపును. పురుషరేఖసమీపమునుండి నాల్గవవ్రేలినడుమకుం బోవునది ధనరేఖ. ఆయుష్యరేఖకు నాల్గవవ్రేలికి నడుమ నిలువుగా నుండునది విద్యారేఖ. బొటనవ్రేలిమొదటినుండి మణిబంధమువఱకు కలుగు రేఖ సోదరసంఖ్యను తెలుపును. బొటనవ్రేలి పార్శ్వరేఖలు పశుసంఖ్యను దెలుపును. బొటనవ్రేలు రెండవవ్రేలి నడుమరేఖలు కండసంఖ్య

ను బోధించును. బొటనవ్రేలినడుమ యవరేఖ కలిగిన విద్యాకీర్తి విభూతులుకలిగి భక్ష్యభోజ్య పరమాన్నాది పదార్థము లనుభవించుచుండును. బొటనవ్రేలి మొదట నూర్ధ్వరేఖలున్న రాజగును. రెండవవ్రేలుమొదట నూర్ధ్వరేఖలున్న రాజదూతయై ధనము నశింపఁజేసికొనును. మూఁడవవ్రేలుమొదట నూర్ధ్వరేఖలున్న ధనవంతుఁడును పుత్రపౌత్ర సంపత్తిగలవాఁడును అగును. నాల్గవవ్రేలునందు నూర్ధ్వరేఖలున్న కృషివలన ధనమునంది పుత్రపౌత్రగృహసౌఖ్యము లనుభవించుచు సుఖదుఃఖముల నందుచుండును. చిటికెనవ్రేలుమొదటికి ఊర్ధ్వరేఖలున్న పరదేశవాసియై ౧౦౦ సంవత్సరములు జీవించును. స్వల్పరేఖలయిన నిర్ధనత్వము, బహురేఖలున్న దరిద్రత్వము, నాలుగురేఖలయిన సౌఖ్యము, రక్తరేఖలయిన సుఖము, కృష్ణరేఖలైన దాస్యజీవనము కలుగును. పద్మరేఖలున్న కోటీశ్వరుఁడగును. శంఖరేఖయున్న వేయికోట్లధనముగలవాఁడగును. మీనరేఖయున్న కర్మసిద్ధి, ధనసంపత్తి, బహుపుత్రత్వము, సర్వపూజ్యతయు కలుగును. గిరి, కంకణ, యోనిరేఖలున్న రాజమంత్రియగును. దండసహితాతపత్రరేఖయు, చామరద్వయరేఖలు ఉన్నయెడల చక్రవర్తియగును. స్వస్తికరేఖయున్న సౌఖ్యప్రదము. మకరరేఖయున్న ధనికుఁడగును. ధ్వజ, వజ్ర, అంకుశ, ఛత్ర, శంఖ, పద్మ, కలశ, హల, మత్స్య, చక్ర, కుండలము మున్నగు రేఖలున్న శ్రీపతియు భూపతియునై సుఖవంతుఁడగును. చాప, ఖడ్గ, అష్టకోణ రేఖలున్న సుఖవంతుఁడును, భాగ్యవంతుఁడునగు. శంఖ, చక్ర, మత్స్య, ధ్వజ, రేఖలున్న సకలవిద్యాప్రదుఁడై సుఖించును. త్రిశూలరేఖ కరమధ్యమందున్న యజ్ఞదానధర్మములందును, దేవ, బ్రాహ్మణ పూజలందును ఆసక్తిగలవాఁడగును. శక్తి,తోమర, దంత, ఖడ్గ, చాప, చక్ర, ధ్వజ, గద, మున్నగు రేఖలున్న రాజగును. మత్స్యరేఖ లెదురైయున్న నైశ్వర్యప్రదము. తుల, గ్రామ, వజ్రరేఖలున్న వాణిజ్యవృద్ధియగును. చిటికెనవ్రేలు నాల్గవవ్రేలి పర్వమును మించియున్న ౧౦౦ ఏండ్లును, సమమైన ౮౦ ఏండ్లును, యవమాత్రముతక్కువైన ౬౦ ఏండ్లును జీవించును. త్రికోణ, సీర, ముసల, ఉలూఖల రేఖలున్న కృషిజీవనుఁడగును. అంగుళిపర్వముల దక్షిణావర్తములుకలిగి యెఱ్ఱనై యెత్తుకలిగి నునుపగు నఖములున్న పూజ్యుండగును.

౩౬ పృష్ఠము (వీఁపు) :—మచ్చయున్న కోరిక లీసగునట్టి వాఁడగును.

౩౭ కంఠము :—మిక్కిలిగుండ్రనై పూర్ణకుంభమునుబోలిన ధనధాన్యవంతుఁడై భూపతియగు. దక్షిణావర్తశంఖమును బోలిన నుత్తముఁడై భోగియు, రాజును అగును. మహిషగళమైన తిండిపోతగును. బకగళమైన దొంగలచేఁ జచ్చును. మేషగళుఁడైనను వక్రగళుఁడైనను ఆయుధముచేతఁ జచ్చును. శుకగ్రీవము, ఉష్ట్రగ్రీవము, దీర్ఘగ్రీవము, ఖగగ్రీవము, మయూరగ్రీవము నప్రశస్తములు.

౩౮ ముఖము :—పూర్ణచంద్రసమ మయిన దానధర్మశీలుఁడగును. కరాళమైన దరిద్రుఁడగును. హయవక్త్రమయిన దుఃఖదరిద్రము లనుభవించును.

౩౯ చుబుకము (గడ్డము) :—చివరలు పగులక తుమ్మెదకాంతి కలిగి కుదురుగానున్న ఐశ్వర్యవంతుఁడగును. రోమరహితమైన అపుత్రకుఁడగును.

౪౦ అధరము :—రక్తాధరమయిన రాజగును. వక్రోష్ఠమైన దుఃఖియగును. లంబోష్ఠమైన అశక్తుండగును.

౪౧ దంతములు :—మొల్లమొగ్గలవలె నున్న రాజగును. రక్షోవానరదంతము లయిన నిత్యమాఁకలియు దప్పికయుఁ గలవాఁడగును. ౩౨ అయిన రాజును భోగియునగును. ౩౦ అయిన సుఖవంతుఁడగును, తక్కువయగునేని దుఃఖియగును. వరుసదప్పియున్న దరిద్రుఁడగును. ముడిపండ్లు, విడిపండ్లు, మిట్టపండ్లు, ఎగుడుదిగుడుపండ్లు, పుప్పిపండ్లు కలిగిన పాపకర్ముఁడగును.

౪౨ తాలువులు (సెలవులు) :—పద్మదళసమమయిన రాజగును. రక్తవర్ణములయిన ధనభోక్తయగును, నీలవర్ణములయిన దరిద్రుఁడగును.

౪౩ జిహ్వ :—జిహ్వాస్థూలమయిన అసత్యవాదియు క్రూరుఁడునగు. తెల్లనైన నాచారహీనుఁడగును. పద్మపత్రసమమయిన భోగియగును. రక్తవర్ణమయిన విద్యావంతుఁడును లక్ష్మీవంతుఁడును అగును.

౪౪ స్వరము :—హంసస్వరమైన ధన్యుఁడగును. మేఘస్వరము

యిన రాజగును. భృంగస్వరముయిన భోగియు భూపాలుఁడునగును క్రౌంచస్వరమయిన భాగ్యవంతుఁడగును. దుందుభిసమస్వరమయిన సౌఖ్యమగును. గార్దభస్వరుఁడైన నిర్ధనుఁడగును. కాకస్వరుఁడైన పాప కర్ముఁడగును.

౪౫ హసితము :—స్వల్పమయిన ఉత్తముఁ డగును.

౪౬ ఉత్తరోష్ఠము :—రక్తవర్ణమయిన శ్రేష్ఠము.

౪౭ శ్మశ్రులు :—కొసలు కలిగి మృదువులయి సూక్ష్మము లయిన సుఖి యగును. కపిలవర్ణములయిన శూరుఁడగును. తుమ్మెదలవలె నీలములయిదీర్ఘములయిన రాజగును. ముందుమీసమువచ్చి పిమ్మట గడ్డమువచ్చినదీర్ఘాయువగును. వ్యత్యయములయిన అల్పాయువగును.

౪౮ నాసికము :—చిలుకకువలెనున్న రాజగును. దీర్ఘమయిన భోగియగును. హ్రస్వమయిన ధర్మశీలుఁడగును.

౪౯ శ్వాసము :—పద్మగంధమయిన భూపతియగును.

౫౦ కపోలములు (చెక్కులు) :—సంపూర్ణములయి పద్మపత్ర సమకాంతికలిగిన భోగియు, శ్రీమంతుఁడును, సకలవిద్యావంతుఁడును అగును. సింహ, వ్యాఘ్ర, గజసమములయిన వ్యవసాయముచేయుచు భోగియై బహుసంతతినందును.

౫౧ నేత్రములు :—రక్తరేఖలయిన ధనవంతుఁడగును. వ్యాఘ్రాక్షుండైన అతికోపియగు. కుక్కుటాక్షుఁడు సదాదుఃఖియగు. మృగాక్షుఁడైన శుభలాభముగలవాఁడగును. బిడాలాక్షుఁడైనను హంసాక్షుఁడైనను నరాధముఁడగును. మయూరాక్షుఁడును నకులాక్షుఁడునైన మధ్యముఁడగును. నేత్రాంతము లెఱ్ఱనైన లక్ష్మీవంతుఁడగును. మధుపింగళవర్ణములు కలిగియుండిన ఐశ్వర్యము కలిగి దీర్ఘాయువగును. ఏకాక్షుఁడైన క్రూరుఁడగును. మిడిగ్రుడ్లు కలిగిన నైష్ఠికుఁడగును. తడికన్నులయిన దుఃఖియగును. గుంటకన్నులయిన దరిద్రముచేత దుఃఖించుచుండును. రోమములున్న దరిద్రుఁ డగును.

౫౨ తారలు (నల్లగ్రుడ్లు) :— తేనెవలెను తేనెటీఁగవలెను పచ్చనైన శుభము.

౫౩ భ్రూవులు (కనుబొమలు) :— కనుబొమలచివర గుండ్రగా దక్షిణావర్తములు కలిగియున్న ౧౦౦ సంవత్సరములు జీవించును, ఏకచ్ఛత్రాధిపతియగును. పార్శ్వశిరోజములనంటిన ౩౦ సంవత్సరములు బ్రతుకును.

౫౪ కర్ణములు:— హ్రస్వములయిన మహానుభావుఁడగును. దీర్ఘములయిన మధ్యముఁడగును. రోమములున్నయెడల సుఖియగును. మచ్చగలిగిన ధార్మికుఁడగును.

౫౫ లలాటము :—అర్ధచంద్రసమ మయిన రాజగును. విపులమైన ననంతమైనను ధనికుఁడగును. అల్పమయిన అల్పాయువగును. ౫ రేఖలున్న వైభవముకలిగి ౧౦౦ సంవత్సరములు జీవించును, శుభావహుఁడగును. ౪ రేఖలున్న ౮౦ సంవత్సరములుజీవించును. ౩ రేఖలున్న ౬౦ సంవత్సరములు జీవించును. ౨ రేఖలున్న ౪౦ సం. జీవించును. ౧ రేఖయున్నను లేకున్నను ౨౦ సం. జీవించును. సుళ్ళు కలిగియున్న దరిద్రుఁడగును. త్రిశూలరేఖకు విశరేఖలున్న ఈశ్వరుఁడగును. మండలేశ్వరుఁడు నగు. మచ్చకలిగినచో స్థానభ్రష్టుఁ డగును.

౫౬ శిరము :—బుడిపులు కలిగి నరములు గనంబడుచు మిక్కిలి యెండిపట్టులున్న దరిద్రుఁడై కష్టమునొందును. విశాలమయిన రాజగును. మచ్చకలిగిన రాజ్యలాభము నందును.

౫౭ శిరోరుహములు :—దీర్ఘములయిన దీర్ఘాయువును ఐశ్వర్యము కలుగును. విరళములయి నునుపులయి పింగళవర్ణములయి తుమ్మెదలవలె నీలములయి యిప్పఆకులవలె ఉన్న సుఖవంతుఁడగును.

౫౮ దేహము :—దేహము మిక్కిలిపొడవుగాక మిక్కిలి పొట్టిగాక మిక్కిలి లావుగాక మిక్కిలి సన్నముగాక యున్న ప్రశస్తము. భోజనము, నిద్ర, రతి, శీఘ్రకాలమునఁ జేయుచు స్నానము నాలస్యముగఁ జేయుట ఆయుర్వృద్ధికరము. ౧౦౮ అంగుళముల పొడవైన దివ్యపురుషుఁ డగును.

శ్రీవాల్మీకి రామాయణమునందు శ్రీరామచంద్రుల వారిని వర్ణించిన సాముద్రికలక్షణములు:—

శ్లో. త్రిస్థిరః, త్రిప్రలంబశ్చ, త్రిసమః, త్రిషుచోన్నతః ।
త్రితామ్రః, త్రిషుచస్నిగ్ధో, గంభీరస్త్రిషు నిత్యశః

త్రివలీవాన్ త్ర్యవనతః, చతుర్వ్యంగః త్రిశీర్షవాన్ ।
చతుష్కలః, చతుర్లేఖః, చతుఃకిష్కుః, చతుస్సమః ॥ ౨.
చతుర్దశసమద్వంద్వః, చతుర్దంష్ట్రః, చతుర్గతిః ।
మహోష్ఠహనునాసశ్చ పంచస్నిగ్ధోఽష్టవంశవాన్ ॥ ౩.
దశపద్మో, దశబృహత్, త్రిభిర్వ్యాప్తః ద్విశుక్లవాన్ ।
షడున్నతో నవతనుః త్రిభిర్వ్యాప్నోతి రాఘవః ॥ ౪.

వాల్మీకి॥ సుంద॥ సర్గ. ౩౫. ౧౬—౨౦.

౧. త్రిస్థిరః :—వక్షము, మణిబంధము, ముష్టి స్థిరములగుట.

౨. త్రిప్రలంబః:—భుజములు, కనుబొమలు, అండములు వ్రేలుట.

౩. త్రిసమః :—కేశాగ్రములు, అండములు, జానువులు, సమములగుట.

౪. త్రిషుచోన్నతః :—కుక్షి, వక్షము, నాభ్యంతరము, సమోన్నతములగుట.

౫. త్రితామ్రః:—నేత్రాంతములు, నఖములు, కరపాదతలములు ఎఱ్ఱనగుట.

౬. త్రిషుచస్నిగ్ధః :—పాదరేఖలు, శిరోరుహములు, స్నిగ్ధముగనుండుట.

౭. త్రిషుగంభీరః :—స్వరము, సత్వము, నాభిలోతైయుండుట.

౮. త్రివలీవాన్ :—ఉదరమునందును, కంఠమునందును వళిత్రయము కలిగియుండుట.

౯. త్ర్యవనతః :—స్తనములు, చూచుకములు, పాదరేఖలు నిమ్నములగుట.

౧౦. చతుర్వ్యంగః :—కంఠము, లింగము, పృష్ఠము, జంఘలు, కురుచలైయుండుట.

౧౧. త్రిశీర్షవాన్ :—సమవృత్తము, ఛత్రాకారము, విశాలము అను ఆవర్తత్రయము గలది.

౧౨. చతుష్కలః :— అంగుష్ఠమూలమునందుగల ౪ రేఖలు గలిగియుండుట.

౧౩ చతుర్లేఖః :— లలాటమున పాదమున ౪ రేఖలున్నయెడల ౧౨౦ వర్షములు జీవించును. అట్టిరేఖలుగలవాఁడు.

౧౪ చతుష్కిష్కుః :—౨౪ అంగులములు ఒకకిష్కువు. అట్టివి ౪ కిష్కువులు (అనగా ౯౬ అంగులములు) అంతపొడవుగలవాఁడు.

౧౫ చతుస్సమః :— బాహువులు, తొడలు, జానువులు, చెకులు, సమముగనుండువాఁడు.

౧౫ చతుర్దశసమద్వంద్వః :— కనుబొమలు, నాసాపుటములు, నేత్రములు, కర్ణములు, ఓష్ఠములు, చూచుకములు, కూర్పరములు, మణిబంధములు, జానువులు, వృషణములు, పిఱుదులు, కరములు, పాదములు, పిఱుదులందున్నతమైన ప్రదేశములు.

మతాంతరమునందు :— చెవులు, కన్నులు, కనుబొమలు, చెక్కులు, ముక్కులు, పండ్లు, పెదవులు, మూఁపులు, జత్రువులు, పదములు, చేతులు, చనులు, తొడలు, స్ఫిక్కులు, సమములయి యుండువాఁడు.

౧౭ చతుర్దంష్ట్రి :— దంతముల పంక్తులందు ప్రతిపార్శ్వము నందును గలదంష్ట్రిలను దంతవిశేషములు ౪ గేసి కలిగియుండువాఁడు.

౧౮ చతుర్గతిః :— సింహము, శార్దూలము, గజము, వృషభము, అనువానినడకవంటి నడకకలిగియుండుట.

౧౯ మహోష్ఠహనునాసః :— మంకెనపువ్వవలెను, దొండపండువలెను ఎఱ్ఱనై బలసియున్నపెదవియు, బలసి నిండుగనుండు బుగ్గలుండుట, ముక్కుపొడవుగ నెత్తుగనుండుట గలవాఁడు.

౨౦ పంచస్నిగ్ధః :—మాట, వస్త్రములు, నఖము, రోమము, చర్మము, లేక కేశములు, నేత్రములు, దంతములు, పాదములు, చర్మము, ఇవి నునుపుకలిగియుండువాఁడు.

౨౧ అష్టవంశవాన్ :— బాహువులు, అంగుళులు, ఊరువులు, జంఘలు, ఇవివంశకములు. మతాంతరమునందు, నాసికము, నేత్రములు, కర్ణములు, లింగము, శరీరము, కరములు, హస్తపాదాంగులములు, వెన్నెముక పొడవులయియుండుట.

౨౨ దశపద్మః :— ముఖము, నేత్రములు, ఆస్యము, జిహ్వ;

ఓష్ఠము, తాలువులు, స్తనములు, నఖములు, కరములు, పాదములు పద్మ సమానములుగాయుండుట.

౨౩ దశబృహత్ :— ఉరము, శిరము, లలాటము, గ్రీవము, బాహువులు, అంసములు, నాభి, పార్శ్వములు, పృష్ఠము, స్వరము విశాలములయియుండుట. మతాంతరమునందు శిరము, లలాటము, శ్రవణము, గ్రీవము, వక్షము, హృదయము, ఉదరము, పాణి, పాదము, పృష్ఠము విశాలములయియుండువాడు.

౨౪ త్రిభిఃవ్యాప్తః :— తేజస్సు, యశస్సు, ఐశ్వర్యము వీని చేత వ్యాపించినవాడు.

౨౫ ద్విశుక్లవాన్ :— పితృమాతృ వంశములందు పరిశుద్ధుడైనవాడు.

౨౬ షడున్నతః :— కక్షములు, కుక్షి, వక్షము, నాసికము, అంసములు, లలాటము ఎత్తుగనుండువాడు.

౨౭ నవతనుః :— కేశములు, శ్మశ్రువులు, నఖములు, రోమములు, త్వక్కు, అంగులిపర్వములు, లింగము, బుద్ధి, చూపు సూక్ష్మములయియుండువాడు.

౨౮ త్రిభిఃవ్యాప్నోతి :— పూర్వాహ్ణ, మధ్యాహ్న, అపరాహ్ణకాలములందును ధర్మార్థకామములను చక్కగ నెఱవేర్చువాడు.

పురుషసాముద్రికము సమాప్తము.

స్త్రీ సాముద్రికము.

స్త్రీలకు సుఖదుఃఖాద్యనుభవములను తెలిసికొనుట కుపయోగించునట్టిఅంగములు పాదము మొదలుకొని మస్తకపర్యంతము ౫౮

వానిపేరులు.

౧ పాదరేఖలు	౫ ప్రపదము	౯ జంఘలు
౨ పాదతలములు	౬ పార్ష్ణులు	౧౦ రోమము
౩ పాదనఖములు	౭ గుల్ఫములు	౧౧ జానువులు
౪ పాదాంగుళములు	౮ గతి	౧౨ ఊరువులు

౧౩ భగము	౨౯ మణిబంధములు	౪౫ హనువులు
౧౪ కటి	౩౦ కరపృష్ఠములు	౪౬ కపోలములు
౧౫ స్ఫిక్కులు	౩౧ కరతలములు	౪౭ హసితము
౧౬ జఘనము	౩౨ కరాంగుళులు	౪౮ నాసికము
౧౭ నాభి	౩౩ కరాంగుళినఖములు	౪౯ నేత్రములు
౧౮ కుక్షి	౩౪ హస్తరేఖలు	౫౦ తారలు
౧౯ పార్శ్వములు	౩౫ పృష్ఠము	౫౧ భ్రూవులు
౨౦ మధ్యము	౩౬ కంఠము	౫౨ కర్ణములు
౨౧ వళులు	౩౭ ముఖము	౫౩ లలాటము
౨౨ రోమావళి	౩౮ చుబుకము	౫౪ శిరము
౨౩ వక్షము	౩౯ అధరము	౫౫ శిరోరుహములు
౨౪ స్తనములు	౪౦ దంతములు	౫౬ అంగము
౨౫ జత్రులు	౪౧ స్వరము	౫౭ దేహవర్ణము
౨౬ స్కంధములు	౪౨ జిహ్వ	౫౮ దేహగంధము
౨౭ భుజములు	౪౩ తాలువులు	
౨౮ కక్షములు	౪౪ ఉత్తరోష్ఠము	

౧ పాదరేఖలు :— వజ్ర, చక్ర, పద్మ, ధ్వజ, స్వస్తిక, వర్ధమాన, తోరణ, మకరరేఖలున్న రాజపత్నియగును. అంకుశ, కుండల, మాలికాదిరేఖలున్న భాగ్యవంతులును, భూపాలురును అగు పుత్రులను గాంచును.

౨ పాదతలములు (అరకాళ్ళు):— కమలములవలె ఎఱ్ఱనైయున్న రాజపత్నియగును. అంతయు భూమినంటిన అష్టపుత్రసంపదనంది మగనికి సంతసమ్మునొసంగును. ఛిద్రములయిన పుత్త్రవతియగును. కుఱుచలైన పతిసుఖముగలదియగు. గుంటలు చెమటలులేకున్న సుఖవతియగును. అరిగియున్న దరిద్రురాలగును.

౩ పాదనఖములు:— పెసరకాయలవలెనున్న భాగ్యవతియగును. మృదువులయిన సుఖవతియగును. విరళములయియున్న దాసియగును. రెండవవ్రేలు బొటనవ్రేలికన్న పొడవులయిన విధవయు జారిణియు నగును. మూడవవ్రేలు పొడవైయున్న దుశ్శీలురాలును, దౌర్భాగ్య

రాలును కృపణురాలును అగును. నాల్గవ వ్రేలు కుఱుచయైన కలహప్రియయగు. ఈవ్రేలే ఎత్తుగనున్న విధవయు దరిద్రురాలును అగును. చిటికెనవ్రేలు భూమినంటకయున్న విధవయు,జారిణియు,సౌఖ్యములేనిదియు అగును. ౪వ వ్రేలు చిటికెనవ్రేలు భూమినంటకయున్న జారిణియగును.

౫ ప్రపదములు(మీఁగాళ్ళు) తాఁబేటివీఁపువలెఉండి మెత్తగనున్న భాగ్యవతియగును.

౬ పార్ష్ణులు (మడమలు) :— మఱ్ఱిపండ్లవలె పగడపుచాయ కలిగిన పుత్రవతియగును.

౭ గుల్ఫములు (చీలమండలు) :— సమములయియున్న భాగ్యవతియగును.

౮ గతి (నడక) :— హంసవలెను ఏనుఁగువలెనుఉన్న రాజపత్నియగును. భూమి యదురునటులనడిచిన సర్వజనవిరోధిని యగును.

౯ జంఘలు (పిక్కలు) మృగజంఘలయిన రాజకన్యకయగును. కాకజంఘలయినను గజజంఘలయినను సుఖవతియగును. కుఱుచలయియున్న ఉత్తమురాలగును. స్థూలములయిన విధవయగును. సుళ్లుకలిగిన ద్రవ్యనష్టము సంభవించును. దీర్ఘములయి రోమములు విశేషించియున్న విధవయు దాసియునగును. అంబులపొదులవలెను రాజనపు వరిపాట్టలవలెను మొసలిముట్టెవలెను పందిముట్టెవలెనుఉన్న భాగ్యవతియు, పుత్రవతియునగును.

౧౦ రోమములు :— సూక్ష్మములయిన సుఖవతియగును. రూక్షములయిన బిడ్డలు లేనిదగును.

౧౧ జానువులు :— గుండ్రిముగనున్న పుత్త్రవతియగును.

౧౨ ఊరువులు (తొడలు):— అరఁటిచెట్లవలెను మణిబంధమువలెను ఏనుఁగతొండమువలెనుఉండి రోమములులేక గట్టివియైయున్న రాజపత్నియగును. సన్నములై రోమసహితములై యున్న విధవయగును.

౧౩ భగము:— తాఁబేటివీఁపు, ఏనుఁగవీఁపువంటిదై రోమశమై విస్తీర్ణమయియున్న మంచిది. ఖరపృష్ఠము, మండూకపృష్ఠము, రోమరహితము, దీర్ఘనాసికము,విరళము, సంకీర్ణముగమున్న అశుభకరము. కుడిపైపున నెత్తుగనున్న పుత్రులనుగనును. ఎడమపైపున నెత్తుగనున్న

కన్యకలఁగనును. రావిచిగురాకువలెఉన్న సౌభాగ్యవతియు పుణ్యాత్మురాలును అగును. కుడిసుడియున్న రాజపత్నియగును. ఎడమసుడియున్న గొడ్రాలగును.మచ్చయున్న మగనిజంపును తాఁబేటివీఁపువలెఉండి సమమై నునుపుగలిగిన శుభప్రదమయి పుత్రప్రదమును ధనధాన్యప్రదమును అగు. అగ్రమున కుంకుమవర్ణముకలిగి ఎఱ్ఱనిమచ్చయున్న ఉత్తమురాలగును. ఈమచ్చ దక్షిణభాగముననున్నను ప్రశస్తము. నిర్మాంసమయి మిక్కిలిపొడవై తెల్లనినాడితోఁగూడిన దౌర్భాగ్యురాలయి దరిద్రదుఃఖమును అనుభవించును. దీర్ఘమయిన మగనిమామనుమఱందినిజంపును.

౧౪ కటి:— మచ్చయున్న వృద్ధిప్రదము, కుడిసుడి యున్న పతివ్రతయగును. ఎడమసుడియున్న జారిణియగును. విశాలమయిన ధనవతియు పుత్రవతియు నగును. ఉన్నతమయి బలసియున్న పుత్త్రివతియగును. వ్రేలాడుచున్న విధవయగును. దీర్ఘరోమములున్న దరిద్రురాలగును.

౧౫ స్ఫిక్కులు (పిఱుఁదులమీఁదియున్నతస్థలములు):— ఇసుక తిన్నెలవలె ఉన్న శుభకరము.

౧౬ జఘనము (కటిముందుభాగము) :— విస్తారమయియున్న పూజ్యురాలగును.

౧౭ నాభి:— లోఁతుగనున్న పూజ్యచరిత్రయగును. ఏటిసుడివలె దక్షిణావర్తమయియున్న రాజపత్నియు,పుత్త్రివతియు, భోగినియు నగును. ఎడమసుడియున్న మృతినొందినశిశువులు కలదియగును. లోపలిసుడియున్న జారిణియగును. నాభికి కొంచెముక్రింద కుంకుమవర్ణ గర్భితమయి పద్మసమమగు చిన్నెయున్న భూపాలుని భార్యయగును.

౧౮ కుక్షి (కడుపు):— మృగోదరమయిన రాజస్త్రీ యగును. కృశోదరమైనను తలోదరమయినను పూజ్యురాలయి గుణవంతులగు పుత్త్రులఁగనును. వ్రేలాడుచుండునేని మఱందిని జంపును. సుడి యున్న యెడల అత్తయు మామయుఁ జత్తురు. రోమములు స్వల్పముగనున్న జారిణియగును. దీర్ఘరోమములున్న విధవయగును. కుండవలెఉన్న దౌర్భాగ్యురాలగును.

౧౯ పార్శ్వములు:— ఎండియున్నయెడల భర్త మృతిఁజెందును.

౨౦ మధ్యము (నడుము):—పిడికిలిలో నిమిడి సూక్ష్మముగనున్న ఉత్తమము. సింహమధ్యమగునేని రాజభార్యయగును. మచ్చయున్న సంతానము నశించును. ఎడమసుడికలిగి యల్పమై లోతుగనున్న దుఃఖవతియగును.

౨౧ వళులు (కడుపుపై ముడతలు):—జలతరంగములవలె వళులు 3 కనంబడుచున్నయెడల ఉత్తమురాలగును.

౨౨ రోమావళి (నూగారు):—బొడ్డులోనుండి ఱొమ్మువఱకు నల్లచీమలచాలువలెఉన్న సుఖవతియును భాగ్యవంతురాలును అగును.

౨౩ వక్షము:—వక్షమునందు రోమములున్న విధవయగును. మచ్చయున్న పుత్త్రహీనియగును. రోమములులేనియెడల యోగ్యురాలగును.

౨౪ స్తనములు:—బంగారుకలశములవలె వట్రువలై బిగువులై కాంతి కలిగియుండునేని పతి ధన్యుఁడగును. సమములయియున్నను దృఢములై బలసియున్నను భాగ్యవతియు, రాజభార్యయు నగును. జక్కవపిట్టలవలెనున్నను నునుపులై క్షీరరోమరహితములయినను సుఖవతియగును. ఎడమదానిమీఁద నల్లని మచ్చయుండునేని పుత్త్రవతియు సుఖవతియునగును. స్వల్పములయి శీతలములయి ఎక్కువ అవకాశము కలిగి నిర్మాంసములయి తిత్తులనుబోలి తేజోహీనములయిన శుభవిహీనయగును. దీర్ఘములయిన ప్రశస్తురాలగును. విషమములయిన దరిద్రురాలగును. మధ్య సుడియున్నను పైన రోమములున్నను స్థూలములైనను ప్రేలాడుచున్నను విధవయుదరిద్రురాలును అగును.

౨౫ జత్రువు (మూఁపులకు కంఠమునకు సంధులు):—గూఢములయి నరములు కానరాకున్న పుణ్యాత్మురాలగును.

౨౬ స్కంధములు (మూఁపులు):—కుడిసుడియున్న పుత్త్రవృద్ధియగును. రోమములున్న అమంగళమగును.

౨౭ భుజములు:—తీఁగెలవలెను తామరతూండ్లవలెను మెత్తనైయున్న సుఖవతియగును. దక్షిణావర్తమున్న పతివ్రతయగును. వామావర్తమయియున్న దరిద్రురాలగును. రోమములు లేకయున్న భోగవంతురాలగును. రోమములుకలిగి సన్నగానున్న మగనికి అశుభము.

౨౮ కక్షములు:—ఉన్నతములయిన అదృష్టవతియగును. రోమములున్న దరిద్రురాలగును.

౨౯ మణిబంధములు (ముంజేతులు):—లావులయిన పతి చచ్చును.

3౦ కరపృష్ఠములు:—స్థూలములయి ఎత్తుగనున్న దుశ్శీలురాలగును.

3౧. కరతలములు(అరచేతులు):—కోమలములయియున్న భాగ్యవతియగును. పద్మములనుబోలి మెత్తనైనను సమములయినను సుఖవతియగును. పెద్దవిగానున్న దరిద్రురాలగును. పొడుగుగానున్న దుఃఖము ననుభవించును. లావులయిన విధవయగును.

3౨ కరాంగుళులు (చేతిప్రేళ్ళు):—గూఢములయిన సుఖవతియు, నునుపులయి సందులేక బలసియున్న రాజభార్యయునగును. ఎత్తుగలిగి వ్యత్యయములయిన కలహశీలయగును. వికటములయినను వక్రములయినను విధవయగును.

33 కరనఖములు:—ఎఱ్ఱనై వర్తులములయియున్న సుఖమును భోగము నందును. తెల్లఁగానున్నను పుష్టికలిగియున్నను దరిద్రురాలగును.

3౪ హస్తములు:—హస్తములందు అంకుశరేఖలు కలిగియున్న రాజమాతయగును. తోరణము, స్వస్తికము, చక్రము, పద్మము, మకరము మున్నగురేఖలున్న స్త్రీలలో ఉత్తమురాలగును. అంకుశ, కుండల, మాలికాదిరేఖలు గలిగియున్న ధనవంతులును భూపతులును అగుపుత్త్రులకు తల్లియగును. తక్కినరేఖలయొక్క వివరణము పురుషసాముద్రికప్రకరణమునందు వివరించియున్నాము.

3౫ (పృష్ఠము వీఁపు):—మాంసయుక్తమయి రోమరహితమయి అరఁటియాకువలె నున్న ధనవంతురాలగును. రోమములున్న అశుభము. సుడియున్న మగఁడు చచ్చును.

3౬ కంఠము:—మూఁడురేఖలుకలిగి దక్షిణావర్తశంఖసమమయియున్న రాజపత్నియగును. ఏనుఁగుగుజ్జముల మొదలవలెఉన్న కులవర్ధనియగును. నల్లనిమచ్చయున్న సుఖవతియు పుత్త్రవతియునగును. కుఱచమైన దరిద్రురాలగును. దీర్ఘమయియున్న కులనాశనియగును.

కుడిసుడియున్న సౌభాగ్యవతియగును. ఎడమసుడికలిగియున్న గొడ్రాలగును. మేకమెడయున్న దాసియగును.

౩౭ ముఖము :— నిర్మలమయి పూర్ణచంద్రసమ మయిన రాజపత్నియగును. రక్తిమకల్గిన భాగ్యవతియగును. పద్మసమమయి నునుపు కలిగిన సుఖవతియగును. వికృతమయినను ఎండియున్నను విధవయగును. చక్రమువలెఉన్నను, గుజ్జుపుమొగముఅయినను, దుర్గంధముకలిగినను దరిద్రురాలగును. పెద్దపులిమొగమైన దాసియగును. రోమములును, మొటిమలును కలిగియుండి నుదురు మొగమును మించియున్నను వ్రేలుచున్ననుదుర్లక్షణియగును. నోరుపెద్దదియగునెడల మగనికిఅశుభము.

౩౮ చుబుకము (గడ్డము) :— సుడియుండునెడల శుభవతియగును. మచ్చయున్న గొడ్రాలుఅగును. రోమములున్న మగనితో కలహించుచుండును.

౩౯ అధరము:— ఎఱ్ఱదామరపువ్వుకాంతి కలిగి చిగురాకువలెనున్న రాజపత్నియగును. దొండపండువలె నున్నయెడల సుఖవతియగును. ఎఱ్ఱనై రోమరహితమయి మచ్చలులేక సమమయి చిలుకముక్కువలె నుండునేని మగనికి సుఖమును చేయునదియగును.

౪౦ దంతములు:— దంతములు సమములయి తెల్లనైఉన్న శుభప్రదము. దానిమ్మగింజలవలెనున్న రాజపత్నియగును. నున్నగానున్న సుఖవతియగును. విషమములయిన దొంగయగును. స్థూలములయియున్న దుఃఖినియగును. కాలినవానివలెనున్న మగనివిడుచును. విరళములయియున్న స్వల్పసుఖదుఃఖములు కలిగియుండును.

౪౧ స్వరము :— తీక్ష్ణము, అతిగంభీరము, అతిమధురములయినను, కోకిల, హంస, వీణమున్నగువానిస్వరములతో తుల్యమైనను పుత్త్రవిహీనయగును. మృదువయిన పుత్రవతియగును. కొంగ, చక్రవాకము, కోకిల, ధ్వనులనుబోలిన ధనధాన్యవృద్ధి గలదియగును. గాడిదధ్వనిసిపోలిన పుత్త్రపతివిహీనయగును.

౪౨. జిహ్వ :— రక్తవర్ణమయిన సుఖవతియగును. తెల్లనైయున్న మృత్యుప్రదము. మలినమగునేని ధననాశము. నల్లనైనకలహప్రదము వంశనాశము నగును. లొట్టిపిట్టనాలుకయైన గొడ్రాలగును.

౪౩ తాలువులు (సెలవులు):— ఎఱ్ఱగనున్న శుభవతియు, అదృష్టవతియు నగును. తెల్లనైన దాసియగును. నల్లనైన దరిద్రురాలును, దుఃఖినియు నగును.

౪౪ ఉత్తరోష్ఠము (మీంది పెదవి) :— రోమములులేకున్న భోగవతియగును. రోమములున్న పతినిజంపును. మచ్చయున్న అశుభము. వ్రేలాడుచున్న దరిద్రురాలగును.

౪౫ హనువులు(బుగ్గలు) :— వీనియందు రోమములున్న అశుభము.

౪౬ కపోలములు :— కపోలములు బలసి అద్దములవలె నునుపుకలిగియున్న పూజ్యురాలగును. నునుపులయినను కుడిసుడులున్నను సుఖవతియగును. రోమములు లేకయున్న భోగినియై స్వేచ్ఛావిహారశీలయగును. నూతులవలె లొట్టలయియున్న విధవ యగును.

౪౭ :— హసితము (నవ్వు) :— దరహాసము కలిగి యున్న జారిణియగును.

౪౮ నాసికము (ముక్కు) :— సమముగనున్న పతిని సంపన్నుని చేయును. నువ్వుపూవువలెను, సంపంగిపుష్పమువలెను ఉన్నయెడల సుఖవతి యగును. కుడిసుడియున్నయెడల ధనసమృద్ధియు, సంతానవృద్ధియు కలుగును. ఎడమసుడియున్న విధవ యగును. మచ్చయున్న హాని యగును. ఊర్ధ్వమైనను హ్రస్వమైనను దాసియగును. దీర్ఘమయిన కోపినియగును. లంబమయిన అప్రశస్తురాలగును. మిక్కిలి పొడవు మిక్కిలి లావు లేక సాధారణముగనున్న సుఖముగలదియగును. చట్టియైయున్న విధవ యగును. నాసాబిలముల రోమములున్నయెడల నింద్య యగును. మీసము లున్న విధవ యగును.

౪౯ నేత్రములు :— లేడికన్నులవలె ఉన్న రాజపత్ని యగును. విశాలములయిన సుఖవతి యగును. పింగళవర్ణములయిన బిడ్డలులేనిదియు, దుశ్శీలయు, విధవయు నగును. కాటుకపిట్టలవలె ఉన్న భాగ్యవతి యగును. ఎఱ్ఱనై వెంట్రుకలున్న దరిద్రురాలగును. మచ్చయున్న అశుభము. గుండ్రముగనున్న రాక్షసీసమయై దుశ్చారిణియగును. గూబకన్నులయినను పిల్లికన్నులయినను దుర్గుణములగలగునుదురు. కదలుచున్న చూపుకలిగియున్న జారిణి యగును.

౫౦. తారలు (నల్లగ్రుడ్లు) :—తారలు నల్లనై యున్న భాగ్యవతి యగును.

౫౧ భ్రువులు (కనుబొమలు) :—బాలచంద్రసమములయిన మగని ధనవంతునిగాఁ జేయును. చంద్రాయుధములవలె ఉన్నసుఖభోగినియగును. మచ్చయున్న పుత్త్రనాశమగును. మధ్యసుడియున్న రంకులాఁడియగును. బొమలనడుమ వెండ్రుకలున్న మగనిజంపును. కలసియున్న దరిద్రురా లగును.

౫౨ కర్ణములు :—శ్రీకారములవలె ఉన్నను చక్కిలములవలె ఉన్నను భాగ్యవతియగు. రోమములు లేకయున్న భోగముగలదియగును. మొదట కుడిసుడియున్న అదృష్టశాలినియగును. శంఖములవలె ఉన్న దుశ్శీలయగు. రోమములున్న మగనితోఁ బోట్లాడుచుండును. నల్లనిమచ్చయున్న పుత్త్రిలుగలిగి సుఖవతియై యుండును. అతిస్థూలములయిన మగనికి అనిష్టము.

౫౩ లలాటము :—అష్టమిచంద్రునిబోలిన రాజపత్ని యగును. తిలకసమమగుమచ్చయున్న ప్రథమమున కుమారునిగనును. నడుమసుడియున్న విధవయగును. వెడలుపైన మగనిమామను మఱదిని చంపును. చివరసుడియున్న విధవయు, జారిణియు నగును. వెండ్రుకలు గనంబడుచు నడుమ సుడియున్న జారిణి యగును.

౫౪ శిరము :—నడుమ సుడియున్న విధవ యగును. విరివియైన అల్పాయు వగును.

౫౫ శిరోరుహములు (తలవెండ్రుకలు) :—వంకరలయి నుదుట వ్రాలుచున్న భోగముల ననుభవించుచు సుఖము కలిగియుండును. వంకరలయిన పూజ్యురాలగును. దట్టముగనున్న శుభము. కుఱుచలయిన పతిని సంపన్నునిగాఁ జేయును. సన్ననై నలుపు గలిగియున్న పతికి ప్రియురాలగును. ఇంద్రనీలసమములయి దీర్ఘములయి నునుపుకలిగియున్న సుఖవతియు ధనధాన్య సమృద్ధిగలదియు నగును. ఊర్ధ్వములయి అనురక్తవర్ణములయిన అత్యంతదరిద్రురా లగును. కపిలవర్ణము లయి కుఱుచలయి నుదుటి నంటియున్న అప్రశస్తురాలగును. లంబములయిన దరిద్రురాలును, దుఃఖవతియు నగును.

౫౬ అంగము (దేహము) :—లావుగాక, సన్నముగాక, పొడవుగాక, పొట్టిగాకయున్న ప్రశస్తము. మృదువుగనున్న భోగముల ననుభవించును. విరివియైన అల్పాయువు గలదియగును.

౫౭ దేహవర్ణము :—రక్తవర్ణము ప్రశస్తము. కలువపువ్వుకాంతికలిగి నునుపుగానున్న సుఖవతియగును. మలినమైన అల్పాయువుగలదియగును. మేఘవర్ణమయిన పుణ్యవతియు, భోగవతియు, గృహమునకు మంగళప్రదయు నగును.

౫౮ దేహగంధము :—సంపెంగ, కలిగొట్టు పువ్వులయొక్క పరిమళమువంటి పరిమళము కలిగియున్న సౌభాగ్యభాగ్యములు కలిగి పతివశయై యుండును. క్షీరగంధ, కటుగంధ, రక్తగంధములు కలిగియున్న దుఃఖప్రదము. ధాన్యగంధము, వేపగంధము, గోమూత్రగంధము, హరిదళగంధము, దుష్టగంధము, గంధమూషికాగంధము, మత్స్యగంధము, ఉగ్రగంధము లయిన అశుభము.

ఉత్తమస్త్రీ సామాన్యలక్షణములు.

శరీరము, మొగము, తల, భగము, నిద్ర, ఇయ్యవి కొద్దిగనున్న ప్రశస్తములు. బలసినతొడలు, బలసినచెక్కులు, సమములయి తెల్లనగు పలువరుసయు, తామరరేకులఁ బోలుకన్నులు, దొండపండువంటి పెదవియు, అతిసూక్ష్మము సూక్ష్మముగానిముక్కు, ఏనుఁగునడక, కుడిసుడిగలబొడ్డు, నునుపగుదేహము, సొగసగురూపము, మెత్తనయి విశాలమయిన జఘనము, మంచిస్వరము, చక్కనితలవెండ్రుకలు, కరికుంభములవంటి స్తనములు, రావిచిగురాకువంటిభగము, తాఁబేటివీఁపువంటి పిఱుఁదులు, నుదురును, ఎఱ్ఱనినాలుక, లేడిచూపులు, లేడికన్నులు, కృశమయిన కడుపు కలుగుమగువ పుత్త్రభోగభాగ్యసుఖముల ననుభవించును.

పద్మినీజాతిస్త్రీ లక్షణము:—వంకరలయిన కేశములు, వర్తులములగు స్తనములు, మల్లెమొగ్గలవంటి దంతములు, పద్మగంధము, హంసస్వరము, ముఖసౌభాగ్యము కలిగియుండును.

చిత్రిణి లక్షణము:—పింగళవర్ణములయి విపులము లయిన కేశములు, సమ స్తనములు, సమదంతములు, మత్స్యగంధము, కాకస్వరము,

కటిసౌభాగ్యము, అభిమానమందు కోర్కి కలిగి యుండును.

హస్తిని లక్షణము :— ఊర్ధ్వములయిన యల్పకేశములు, చక్ర స్తనములు, ఉన్నతదంతములు, మధుగంధము, గూఢస్వరము, ఊరుసౌభాగ్యము, ద్రవ్యమునందు కోర్కి కలిగి యుండును.

శంఖిని లక్షణము :— దృఢము లయినకుటిలకేశములు, దీర్ఘ స్తనములు, దీర్ఘదంతములు, క్షీరగంధము, రూక్షస్వరము, పాదసౌభాగ్యము, కలహప్రియత కలిగి యుండును.

ప్రకృతులు, సత్వలు, దేశస్త్రీలు, మున్నగువాని వివరము గ్రంథవిస్తరభీతిచేత వ్రాయ లేదు.

గాంధర్వవేదము.

గాంధర్వవేదశబ్దవ్యుత్పత్తి :— గం = గానమును, ధర్వ = ధరించినవారలు గంధర్వులు. (విశ్వావసుఁడు మున్నగు దేవయోనిజాతివిశేషము) గంధర్వులసంబంధ మయినది గాంధర్వము. నృత్త, గీత, వాద్యములనఁబడు తౌర్యత్రిక నైపుణ్యమును గనంబఱుచునట్టివిద్య. అట్టిదానిని తెలియఁబఱుచునది గాంధర్వవేదము. ఇదియే సంగీతశాస్త్రమనియు, నాట్యశాస్త్రమనియు, భరతశాస్త్ర మనియు వ్యవహరింపఁబడుచుండును. ఈవిద్యయు సర్వవిద్యాధిపతియగు శివునివల్లనే ప్రథమమున ప్రకాశించినది.

భావాధ్యాయప్రమేయము.

ఈశాస్త్రమునందు ప్రతిపాద్యములు భావ, రాగ, తాళములని సంక్షేపముగ మూఁడై యున్నవి. అందుభావము అభినయమని వ్యంజకమనియు ద్వివిధము. భావము = (అనఁగా) గేయప్రబంధరూపములయిన వాక్యములయొక్క తాత్పర్యము. ఇయ్యదియే అభి = ఎదుటను నయము = పొందుచునది అనఁగా చూచునట్టిశ్రోతలకు వినంబడునట్టి ప్రబంధవిషయమును నేత్రములు, హస్తములు మున్నగువానిచేత సూచించుట. ఇదియే అభినీయమానుఁడగు రామాదికథానాయకుని తాత్పర్యమును వ్యంజించునది (అనఁగా సభాసదులకు తోఁపింపఁ జేయునది) కావున వ్యంజక మనియు చెప్పఁబడుచున్నది.

ఈయభినయము, ఆంగికము, వాచికము, ఆహార్యము, సాత్త్వికము, అని ౪గు విధములు.

౧. ఆంగిక మనఁగా:—కనుబొమలుకదల్చుట మున్నగువ్యాపారము.

౨. వాచిక మనఁగా :— గేయవాక్యమునందు కాకువాదిస్వరభేదముచేత భావమును గనంబఱుచుట.

౩ ఆహార్య మనఁగా :— ఆభరణములసహాయమువలన తోఁపింపఁజేయునట్టిభావము.

౪ సాత్త్వికమనఁగా :— స్వేదము, స్తంభము, రోమాంచము, స్వరభంగము, వేపథువు, వైవర్ణ్యము, అశ్రువులు, మూర్ఛ అను ౮ తెఱంగులు.

ఇయ్యభినయము పదార్థము నభినయించిన నాట్యమనియు, వాక్యార్థమునభినయించిన నృత్యమనియు, అర్థము ననుసరింపక మనోహరమయిన తాళపుజతలతోఁ గూడిన స్వరజతుల ననుసరించి యడుగులు వేయునట్టి. గాత్రవిక్షేపము నృత్త మనియు వ్యవహరింపఁబడును.

ఈ నృత్తమును పురుషుఁడు కఠినప్రయోగముగ నాడినయెడల తాండవ మనియు, స్త్రీ సుకుమారప్రయోగము గలుగునటుల నాడిన లాస్యమనియుఁ జెప్పఁబడును.

ఈయాటలకన్నింటికి కర్తలగు నటిగాని నటుఁడుగాని యాడునప్పుడు కదలించవలసిన శిరఃప్రభృతిపాదపర్యంతావయవములక్రియలు ప్రతియవయవమునకు వేఱ్వేఱుగ నున్నవి.

నాట్యమున కుపయోగించునట్టియంగములు ౧౯ :—

౧ శిరస్సు	౮ అధరము	౧౫ పార్శ్వములు
౨ దృష్టి	౯ చుబుకము	౧౬ కటి
౩ తారలు	౧౦ ముఖము	౧౭ ఊరులు
౪ పుటలు	౧౧ కంఠము	౧౮ జంఘలు
౫ భ్రువులు	౧౨ హస్తములు	౧౯ చరణములు
౬ నాసికము	౧౩ వక్షము	
౭ గండములు	౧౪ జఠరము	

వీనిలో ఒక్కొక్కదానికిఁగల భేదముల నీక్రింద వ్రాయుచున్నారము.

౧ శిరఃక్రియలు ౧౭:—

౧ ధుతము	౬ ఆకంపితము	౧౧ ఉత్క్షిప్తము	౧౬ ఉద్వాహితము
౨ విధుతము	౭ పరావృత్తము	౧౨ లోలితము	౧౭ సౌందర్యము
౩ ఆధూతము	౮ అవధూతము	౧౩ పరివాహితము	
౪ అంచితము	౯ అధోముఖము	౧౪ సమము	
౫ కంపితము	౧౦ నికుంచితము	౧౫ ఆలోలితము	

౨ క, దృష్టిక్రియలు ౧౮:—

౧ సమము	౬ అవలోకితము	౧౧ నిమీలితము	౧౫ కంపితము
౨ ఆలోకితము	౭ అనువృత్తము	౧౨ అర్ధనిమీలితము	౧౬ అంతర్మీలితము
౩ సాచి	౮ విలోకితము	౧౩ ఉన్మీలితము	౧౭ ఊర్ధ్వతలము
౪ ప్రలోకితము	౯ పార్శ్వగతము	౧౪ అథస్థలము	౧౮ వ్యావర్తము
౫ ఉల్లోకితము	౧౦ యాతము		

౨ ఖ, రసదృష్టులు ౮:—

౧ శాంతము.	౩ హాస్యము	౫ వీరము	౭ భీభత్సము
౨ కరుణము.	౪ రౌద్రము	౬ భయానకము	౮ అద్భుతము

౨ గ, రసస్థాయిభావమువలన పుట్టినదృష్టులు ౮:—

౧ స్నిగ్ధము	౩ దీనము	౫ దృష్టము	౭ జుగుప్సము
౨ హృష్టము	౪ క్రుద్ధము	౬ సభయము	౮ విస్మితములు

౨ ఘ, సంచారిభావమువలన పుట్టినదృష్టులు ౨౦:—

౧ శూన్యము	౬ విషణ్ణము	౧౧ జింహ	౧౬ వికాసము
౨ మలినము	౭ లలితము	౧౨ కుంచితము	౧౭ విభ్రాంతము
౩ శ్రాంతము	౮ ముకుళము	౧౩ వితర్కితము	౧౮ విప్లుతము
౪ లజ్జ	౯ అర్ధముకుళము	౧౪ అభితప్తము	౧౯ త్రస్తము
౫ శంకితము	౧౦ గ్లానము	౧౫ ఆకేకరము	౨౦ మదిరము

౩ తారాక్రియలు ౯:—

౧ వేపనము	౪ భ్రమణము	౭ నిష్క్రామము
౨ చలనము	౫ ప్రవేశనము	౮ సముద్వృత్తము
౩ పాతము	౬ వివర్తనము	౯ ప్రాకృతము

౪ పుటక్రియలు ౯:—

౧ వివర్తితము	౪ కుంచితము	౭ స్ఫురితము
౨ ఉన్మేషము	౫ సమము	౮ నిమేషము
౩ పిహితము	౬ వితాళితము	౯ ప్రసృతము

౫ భ్రూక్రియలు ౭:—

౧ భ్రుకుటి	౩ రేచితము	౫ ఉత్క్షేపము	౭ చతురము
౨ నికుంచితము	౪ పాతనము	౬ సహజము	

౬ నాసికాక్రియలు ౬:—

౧ స్వాభావికి	౩ మందము	౫ నికూణితము
౨ నత	౪ సోచ్ఛ్వాసము	౬ వికృష్టము

౭. గండక్రియలు ౬:—

౧ కంపితము	౩ పూర్ణము	౫ ఫుల్లము
౨ కుంచితము	౪ క్షామము	౬ సమము

౮. అధరక్రియలు ౬:—

౧ వివర్తితము	౩ విసృష్టము	౫ సందష్టకము
౨ కంపితము	౪ వినిగూహితము	౬ సముద్గకము

౯. చుబుకక్రియలు ౮:—

౧ వ్యాదీర్ణము	౩ వక్రము	౫ చలసంహతము	౭ లలితము
౨ శ్వసితము	౪ సంహతము	౬ స్ఫురితము	౮ లోలము

౧౦. ముఖక్రియలు ౬:—

౧ భుగ్నము	౩ ఉద్వాహము	౫ వివృత్తము
౨ వ్యాభుగ్నము	౪ విధుతము	౬ వినివృత్తము

౧౧. కంఠక్రియలు ౪:—

౧ సుందరి. ౨ తిర్యగీసము. ౩ పరివర్తితము. ౪ ప్రకంపితము.

౧౨ హస్తక్రియాభేదములు.

౧౨ క, బాహుప్రచారములు ౧౦:—

౧ ఊర్ధ్వము	౪ అపవిద్ధము	౭ మండలగతి	౧౦ పృష్ఠానుసారి
౨ అధోముఖము	౫ ప్రసారితము	౮ స్వస్తికము	
౩ తిర్యక్కు	౬ అంచితము	౯ ఉద్వేష్టితము	

౧౨ ఖ, హస్తక్రియలు ౨౦ :—

౧ విసర్గము	౬ విక్షేపణము	౧౧ వికర్షణము	౧౬ ఛేదనము
౨ ధూనము	౭ ఆందోళనము	౧౨ వియోగోత్కర్షణము	౧౭ స్ఫోటనము
౩ రక్షణము	౮ నిగ్రహము	౧౩ తాడనము	౧౮ ఆహ్వానము
౪ సంశ్లేషణము	౯ పరిగ్రహము	౧౪ మోటనము	౧౯ తర్జనము
౫ మోక్షణము	౧౦ ఆకర్షణము	౧౫ భేదనము	౨౦ తోదనము

౧౨ గ, హస్తప్రచారములు ౧౫ :—

౧ ఉత్తానము	౬ ఊర్ధ్వముఖము	౧౧ ఊర్ధ్వగము
౨ అధస్థలము	౭ అధోముఖము	౧౨ అధోగతము
౩ పార్శ్వతలము	౮ పరాఙ్ముఖము	౧౩ పార్శ్వగతము.
౪ అగ్రతస్థలము	౯ సంముఖము	౧౪ అగ్రగము
౫ స్వసమ్ముఖతలము	౧౦ పార్శ్వతోముఖము	౧౫ సమ్ముఖాగతము

౧౨ ఘ. హస్తకరణములు ౪ :—

౧ ఆవేష్టితము ౨ ఉద్వేష్టితము ౩ వ్యావర్తితము ౪ పరివర్తితము.

౧౨ జ. ౧. హస్తక్షేత్రములు, ఉత్తమము, మధ్యమము, అధమము అని ౩ విధములు. అందు ఉత్తమక్షేత్రములు ౩ :—

౧. లలాటము ౨. భుజమధ్యము ౩. మధ్యము.

౧౨ జ. ౨. మధ్యమక్షేత్రములు ౫ :—

౧ కపోలము. ౨ అధరము. ౩ పృష్ఠము. ౪ కటి. ౫ ఊరువులు.

౧౨ జ. ౩. అధమక్షేత్రములు ౬ :—

౧ నాభి	౩ స్తనాగ్రము	౫ హనువు
౨ శ్రవణము	౪ మణిబంధము	౬ కంఠము

మతాంతరమునందు :—

౧౨ క. హస్తక్షేత్రములు ౧౩ :—

౧ ఉభయపార్శ్వములు	౪ ఊర్ధ్వము	౮ స్కంధము	౧౨ శిరము
౨ అగ్రము	౫ అధోభాగము	౯ వక్షము	౧౩ ఊరుద్వయము
౩ పృష్ఠభాగము	౬ లలాటము	౧౦ నాభి	
	౭ శ్రవణము	౧౧ కటి	

౧౨ ఖ. అసంయుతహస్తములు ౪౫ :—

౧ పతాకము	౧౪ సూచీముఖము	౨౬ ఖండచతురము	౩౬ త్రిశూలము
౨ త్రిపతాకము	౧౫ అర్ధసూచీముఖము	౨౭ భ్రమరము	౩౭ ఖంజము
౩ అర్ధపతాకము	౧౬ పద్మకోశము	౨౮ హంసాస్యము	౩౮ కపిలము
౪ కర్తరీముఖము	౧౭ బాణము	౨౯ హంసపక్షము	౩౯ వంశాళము
౫ మయూరాస్యము	౧౮ సర్పశిరము.	౩౦ సందంశము	౪౦ సాంగకము
౬ అర్ధచంద్రము	౧౯ చలసర్పశిరము	౩౧ ముకుళము	౪౧ స్వర్ణరంజకము
౭ చంద్రకళ	౨౦ సర్పచతురము	౩౨ ఊర్ణనాభము	౪౨ యష్టికము
౮ అరాలము	౨౧ మృగశీర్షము	౩౩ తామ్రచూడము	౪౩ స్వస్తికము
౯ శుకతుండము	౨౨ సింహముఖము	౩౪ మణి	౪౪ విరళము
౧౦ ముష్టి	౨౩ లాంగూలము	౩౫ గజతుండము	౪౫ రాజమండలము
౧౧ శిఖరము	౨౪ అలపల్లవము		
౧౨ కపిద్ధము	౨౫ చతురము		
౧౩ కటకాముఖము			

౧౨ గ. సంయుతహస్తములు ౩౨ :—

౧ పుష్పపుటము	౯ కలశము	౧౭ శకటము	౨౫ భేరుండము
౨ చతురశ్రము	౧౦ పక్షవంచితము	౧౮ శంఖము	౨౬ ఖట్వము
౩ స్వస్తికచ్ఛదము	౧౧ మిత్రోత్సాగము	౧౯ చక్రము	౨౭ కీలకము
౪ కర్తరీస్వస్తికము	౧౨ ఉత్సంగము	౨౦ సంపుటము	౨౮ మంజులము
౫ అవహిత్థము	౧౩ తిలకము	౨౧ కర్కటము	౨౯ వల్లభాయితము
౬ వర్ధమానము	౧౪ నాగబంధము	౨౨ కటకవర్ధమానము	౩౦ రతామోదము
౭ పతాకస్వస్తికము	౧౫ వైష్ణవము	౨౩ గజదంతము	౩౧ శివలింగము
౮ ఉత్తానవంచితము	౧౬. అంజలి	౨౪ నిషిద్ధము	౩౨ డోల

౧౨ ఘ. నృత్తహస్తములు ౨౯ :—

౧ ఉద్ధృతము	౧౦ పల్లవము	౧౮ ఉరోమండలము	౨౫ ముద్ర
౨ తలముఖము	౧౧ నితంబము	౧౯ నలినీపద్మకోశము	౨౬ గరుడపక్షము
౩ విప్రకీర్ణము	౧౨ కేశబంధము	౨౦ ఉరఃపార్శ్వమండలము	౨౭ ముష్టిస్వస్తికము
౪ గజదంతము	౧౩ లత	౨౧ కపోతము	౨౮ ముకుళస్వస్తికము
౫ అరాలకటకాముఖము	౧౪ కరిహస్తము	౨౨ మకరము	౨౯ ప్రయుక్తాలపల్లవము
౬ ఆవిద్ధవక్త్రము	౧౫ దండపక్షము	౨౩ జ్ఞానము	
౭ సూచీవిద్ధము	౧౬ ఊర్ధ్వమండలము	౨౪ వరదాభయము	
౮ రేచితము	౧౭ పార్శ్వమండలము		
౯ అర్ధరేచితము			

౧౨ జ. హస్తప్రాణములు ౧౨ :—

౧ ప్రసారణము	౪ పుంఖితము	౭ ఉద్వేష్టితము	౧౦ సంకేతము
౨ కుంచితము	౫ అపవేష్టితకము	౮ వ్యావర్తకము	౧౧ చిహ్నము
౩ రేచితము	౬ ప్రేరితము	౯ పరివర్తము	౧౨ పదార్థటీక

౧౩ వక్షఃక్రియలు ౫:—

౧ సమము. ౨. ఉద్వాహితము. ౩ నిభుగ్నము. ౪. ఆభుగ్నము. ౫. ప్రకంపితము.

౧౪ జఠరక్రియలు ౩:—

౧ ఖల్వము ౨. క్షామము. ౩. పూర్ణము.

౧౫ పార్శ్వక్రియలు ౫:—

౧ సమున్నతము. ౨. నతము. ౩. ప్రసారితము. ౪. వివర్తితము. ౫. అపసృతము.

౧౬ కటిక్రియలు ౫:—

౧ వివృత్తము. ౨. రేచితము. ౩. భిన్నము. ౪. కంపితము. ౫. ఉద్వాహితము.

౧౭ ఊరుక్రియలు ౫:—

౧ వలితము. ౨. కంపితము. ౩ స్తంభితము. ౪ ఉద్వర్తితము. ౫. నివర్తితము.

౧౮ జంఘాక్రియలు ౫:—

౧ ఉద్వాహితము. ౨. నతము. ౩. క్షిప్తము. ౪. పరివృత్తము. ౫. ఆవర్తితము.

౧౯ చరణక్రియలు ౬:—

౧ అంచితము	౩ సూచి	౫ ఉద్ఘట్టితము
౨ కుంచితము	౪ అగ్రతలసంచరము	౬ సమము

స్థానకములు ౩౦ :—అందు పుంస్థానకములు ౬ :—

౧ వైష్ణవము	౩ వైశాఖము	౫ ఆలీఢము
౨ సమపాదము	౪ మండలము	౬ ప్రత్యాలీఢము

స్త్రీస్థానకములు ౩:—

౧ ఆయతము. ౨. అశ్వక్రాంతము. ౩. అవహిత్థము.

ఏకవింశతిస్థానకములు. ౨౧ :—

౧ సంహతము	౮ పార్ష్ణిపార్శ్వగతము	౧౫ వైష్ణవము
౨ సమపాదము	౯ ఏకపార్శ్వగతము	౧౬ శైవము
౩ స్వస్తికము	౧౦ ఏకజానుకృతము	౧౭ గారుడము
౪ వర్ధమానము	౧౧ పరావృత్తము	౧౮ వృషభాసనము
౫ నంద్యావర్తము	౧౨ పృష్ఠోత్తానతలము	౧౯ సమసూచికము
౬ చతురశ్రము	౧౩ ఏకపాదము	౨౦ విషమసూచికము
౭ పార్ష్ణివిద్ధము	౧౪ బ్రాహ్మము	౨౧ చండసూచికము

భూచారులు ౧౬:—

౧ సమపాదము	౭ బద్ధము	౧౩ సమోత్సాదితమత్తల్లీ
౨ అర్ధగతి	౮ జనితము	౧౪ మత్తల్లీ
౩ స్థిరావర్తము	౯ ఉచ్ఛందితము	౧౫ ఏకాకి
౪ త్రయీయాషితము	౧౦ స్యందితము	౧౬ క్రీడితము
౫ ఊరూవృత్తము	౧౧ శకటాస్యము	
౬ తాడితము	౧౨ అవస్యందితము	

ఆకాశచారులు ౧౬:—

౧ అతిక్రాంతము	౫ విద్యుద్భ్రాంతము	౮ డోలాపాదము	౧౩ అపక్రాంతము
౨ ఊర్ధ్వజానువు	౬ దండము	౯ ఉద్వృత్తము	౧౪ భ్రమరి
౩ సూచి	౭ భుజంగత్రాసితము	౧౦ ఆక్షిప్తము	౧౫ ఆవిద్ధము
౪ నూపురపాదికము		౧౧ మృగప్లుతము	౧౬ ఆలాతము
		౧౨ పార్శ్వక్రాంతము	

భౌమమండలములు ౧౦:—

౧ భ్రమరము	౪ స్ఫురితము	౭ ఏకక్రీడితకము	౧౦ అధోగతము
౨ శకటాస్యము	౫ అధ్యర్ధము	౮ ఆస్కందితము	
౩ సమము	౬ పుట్టకుట్టము	౯ ఆవర్తము	

ఆకాశమండలములు ౧౦:—

౧ అతిక్రాంతము	౪ అలాతకము	౭ క్రాంతము	౧౦ వలితము
౨ దండపాదము	౫ విచిత్రము	౮ వలితసంచరము	
౩ సూచీవిద్ధము	౬ పిహితము	౯ వామావిద్ధము	

కరణములు ౧౦౮:—

౧ తలపుష్పపుటము	౧౩ అపవిద్ధము	౨౩ విక్షిప్తము	౩౪ దండపక్షము
౨ లీనము	౧౪ సమనఖము	౨౪ ఆక్షిప్తము	౩౫ పాదాపవిద్ధకము
౩ వర్తితము	౧౫ ఉన్మత్తము	౨౫ నికుంచితము	౩౬ నూపురము
౪ వలితము	౧౬ స్వస్తికరేచితము	౨౬ ఘూర్ణితము	౩౭ భ్రమరము
౫ మండలస్వస్తికము	౧౭ నికుట్టనము	౨౭ ఊర్ధ్వజానువు	౩౮ భిన్నము
౬ వక్షస్స్వస్తికము	౧౮ అర్ధనికుట్టనము	౨౮ అర్ధరేచితము	౩౯ భుజంగత్రస్తరేచితము
౭ ఆక్షిప్తరేచితము	౧౯ కటిచ్ఛిన్నము	౨౯ మత్తల్లీ	౪౦ లతావృశ్చికము
౮ అర్ధస్వస్తికము	౨౦ కటీసమము	౩౦ అర్ధమత్తల్లీ	౪౧ ఆక్షిప్తము
౯ పృష్ఠస్వస్తికము	౨౧ భుజంగత్రాసితము	౩౧ రేచకనికృట్టకము	౪౨ అర్గళము
౧౦ దిక్స్వస్తికము	౨౨ ఆలాతము	౩౨ లలితము	౪౩ తలవిలాసితము
౧౧ స్వస్తికము		౩౩ వలితము	
౧౨ అంచితము			

౪౪ లలాటతిలకము	౬౦ వ్యంసితము	౭౭ హరిణప్లుతము	౯౪ జనితము
౪౫ పార్శ్వవికుట్టనము	౬౧ చక్రాంతము	౭౮ పరివృత్తము	౯౫ ఉపసృతము
౪౬ చక్రమండలము	౬౨ వైశాఖరేచితము	౭౯ దండపాదము	౯౬ తలసంఘట్టితము
౪౭ ఉరోమండలము	౬౩ వృశ్చికకుట్టితము	౮౦ మయూరలలితము	౯౭ ఉద్వృత్తము
౪౮ ఆవర్తము	౬౪ వృశ్చికరేచితము	౮౧ ప్రేంఖోలితము	౯౮ విష్ణుక్రాంతము
౪౯ కుంచితము	౬౫ అతిక్రాంతము	౮౨ సన్నతము	౯౯ లోలితము
౫౦ డోలాపాదము	౬౬ విక్షిప్తము	౮౩ సర్పితము	౧౦౦ మదస్ఖలితము
౫౧ వివృత్తము	౬౭ వివర్తితము	౮౪ కరిహస్తకము	౧౦౧ సంభ్రాంతము
౫౨ వినివృత్తము	౬౮ గజక్రీడితము	౮౫ ప్రసర్పితము	౧౦౨ విష్కంభము
౫౩ పార్శ్వక్రాంతము	౬౯ గండసూచితము	౮౬ అపక్రాంతము	౧౦౩ ఉద్ఘట్టితము
౫౪ నిసుంభితము	౭౦ గరుడప్లుతము	౮౭ నితంబము	౧౦౪ శకటాస్యము
౫౫ విద్యుద్భ్రాంతము	౭౧ తలసంస్ఫోటితము	౮౮ స్ఖలితము	౧౦౫ ఊరువృత్తము
౫౬ భుజంగాంచితము	౭౨ పార్శ్వజానువు	౮౯ సింహావిక్రీడితము	౧౦౬ వృషభక్రీడితము
౫౭ అర్ధరేచితము	౭౩ గృధ్రావలీనకము	౯౦ సింహాకర్షితము	౧౦౭ నాగాపసర్పితము
౫౮ చతురము	౭౪ సూచి	౯౧ అవహిత్థకము	౧౦౮ గంగావతరణము
౫౯ కటిభ్రాంతము	౭౫ అర్ధసూచి	౯౨ నివేశము	
	౭౬ సూచీవిద్ధము	౯౩ అలకాక్రీడితము	

శిరము మొదలుకొని పాదపర్యంతముగల అంగోపాంగప్రత్యంగముల యొక్క క్రియాభేదములతో శాస్త్రమునందు చెప్పఁబడిన నృత్య-నాట్యభేదములు సాధారణముగా తాండవము లాస్యము అని ద్వివిధమయి యుండును. పిదప మార్గము, కుండలి, ఉద్ధతము, విలాసము,

దేశీయము, బహురూపము, అని ఆఱుభేదములయ్యెను. తరువాత భారుడము, శుద్ధపద్ధతి, బహురూపము, దండలాసకము, ప్రేంకణపద్ధతి, ప్రేరణపద్ధతి, కుండలీకృత్యము, భాండికము, రాసక్రీడ, హల్లీసకము, చిత్రపద్ధతి, దేశ్యపద్ధతి, చర్చరి, కందుకనృత్యము, చారీనృత్యము, కోలాటము. అని ౧౬ తెలుంగు లయ్యెను.

ఆయాదేశములవారి మనోభిరుచినిపట్టి వారివారికి ప్రీతిని పుట్టించుటకు సాధారణనాట్యమే హస్తములందుఖడ్గము,కందుకము,వస్త్రము, దండము, చామరము,పుష్పమాలిక, వీణె మున్నగుశుభవస్తువులను ధరించుటచేతను, చారి, మండల, స్థానకములను, పాదములయొక్క యెగురుట మున్నగు భేదములచేతను అనేకవిధములుగ ప్రయోగింపఁబడుచున్నది.

ఈపాదక్రియలే సాధారణముగ ఆంధ్రమునందు అడుగులు, అడవలు, గంతు లనియు విశేషముగనైన కుప్పీలు, పేరెములు, అల్లీలు, మొగ్గలు, మెఱములు, మున్నగునామములతోను వాడఁబడుచున్నవి.

ఇది భావాధ్యాయప్రమేయము.

నందికేశ్వరవిరచితభరతార్ణవాదిగ్రంథములందు లక్షణవినియోగములతో సమగ్రమగువివరము గలదు. ఇయ్యది యెఱింగి నటించువాఁడు నటుఁడు. వానికి అభినయింపఁదగినవి భావపంచకముతోఁగూడిన రసములు. రసభావాదులవిషయము నవరసలక్షణచక్రముసఁ జూచునది.

వీనిభేదములు లక్షణములు మున్నగునవి శృంగారతిలకము, రసకలిక, రసమాలిక, రసపదఘటిక మున్నగు గ్రంథములందు వివరింపఁబడియున్నవి. భోజరాజు మున్నగుకొందఱు పరమాహ్లాద జనకమగుటచేత శృంగారముమాత్రము రసమనిపించుకొనును కాని తక్కినవి కావని వాదించుచున్నారు. ఇట్టినవరసములలో శృంగారరసప్రధానములుగాని రసాంతరసహితములుగాని అయినగ్రంథములు రూపకములు కావ్యములు అని ద్వివిధము.

ఆయాస్థలములయందు ముఖ ప్రతిముఖాది పంచసంధులుగల గ్రంథములు. రూపకములు. ఈరూపకములందు స్త్రీలు గాని నీచజాతిపురుషులుగాని మాటలాడునపుడు వారిసంభాషణమునందు ప్రాకృతభాషను ప్రయోగించెదరు. ఈరూపకములు:—నాటకము,ప్రకరణము, భాణము, ప్రహసనము, డిమము, వ్యాయోగము, సమవకారము, వీథి, అంకము, ఈహామృగము, అని ౧౦ విధములు. వీనిలక్షణము దశరూపకమునందును ప్రతాపరుద్రీయనాటకప్రకరణమునందును వివరింపఁబడియున్నది. మఱియు నీవిషయము సాహిత్యదర్పణమను నలంకార గ్రంథమునందలియాఱవపరిచ్ఛేదమున బాగుగా వివరింపఁబడినది.

కావ్యములు సంగీతకావ్యములు,సాహిత్యకావ్యములు అని ద్వివిధము. అందుసప్తతాళబద్ధములు సంగీతకావ్యము లనంబడును. అయ్యవి గీతగోవిందము మున్నగునవి. వీనియందు విశేషముగాపదకవిత్వము దొరలును. పదకవిత్వలక్షణము శార్ఙ్గదేవవిరచితమగు సంగీతరత్నాకరమందు ౪ వదియగు ప్రబంధాధ్యాయమునందు వివరింపఁబడియున్నది.

సాహిత్యకావ్యము ఇతిహాసము, మహాప్రబంధము అని ద్వివిధము. భారతమున్నగునవి ఇతిహాసములు. రామాయణము మున్నగుమహాకావ్యములే మహాప్రబంధములు. ఈగ్రంథములందు వచ్చుపట్టిపద్యకవిత్వలక్షణము వృత్తరత్నాకరాదిచ్ఛందోగ్రంథములందు స్పష్టముగ తెలుపఁబడియున్నది. రీతులు, వృత్తులు,గుణములు,శయ్యలు, పాకములు,అలంకారములు, రసములు, ధ్వనులు మున్నగునవి వామనసూత్రము,కావ్యాదర్శము, కావ్యప్రకాశిక, సాహిత్యకౌముది,సాహిత్యచంద్రోదయము,సాహిత్యరత్నాకరము,సాహిత్యదర్పణము, ప్రతాపరుద్రీయము, కువలయానందము మున్నగుగ్రంథములందు లక్ష్యలక్షణపూర్వకముగ వివరింపఁబడియున్నవి.

రీతులు ౪ విధములు:—పాంచాలి, వైదర్భి, గౌడి, లాటి.

వృత్తులు ౪:—కైశికి, ఆరభటి, సాత్వతి, భారతి.

గుణములు:—మాధుర్యము, ఓజస్సు, ప్రసాదము, శ్లేష, సౌకుమార్యము, అర్థవ్యక్తి, సమత, ఔదార్యము, కాంతి, సమాధి, సుశబ్దత, ప్రేయస్సు, ఊర్జితము, విస్తరము, సౌక్ష్మ్యము, గాంభీర్యము, సంక్షేపము, భావికము, సమ్మితత్వము, ప్రౌఢి, రతి, ఉక్తి, గతి.

పాకములు ౪:—ద్రాక్షాపాకము, నారికేళపాకము, రసాలపాకము, కదళీపాకము.

శబ్దాలంకారములు:— ఛేకానుప్రాసము, వృత్త్యనుప్రాసము,

లాటానుప్రాసము, పునరుక్తవదాభాసము, యమకము, చక్రబంధము, గోమూత్రికాబంధము, నాగబంధము, అష్టదళపద్మబంధము, షోడశదళపద్మబంధము,మురజబంధము కంకణబంధము, సర్వతోభద్రబంధము,ఖడ్గబంధము, క్షురికాబంధము, హలబంధము, ఛత్రబంధము, చాపబంధము, గుచ్ఛబంధము,మత్స్యబంధము, పుష్పమాలికాబంధము,రథబంధము,గోపురబంధము,ఏకాచ్ఛము,సర్వలఘువు ,నిరోష్ఠ్యము,నిస్తాలవ్యము,నిష్కంఠ్యము,నిర్దంత్యము, నిర్మూర్ధన్యము, నిరంతస్థము,నిరూష్మకము,ఏకాక్షరము,ద్వ్యక్షరము,స్వశ్లోకయమకము, అన్తర్లాపిక,అచలజిహ్వ,ముక్తపదగ్రస్తము,ఇయ్యవియు, అప్పకవీయాది లక్షణగ్రంథములందుఁ గలగర్భకవిత్వము మున్నగునవియు శబ్దాలంకారములందు లెక్కింపఁబడును.

అర్థాలంకారగములు ౧౦౦ :—

౧ ఉపమ	౧౭ ప్రతివస్తూపమ	౩౧ వ్యాజనింద	౪౮ మాలాదీప
౨ అనన్వయము	౧౮ దృష్టాంతము	౩౨ ఆక్షేపము	కము
౩ ఉపమేయోపమ	౧౯ నిదర్శనము	౩౩ విరోధాభాస	౪౯ సాగము
౪ ప్రతీపము	౨౦ వ్యతిరేకము	ము	౫౦ యథాసంభ
౫ రూపకము	౨౧ సహోక్తి	౩౪ విభావన	వము
౬ పరిణామము	౨౨ వినోక్తి	౩౫ విశేషోక్తి	౫౧ పర్యాయము
౭ ఉల్లేఖము	౨౩ సమాసోక్తి	౩౬ అసంభవము	౫౨ పరివృత్తి
౮ స్మృతిమత్తు	౨౪ పరికరము	౩౭ అసంగతి	౫౩ పరిసంఖ్య
౯ భ్రాంతిమత్తు	౨౫ పరికరాంకు	౩౮ విషమము	౫౪ వికల్పము
౧౦ సందేహవత్తు	రము	౩౯ సమము	౫౫ సముచ్చయ
౧౧ అపహ్నుతి	౨౬ శ్లేషము	౪౦ విచిత్రము	ము
౧౨ ఉత్ప్రేక్ష	౨౭ అప్రస్తుతప్ర	౪౧ అధికము	౫౬ కారకదీపము
౧౩ అతిశయోక్తి	శంస	౪౨ అల్పము	౫౭ సమాధి
౧౪ తుల్యయో	౨౮ ప్రస్తుతాం	౪౩ అన్యోన్యము	౫౮ ప్రత్యనీకము
గిత	కురము	౪౪ విశేషము	౫౯ కావ్యార్థా
౧౫ దీపకము	౨౯ పర్యాయో	౪౫ వ్యాఘాతము	పత్తి
౧౬ ఆవృత్తిదీప	క్తము	౪౬ కాగణమాల	౬౦ కావ్యలింగ
కము	౩౦ వ్యాజస్తుతి	౪౭ ఏకావళి	ము

౬౧ అర్థాంతర	౭౦ అవజ్ఞ	౮౦ ఉన్మీలితము	౯౦ యుక్తి
న్యాసము	౭౧ లేశము	౮౧ విశేషకము	౯౧ ఛేకోక్తి
౬౨ వికస్వరము	౭౨ ముద్ర	౮౨ గూఢోత్తర	౯౨ వక్రోక్తి
౬౩ ప్రౌఢోక్తి	౭౩ రత్నావళి	ము	౯౩ స్వభావోక్తి
౬౪ సంభావనము	౭౪ తద్గుణము	౮౩ చిత్రోత్తరము	౯౪ భావికము
౬౫ మిథ్యాధ్యవ	౭౫ పూర్వరూప	౮౪ సూక్ష్మము	౯౫ ఉదాత్తము
సితి	ము	౮౫ పిహితము	౯౬ అత్యుక్తి
౬౬ లలితము	౭౬ అతద్గుణము	౮౬ వ్యాజోక్తి	౯౭ నిరుక్తి
౬౭ ప్రహర్షణము	౭౭ అనుగుణము	౮౭ గూఢోక్తి	౯౮ ప్రతిషేధము
౬౮ విషాదనము	౭౮ మీలితము	౮౮ వివృతోక్తి	౯౯ విధి
౬౯ ఉల్లాసనము	౭౯ సామాన్యము	౮౯ లోకోక్తి	౧౦౦ హేతువు.

రసవదలంకారములు:—

రసము, ప్రేయస్సు, ఊర్జస్వి, సమాహితము, భావోదయము, భావసంధి, భావశాంతి, భావశబలత, ప్రత్యక్షము, అనుమానము, ఉపమానము, శబ్దము,(స్మృతి, ఆచారము,ఆత్మతుష్టి,శ్రుతి, లింగము) అర్థాపత్తి, అనుపలబ్ధి, సంభవము, ఐతిహ్యము, సంకరము.

శృంగారాదిరసములసంగతిని గూర్చి విశేషముగ తెలిసికొనఁగోరువారు రసమాలికాది గ్రంథములను చూడవలయును.

రసస్థాయిభావములు౯:— రతి, హాసము, శోకము, క్రోధము, ఉత్సాహము, జుగుప్స, విస్మయము, శమము.

సంచారిభావములు ౩౩:—

నిర్వేదము, శ్రమము, దైన్యము, జాడ్యము, గ్లాని, త్రాసము, శంక, ఆర్తి, రోషము, గర్వము, ఆవేగము, ధృతి, స్మృతి, చాపలము, ఉగ్రత, అవహిత్థ, త్రప, విషాదము, మదము, ఔత్సుక్యము, మతి, నిద్ర, మోహము, బోధము, మృతి, మదము, ఆలస్యము, వితర్కము, సుప్తి, అసూయ, ఆవ్యాసము, ఉన్మాదము, అపస్మృతి.

శృంగారచేష్టలు ౧౮:—

భావము, హావము, హేల, విలాసము, మాధుర్యము, ధైర్యము, విభ్రమము, లీల, కిలికించితము, మోట్టాయితము, లలితము,

విచ్ఛిత్తి, బిబ్బోకము, విహృతము, చకితము, హసితము, కుట్టమితము కుతూహలము.

ద్వాదశావస్థలు ౧౨;—

చక్షుఃప్రీతి, మనస్సంగము, సంకల్పము, ప్రలాపము, జాగరము, కార్శ్యము, అరతి, లజ్జాత్యాగము, సంజ్వరము, ఉన్మాదము, మూర్ఛ, మరణము.

విప్రలంభము ౪ విధములు:—

అభిలాష, ఈర్ష్య, విరహము, ప్రవాసము.

కావ్యమంతయు ధ్వనిమయముగ గోవర్ధనాచార్యుఁడు చేసిన ఆర్యాసప్తశతియు, అమరుకుఁడొనర్చిన అమరుకకావ్యము మున్నగునవి. తక్కినవి తఱచుగా ఆరీతి నుండవు.

త్రేతాయుగమునందు జరిగిన శ్రీరామచరిత్రమును నారదోపదేశముచేత బుద్ధిసూక్ష్మత నందిన శ్రీమద్వాల్మీకిమహర్షి రామాయణమనుపేర రచించెను. ఇతఁడు బ్రహ్మదేవునియాజ్ఞ చేత దీనిని రచించెను. ఇయ్యది గాయత్రీవర్ణసంపుటితమై ౨౪ వేల శ్లోకములుకలిగి ౭ కాండములుగాఁ గలదు. ఈరామాయణమునకు ఆదికావ్యమని పేరు. లోకమునందు ఛందోరూపముగ సంస్కృతభాషయందున్న గ్రంథములలో నిదియే మొదటిది. ఇతనికి ఆదికవి యనుపేరు వ్యవహారమునందున్నది. తాను రచించిన ఆదికావ్యమును శ్రీరామచంద్రుని పుత్రులును, తనశిష్యులును అగుకుశలవు లనుబాలురకు బోధించి రాగతాళాన్వితముగ నభినయింపఁజేసెను. ఆగ్రంథమునం దొకచోట "శైక్ష్యం శాస్త్రసమూహేషు ప్రాప్తో వ్యామిశ్రకేషుచ" అని బాలకాండములో చెప్పినవడువున శ్రీరామునకు ప్రవేశముగల పాండిత్యరాశిలో వ్యామిశ్రకశబ్దమునకు అర్థభూతములగు రూపకములు కావ్యములుకూడ శ్రీరామచంద్రుని సమయమునం దున్నట్టుల తెలియవచ్చుచున్నది. కాని అవి నేఁడెచ్చటికి పోయినవో మనకుఁ దెలియవచ్చుటలేదు. ఈకలియుగమునందు విష్ణ్వంశసంభూతుఁడగు వ్యాసమహర్షి ఉత్సన్నములగు వేదశాఖలయర్థమునంతయు సంగ్రహించి ఇతిహాసపురాణములను వ్యాపింపఁజేసెను. శ్రౌతిస్మృతీతిహాసపురాణములతో పాటు వాల్మీకికృతమైన మహాకావ్యమనఁబడు రామాయణగ్రంథము సైతము నిలిచియున్నది. తక్కినవి నామములతోఁగూడ నశించినవని చెప్పుటకు చింతించవలసియున్నది. వ్యాసమహర్షికృతపురాణములలోని దగు స్కాందపురాణమునకు సంబంధించినకాశీఖండము శ్రీశైలఖండము మున్నగుగ్రంథములందు ఆలంకారికశైలి ననుసరించినకవిత్వములు చాలఁగలవు. మఱియు వ్యాసుఁడొనర్చిన యగ్నిపురాణమునందు కావ్యలక్షణ మీవిధముగ నిర్వచింపఁబడియున్నది:—

"శ్లో. అదోషం గుణవత్కావ్య మలంకారై రలంకృతమ్ ।
రసాన్వితం కవిః కుర్వన్ కీర్తిం ప్రీతిం చ విందతి ॥"

మఱియు సాహిత్యశాస్త్రమున కుపయోగముగ శాక్తవ్యాకరణభాష్యము, నవవ్యాకరణసారావళి, శబ్దబ్రహ్మనందిని మున్నగుగ్రంథములను వ్యాసమహర్షి రచించియున్నాఁడు. ఇతనిశిష్యుఁడగు జైమిని శబ్దవిద్యావిలాసము, విశేషదర్పణము, మున్నగుగ్రంథములు రచించియున్నాఁడు. వాల్మీకిమహర్షి ఆదికావ్యమును రచించి కావ్యసంప్రదాయమును ప్రవర్తింపఁజేసిన దేకాక నాటకసంప్రదాయమునుగుఱించి సంస్కృతభాషావికారములగు షట్ప్రాకృతభాషలకు సూత్రరూపముగ వ్యాకరణమును రచించెను. షట్ప్రాకృతభాష లనఁగా మహారాష్ట్రదేశములోఁ బ్రాకృతము; శూరసేనదేశములో శౌరసేని; మగధదేశములో మాగధి; బాహ్లిక, సహ్య, నేపాళ, పాండ్య, కేకయ, కుంతల, చోళ, భోట, గాంధార, సుధేష్ణ, ద్రవిడ, గౌడ, లాటదేశము లనంబడు పిశాచదేశములలో పైశాచి; చూళికయును, ఆభీర, ఘూర్జరాదిదేశములం దపభ్రంశభాషయు నను ఆఱుభాషలు. ఈఆఱుభాషలకు సూత్రరూపముగ రచించినవ్యాకరణమునకు త్రివిక్రమాచార్యుఁడు వార్తికములను రచించెను. ఇందులకు హేమచంద్రఫక్కికయను భాష్యము గలదు. అప్పోకుజఫక్కికయను వ్యాఖ్యానముగూడఁగలదు.

ఎలకూచి బాలసరస్వతి యొనర్చిన షడ్భాషావివరణము, చెరుకూరు వేంకటశాస్త్రియొనర్చిన షడ్భాషాచంద్రికయనుప్రక్రియాగ్రంథమును కలవు. ఇవిగాక వరరుచిచేసిన ప్రాకృతప్రకాశమను సూత్రగ్రంథము, భామహకృతమగు "మనోరమ"యను తద్వృత్తియుఁ గలవు. ఈప్రాకృ

తవ్యాకరణముచేత సంస్కరింపఁబడిన ప్రాకృతభాషాషట్కము సమము సమము మిశ్రితము లగుచుండుటచేత నాటకములు వ్యామిశ్రము లని చెప్పఁబడినవి.

ఇట్టికావ్యములు,నాటకములు హిమవత్సేతుమధ్యవర్తియగు ఈ భరతవర్షమందు యుధిష్ఠిరశకము మొదలుకొని నేఁటివఱకు అసంఖ్యాకములుగ పుట్టియున్నవి. కవీశ్వరులును అనేకులు ప్రసిద్ధిని వహించియున్నారు.

కావ్యకర్తలలో సుప్రసిద్ధులగువారినామములు, గ్రంథములు.

వాల్మీకి.	శ్రీమద్రామాయణము.
కాళిదాసుఁడు.	రఘువంశము, కుమారసంభవము, మేఘసందేశము, ఋతుసంహారము, పుష్పబాణవిలాసము ?
భట్టి.	భట్టికావ్యము.
భారవి.	కిరాతార్జునీయము.
మాఘుఁడు.	శిశుపాలవధము.
బాణుఁడు.	కాదంబరి, హర్షచరిత్రము.
దండి.	దశకుమారచరిత్ర.
విష్ణుశర్మ.	పంచతంత్రము.
మంఖుఁడు.	శ్రీకంఠచరితము.
రాజానకరత్నాకరుఁడు.	హరచరితచింతామణి.
కవిరాజు.	రాఘవపాండవీయము.
త్రివిక్రముఁడు.	నలచంపువు.
సోమేశ్వరుఁడు.	యశస్తిలకచంపువు
ధనపాలుఁడు.	తిలకమంజరి.
నారాయణపండితుఁడు.	హితోపదేశము.
భోజుఁడు.	రామాయణచంపువు.
శ్రీహర్షుఁడు.	నైషధము.
సోమదేవభట్టుఁడు.	కథాసరిత్సాగరము.
జయదేవుఁడు.	గీతగోవిందము.

భర్తృహరి.	భర్తృహరిశతకత్రయము.
గోవర్ధనాచార్యుఁడు.	ఆర్యాసప్తశతి.
హరిచంద్రుఁడు.	ధర్మశర్మాభ్యుదయము.

కవిపేరు.	గ్రంథముపేరు.	కవిపేరు.	గ్రంథముపేరు.
అమరుకుఁడు.	అమరుకశతకం	వేదాంతదేశికుఁడు	యాదవాభ్యుదయము, సుభాషితనీవి, హంససందేశము
మయూరుఁడు.	సూర్యశతకము		
సాతవాహనుఁడు.	గాథాసప్తసతి		
శంకరాచార్యుఁడు.	శివానందలహరి	అభినవభట్టబాణుఁడు	వేమభూపాలచరితము
క్షేమేంద్రుఁడు.	దశావతారచరిత్ర, సమయమాతృక, భారతమంజరి, రామాయణమంజరి, బృహత్కథామంజరి	రాజచూడామణిదీక్షితుఁడు	శంకరాభ్యుదయము
		కాశీపతి	ముకుందానందభాణము
		అనంతభట్టుఁడు	భారతచంపువు
		శ్రీవరపండితుఁడు	కథాకౌతుకము
		అభినవకాళిదాసుఁడు	భాగవతచంపువు
సుబంధువు	వాసవదత్త		
జగన్నాథభట్టుఁడు	స్తుతికుసుమాంజలి	పరిమళకవి	నవసాహసాంకచరితము
పురుషోత్తముఁడు	విష్ణుభక్తికల్పలత	హేమచంద్రసూరి	కుమారపాలచరితము
వీరనన్ది	చంద్రప్రభాచరితము	మేరుతుంగాచార్యుఁడు	ప్రబన్ధచింతామణి
బిల్హణుఁడు	విక్రమాంకదేవచరితము	మాధవకవి	కృష్ణకవి
		మూకకవి	మూకపంచాశతము
నయచంద్రుఁడు	హమ్మీరవిజయము	అభయదేవుఁడు	జయంతవిజయము.

కవిపేరు.	గ్రంథముపేరు.
కృష్ణానందుఁడు	సహృదయానందము
అమరచంద్రసూరి	బాలభారతము
ధనంజయుఁడు	ద్విసంధానమహాకావ్యము
ప్రవరసేనుఁడు	సేతుబంధము
వాసుదేవుఁడు	యుధిష్ఠిరవిజయము
రాజానకజయరథుఁడు	హరచరితచింతామణి
హరదత్తసూరి	రాఘవనైషధీయము
వాగ్భటుఁడు	నేమినిర్వాణము
భట్టభీముఁడు	రావణార్జునీయము
అభినందుఁడు	కాదంబరీకథాసారము
అశ్వఘోషుఁడు	బుద్ధచరితము
కుమారదాసుఁడు	జానకీహరణము
వేంకటాధ్వరి	విశ్వగుణాదర్శచంపువు
	ఉత్తరచంపువు
కల్హణుఁడు	రాజతరంగిణి
రామభద్రదీక్షితుఁడు	శృంగారభూషణము
	పతంజలిచరితము
నీలకంఠదీక్షితుఁడు	శివలీలార్ణవము
	గంగావతరణము
	నీలకంఠవిజయచంపువు

కవిపేరు.	గ్రంథముపేరు.
రాజనాథుఁడు	శంకరవిజయము
విద్యారణ్యుఁడు	అచ్యుతరాయాభ్యుదయము
సోమేశ్వరదేవుఁడు	సురథోత్సవము
శేషకృష్ణుఁడు	పారిజాతహరణచంపువు
కృష్ణకవి	మందారమరందచంపువు
సమరపుంగవదీక్షితుఁడు	యాత్రాప్రబంధము
బాలకవి	మహిషశతకము
రత్నఖేటదీక్షితుఁడు	భైష్మీపరిణయచంపువు
నందిరాజ లక్ష్మీనారాయణదీక్షితులు	రక్షోవిజయము
బెల్లంకొండ రామారాయకవి	రుక్మిణీపరిణయము
	కృష్ణలీలాతరంగిణి
	సముద్రమథనము
	గరుడసందేశము
అప్పాశర్మ విద్యావాచస్పతి	శ్రీకంఠపదభూషణము
ఆదిభట్టనారాయణదాసకవి	శ్రీకృష్ణజననము
	తారకము

ఇట్లే అనేకులు అనేక కావ్యముల నొనర్చిరి. వీనిని కాలక్రమము ననుసరించిగాని గుణక్రమము ననుసరించిగాని వ్రాయలేదు.

నాటకములు, తత్కర్తలు.

భాసుఁడు.	స్వప్నవాసవదత్త, అభిషేకము, ప్రతిజ్ఞాయౌగంధరాయణము, చారుదత్తము, దూతఘటోత్కచము, పంచరాత్రము, మున్నగు ౧౩ నాటకములు.
కాళిదాసుఁడు.	అభిజ్ఞానశాకుంతలము, విక్రమోర్వశీయము, మాలవికాగ్నిమిత్రము.
భవభూతి.	మాలతీమాధవము, ఉత్తరరామచరితము, మహావీరచరితము.
శ్రీహర్షుఁడు.	రత్నావళి, నాగానందము, ప్రియదర్శిక.
మురారి.	అనర్ఘరాఘవము.
విశాఖదత్తుఁడు.	ముద్రారాక్షసము.
శూద్రకుఁడు.	మృచ్ఛకటికము.
గోకులనాథుఁడు.	అమృతోదయము.
రామవర్మయువరాజు.	రుక్మిణీపరిణయము.
ఆనందరాయమఖి.	విద్యాపరిణయము, జీవానందము.
బిల్హణుఁడు.	కర్ణసుందరి.
రాజశేఖరుఁడు.	బాలభారతము, బాలరామాయణము, కర్పూరమంజరి, విద్ధసాలభంజిక.
శేషకృష్ణుఁడు.	కంసవధము.
భట్టనారాయణుఁడు.	వేణీసంహారము.
వేంకటాధ్వరి.	ప్రద్యుమ్నానందము.
కృష్ణమిశ్రుఁడు.	ప్రబోధచంద్రోదయము.
జయదేవుఁడు.	ప్రసన్నరాఘవము.
అభినవభట్టబాణుఁడు.	పార్వతీపరిణయము.
రామభద్రదీక్షితుఁడు.	జానకీపరిణయము.
రాజచూడామణిదీక్షితుఁడు.	కమలినీకలహంస.
,,	ఆనందరాఘవము.
నల్లదీక్షితుఁడు.	జీవన్ముక్తికల్యాణము.

ఆర్యక్షేమేంద్రుఁడు. చండికౌశికుఁడు.
గోకులనాథుఁడు. అమృతోదయము.
నయచంద్రసూరి. రమ్భాసుందరి.
కర్ణపూరుఁడు. చైతన్యచంద్రోదయము.
హరిహరోపాధ్యాయుఁడు. భర్తృహరినిర్వేదము.
రామచంద్రుఁడు. సత్యహరిశ్చంద్రుఁడు.
విశ్వనాథకవి. సౌగంధికాహరణము.
మాధవభట్టుఁడు. సుభద్రాహరణము.
శ్రీరూపగోస్వామి. విదగ్ధమాధవము.
మధురదాసుఁడు. వృషభానుజ.
ఉద్దండకవి మల్లికామారుతము.
మహాదేవకవి అద్భుతదర్పణము.
హనూమత్కవి. మహానాటకము.

గాంధర్వవేదము, రాగాధ్యాయము.

భావాధ్యాయమునందు కావ్యనాటకములనుగూర్చి కొంత దెలిపియున్నారము. ఇట్టికావ్యనాటకములను సామాజికుల మనస్సు రంజిల్లునటుల కోవిదులగునటులు ప్రయత్నించవలయును. ప్రబంధావయవములగు పదపద్యములను శ్రోతృజనమనోరంజకముగ ప్రయోగించుట యత్యావశ్యకమగువిషయము. హరివంశాంతర్గతశేషధర్మములలో ౧౭వ యధ్యాయమునం దీవిధముగఁ దెలిపియున్నారు:—

"శ్లో. ఏవం వాచ్యం పురాణాని శబ్దభావసమన్వితమ్।
పదం పదం సంవిభజ్య పూర్వాపరవిమిశ్రితమ్॥
సువ్యక్తం మధురం రాజన్ గంభీరం శాస్త్రసంస్కృతమ్।
అఘుష్టం రాగసంయుక్తం శ్రీరాగ మథవా నృప॥
మన్ద్రమధ్యమతారైశ్చ ధ్వనిభి స్సుమ్మితం వదేత్॥
ఏవం వదన్ ద్విజో దక్షః శ్రోతృణా మఘనాశనమ్॥
అథవా సర్వరాగైశ్చ వదన్ స్వర్గే మహీయతే॥"

కావున రాగములను చక్కఁగ నెఱింగి తత్సహితముగ పాడుట యావశ్యకము. అవయవజ్ఞానము లేకుండ అవయవివిజ్ఞానము కలుగదు

కావున షడ్జాదిసప్తస్వరములనుగూర్చి తెలిసికొనుటయు అత్యావశ్యకము. ఆస్వరజ్ఞానముకొఱకు ౨౨ శ్రుతులను తెలిసికొనవలయును. వీనిని తెలిసికొనుట యనఁగా సాధారణమయినది కాదు. కంటికిఁ గనుపడురూపమువలె చెవులకు వినంబడుశబ్దము ప్రత్యక్షమయినను అంత స్ఫుటము కాదు. కావుననే తార్కికులు రూపిద్రవ్యములయిన పృథివ్యప్తేజస్సులు ప్రత్యక్షము లనియు, అరూపిద్రవ్యములగు వాయ్వాకాశములు త్వక్ఛ్రోత్రగ్రాహ్యములయినస్పర్శశబ్దములు కలిగియున్నను అప్రత్యక్షములును అనుమితములును అనియు, పలికిరి.

మఱియు నేత్రగ్రాహ్యములు నీలము, పీతము, రక్తము, శ్వేతము, హరితము అను ౫ విధములే కావున సుగ్రాహ్యము లాయెను. శ్రోత్రగ్రాహ్యములగు ధ్వనులు ఏఁబదితెఱఁగులు కావున దుర్గ్రాహ్యము లయ్యెను. వీనిని బుద్ధియందు ధరించుటకుఁగాను అకారాదిస్మారకములగు రేఖలు నిర్మింపఁబడినవి. వీనికే లిపి యని పేరు. నాగరాక్షరములు ప్రథమమున నిర్మింపఁబడినవని పలువురియభిప్రాయము. తరువాత సౌకర్యార్థము ఆంధ్ర ద్రావిడ కర్ణాటాదిలిపులు ఆయా దేశవిద్వాంసులచేత నిర్మింపఁబడినవి. అయినను కల్పితములగు అకారాదిస్మారకరేఖలను గాంచి ప్రథమమున తద్జ్ఞుఁడగు విద్వాంసునిసహాయమువలన దాని నభ్యసించి వానిని కలిపిగాని విడివిడిగాఁ గాని చూచుటతోడనే అకారాదిధ్వనులతో పలుకును. అక్షరాభ్యాస మిందులకే ఏర్పడినది. బాల్యమునందు ఇట్టిశ్రమను సహింపలేక పాఱిపోయి నయనదలు పెద్దవారయినతరువాత చదువునకు జీవనోపాధికి దూరులయి గంగాధరుల్లును నలభీములునై శరీరాయాసముతో జీవయాత్రను వెళ్ళఁగడపుకొనుచున్నారు. బాల్యమునందు రెండంగుళములపరిమాణముగలనాలుకను శ్రమింపఁజేయుటకు పాలుమాలినమూర్ఖులు పెద్దవారలయి ౬౬ అంగుళములపరిమాణముగల దేహమును సర్వదా అనేకశ్రమలకు పాలుచేయుచున్నారు. అని యొకకవి చెప్పియున్నాఁడు.

ఆంధ్రలిపియందు సంకేతితములగు అకారాదిస్మారకరేఖలకు హ్రస్వదీర్ఘప్లుతములను కాలభేదకృతధర్మములను తెలుపుభేదములుమా

త్రము గనఁబడుచున్నవి. కాని; ఉరఃకంఠాదిస్థానకృతములగు మంద్రమధ్యతారాదిభేదములకు సూచకరేఖలు కల్పింపఁబడి యుండలేదు. వానిలో మరల నవాంతరభేదములు గల ఉదాత్తానుదాత్తాదికమునకును, వానిలో నవాంతరభేదములగు షడ్జాదిస్వరములకును లిపివలన గ్రహించుమార్గము లేదు. అయినను, బుద్ధిమంతులు శాస్త్రీయములగు నాదాదిక్రియాంగపర్యంతములగు అష్టాదశపదార్థములను వాని అవాంతరభేదములను లక్షణవినియోగములతో నెఱుఁగునెడల స్వరసూచకరేఖాభావ మొకబాధాకరము కాదు. ఏలయనఁగా; హూణభాషాకల్పితరేఖలను గాంచి మనము రేఖాకల్పనము చేసికొని వానితో సరిపుచ్చుకొనవచ్చును.

రాగజ్ఞానమున కత్యావశ్యకములగు అష్టాదశపదార్థములు (౧౮):—

నాదము, శ్రుతి, స్వరము, గ్రామము, మూర్ఛన, తానము, వర్ణము, అలంకారము, గమకము, జాతి, రాగము, రాగాంగము, భాష, భాషాంగము, విభాష, అంతరభాష, ఉపాంగము, క్రియాంగము.

అనాహతనాదోత్పత్తిక్రమము :—

ఆత్మ తాను పలుకఁదలఁచినశబ్దముయొక్క ఆవిర్భావమునకయి ప్రథమమున తనమనస్సును ఉద్బోధించును. ఆమనస్సు శరీరమునందున్న అగ్నిని కొట్టును. ఆయగ్ని మారుతమును ప్రేరేపించును. ఆత్మ, మనస్సు, అగ్ని, వాయువు ఈనాలుగు కారణములయి నాదమును పుట్టించును. బ్రహ్మగ్రంథియందున్న ఈనాదము కపాలకుహరపర్యంతము ఊర్ధ్వముఖమయి క్రమముగ వాయుసహాయమువలన నడిపించఁబడును. నాభి, హృదయము, కంఠము, మూర్ధము, ముఖము అనుఐదు ప్రతిధ్వనిని పుట్టించుచుండును. ఈప్రకారముగా ౫ స్థానములందున్న యీనాదము క్రమముగా నాభియందున్నప్పుడు అతిసూక్ష్మమని, కంఠమునందు పుష్టమని, మూర్ధమునందపుష్టమని, ముఖమునందు కృత్రిమ మని ౫ నామములను ధరించును.

నాదమనఁగా వ్యాకరణశాస్త్రప్రకారము. మ్రోఁగునది, అస్ఫుట ధ్వని యనియర్థము.

మంత్రశాస్త్రప్రకారము :—న = అనఁగా ప్రాణము, ద = అనఁగా అగ్ని, ప్రాణాగ్ని సంయోగరూపము కావున నాదమని చెప్పఁబడుచున్నది.

ఈనాదమే ప్రయత్నవిశేషము లేక స్వాభావికముగ షణ్ముఖిముద్రానిష్ఠులగు యోగులచేత రాత్రియందు నిశ్శబ్దముగ నుండుసమయమునందు చిణి, చిణీనాదాదిదశవిధనాదములుగా అనుసంధింపఁబడుచు మనస్సుచేతఁ గొట్టఁబడక ప్రాణాగ్నిసంయోగమును చెందుటవలన అనాహతనాద మని చెప్పఁబడుచున్నది. దీనియభివ్యక్తికి స్థానమగుహృదయాబ్జము అనాహతచక్రమని చెప్పఁబడును. ఈనాదము వ్యావహారికులగు సంసారిజనులకు అగోచరము. కావుననే అరంజకముగూడనై యున్నది. ఆహతనాదము హరికీర్తనాదిరూపముచేత వినువారిశ్రవణములకు రంజకమయి భవభంజకమునై వెలయుచున్నది.

ఈయాహతనాదమునకే స్థానభేదమునుబట్టి ౨౨ భేదములు గలవు. ఇవియే వినఁబడును గాన శ్రుతు లనియు పిలువఁబడుచున్నవి. శ్రుతిస్థానములు ౨౨ అనఁగా; ఎదురుఱొమ్మునందలి గుంటకు సూటిగా లోపల వీణాదంతము (పృష్ఠాస్థి) అనుపేరుగల వెన్నెముకయొక్క ముందటిభాగమున హృదయపద్మమునుండి కపాలరంధ్రములోపలివఱకు అడ్డముగానున్న నరములు ౨౨, వానిమీఁదనుండి నిచ్చెనయొక్క మెట్లయందువలె మీఁదిమీఁదికి ఎక్కిపోవుచు మొదటిమెట్టునుండి రెండవమెట్టునకు పోవునపుడు నాద మంతకంటె హెచ్చుగను ఈవిధముగ క్రమక్రమముగ హెచ్చి, ఉచ్చము, ఉచ్చతరము, ఉచ్చతమము ఈవిధములగు నామములను పొందుచుండును.

వానిలో హృదయమునందుండు మొదటి ఏడుశ్రుతులసముదాయము మంద్రస్థాయి యనియు; కంఠమునందుండు రెండవశ్రుతిసప్తకము మధ్యమస్థాయి యనియు శిరస్సునందుండు మూఁడవశ్రుతిసప్తకము తారస్థాయి యనియు వాడఁబడును.

ప్రతిశ్రుతిసప్తకమునందును స్థానము లతిక్రమింపనివిధముగ పలు

కఁబడు శ్రుతులకు క్రమముగా షడ్జము, ఋషభము, గాంధారము, మధ్యమము, పంచమము, ధైవతము, నిషాదము, అని ఏడుపేస్ళు కలవు. ఇవి యే సప్తస్వరము లని పిలువఁబడును.

ఈశబ్దములకు వ్యుత్పత్తులు :—

౧. షడ్జము=షట్=(నాసికము, కంఠము, వక్షము, తాలువు, జిహ్వ, దంతము) అను ఆఱుస్థానములందు, జము=పుట్టినది.

౨. ఋషభము=ఋషభించునది. అనఁగా వృషభముయొక్క స్వరముతో సామ్యమును పొందునది.

౩. గాంధారము=గాంధారదేశమునందు రంజకమయి జనించినది.

౪. మధ్యమము = క్రిందిమూఁడుశ్రుతులకును మీఁదిమూఁడు శ్రుతులకును నడిమిది.

౫. పంచమము = నాభిసముద్గతమయి హృదయము, కంఠము, మూర్ధము, వీనియందు తిరుగునట్టివాయువు పంచమస్వరస్థానప్రాప్తిచేత పంచమ మని పిలువఁబడును.

౬. ధైవతము=ధీమంతులసంబంధమయినది కావున ధైవతము.

౭. నిషాదము = మనసు దీనియందు నిషాదించును. (అనఁగా కూర్చుండును.)

తక్కుంగలస్వరలక్షణములను స్వరలక్షణచక్రమునఁ జూచునది.

అష్టాదశపదార్థములందుఁగల భేదములు :—

౧. నాదము ౨ విధములు :—ఆహతము, అనాహతము.

౨. శ్రుతులు ౨౨ విధములు :—తీవ్ర, కుముద్వతి, మంద, ఛందోవతి, దయావతి, రంజని, రక్తిక, రౌద్రి, క్రోధ, వజ్రిక, ప్రసారిణి, ప్రీతి, మార్జని, క్షితి, రక్త, సందీప, ఆలాపి, మదంతి, రోహిణి, రమ్య, ఉగ్ర, క్షోభిణి.

౩. స్వరము ౭ విధములు :—షడ్జము, ఋషభము, గాంధారము, మధ్యమము, పంచమము, ధైవతము, నిషాదము.

౩ క. స్థాయి ౩ విధములు:—మంద్రము, మధ్యము, తారము.

౪ గ్రామము ౩ విధములు :—షడ్జగ్రామము, మధ్యమగ్రామము, గాంధారగ్రామము.

౫. మూర్ఛనలు ౩ విధములు :—షడ్జగ్రామమూర్ఛనము, మధ్యమగ్రామ మూర్ఛనము, గాంధారగ్రామమూర్ఛనము.

౫ క. షడ్జగ్రామమూర్ఛనలు ౭ విధములు:—తారమంద్రి, రజని, ఉత్తరాయత, శుద్ధషడ్జ, మత్సరకృత్తు, అశ్వక్రాంత, అభిరుద్గత.

౫ ఖ. మధ్యమగ్రామమూర్ఛనలు ౭ విధములు :—సౌవీరి, హారిణాశ్వ, కలోపనత, శుద్ధమధ్య, మార్గి, పౌరవి, హృష్యక.

౫ గ. గాంధారగ్రామమూర్ఛనలు ౭ విధములు:—నంద, విశాల, సుముఖి, చిత్రి, చిత్రవతి, సుఖ, ఆలాప.

౬ తానములు ౩ విధములు :—శుద్ధతానములు, కూటతానములు, సర్వతానములు.

తానములవివరము షడ్జ, మధ్యమగ్రామములలోఁ జెప్పఁబడిన మూర్ఛనాసప్తకద్వయములో ప్రత్యేక మవాంతరభేదములు నాలుగు కలవు. వానిచేత ఒక్కొకసప్తక మిరువదిఎనిమిది భేదములుగలది యగును.

అవాంతరభేదములు :—శుద్ధమూర్ఛన, కాకలీమూర్ఛన, కాకల్యంతరమూర్ఛన, అని ౪ విధములు.

౬ క. శుద్ధతానములు ౨౮:—

అందు స హీనతానములు౭:— అగ్నిష్టోమము, అత్యగ్నిష్టోమము, వాజపేయము, షోడశి, పౌండరీకము, అశ్వమేధము, రాజసూయము.

రి హీనతానములు౭:— స్విష్టకృత్తు, బహుసువర్ణము, గోసవము, మహావ్రతము, విశ్వజిత్తు, బ్రహ్మయజ్ఞము, ప్రాజాపత్యము.

ప హీనతానములు౭:— అశ్వక్రాంతము, యవక్రాంతము, విష్ణుక్రాంతము, సూర్యక్రాంతము, జగత్క్రాంతము, వలభిత్తు, నాగపక్షకము.

ని హీనతానములు౭:— చాతుర్మాస్యము, సంస్థ, శస్త్రశ్లోకము, చతుర్దశి, సౌత్రామణి, చిత్ర, ఉద్భిత్తు.

౬ ఖ. కూటతానములు ౨౦:—

అందు స హీనతానములు ౭:— సావిత్రి; అర్ధసావిత్రి, సర్వతోభద్రము, ఆదిత్య, గవామయనము, సర్పాణామయనము, కౌండపాయనము.

రి హీనతానములు ౭:— అగ్నిచిత్తు, ద్వాదశాహము, సత్తాహము, సోమము, అశ్వప్రతిగ్రహేష్టి, బర్హి, అభ్యుదయము.

గ హీనతానములు ౭:— సర్వస్వదక్షిణము, దీక్ష, సోమము, సమిత్తు, స్వాహాకారము, తనూనపాత్తు, గోదోహము.

మ హీనతానములు ౭:— ఇడ, పురుషమేధము, శ్వేనము, వజ్రము, ఇషువు, అంగిరస్సు, కంకము.

౬ గ. సర్వతానములు ౨౪:—

స, మ, హీనతానములు ౭:— జ్యోతిష్టోమము, దర్శము, నాంది, పౌర్ణమాసి, రాత్రిసత్రము, సౌరభము, చైత్యము.

ప, రి, హీనతానములు ౭:— సౌభాగ్యకృత్తు, శారీరి, శాంతి, పుష్టికృత్తు, వైనతేయము, ఉచ్చాటనము, వశీకరణము.

రి, ధ, హీనతానములు ౭:— త్రైలోక్యమోహనము, వీరము, కందర్పబలశాసనము, శంఖచూడము, గజచ్ఛటీయము, రౌద్రము, విష్ణుక్రమము.

ని, గ, హీనతానములు ౭:— భైరవము, కామదము, గర్భదము, అష్టాకపాలము, స్విష్టకృత్తు, వషట్కారము, మోక్షదము.

౭. వర్ణములు ౪ విధములు:— స్థాయివర్ణము, ఆరోహివర్ణము, అవరోహివర్ణము, సంచారివర్ణము.

౮. అలంకారములు ౬౩:—

౮ క. అందు స్థాయివర్ణగతాలంకారములు ౭:— ప్రసన్నాది, ప్రసన్నాంతము, ప్రసన్నాద్యంతము, ప్రసన్నమధ్యము, ప్రస్తారము, ప్రసాదము.

౮ ఖ. ఆరోహివర్ణగతాలంకారములు ౧౨:— విస్తీర్ణము, నిష్కర్షము, బిందువు, అభ్యుచ్చయము, హసితము, ప్రేంఖితము, ఆక్షిప్తము, సంధిప్రచ్ఛాదితము, ఉద్గీర్ణము, ఉద్వాహితము, త్రివర్ణము, వేణువు.

౮ గ. అవరోహివర్ణగతాలంకారములు ౧౨:— వేణువు, త్రివర్ణము, ఉద్వాహితము, ఉద్గీతము, సంధిప్రచ్ఛాదితము, ఆక్షిప్తము, ప్రేంఖితము, హసితము, అభ్యుచ్చయము, బిందువు, నిష్కర్షము, విస్తీర్ణము.

౮ ఘ. సంచారివర్ణగతాలంకారములు ౨౫:— మంద్రాది, మంద్రమధ్యము, మంద్రాంతము, ప్రస్తారము, ప్రసాదము, వ్యావృత్తము, స్ఖలితము, పరివర్తిము, ఆక్షేపము, బిందువు, ఉద్వాహితము, ఊర్మిప్రేంఖము, నిష్కూజితము, శ్యేనము, క్రమము, ఉద్ఘాటితము, రంజితము, సన్నివృత్తము, ప్రవృత్తము, వేణువు, లలితస్వరము, హుంకారము, హ్రాదమానము, అవలోకితము.

౮ జ. అలంకారములు ౭:—తారమంద్రప్రసన్నము, మంద్రతారప్రసన్నము, ఆవర్తకము, సంప్రదానము, విధురము, ఉపలోలకము, ఉల్లాసితము.

౯. గమకములు ౧౫:— తిరిపువు, స్ఫురితము, కంపితము, లీనము, ఆందోళితము, వళి, త్రిభిన్నము, కురళము, ఆహతము, ఉల్లాసితము, ప్లావితము, గుంఫితము, ముద్రితము, నామితము, మిశ్రము.

౧౦. శుద్ధజాతులు ౭:—

౧౧ క. అందు షాడ్జి ౩, ఆర్షభి ౩, గాంధారి ౫, మధ్యమ ౫, పంచమి ౨, ధైవతిని ౨, నైషాది ౩.

౧౧ ఖ. జాతులు ౧౧:—షడ్జకైశిక ౫, షడ్జోదీచ్యవ ౪, షడ్జమధ్యమ ౭, గాంధారోదీచ్యవ ౨, రక్తగాంధారి ౫, కైశికి ౬, మధ్యమోదీచ్యవ ౧, కర్మారవి ౪, గాంధారపంచమి ౧, ఆంధ్రి ౧, నందయంతి ౧.

౧౧. రాగములు ౭:—

సప్తస్వరయుక్తరాగములు	సంపూర్ణములు
షట్స్వరయుక్త రాగములు	షాడవములు
పంచస్వరయుక్త రాగములు	ఔడవములు
చతుఃస్వరయుక్తరాగములు	స్వరాంతములు
త్రిస్వరయుక్త రాగములు	సామికములు
ద్విస్వరయుక్త రాగములు	గాథికములు
ఏకస్వరయుక్త రాగములు	ఆర్చికములు

మతంగముని మతానుసారముగ స్త్రీ పురుష రాగములను తెలుపు వివర మిక్రింద వ్రాయబడుచున్నది.

చక్రము.

పురుషరాగములు	దేవత	కులము	వేదము	స్త్రీరాగములు
౧ భూపాళము	లసితాంగుఁడు	బ్రాహ్మము	సామము	వేలావళి మలహరి బాళి
౨ బంగాళము	కురుఁడు	శూద్ర	అథర్వణము	ధన్యాసి ఛాయ కర్ణాటగౌళ
౩ భైరవము	చండుఁడు	బ్రాహ్మము	సామము	దేవక్రియ కురంజి మేఘరంజి
౪ మాళవము	క్రోధుఁడు	వైశ్య	ఋగ్వేదము	ఘూర్జరి గుండక్రియ నారాయణి
౫ శ్రీరాగము	ఉన్మత్తుఁడు	క్షత్రియ	యజుస్సు	ఆందోళి భల్లారి సాహురి
౬ వసంతము	కపాలుఁడు	వైశ్య	ఋగ్వేదము	రామక్రియ వరాళి మంగళకౌశిక
౭ నాట	భీషణుఁడు	శూద్ర	అథర్వణము	దేశాక్షి రీతిగౌళ పూర్వగౌళిక
౮ ఫలపంజరము	సంహారుఁడు	క్షత్రియ	యజుస్సు	లలిత దేశకాళి తోడి

మతాంతరము.

పురుషరాగములు స్త్రీరాగములు

౧ భైరవము. మధ్యమాది, భైరవి, బంగాళి, వరాటిక, సైంధవి.
౨ కౌశికము. తోడి, కంభావతి, గౌడి, గుండక్రియ, కకుభ.
౩ హిందోళము. వేలావళి, రామక్రియ, దేశాక్షి, ఫలమంజరి, లలిత.
౪ దీపకము. కేదారి, కానడి, దేశి, కాంభోజి, నాటిక.
౫ శ్రీరాగము. వసంతి, మాళవి, మాళవశ్రీ, ధనశ్రీ, అంసావతి.
౬ మేఘరాగము. మలహారి, దేశకాలి, భూపాలి, ఘూర్జరి, ఢక్క.

౧౨ రాగాంశములు ౧౩:—మధ్యమాది, మాళవశ్రీ, తోడి, బంగాళము, భైరవము, వరాటి, ఘూర్జరి, గౌడము, కోలాహలము, ధన్యాసి, దేశి, దేశము.

౧౩ భాషలు ౯౬:—

౧౩ క. సౌవీరజభాషలు ౪:—సావేరి, వేగమధ్యము, సాధారణి, గాంధారి.

౧౩ ఖ. కకుజభాషలు ౭:—భిన్నపంచమి, కాంభోజి, మధ్యమగ్రామ, రగంతి, మధ్యమ, శకటి, మిశ్ర.

౧౩ గ. టక్కజభాషలు ౨౧:—త్రవణ, త్రవణోద్భవ, వైరంజి, మధ్యమగ్రామ, ద్వేహ, మాళవవేసరి, చేవాటము, సైంధవము, కోలాహలము, పంచమలక్షిక, సౌరాష్ట్రిపంచమి, వేగరంజి, గాంధారపంచమి, మాళవి, తానదశీల, అతీత, రవిచంద్రిక, తానాంబ, హేరిక, దావ్యా, వేసరి.

౧౩ ఘ. పంచమజభాషలు ౧౦:—కైశికి, త్రావణ, తానోద్భవ, ఆభీరి, ఘూర్జరి, సైంధవి, దాక్షిణాత్య, ఆంధ్రి, మాంగళి, భావని.

౧౩ జ. భిన్నపంచమభాషలు ౪:—ధైవతభూషణ, శుద్ధభిన్న, వరాటి, వినాత.

౧౩ చ. ఉత్కళకైశికభాషలు ౨:—మాళవ, భిన్నావళిత.

౧౩ ఛ. హిందోళజభాషలు ౯:—వేసరి, భూతమంజరి, వృషమధ్యమ, మధ్యవిత్తు, భిన్నవరాళి, గౌడి, మాళవవేసరి, చేదాటము, పింజలి.

౧౩ జ. భోటజభాష ౧:—మాంగలి.

౧౩ ఝ. మాళవకైశికభాషలు ౧౩:— బంగాలి, మాంగలి, హర్ష, ప్రేతి, మాళవవేసరి, ఖంజరి, ఘూర్జరి, గౌడి, పౌరవి, అర్ధవేసరి, శుద్ధమాళవి, సైంధవి, ఆభీరిక.

౧౩ ఞ. గాంధారపంచమిజభాష ౧ :—గాంధారి.

౧౩ ట. భిన్నషడ్జకభాషలు ౧౭ :—గాంధారపీఠిక, చేల్లి, స్వరవల్లి, నిషాదిని, త్రావణ, మధ్యమ, శుద్ధ, దాక్షిణాత్య, పుళిందిక, తుంబురు, షడ్జభాష, కాళి, లలిత, శ్రీకంఠిక, బంగాళి, గాంధారి, సైంధవి.

౧౩ ఠ. వేసరషాడవజభాషలు ౨ :—నాంది, బాహ్యషాడవ.

౧౩ డ. మాళవపంచమజభాషలు ౧౩ :—వేదవతి, భావని, విభావని.

౧౩ ఢ. తానజభాష ౧ :—తానోద్భవ

౧౩ ణ. పంచమషాడజభాషలు ౩ :—వేళావళి, శుద్ధవాళి, నట్ట.

సౌవీరాది ౧౫ జనకరాగములందు పుట్టినభాషారాగములు ౯౬.

౧౪ భాషాంగములు ౧౧ :— గాంభీరి, కోహాలి, శిశిర, ఉత్పలి, గౌరి, నాదాంతరి, నీలోత్పలి, ఛాయ, తరంగిణి, గాంధారగాతిని, రంజని.

౧౫ విభాషలు ౨౦ :—

౧౫ క. కకుజవిభాషలు ౩:—భోగవర్ధని, ఆభీరిక, మధురిక.

౧౫ ఖ. టక్కజవిభాషలు ౪:—దేవాదివర్ధని, ఆంధ్రి, ఘూర్జరి, భావని.

౧౫ గ. పంచమిజవిభాషలు ౨ :—భర్మాణి, ఆందోళిక.

౧౫ ఘ. పంచమిజవిభాష ౧:—కోసలి.

౧౫ జ. ఉత్కకైశికిజవిభాష ౧:—ద్రావిడి.

౧౫ చ. మాళవకైశికిజవిభాషలు ౨ :—కాంభోజి, హేవాకవర్ధని.

౧౫ ఛ. భిన్నషడ్జవిభాషలు ౪:—ధారాళి, మాళవి, కాళింది, ఆదిహేవాకవర్ధని.

౧౫ జ. వేసరషాడవజవిభాషలు ౨ :—పార్వతి, శ్రీకంఠి.

౧౫ ఝ. పంచమషాడవజవిభాష ౧ :—వల్లవిభాష.

౧౬. అంతరభాషలు ౪ :—

౧౬ క. కకుజభాషాంతరభాష ౧ :—సాలవాహనిక

౧౬ ఖ. పంచమషాడవజాంతరభాషలు ౩:—లలిత, కిరణావళి, శకాద్యావళి.

౧౭ క. ఉపాంగములు ౪:—ద్రావిడి, ఘూర్జరి, వరాళి, మలహరి.

౧౭ ఖ. వరాట్యుపాంగములు ౬ :—శాతనీవరాటి, ద్రావిడ, వరాటి, సైంధవవరాటి, ఉపస్థానవరాటి, హతస్వరవరాటి, ప్రతాపవరాటి.

౧౭ గ. తుంబ్యుపాంగములు ౨:—ఛాయాతుండి, తురుష్కతుండి.

౧౭ ఘ. ఘూర్జర్యుపాంగములు ౪ :— మహారాష్ట్రఘూర్జరి, సౌరాష్ట్రి, దక్షిణ, ద్రావిడ.

౧౭ జ. వేళావళ్యుపాంగములు ౪:—చుంబి, ఛాయ, శాంత, ప్రతాపము.

౧౮ క్రియాంగములు :—భావక్రియ, స్వభావక్రియ, శివక్రియ, మకరక్రియ, త్రినేత్రక్రియ, కుమదక్రియ, హంసక్రియ, టమిక్రియ, ఇంద్రక్రియ, నాగకృతి, ధన్యకృతి, విజయక్రియ, సామకృతి, గౌడకృతి, దేవకృతి.

నాదము మొదలుకొని క్రియాంగమువఱకుఁగల అష్టాదశపదార్థములవివరము సంగీతరత్నాకరము మున్నగుగ్రంథములందుఁ జెప్పినవిధముగ సద్గురుముఖముగ సంప్రదాయపూర్వకముగ నభ్యసించి సాధించి జితశ్రముఁడై సందష్టోత్తత మొదలుకొని సానునాసికత్వపర్యంతమగు ౨౩ ఇరువదిమూఁడు గాయకదోషములను విడిచి హూకుత్వము మొదలగుకంఠదోషములు లేనివాఁడై మేలెంగుసతఁడు సంగీతశాస్త్రపండితుఁ డనంబడును.

గాయకసుగుణములు ౨౮ :—వ్యాకరణజ్ఞానము, నిఘంటుపాండిత్యము, ఛందోభేదవివేకము, అలంకారకౌశలము, రసభావపరిజ్ఞానము, దేశాటనజచాతుర్యము, సర్వభాషాపరిజ్ఞానము, కళాశాస్త్రజ్ఞానము, తూర్యత్రయకౌశలము, హృద్యశారీరశాలిత్వము, లయతాళకళాజ్ఞానము, అనేకకాకువివేకము, ప్రతిభావిశేషశాలిత్వము, సుందరగాత్రత్వము, దైశికరాగజ్ఞానము, రాజసభాజిష్ణుత్వము, రాగద్వేషరాహిత్యము, సాహిత్యము, ఉచితజ్ఞత, ధాతువిచక్షణత్వము, పరచిత్తపరిజ్ఞానము, ప్రబంధప్రాగల్భ్యము, ఝుడితిగీతినిర్మాతృత్వము, పదకవితారచనావైదగ్ధ్యము, త్రిస్థానగమకప్రౌఢి, వివిధాలప్తిలాపనము, అవధానము, వీణావాదనకౌశలము.

అనంబడు ౨౮ సుగుణములుగలవాఁడగు గాయకోత్తముఁడు తాళవర్జితము, భీతము, కంపితము, శిరఃకంపనము, అనునాసికము, వ్యాకులము, విస్వరము, కాలవిహీనత, అవ్యక్తము, విస్పష్టము, ఆకులము, విస్తరము, కాకస్వరము, ఉత్కృష్టము మొదలగుదోషములు లేక ప్రభుసభలయందు సభాసదులహృదయము రంజించురీతిగ పాడవలయును.

ఆపాడునట్టిగానము ౬ విధములయి యున్నది.

౧ ముందుగ ఘనము పాడవలయును.

౨ రెండవది రాగాలాపము.

౩ మూఁడవది మధ్యమకాలము.

౪ నాల్గవది పంద్రాయెత్తు.

౫ ఐదవది పల్లవి ౩-౪ విధములుగ పాడవలయును.

౬ ఆఱవది పదకీర్తన, వర్ణములు, స్వరజతులు, రాగమాలికలు.

ఈవిధముగ ౬ మార్గము లెఱింగియుండువారలు కావున శాస్త్రపండితు లనంబడుచున్నారు. ఈతీరున గానమును పాడునెడల వీణామృదంగాది వాద్యములు, తక, ధిమి, కిట, ఝణు మొదలగుననుకారతాళపాఠాక్షరముల ప్రయోగవైచిత్రియును, స్వాభావికరూపరేఖావిలాసములుగల సుందరయువతికి వస్త్రాలంకారాంగరాగ తిలకాదులవలెనే శోభావిశేషజనకములయి యుండుటయే గాక గాయకునకు కాదాచిత్కముగ సంభవించు విస్వరత్వాదిస్వల్పదోషముల నాచ్ఛాదించుచుండుటచేత పరమాప్తునివలె గొప్పసహాయమును చేయుచు ఉల్లాసము నిచ్చుచుండును. పైన చెప్పినమృదంగాదివాద్యములలో వీణ విశేషముగా గేయస్వరమునకు సహాయము నొనర్చును. అనుకారకశబ్దములు లయమాత్రోపయోగులుకాని స్వరోపయోగులు గావు. తాళత్రయాన్వితమగు ఈగానము సంగీత మనంబడును. నాట్యమునందు భావ, రాగ, తాళములు మూఁడు నేకీభవించి భరతమని చెప్పఁబడును. హిందుస్తాని మున్నగు దేశ్యనాట్యములందు, సహాయముగ దారు అను చిన్నవీణను ధరించుట గలదు. కర్ణాటకనాట్యమందు కాంస్యతాళప్రయోగము మెండుగఁ గలదు.

గాంధర్వవేదము తాళాధ్యాయము.

తాళము = అనఁగా తలనక్రియ (అనఁగా నృత్తగీతములయొక్క అనుద్రుతాది ప్రమాణసహితమయిన పద కవితాదళవృత్తకాలములను ఆవాపనిష్క్రమాదిక్రియలచేతఁ గొలిచి సరిపెట్టి నిలుపుట. తాళశబ్దమునకు మంత్రశాస్త్రీయవ్యుత్పత్తులు రెండు :—

౧. తా=అనఁగా తాండవము, ల=అనఁగ లాస్యము, తాండవలాస్యములు గలసి తాళమని చెప్పఁబడుచున్నది.

౨. తా = అనఁగా తాండవాభిమానిదేవతయు తారకుఁడునైన శివుఁడు, ల = అనఁగా లాస్యాభిమానిదేవతయగు లకులాశక్తి, శివశక్తుల సామరస్యాత్మకరూపమే తాళ మనుట.

౩. తల మనఁగా నఱచేయి, తలములయొక్క క్రియ గనుక తాలము (అనఁగా ఎడమ అఱచేతియందుఁగాని లేక దానిచేత గ్రహింపఁబడిన కాంస్యతాలముయొక్కగాని ఘాతజమగు ధ్వనియని భావము) ఘాతజములగు ధ్వనులతో తన్మధ్యస్థములగు విరామకాలముతో నగు నృత్తగీతవాద్యముల కాలపరిచ్ఛేదనమునకు తాళమని నామధేయము. ఇట్టితాళమునకు ప్రాణములు ౧౦ :—కాలము, మార్గము, క్రియ, అంగము, గ్రహము, జాతి, కళ, లయ, యతి, ప్రస్తారము.

వీనియుద్దేశలక్షణ వినియోగములు తాళజ్ఞానమున కావశ్యకములు కావున నిదిగువ క్రమముగా వ్రాయఁబడుచున్నవి.

౧. కాలప్రాణములు ౧౨ :—క్షణము, లవము, కాష్ఠ, నిమేషము, చతుర్భాగము, అనుద్రుతము, ద్రుతము (బిందువు) గురువు, ప్లుతము, నిశ్శబ్దము (కాకపదము)

౨. మార్గప్రాణములు ౬ :—చిత్రము, చిత్రతరము, చిత్రతమము, వార్తికము, దక్షిణము, అతిచిత్రతమము.

౩ క. నిశ్శబ్దక్రియలు ౪ :—ఆవాపము, నిష్క్రమము, విక్షేపము, ప్రవేశనము.

౩ ఖ. సశబ్దక్రియలు ౪ :—ధ్రువము, శమ్యము, తాళము, సన్నిపాతము.

౪. అంగప్రాణము ౬ :—విరామము, ద్రుతము, గురువు, లఘు

వు, ప్లుతము, కాకపాదము.

౫. గ్రహప్రాణము ౪ :—అతీతము, అనాగతము, సమము, విషమము,

౬. జాతిక్రియలు ౫ :—చతురశ్రము, త్ర్యశ్రము, మిశ్రము, ఖండము, సంకీర్ణము.

౭. ముఖ్యకళాప్రాణము ౫ :—

సద్యోజాతముఖమునఁబుట్టిన చంచత్పుటతాళము,

వామదేవముఖమునఁబుట్టిన చచ్చపుటతాళము,

అఘోరముఖమునఁ బుట్టిన షట్పుటతాళము

తత్పురుషముఖమునఁ బుట్టిన సంపద్వేష్టకతాళము

ఈశానముఖమునఁ బుట్టిన యుద్ఘట్టతాళము

ఈ ౫ యందు తొంబదియాఱుతాళములు పుట్టె ౧౦౧ తాళములాయెను.

౭ క. జన్యతాళములు ౯౬ :—ఆదితాళము, దర్పణము, చర్చరి, సింహలీలము, కందర్పము, సింహవిక్రమము, శృంగారము, రతిలీలము, రంగతాళము, పరిక్రమము, ప్రత్యంగము, గజలీలము, త్రిభిన్నము, వీరవిక్రమము, హంసలీలము, వర్ణభిన్నము, రాజచూడామణి, రంగద్యోతము, రాజతాళము, సింహవిక్రీడితము, వనమాలి, వర్ణతాళము, రంగప్రదీపకము, హంసనాదము, సింహనాదము, మల్లికామోదము, శరభలీలము, రంగాభరణము, తురంగలీల, సింహనందనము, జయశ్రీ, విజయానందము, ప్రతితాళము, ద్వితీయకము, మకరందము, కీర్తితాళము, విజయము, జయమంగళము, రాజవిద్యాధరము, మఠ్యము, జయతాళము, హుడుక్కకము, నిస్సారికము, క్రీడాతాళము, త్రిభంగి, కోకిలప్రియము, శ్రీకీర్తి, బిందుమాలి, సమతాళము, నందనము, ఉదీక్షణము, మల్లిక (మట్టిక) ఢెంకిక, వర్ణమట్టిక, అభినంది, ఉత్తిరక్రీడ, మల్లతాళము, దీపకము, అనంగలీలము, విషమము, నాంది, కుందము, ముకుందము, ఏకతాళము, కంకాళము, చతుస్తాళి, ఝంపటము, (డోంబళిక) అభంగము, రాజబంగాళము, లఘుశేఖరము, ప్రతాపశేఖరము, గజఝంప, చతుర్ముఖము, ఝంప, ప్రతిమఠ్యము, తృతీ

యకము, వసంతము, లలితము, రతి, కరణము, యతి, షట్తాలము, వర్ధనము, వర్ణయతి, రాజనారాయణము, మదనము, పార్వతీలోచనము, గరుడము, శ్రీనందనము, లీలావిలోకితము, లలితప్రియము, లసితము, ప్రియము, జనకము, లక్ష్మీశము, రాగవర్ధనము, ఉత్సవము.

౮. లయప్రాణములు ౩:—ద్రుతము, మధ్యము, విలంబితము.

౯. యతిప్రాణములు ౬:—సమము, స్రోతోవహము, గోపుచ్ఛము, యవమధ్యము, వేదిమధ్యము, విషయము.

౧౦ ప్రస్తారప్రత్యయప్రాణము ౧౯ :—ప్రస్తారము, సంఖ్య, నష్టము, ఉద్దిష్టము, పాతాళకము, ద్రుతమేరువు, లఘుమేరువు, గురుమేరువు, ప్లుతమేరువు, సంయోగమేరువు, ఖండప్రస్తారము, ద్రుతమేరునష్టము, ద్రుతమేరూద్దిష్టము, లఘుమేరునష్టము, లఘుమేరూద్దిష్టము, గురుమేరునష్టము, గురుమేరూద్దిష్టము, ప్లుతమేరునష్టము, ప్లుతమేరూద్దిష్టము.

సూడకము (సూళాదిసప్తతాళములు :—ధ్రువ, మఠ్యము, రూపకము, ఝంప, త్రిపుట, అట, ఏకతాళము.

వాద్యములు ౪ విధములు :—వీణాదులు తతములు, మర్దలాదులానద్ధములు, మురళ్యాదులు సుషిరములు, కాంస్యతాళాదులు ఘనములు.

తతవాద్యములు ౨౦ :—పరివాదిని, చతుర్దశి, ఏకాదశి, త్రయోదశి, మహతి, బృహతి, కళావతి, కచ్ఛపి, వితతము, పినాకిని, పౌర్ణము, రావణహస్తము, ఉదుంబరము, షట్కర్ణము, హస్తభము, సారంగి,ఆలాపిని, రుద్రవీణ, వ్యాళీముఖము, బల.

ఆనద్ధవాద్యములు ౧౮ :—ఝల్లరి, మురజము, భేరి, పటహము, కరడ, కుడుక్క, హుడుక్క, ఢక్క, డమరుకము, నిస్సాణము, సోల్లుక, బాణము, తుంబురి, దుందుభి, మడ్డువు,డిండిమము, ఝర్ఝరము, పణవము.

సుషిరవాద్యములు ౧౦:— పాలిక, కాహాళి, వాసము, మురళి, మధుకరి, వంశము, శంఖము, శుకి, శృంగము, సుదుర్లపి.

ఘనవాద్యములు ౬ :—కాంస్యతాళము, తాళము, ఘంటిక, జయఘంట, క్షుద్రఘంట, కర్మ.

పంచమహావాద్యములు ౫ :—భేరి, కాహాళము, పటహము, శంఖము, జయఘంట.

ఈ చెప్పఁబడిన తాళప్రాణదశకము మున్నగుపదార్థముల భేదములను వానిలక్షణములను వినియోగములను తాళాధ్యాయమునందును తద్వ్యాఖ్యానగ్రంథములందును విస్తారముగ వర్ణింపఁబడియున్నవి. గ్రంథవిస్తరభీతిచేత నిట వివరింపలేదు.

భరతశాస్త్రఫలము.

భరతశాస్త్రమనంబడు నీగంధర్వవేదమునకు ప్రథమాచార్యుఁడు శివుఁడు. ఇతఁడు ప్రదోషకాలమునందు రాత్రిశోలిముహూర్తమునందు ప్రపంచజ్ఞానసంహారాత్మకమయిన లయకాలమునందు స్వజన్యులగు బ్రహ్మవిష్ణుల స్థితివ్యాపారములను మాన్పి వారు తాళికమార్దంగికత్వాదులచేత తన్ను సేవింపుచుండఁగా తనయొక్క మహాతాండవమునకు సాక్షిణి యగు మహాకాళియెదుట మహాకాళుఁడు ఆనందభైరవుఁడు నను సంజ్ఞలతో నొప్పుచు అనేకములగు తనలీలయందే గాక అవాంతరప్రళయసదృశములగు త్రిపురాసురసంహారము, అంధకాసురసంహారము మున్నగుకార్యములందు తత్తత్కాలానుసారముగ లీలాతాండవముల సలిపియున్నాఁడు. తత్సమయమునందు చిదంబరనాదస్వరూపుఁడగు ఆపరశివుని సద్యోజాతాదిముఖపంచకమునుండి చతుర్వేదములు, ప్రణవము, అష్టావింశత్యాగమములు పుట్టెను. అవి పుట్టినపుడే చంచత్పుటాది పంచతాళములును పుట్టెను. ఆతాళపంచకమువలన తక్కినతాళములు కలిగెను.

తత్సమయమున నాసదాశివుఁడు యజుర్వేదమువలన నభినయప్రపంచమును, సామవేదమువలన గీతప్రపంచమును, ఋగ్వేదమువలన వాద్యప్రపంచమును, అథర్వవేదమువలన రసప్రపంచమును కలుగఁజేసి తన్మయమైన యీరసప్రపంచమునందు తానములు, జాతులు మున్నగువానికి యాగవిశేషనామములను పెట్టి తద్గానాకర్ణనమువలన గాతృశ్రోతలకు తత్తద్యాగఫలములు కలుగునని అనుగ్రహించియున్నాఁడు. ఇట్లు చెప్పుట వ్యాకరణమహాభాష్యమునందు పతంజలిమహాముని చెప్పిన "నాక మిష్టసుఖం యాన్తి యే చీకమతభాషిణః" అను శ్లోకార్థము మూలకమున్నది. మఱియు ఆనందభైరవాదిరాగాభిమానదేవతలు శివాదిరూపములచేత ధ్యానింపవలయునని కలదు. వేదము స్వరవర్ణవిపర్యాసముగ నుచ్చరించునెడల పాపము కలుగురీతిగ శ్రుతిలయము తప్పఁగా పాడినయెడల మహాపాతకము సంభవించుననియుఁ గలదు. ఆహితాగ్ని క్రతుమధ్యమునందు ప్రమాదమున నపశబ్దమును పలికినయెడల తద్దోషనివారణార్థము ప్రాయశ్చిత్తముగ సారస్వతేష్టి యాచరించునటువున రాగగానశ్రవణాదులవిషయమై దోషనివారణమునకు ప్రాయశ్చిత్తముగ మధ్యమాదిరాగగానము శివకేశవస్మరణమును విధింపఁబడియున్నవి. మఱియు ఈనాదబిందుకళాస్వరూపానుసంధానము మంత్రయోగశాస్త్రములందు చక్కఁగా వివరింపఁబడియున్నది.

శ్రీమద్భాగవతము ద్వాదశస్కంధమునందు లయావిర్భావమునకు పూర్వమునందు స్వకారణస్వరూపానుసంధానధ్యాననిష్ఠుఁడగు చతుర్ముఖునిహృదయపద్మమునందు ఆనందస్వరూప పరబ్రహ్మమే అఖండనాదస్వరూపమున సాక్షాత్కరించెను. తరువాత బ్రహ్మ తన యోగధారణాబలముచే ఆయఖండస్ఫోటనాదబ్రహ్మమును గ్రహించెను. మూలాధారమునుండి నాభివఱకు పరారూపముగను, నాభినుండి హృదయపర్యంతము పశ్యంతీరూపముగను, హృదయమునుండి కంఠముదనుక ప్రయత్నాత్మకమగు మధ్యమారూపమగను, కంఠరూపమునుండి బయలువెడలి నోటిగుండా వెలుపలికి వైఖరీరూపముగను నుబుకుచు ముందుగా కంఠమునం దకారమును, తరువాత పెదవులయం దుకారమును, నాసికాగ్రమునందు మకారమును ఈమూఁడును కలిసి ఏకాకారమై ప్రణవము కలిగెను. దానివలన స్వరవ్యంజనసముదాయాత్మకమగు అక్షరసమామ్నాయము కలిగెను. దానివలన వేదచతుష్టయము జనించెను.

అవ్యాకృతాకాశస్వరూపమయిన యీనాదబ్రహ్మమువలన ఆకాశాదిక్రమముగ ఈప్రపంచమంతయు కలిగెను. దీనివలననే ఈశ్వరునకు నామరూపవ్యాకర్తృత్వము, త్రివృత్కర్తృత్వము, పంచీకర్తృత్వము అనునామాంతరములుగల స్రష్టృత్వమను ధర్మము సంభవించెను. ఇట్టిశబ్దబ్రహ్మమార్గమునందు మానసికమగు ధ్యానవృత్తిగల యోగులకు సచ్చిదానందమే స్వరూపముగాఁగల పరబ్రహ్మము కరతలామలకప్రాయమగును. అట్టివారలకు స్వరూపసాక్షాత్కారమును కలుగఁజేసి యవిద్యాసాగరమునుండి తరింపఁజేయునది కావున తృతీయస్థాయికి తారకమను నామము కలిగెను.

ఇదియునుంగాక లోకులమనోవృత్తికిఁ బృథివ్యాదిపంచభూతములకు గుణములగు గంధ, రస, రూప, స్పర్శ, శబ్దములనెడి ఘ్రాణాదిపంచేంద్రియవిషయములలో పూర్వపూర్వపదార్థములకంటె నుత్తరోత్తరపదార్థము అంతరమని చెప్పఁబడును. ఈవిధముగ గంధాదులకంటె శబ్దమాకాశగుణమయి యంతరవిషయ మని పిలువఁబడును. దాని నతిక్రమించి నిరూపణముచేత అతీంద్రియములగు కాలదిగాత్మమనస్సు లనుద్రవ్యచతుష్టయమునందును వానిధర్మములగు గుణజాతిక్రియలందును మనస్సు ప్రత్యక్షములగు ఘటాదులందువలె సుఖముగ ప్రవేశింపఁ జాలదు కావున వానిని తెలుపుటకుఁగాను అనుమానప్రమాణమును వివరించునట్టి న్యాయవైశేషిక యోగసాంఖ్యములు సార్థకము లయినవి. వానిని నిశ్చయముగ బోధించునట్టి వేదము సార్థకమగునది. నాదానుసంధాతలలో కొందఱగు సన్న్యాసులు యోగులు మున్నగువారు కార్యశబ్దప్రపంచమును క్రమముగ ప్రవిలాపము ననుసంధించుకొనుచు చివరకు ప్రణవమునందు నిష్ఠను కుదుర్చుకొని ప్రణవజపనిష్ఠులయి కృతార్థు లగుచున్నారు. మఱికొందఱు మాంత్రికులు ప్రణవఘటితములగు శివనారాయణాదిమంత్రముల పురశ్చరణలు సలిపి కృతార్థు లగుచున్నారు. శ్రోత్రియులగు గృహస్థులు యజ్ఞాంగమయి వెలయు ఔద్గాత్రమను ఋత్విక్కృత్యమునందు తత్తత్కర్మాంగములయి స్తుతిరూపములగు ఋక్కులను సామవేదశిక్షాగ్రంథములందు విధింపఁబడినరీతిగ రథంతరము, బృహత్తు, వైరూపము, వైరాజము, శాక్వరము, రైవతము అనుషడ్విధసామజాతులకును వానిలో నవాంతరభేదములగు వామదేవ్యము, కాలేయము మున్నగు సామభేదములను, వానిఛందోవిశేషములను ఛందఃపూర్తికయి కొన్నియెడల కల్పితములగు న్యూంఖము, స్తోభాక్షరము మున్నగువానిని చక్కఁగాఁ దెలిసికొని తత్తత్కాలోచితములగు సామలను గానముచేసి యాగపూర్తిని చేసికొనుచు కృతార్థులగుదురు. ఇట్టిసామగానము వైదికము గావున యజ్ఞేశ్వరుఁడగు పరమపురుషునకు మిక్కిలి రంజకమయి ప్రకాశించుచున్నది. దానియందు షడ్జాదిస్వరసప్తకము గలదు. ఇయ్యది వేదసంబంధము నెఱుఁగనిపామరులకు రంజకము కాకపోవచ్చును. లౌకికజ్ఞానముమాత్రము సర్వజ్ఞుఁడగు ఈశ్వరునకును కించిద్జ్ఞులగు పామరులకునుగూడ రంజకమగును. ఒకప్పుడు క్రత్వంగముగఁగూడ గ్రహింపఁబడవచ్చును కావున ప్రభువునకు తగువాతను మంత్రివలెను, సూర్యుఁడు లేనిసమయమునందు పూర్ణచంద్రునివలెను సంతోషజనకమయి హరికీర్తనాదిరూపముగ లౌకికజ్ఞానము ప్రకాశింపవచ్చును. కావున ఉపవేదమనుటలో బాధకము లేదు.

ఇట్టిగానమును వినువారు తాము వినునట్టిగేయప్రబంధమునందలి వాక్యావయవములనుపదములలో హల్లులపైనుండు అకారాదిస్వరసముదాయమును, అ, ఇ, ఉ, కారములలో అంతర్భూతముగాఁ దలంచుకొని ఆధర్మత్రయమునందును కాలపరిమాణములగు హ్రస్వ, దీర్ఘ, ప్లుత, రంగప్లుతాదులను తాళ, లయ, నాట్యముల ననుసరించు అక్షరములుగల శబ్దములయందలి గ, జ, డ, దబాంతస్థానునాసికముల నెడిమృదుధ్వనులతోడను ఘు, ఝు, ఢ, భ, హా యను మంద్రధ్వనుతోడను కఖ గఘ చఛ టఠ తథ పఫ శష అనుకఠోరధ్వనులతోడనుగూడి సుందరవ్యక్తియందలి అవయవసంస్థానరేఖలవలె మనోహరములయి ఉపక్రాంతతాళముయొక్క అంగములగు లఘు, గురు, ప్లుతకాకపాద, విరామములుగల భణితిని గీతముతో సమకాలవిశ్రాంతముగాఁ బరీక్షింపుచు :—

౧. యంత్రగాత్రములయొక్క శ్రుతిస్థానములందు తత్తత్స్వరాభివ్యంజకవాయుసంయోగవైజాత్యముచేత తత్తన్నాడీదేశములయందు (అనఁగా కర్ణమూలసమప్రదేశగతమగు వీణాదండతిర్యగననాడియందు) పుట్టెడి అకారాదులయందలి వైశికమయిన స్వధర్మము స్వరితమనియు, దానియందు అవాంతరభేదములు షడ్జ, మధ్యమ, పంచమములనియు,

౨. అంతకుపై నాడులయందు పుట్టెడుఅకారాదులందలి వైశికధర్మ ముదాత్తమనియు, దానిలో నవాంతరభేదములు నిషాదగాంధారములనియు,

౩. కర్ణమూలమునకు క్రిందినాడులందు పుట్టెడిఅకారాదిత్రికమనుదాత్తమనియు, దానిలో అవాంతరభేదము ఋషభధైవతము లనియు ఎఱుంగునది.

అట్టిసప్తస్వరనామముల ఆద్యక్షరములే " నామైకదేశే నామగ్రహణమ్ " అనువ్యాకరణశాస్త్రపరిభాష ననుసరించి ఛందశ్శాస్త్రమునందు గురువునకు "గ" అనియు, లఘువునకు "ల " అనియుఁ సంజ్ఞను ఏర్పఱిచినరీతిగ,

౧. షడ్జమునకు " స " అనియు
౨. ఋషభమునకు " రి " అనియు
౩. గాంధారమునకు " గ " అనియు
౪. మధ్యమమునకు " మ " అనియు
౫. పంచమమునకు " ప " అనియు
౬. ధైవతమునకు " ధ " అనియు
౭. నిషాదమునకు " ని " అనియు

సంజ్ఞలు చేయఁబడియున్నవి.

ఈ ఏడింటిలో ఋషభనిషాదముల సంజ్ఞాక్షరములగు రి,ని, అను అక్షరములందలి ఇకారములును, తక్కిన ఐదింటియందలి అకారములును ఆయాస్వరస్థానాభివ్యక్తులతో కలిపి పలుకఁబడు నెడల అవి ఆయా స్వరములని తెలిసికొనవచ్చును.

ఆస్వరములను షడ్జఋషభాది మొదలుగా క్రమకృతములయిన ఆరోహణావరోహణములుగల జాతి, మూర్ఛనవర్ణాదుల రాగతానాదులను సంపూర్ణషాడవౌడవవివేకపూర్వకముగ పరిశీలింపుచు రాగాలాపనముయొక్క అందములను భేదముల నెఱింగి సంతోషాతిశయముచేత పుచ్ఛాగ్రమునుమాత్రము భూమియందు తాఁకునటుల నిలిచి యాడెడిమహాఫణిఫణములనలె సంతోషాతిశయయుక్తుఁడై యుండవలయును.

నాట్యదర్శనకాలమునందు నృత్తమునందు వామపార్శ్వవిహారమందును దక్షిణపార్శ్వ, పురో, విహారములందును మండలభ్రమణాదులందును పాణి, పాద, దృష్టిక్రియావిశేషములను తదనుసారులగు నితరాంగవిక్షేపములను స్వరజతి, తాళజతి, లయముల కవిరోధముగ పరిశీలింపుచు అర్థసంబంధములగు గీతప్రబన్ధవర్ణాదుల నభినయించునప్పుడు తత్తత్పదార్థసూచకములగు హస్తదృష్ట్యాదిక్రియలను గమనించుచు అనుకార్యరామాదినాయకుల తాదాత్మ్యము ననుసంధించుకొని సర్వాధి

కముగు శృంగారాదిరసరూపమయిన యానందమును చెంది ధీరోదాత్తుఁడై తనయానందమును శిరఃకంపము మున్నగు అంగవిక్షేపములచేత వెలిపుచ్చక సమాహితచిత్తుఁడై యుండుట ఉత్తమునకు లక్షణము.

దీనిని దివాభాగమునందు సకలవైదికలౌకికధర్మములను ఆచరించుకొనుచు రాత్రిప్రథమయామమునందు ఇదివఱకు కర్మలు చేసిచేసి యలసటపడియున్న మనఃఖేదమునకు ఉపశాంతినిచ్చుటకై ఉపయోగించవలయును గాని ఎల్లప్పుడు నుపయోగించుచుండఁదగదు. నియమమును విడిచి ఎల్లప్పుడు నటించు నెడల నటవిటగాయకు లనఁబడి శిష్టగర్హితులయి వేదవిరుద్ధమార్గగాము లయిమాదకద్రవ్య సంబంధాదికముచేత స్త్రీవ్యసనంబు మున్నగు దుర్వ్యసనములకు వశులయి బుద్ధిచెడి నశించుదురు. కావున గీతశ్రవణనాట్యదర్శనసమయములం దున్నిద్రజాగ్రన్ముఖుఁడై పరిశీలించుచున్నను తక్కినవేళలందు త్రివర్గపరిపాలనమును చేయుచుండవలయును. ఈనాదలయావధానరూపమయిన యోగము మోక్షప్రాపక మని విజ్ఞానేశ్వరీయమితాక్షరప్రాయశ్చిత్తకాండమునఁ జెప్పఁబడినది :—

శ్లో॥ యథావిధానేన పఠన్ సామగాన మవిచ్యుతమ్ ।
సావధాన స్తదభ్యాసా త్పరం బ్రహ్మాధిగచ్ఛతి ॥
,, అపరాంతిక ముల్లోప్యం మద్రకం ప్రకరీం తథా ।
ఔవేణకం సరోబిందు ముత్తరం గీతకానిచ ॥
,, ఋగ్గాథాపాణికాదక్షవిహితా బ్రహ్మగీతికా ।
గేయమేత త్తదభ్యాసకరణా న్మోక్షసంజ్ఞితమ్ ॥
,, వీణావాదనతత్త్వజ్ఞ శ్శ్రుతిజాతివిశారదః ।
తాళజ్ఞశ్చాప్రయాసేన మోక్షమార్గం నియచ్ఛతి ॥
,, గీతజ్ఞో యది యోగేన నాప్నోతి పరమం పదమ్ ।
రుద్రస్యానుచరో భూత్వా తేనైవ సహ మోదతే॥ ౫॥

సామగానమునందు రంజిల్లనివాఁడు లౌకికగానమును తాళలయాన్వితముగాఁ జేయుచు తాళలయభంగభయముచేతఁ జిత్తమేకాగ్రమై నాదబ్రహ్మోపాసనాజన్యమును రసస్వరూపానందమయమునునగు బ్రహ్మమును పొంది ముక్తిని చెందుననియు ఒకవేళ చిత్తవిక్షేపాదివిఘ్నముల

వలన ముక్తిని చెందకపోయినను భక్త్యతిశయమువలన భరతప్రథమాచార్యుఁడగు శివునకనుచరుఁడై అతనితోడఁ గ్రీడించుచుండు ననియును గలదు.

గాంధర్వవేదాంతర్గతమగు నాట్యశాస్త్రమును పరమశివునివలన బ్రహ్మ గ్రహించెను. బ్రహ్మ ఇంద్రప్రార్థితుఁడై తత్సంతోషార్థము భరత మహామునికి ఉపదేశించెను. భరతమహామునియు వాచికాంగికాహార్యసాత్వికములను చతుర్విధములగు నాట్యమును పుత్రశతముతోడను రంభాద్యప్సరసలతోడను గలసి ఇంద్రునిసుధర్మసభయందు ప్రయోగముచేసెను. శివుఁ డుద్ధతప్రయోగముగల నృత్యమును తండువు (నందీశ్వరు) న కుపదేశించెను. మునులు మనుష్యుల కుపదేశించిరి.

శివుఁడు సుకుమారప్రయోగముగల లాస్యనృత్యమును పార్వతీదేవి కుపదేశించెను. పార్వతీదేవి బాణాసురునిపుత్రికయగు ఉషాకన్యక యొక్క భక్తికి మెచ్చి యామెకు ఉపదేశించెను. ఆయుషాకన్యక ప్రద్యుమ్నునకు కోడలయి ద్వారకాపురికి వచ్చి అచ్చటనున్న గోపికలకు ఆవిద్యను బోధించెను. ఆగోపికలు సౌరాష్ట్రదేశస్త్రీలకు నేర్పిరి.

శివభక్తుఁడగు చిత్రరథుఁడను గంధర్వరాజు అర్జునుఁడు కాలకేయ నివాతకవచ సంహారార్థము స్వర్గమునకు పోయినపుడు మార్గనృత్తము నుపదేశించెను. అర్జునుఁడు మత్స్యదేశభూపాలుఁడగు విరాటునియొక్క కూఁతురగు నుత్తరకు నేర్పెను. అప్పుడే గాధనుగూడ అర్జునుఁడు నేర్చుకొని నరుల కుపదేశించెను. ఈశాస్త్రప్రవర్తకులయి ఈక్రిందివారు ప్రసిద్ధి నందిరి :—

శ్లో. శంభు ర్గౌరీ తథా బ్రహ్మ మాధవో నందికేశ్వరః।
దత్తిలః కోహళశ్చైవ యాజ్ఞవల్క్యశ్చ నారదః।
,, హనుమాన్ విఘ్నరాజశ్చ షణ్ముఖోఽపి బృహస్పతిః।
అర్జునో రావణశ్చైవ కన్యా బాణస్యతస్యచ।
ఏతే సంగీతకర్తార స్తత్తత్కర్మప్రయోగతః॥

శాస్త్రప్రవర్తకులు :—శివుఁడు, పార్వతి, బ్రహ్మ, విష్ణువు, నందికేశ్వరుఁడు, దత్తిలుఁడు కోహళుఁడు, యాజ్ఞవల్క్యుఁడు, నారదుఁడు, హనుమంతుఁడు, వినాయకుఁడు, కుమారుఁడు, బృహస్పతి, అర్జునుఁడు, రావణాసురుఁడు, బాణాసురుఁడు, ఉషాకన్య, ఉత్తర, వసిష్ఠుఁడు, భరద్వాజుఁడు, చ్యవనుఁడు, శాండిల్యుఁడు, శుక్రుఁడు, గౌతముఁడు, శార్ఙ్గదేవుఁడు, సోమేశ్వరుఁడు, అభినవగుప్తుఁడు మున్నగువారలు.

భరతశాస్త్రగ్రంథములు :—శార్ఙ్గదేవప్రోక్త సంగీతరత్నాకరము, నారదీయరత్నాకరము, స్వరరాగసుధారసము, సోమనాథీయము, స్వరమేళకళానిధి, సంకలితరత్నాకరము, రాగమంజూష, శ్రుతిరంజని, భరతార్ణవము, సుధాసంగ్రహము, నృత్యసంగ్రహము, అభినయదర్పణము, కోహళీయము, నృత్తవిద్యావినోదము, భరతసూత్రములు, శిలాలిసూత్రములు, కృశాశ్వసూత్రములు, అశ్వమేధప్రకరణము, రంగలక్ష్మీవిలాసము, సంగీతచూడామణి, సంగీతసారసంగ్రహము మున్నగునవి.

ఇవ్విధముగ గాంధర్వవిద్య యుత్తమమయి యుండఁగా నటులను గాయకులను అగు బ్రాహ్మణులను శిష్టులగువారలు పరిగ్రహింపక యుండుటకు కారణం బేమనఁగా, అది సామవేదమున కుపవేదము కావున ముఖ్యవేదాధ్యాతలనువలె ఉపవేదము నధ్యయనమొనర్చినవారలను సమానముగ గౌరవము లేకపోయెను. గాయకోత్తములగు నారదాదులకుఁ గలిగినవిధముగ వ్యాకరణాదితరశాస్త్రపరిజ్ఞానముకలిగి సత్యశౌచాది ఇతరసుగుణకలాప మున్నయెడల నటరాజరాజునకువలె పూజ్యత్వ మందుటకు సందియము లేదు. సుగుణము లంతకంతకు తగ్గునెడల మధ్యమగాయకుఁడనియు, అధమగాయకుఁడనియు శాస్త్రములందే గలవు. దురాచారములున్నవానిని శిష్టులు గర్హించుటలో తప్పేమిగలదు?

శ్లో. విడంబయంతశ్చరితం మునీనాం కోపేన తేభ్యః ప్రతిపన్నశాపాః।
శూద్రాబభూవుర్భతస్యపుత్రా స్సద్వంశజానర్తకతాం ప్రపన్నాః॥
సుధాసంగ్రహమను పేరుగల భరతశాస్త్రము.

భరతునిసంతతికి చేరిననటులు అష్టావక్రాదిమునులవేషములు వేసికొని ఘుర్ఘురాదిస్వరాదులలో వేదాధ్యయనాదిక్రియల ననుకరించుచు వారిని అవహేళనము చేయుచుండగా ఆమునులు కోపించి శపించఁగా ఆనటులు శూద్రప్రాయులైరి. అని గలదు. ఇయ్యది వారియొక్క దోషముగాని విద్యాదోషము కాదు.

ఈకలియుగమునందును జయదేవుఁడు, పురందరవిఠ్ఠలుఁడు, నారాయణతీర్థుఁడు మున్నగుశిష్టులు సైతము హరిభక్తికి అంగముగ దీనిని గ్రహించియున్నారు.

గాంధర్వవేదము సంపూర్ణము.

చతుష్షష్టివిద్యావివరణము.

మహావిద్యలు ౧౮ :—

వేదములు	౪
ఉపవేదములు	౪
అంతరంగవిద్యలు	౪
బహిరంగవిద్యలు	౬
	౧౮

ఈ ౧౮ మహావిద్యలవలన ౪౬ ఉపవిద్యలుగలిగెను. అన్నియు కలిసి ౬౪ విద్యలు ఆయెను. వీనియందవాంతరభేదములు కలిగియుండుటచేత సంక్షేపముగ వ్రాయుచున్నారము.

౧. శిక్ష :—చూ ౨ పుట. ఉపవిద్యలు :—౧. పుస్తకవాచనము. ౨. శుకశారికాప్రలాపనము.

౨. వ్యాకరణము. చూ. పుట ౨ :—ఉపవిద్యలు :—3. దేశభాషావిజ్ఞానము. (అవాంతరములు అక్షరలక్షణము. లేఖనము.)

3. నిరుక్తము. చూ. పుట ౧3 :—ఉపవిద్యలు :—౪ నైఘంటుకజ్ఞానము. (అమరము, అమరశేషము, విశ్వప్రకాశము, శబ్దార్ణవము, శబ్దలింగార్థచంద్రిక, యాదవము, మేదిని, హలాయుధము, వైజయంతి, ద్విరూపకోశము, సరస్వతివిలాసము, విశేషామృతము, మున్నగునిఘంటువుల నెఱుంగుట)

౪. జ్యోతిషము. చూ. పుట ౧౪ :—ఉపవిద్యలు :— ౫గణితశాస్త్రము. (క్షేత్రము, బీజము, అంకము, భిన్నము లని యనేకభేదములు గలవు. ఇందులకు ప్రధానగ్రంథములు లీలావతి, విమలవతి, మున్నగునవి) ౬. వాస్తుశాస్త్రము గృహములు, సౌధములు, దేవాలయములు నిర్మించుటకు యుక్తాయుక్తములఁ దెలియఁజేయునది. ఈశా

స్త్రవిసరము కాలామృతము, ముహూర్తమార్తాండము, మున్నగుగ్రంథములందుఁ గలదు,

౭. శకునశాస్త్రము = ముందనుభవించఁబోవు శుభాశుభలక్షణములను తిర్యగ్జంతువుల నడకలవలనను, శుభాశుభవస్తువు లెదుర్పడుటవలనను ఎఱింగించునది.

౮. స్వరశాస్త్రము = కుడి ఎడమ ముక్కురంధ్రములనుండి వెడలు వాయువు సూర్యచంద్రస్వరములను పేరునుపొంది సకల శుభాశుభఫలములను, లోకవ్యవహారములను జీవితకాలమునందు తెలియఁజేయును. ఈశాస్త్రము ప్రత్యక్షప్రమాణమయి వెలయుచున్నది.

౯. ప్రశ్నశాస్త్రము=పోయినవస్తువులను గూర్చియు, ముందుఁగలుగఁబోవు లాభనష్టముల గుఱించియు కాలఫలములఁగూర్చియు నిజముగఁ గాఁ జెప్పఁదగినది. అవాంతరములు :—ముష్టిప్రశ్నము, నష్టప్రశ్నము మున్నగునవి.

5. కల్పము, చూ. పుట ౧౫

6. ఛందస్సు. చూ. పుట ౧౭

౧౦. (ఉపవిద్య) కవిత్వరచనము = ఆశు, గర్భ, బంధ, చిత్ర, కవిత్వము మున్నగునవి.

7. ఋగ్వేదము. చూ. పుట, ౧౫

8. ఆయుర్వేదము (ఋగ్వేదోపవేదము) చూ. పుట ౨

౧౧. (ఉపవిద్య) ధాతురసవాదము = కొండగనులందు పుట్టిన అభ్రకము, తాళకము, శిలాజిత్తు, హరితాళకము, మణిశిల, మైలతుత్తము, మొదలగువానియొక్కయు, పాదరసము, గంధకము మున్నగు రసములయొక్కయు గుణములఁ దెలుపునది.

౧౨. అంజనవిద్య = ఒకవిధమగు కాటుకను చేతియందు వ్రాసి దానిని చూచుచు పోయినధనమును, చోరులను, నిక్షేపములను తెలిసికొనుట, అవాంతరములు, చోరాంజనము, ధనాంజనము మొదలగునవి.

౧౩. వశ్యౌషధప్రయోగము = స్త్రీపురుషు లొకరికొకరు వశులగుటకు తగు ఔషధప్రయోగముల నెఱింగించునది.

౧౪. పాకశాస్త్రము = చూ. పుట, 32

శ్లో. అస్థాఢకం రుచిర పర్యుషితస్య దధ్నః
ఖండాని షోడశపలాని శశిప్రభస్య ।
సర్పిః పలం మధుపలం మరిచం ద్వికర్షం
శుంఠ్యాః పలార్ధ మపిచార్ధపలం త్రుటేశ్చ ॥ ౧.
శ్లక్ష్ణే పటే లలనయా మృదుపాణిఘృష్టే
కర్పూరధూళిసురభీకృతకుంభసంస్థా ।
దివ్యా వృకోదరకృతా సరసారసాలా
చాస్వాదితా భగవతా మధుసూదనేన ॥ ౨ ॥

తా:— ౨ శేర్ల పెరుగు, ౧తు, నెయ్యి. ౧తు. తేనె, ౨తు మిరియాలు, ౨తు. శొంఠి, ఈవస్తువులనునూరి వస్త్రగాలితము చేసి పెరుగు బాగామర్దించి ఏలకులు పచ్చకర్పూరము, ఖండశర్కర, శే ౧ కలిపి పుచ్చుకొనునది.

౧౫. దోహదశాస్త్రము = వృక్షలతాదుల నకాలమునందు పుష్పింపఁజేయుటకును, ఫలింపఁజేయుటకును అనువగుక్రియ.

శ్లో. మేషామిషాంబుసంసేకస్తత్కేశామిషధూపనం ।
స్థేయా నయం ప్రయోగోహి దాడిమీఫలవృద్ధయే ॥ ౧
,, మత్స్యాజ్యత్రిఫలాలేపై ర్మాంసై రాజావికోద్భవైః ।
లేపితా ధూపితా సూతే ఫలం తాళీవ దాడిమీ ।
,, అవిక్షీరేణ సంసిక్తా ధూపితా తస్యలోమభిః ।
ఫలాని దాడిమీ సూతే బహూని చ పృథూని చ ॥
,, కరస్పర్శేన మాకంద స్తిలకో వీక్షణేన చ ।
ఆలింగనాత్కురవకో వకుళో ముఖసీధునా ।
అశోకశ్చరణాఘాతా త్ముఖరాగేణ చంపకః ।
సల్లాపతః కర్ణికార స్సింధువారో ముఖానిలాత్ ।
గీతాత్ప్రియాళుః కథితో నమేరు ర్హాసితేన చ ॥

౧. దాడిమీవృక్షమునకు:— మేఁకమాంసమును, వెండ్రుకలు కలిగియుండు మేకచర్మమును చెట్టు మొదట పాతివేయునెడల పెద్ద పెద్ద ఫలములు కాయును. ఏనుఁగులద్ది, పిల్లి మేఁకలమాంసములు,

వసయు, పాలును కల్పి మూలమందు తడిపినయెడల పెద్దఫలములు కాయఁగలవు.

౨. వెలగచెట్టునకు:— తేనె, నెయ్యి, బెల్లము, పాలు, ఇవి కలిపి చెట్టు మొదట త్రవ్వి వ్రేళ్ళకు నీళ్లు పీల్చునటుల చిమ్మునెడల స్వాదుయుక్తములును స్థిరములును అగు ఫలములు కలుగును.

వెలగకును, మారేడుచెట్టునకును ఇంటిమూరు నీళ్ళు వ్రేళ్ళకు చల్లవలయును. ఖర్జూరము, నారికేళము, కదళి, వేణువులకు మూరు నీళ్లు పోయునెడల చక్కఁగా ఫలించును.

౩. నారికేళము:— మినుములు, పెసలు, దేవదారువిత్తులు చల్లని నీళ్ళలో నానవేసి రుబ్బి మద్యములో కలిపి లవణముతోఁగూడ కల్పి చెట్టువ్రేళ్ళకు మొదటను రాత్రివేళలందు లేపనము చేయునెడల ఫలహీనమయినను అరుచిగల కాయలుగలదైనను మంచికాయలు కాయుటయేగాక మధురములును పెద్దవియునగు కాయల ననేకములు గాయును.

౪. పనసచెట్టునకు:— మొదటినుండి కొమ్మలవఱకు తామరాకులు చుట్టి చెట్టుయొక్క మొదటియందు సన్నని ముళ్ళకంప వేసినయెడల పెద్ద పెద్ద పండ్లుకాయును.

౫. మాతులుంగపుచెట్టునకు:— పురుగులు చేఁపలుగల నీళ్లు పోయుచు నువ్వుపొట్టువేయ విస్తారముగ గొప్పపండ్లుకాయును.

౬. బీజపూరవృక్షమునకు:— నక్కమాంసపుతునకలు వృక్షమూలమునందు లేపనముచేయ చక్కఁగ ఫలించును; ౨. బెల్లము, మాంసము, ఉదకము, వృక్షమూలమునందు చల్లునెడల చక్కఁగ ఫలించును. ౩. తెలికపిండి, కల్లు, వీనితో కలిపిన మాంసమును చల్లునెడల బాగుగ ఫలించును.

౭. నారింజచెట్టునకు:— వాయువిళంగములు, ఆవాలు, నువ్వులు, నీళ్లు, పాలతోనూరి కుందేటిమాంసముతో మూలమునందు వృక్షమునకు లేపనముచేయ మిక్కుటముగ ఫలములు ఫలించును. ౨. ఏజాతిసంబంధమగు మాంసమునైనను ఆవుపాలు, బెల్లము, వీనితోఁగల్పి

దానితోఁ నారింజచెట్టుయొక్క మూలమును తడిపిన స్వాదువులగు ఫలములమితముగ ఫలించును.

౮. అరఁటిచెట్టునకు :—ఏనుఁగుదంతమును పొడిచేసి దానితోఁ కదురుకాల్చిపెట్టి మూలమునకు రక్షలువేయునది. ఇందువలన నిరంతరముగ ఫలములు కాయును. మఱియు, అరఁటిదుంపకు మూలమునందు ఏనుఁగుదంతమునుంచినయెడల మంచిఫలములు ఫలించును. ౨. ఏనుఁగు దంతముతోఁ సమముగనుండు తెల్లని నీటిని తెచ్చిపోసినను చక్కఁగ ఫలించును.

౯. దాడిమకు :—తొండయొక్క పేడ, మత్స్యములుగలజలము, బురద, వీనిని మొదటియందువేయఁగా రుచిగలవియు కాంతిగలవియునగు పండ్లు చక్కఁగ ఫలించును.

౨. కుందేటిమాంసమును పక్వముగచేసి అదియు కుందేటియొక్క పేడ వీనిని చెట్టుయొక్క మొదటవేసినను చక్కఁగఫలించు.

౧౦. మామిడిచెట్టునకు :—తోఁడేలు, పంది, లేడి, ఏఁదు, సీమబసీయ, ఈ ౫ యొక్క పచ్చిమాంసమును పక్వమాంసమును మూలమునందు తడిపివేసినయెడల పుల్లదనము వదలి మధురములగు ఫలములు ఫలించును.

౧౧. లేతమామిడి :—నేరేడిపండ్లు, వట్టివేళ్లు ఉసుకఁబెట్టిన యుదకముచేత మొదటియందు తడుపునెడల తియ్యనిపండ్లు ఫలించును.

౨. పందిమాంసమును అంకోలక బీజములు నానిన జలము, పాలు, నెయ్యి, తేనె వీనితోఁ దడిపిన ఎల్లప్పుడు ఫలించును.

కార్తికశుద్ధ పూర్ణిమయందు కృత్తికానక్షత్ర యుతమగునాఁడు పూర్వదినమునందు రాత్రియందు మామిడిచెట్టువద్దకుఁబోయి ఈమంత్రము చెప్పిరావలయును. తరువాత పూర్ణిమనాఁటి ప్రాతఃకాలమునందు స్నానముచేసి నియుక్తుఁడై గొడ్డలినిచేతఁ బట్టుకొని పదిటక్కులందుఁ గాట్లుపెట్టి బరువుగల గొప్పరాతిని పగ్గములచేత బంధించి కొమ్మలదగ్గఱనుండి దిగఁజారునటుల కట్టియుంచవలయును. ఈప్రకారముచేయఁగా ఎల్లప్పుడు ఫలించును.

మంత్రము :—ఓంక్లీంహ్రీం వనస్పతయే నమః॥

కార్తికబహుళ అమావాస్యయందు చెట్టునకు పాషాణమును కట్టి మార్గశిర బహుళ అమావాస్యయందు విప్పివేయునది. ఈవిధము సేయఁగా మాసమునకు ఒకకొమ్మయందు చక్కఁగ ఫలించుచుండును. గొడ్డలిచేత కాటుపెట్టగనే ప్రథమమందు పూచును. ఆచెట్టుయొక్క పంగలకు నువ్వుపిండి, తేనె, నెయ్యి, వీనిని కలిపి, కాట్లుపెట్టినస్థలములయందు పూయవలయును. అట్లు చేయునెడల తియ్యని ఫలములు అతిశయముగ కాయును.

౧౨. సంపెంగచెట్టునకు :—నువ్వులు, కోష్టువు, పిప్పళ్లు, గురివిందగింజలు నల్లావాలు, అడవికంద, వీనిని చూర్ణముచేసి పాలతోఁ గలిపి తడుపునెడల విస్తారములయిన పువ్వులు పూయును.

౧౩, ౧౪, ౧౫. పున్నాగ, గిరిమల్లిక, వకుళవృక్షములకు :—నక్కమాంసము, మత్స్యమాంసము చెట్టుయొక్క మొదటియందుంచి పాలు, ఉదకము, నెత్తురు, వీనిని మామిడికొమ్మతో ఆవృక్షములను తడుపవలయును. దీనివలన చక్కఁగ పుష్పించును.

౧౬. ౧౭. ౧౮ ప్రియంగువు, పున్నాగము, కడిమి :—దాసనతోఁగూడిన యభ్రికము, రేఁగుబండ్లు, కల్లు, మాంసము, వీనిని వృక్షములయొక్క మొదటియందు చుట్టుతడుపవలయును, ఇట్లు చేసినయెడల పుష్పము లమితముగ పూయును.

౧౯. రేగుచెట్టునకు:—యష్టి మధుకమును ఊరవేసిన నీళ్ళుపోయఁగా ఫలించును. ౨. నువ్వులు. యష్టిమధుకము. సమముగ చూర్ణముచేసి తేనెతోమిశ్రముచేసి వసంతముచేత మూలమును తడిపినయెడల శీఘ్రముగ ఫలించును.

౨౦. తిందుకమునకు:—ఆషాఢ మాసమునందు చెట్టుయొక్క మొదటిని త్రవ్వినయెడల పరిమళ సమన్వితములును, మధుయుక్తములునగుఫలములు ఫలించును. తెలిక పిండి, మత్స్యమాంసమును వేయఁగా సర్వర్తువులందు ఫలించును.

౨౧. చింతచెట్టునకు:—మొదటత్రవ్వి గోధుమలు మినుములు, నువ్వులు, మాంసము, లేపనము చేయుచు మొదటియందు వేయునది. తేతచెట్టునకు సైతము నువ్వులు, మినుములు, గోధుమలు వీనియొక్క పిండి

యును, రక్తము, దుర్గంధమాంసము, పసుపును కల్పిధూపము వేయునది. చక్కగఫలించును.

పుష్పదోహదము:— ౨౨, ౨౩, జాజి, మల్లె:—మూలమునందు తాఁబేటిమాంసమును వేయఁగా మిక్కిలి పరిమళముగల పూలువిశేషముగపూయును.

౨౪, ౨౫, ౨౬. కరవీరము, గోరింట, మాధవీలత:— సాయంకాలమునందు కల్లుపోతువునెడల ఎల్లపుడు సువాసనగల పుష్పములు పూయును.

౨౭, ౨౮, ౨౯, ౩౦, చిక్కుడు, పొట్ల, బీర, కాకర:—వీనితీగెలకు మూలమునందు ఆవునేతితోఁ దడిపి పాదులకు ముల్లులేనికంపను కలుపవలయును. చక్కఁగకాయును. కాకరచెట్టుయొక్క మొదటివేరును చీల్చి లోపల పల్కు ఉంచి నీరు పోసినయెడల నిత్యముకాచును. తీగెగల పొట్ల, కాకర, దోస, మున్నగువాని పాదులలో మూలమునందు శింఘాణము (నాసికామలము) నాలుకగీసి యుమిసి తడుపవలయును. మేఁకపాలతోఁ దడుపవలయును. మంచికాయలు కాయును.

౩౧. కూశ్మాండమునకు:—ఒకస్థలమునందు గుమ్మడవిత్తు, వంగవిత్తు, కూడావేయ వలయును. అదిమొలచి లేతగా నుండునపుడు నెయ్యియు తేనెయుపోసి కలుపునది. పిదప ఆమొక్కలనుతీసి యొకపార్శ్వమునందు నాటునది తరువాత గుమ్మడితీగె పాకుచుకాయలుకాయును. వంగలు గుమ్మడికాయలంతలగును.

ఏజాతివిత్తనములనైనను మత్స్యము, పంది, వస, వీని చముఱుతోను పాలుతోను తడిపి, వాకుడు, నువ్వుచెట్లుకాల్చిన బూడిదెను ఇందులో కలిపి నాన బెట్టినయెడల త్వరగా ఫలించును.

9. యజుర్వేదము. చూ ౧౫ పుట.

ఉపవిద్య ౧౬ కామశాస్త్రము చూ. పుట ౪౭

10. అర్థవేదము యజుర్వేదోపవేదము. చూ. పుట ౩౯

ఉపవిద్యలు. ౧౭ స్వర్ణరత్నాదిపరీక్ష:—బంగారముయొక్క వన్నెలనెఱిగి వెలను నిర్ణయించుట. వజ్రము, పద్మరాగము, మరకతము, గోమేధికము వైడూర్యము, పుష్యరాగము, మౌక్తికము, ప్రవాళము, నీలము, ఈనవరత్నములకు గల జన్మస్థానములు, గ్రహములు, దోషము లెఱింగించుచు తత్తద్రత్నధారణమునఁ గలుగు ఫలాఫలములఁ దెలుపునది.

౧౮. ద్యూతము:—ఇది ప్రాణిద్యూతము, అప్రాణిద్యూతము, అని ద్వివిధము.

౧౮. క. ప్రాణిద్యూతము:—పొట్టేళ్ళు, కోళ్ళు, డేగలు, పికిలిపిట్టలు, పావురములు, కౌజులు, గుఱ్ఱములు మున్నగు తిర్యగ్జంతువుల పందెముగానుంచి పోరాడించుట.

౧౮ ఖ. అప్రాణిద్యూతము:—పాగటాలు, చతురంగము, గంజీఫా, ఇస్పేటు, పచ్చీసుమున్నగు వానితో పందెముంచి యాడుట.

ఇందుకోళ్ళ మున్నగువానిని పందెములుగా నుంచి పోరాడు పందెములకు తిథివారనక్షత్రాదుల నెఱింగించు శాస్త్రగ్రంథము లనేకము గలవు.

౧౯. కృషి:—భూమినిదున్ని పైరుపెట్టుటకు సస్యానందము, రెడ్డిమత సిద్ధాంతము, మున్నగుగ్రంథములుగలవు. వానియందు వర్షలక్షణాదులు తెలుపఁబడి యున్నవి.

౨౦. వాణిజ్యము:—వ్యవహారమును చేయునపుడు ధాన్యాదులను కొనుకాలము, విక్రయకాలము, లాభవిధి, విక్రయనిషేధవస్తువుల వివరమును తెలుపుశాస్త్రము.

౨౧. గోశాస్త్రము:—సహదేవకృతగ్రంథ మీశాస్త్రమునందు సుప్రసిద్ధము, ఇందుగోవులవర్ణములు, సుళ్ళు, శుభాశుభలక్షణములు వానివలన కలుగుఫలములు, పశువ్యాధులు, తదౌషధములు తెలుపునది.

౨౨. భూపరీక్ష:—ఎట్టిభూమియందే పైరుపండునదియు, తియ్యనినీరెచటకలుగునదియు, ప్రజలకు సుఖమెట్టి భూమియందు కలుగునదియు రేవడ, ఇసుక, చౌడు, పాటిభూమి, ఎఱ్ఱభూమి, గులకరాతిభూముల లక్షణముల నెఱిగించువిద్య.

౨౩. సూచీపానకర్మ:—సూదులచేతఁ గుట్టుపనులయొక్క భేదమును తెలుపునది.

11. అథర్వవేదము. చూ ౧౭ పుట.

ఉపవిద్యలు ౨౪. ఆగమములు ౨౮ :—కామికాగమము, చింత్యము, కారణము, అజితము, దీప్తము, సూక్ష్మము, సహస్రము, అంశుమత్తు, సుప్రభేదము, విజయము, నిశ్వాసము, స్వాయంభువము, అనలము, వీరము, రౌరవము, మకుటము, చంద్రజ్ఞానము, బింబము, తంత్రము, ప్రోద్గీతము, లలితము, స్నిగ్ధము, సంతానము, సర్వోక్తము, పారమేశ్వరము, కిరణము, వాతూలము.

ఈయాగమములయం దనేక మంత్ర యంత్ర తంత్ర ప్రయోగములు తెలుపఁబడియున్నవి.

౨౫. ఐంద్రజాలికము:—లేనిదియున్నట్లు, ఉన్నది లేనట్లు చూచువారికనులకు భ్రమను కల్పించునది.

అవాంతరములు :—మహేంద్రజాలము, గజకర్ణము, గోకర్ణము, గారడి, కనుకట్టు, హస్తలాఘవము మున్నగునవి.

౨౬. ప్రయోగము:—ఆకర్షణము, స్తంభనము, మారణము, మోహనము, వశీకరణము, ఉచ్చాటనము, అను ఆఱుతెఱఁగులగు మంత్రప్రయోగములఁ దెలుపునది. మంత్రశక్తిచేత జలము, అగ్ని, వాయువు, వాక్కు, దృష్టి, శుక్లము, భుజము, ఖడ్గము మున్నగువానిని స్తంభింపఁజేయు విధమునెఱిఁగించును.

12. ధనుర్వేదము (అథర్వవేదోపవేదము) చూ పుట. ౫౫

ఉపవిద్య ౨౭. మల్లశాస్త్రము చూ పుట. ౬౩

౨౮. గజశాస్త్రము చూ పుట. ౬౫

౨౯. వ్యూహశాస్త్రము చూ పుట. ౬౫

౩౦. సేనాశాస్త్రము చూ పుట. ౬౬

౩౧. అశ్వశాస్త్రము చూ పుట. ౬౭

౩౨. సూతశాస్త్రము (రథశిక్ష):—అశ్వహృదయ పరిజ్ఞానము. రథికున కుత్సాహమును కలుగఁజేయుట, దర్పము, ఇంగితము, హర్షము, ఖేదము, దైన్యము, పారవశ్యము, బలము, దుర్బలము, నిమిత్తము అను దశలక్షణంబుల నెఱింగి వానిని పరికించుచు మూఢత్వము, ప్రమత్తత్వము, రథచోదనాక్షమత్వము, భీరుత్వము మున్నగునవి లేక రథమును తోలవలయును.

అవాంతరము :—వాహనారోహణము.

13. సామవేదము చూ ౧౫ పుట.

14. గాంధర్వవేదము(సామవేదోపవేదము):—చూ పుట.౯౨

ఉపవిద్యలు ౩౩. నృత్తగీతవాద్యములు :—చూ పుట.

అవాంతరములు:—భావాధ్యాయము, రాగాధ్యాయము, తాళాధ్యాయము చూ పుట.

౩౪. నాయకపరీక్ష:—చూ పుట. ౪౯

15. మీమాంస:—చూ ౧౭ పుట.

ఉపవిద్యలు౪ :—

౩౫. యోగశాస్త్రము :—౧ సచ్చిదానందములు మూఁడును మంత్రయోగసాధనములు.

౨. యమ, నియమాసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణా, సమాధు లెనిమిది హఠయోగసాధనములు.

౩. సాంఖ్య, తారక, అమనస్కములు మూఁడును రాజయోగసాధనములు.

౪. నాద, బిందు, కళలు మూఁడును లయయోగసాధనములు.

౩౬. సాంఖ్యము:—పృథివి, అప్పు. తేజస్సు, వాయువు, ఆకాశములను మహాభూతపంచకమును, గంధ, రస, రూపస్పర్శ, శబ్దములను మహాభూతగుణపంచకము; త్వక్చక్షు శ్శ్రోత్ర, జిహ్వా, ఘ్రాణములను జ్ఞానేంద్రియపంచకము, వాక్, పాణి, పాద, పాయు, ఉపస్థలను కర్మేంద్రియపంచకము. మనస్సు, బుద్ధి, అహంకారము, ప్రకృతియుఁ గలిసి చతుర్వింశతితత్త్వము లయ్యెను. జీవుఁడు ౨౫వవాఁడయ్యెను. ఇట్టి ౨౫తత్త్వములుగూడి పరమాత్మ, ౨౬ షడ్వింశకుఁ డయ్యెను. ఇట్టిపరమాత్మయందు నిష్ఠకలిగియుండుట సాంఖ్యమని చెప్పఁబడును.

౩౭. వేదాంతము :—శరీరసంబంధములగు పంచభూతములను, నిగుణనామములను, దశేంద్రియములను, దశప్రాణములను మనోబుద్ధ్యహంకారములను, మూలప్రకృతిని, జీవుని, స్థూలసూక్ష్మ కారణను, శరీరత్రయమును, పంచకోశములను, అవస్థలుమున్నగువానిముల నెఱిఁగించుచు బ్రహ్మజ్ఞానమును బోధించునది.

హ సు వి

౩౮:—అలంకారశాస్త్రము. చూ పుట. ౧౦౩

౩౯:—అణిమాదిసిద్ధులు (ఐశ్వర్యమునఁ గలుగుభేదములు) అణిమ= సూక్ష్మముగఁ జేయునది. మహిమ= గొప్పగఁ జేయునది. గరిమ= గురువుగ నొనర్చునది. లఘిమ= చులకనగఁ జేయునది. ప్రాప్తి= ఇష్టసిద్ధినిచేయునది. ప్రాకామ్యము= నిర్విఘ్నముగ మనోరథములనందుట, ఈశత్వము= సర్వాతిశయముగ నుండుట. వశిత్వము= లోఁబడిన ఇంద్రియములు గలవాఁడగుట. ఇట్టియష్టైశ్వర్యసిద్ధినందినవారలలో దత్తాత్రేయకార్తవీర్యులు ముఖ్యులు.

౪౦. అదృశ్యము (ఇతరులు చూచుచుండఁగా నచటనే యుండి వారలకుఁ గనంబడకుండుట)

౪౧. పరకాయ ప్రవేశము = ఒకశరీరమునుండి వేఱొకనిర్జీవశరీరమున జీవునిప్రవేశింపఁ జేయుట.

౪౨. ఆకాశగమనము:—ఆకసమునఁ దిరుగుట.

16. న్యాయశాస్త్రము:—చూ పుట.

ఉపవిద్యలు:—౪౩ వైశేషికశాస్త్రము. ఇయ్యది న్యాయశాస్త్రమునం దొకవిధము. ౪౪. నీటిమీఁదఓడలు నడిపించు జ్ఞానమును తెలుపునది.

17. పురాణములు:—చూ పుట. ౧౯

ఉపవిద్య ౪౫. ఇతిహాసము:—పూర్వకాలమున జరిగినవృత్తాంతము, భారతాదులు.

18. ధర్మశాస్త్రము:—చూ పుట. ౨౯

ఉపవిద్య. ౪౬. సాముద్రికము: చూ పుట. ౭౦

మహావిద్యలు ౧౮. యు ఉపవిద్యలు ౪౬ నుకూడి చతుష్షష్టివిద్యలు ప్రబలెను.

చతుష్షష్టివిద్యల వివరము సంపూర్ణము.

శివప్రోక్తములగు చతుష్షష్టితంత్రములు. ము రథ

మహామాయాశంబరము, యోగినిజాలశంబరము, తత్త్వ

ము, సిద్ధభైరవతంత్రము, కంకాళభైరవము, కాలాగ్నిభైరవము, అగ్నిభైరవము, శక్తిభైరవము, యోగినీభైరవము, మహాభైరవము, ప్రఘాక్షీభైరవము, బ్రాహ్మీతంత్రము, మాహేశ్వరీతంత్రము, కౌమారీతంత్రము, వైష్ణవీతంత్రము, వారాహీతంత్రము, ఇంద్రాణీతంత్రము, చాముండాతంత్రము, శివదూతీతంత్రము, యమళాష్టకతంత్రము, చంద్రజ్ఞానతంత్రము, మాలినీవిద్య, మహాసంమోహనము, వామజుష్టతంత్రము, వాతూలము, వాతూలోత్తరము, కామికము, హృద్భేదతంత్రము, తంత్రభేదము, గుహ్యతంత్రము, కలావాదము, వాత్స్యాయనాదికము, కళాసారము, కుండికామతము, మతోత్తమము, వీణాఖ్యము, త్రోతలము, త్రోతలోత్తరము, పంచామృతము, రూపభేదము, భూతోడ్డామరము, కులసారము, కులోడ్డీశము, కులచూడామణి, సర్వజ్ఞానోత్తమము, మహాకాళీమతము, అరుణేశము, మాలినేశము, వికుంఠేశ్వరము, పూర్వము, పశ్చిమము, దక్షిణము, ఉత్తరము, నిరుత్తరము, విమలము, విమలోద్ధము, దేవీమతము, శుభాగమపంచకము, వసిష్ఠసంహిత, సనకసంహిత, శుకసంహిత, సనందనసంహిత, సనత్కుమారసంహిత.

ఇట్టి ౬౪ విద్యలలో ఋగ్వేదాదిప్రధానవిద్యలు ౧౮ కిని, కొ ుపవిద్యలకును వైదికములగు వర్ణాశ్రమాచార ధర్మములకును ారముగల ప్రదేశము కర్మభూమి యనంబడును. ఇయ్యదియ పుణ్య యనంబడు ఆర్యావర్తాదిప్రదేశములు గలభారతవర్షము. ఇయ్యది ంబూద్వీపమునకు దక్షిణభాగమున నున్నది. ఈభరతవర్షమునకు త్తరమునందు పూర్వపశ్చిమ సముద్రముల పర్యంతము వ్యాపించియున్న హిమవత్పర్వతము ఎల్లయైయున్నది. తక్కిన 3 దిక్కులకు పూర్వ, దక్షిణ, పశ్చిమసముద్రములు ఎల్లలయియున్నవి.

ఈభారతవర్షమునందు ళము, మలయాళము, చేది, చోళ, ాండ్యములులోపలిభాగములుఁ గాఁగల ద్రవిడదేశము; వేఁగిమొదలగు దేశములుగల ఆంధ్రదేశము, విదర్భము, కర్ణాటము, కొంకణము, మహారాష్ట్రము, అవంతి, కుంతలము, గౌడము, అంగ, వంగ, కళింగ, సుహ్మ, పుండ్రదేశములు, ఓఢ్రము, ఉత్కళము, కీకటము, మాళవము, విదేహము, బ్రహ్మావర్తము, ఆర్యావర్తము, సురాష్ట్రము, కాంభోజము

సౌరసేనము, కచ్ఛము, ఘూర్జరము, సింధువు, పాంచాలము, కాశ్మీరము, అశ్మంతము, నేపాళము మున్నగు దేశములుగలవు.

హిమవత్పర్వతోత్తరభాగమునందు తక్కిన ఇతరవర్షములందు ఉత్తర సముద్రతీర పర్యంతము శకదేశము మున్నగు తక్కిన దేశములు గలవు. ఆదేశమునందుండు మనుష్యులకు పశుపక్షిమృగాదులకువలె స్త్రీపుంజాతివిభాగము మాత్రమే కాని జన్మసిద్ధములగు బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రాది జాతివిభాగములు లేవు.

కాని శకదేశపురాజగు శుద్ధోదనునకు మాయాదేవియందు జనించి బుద్ధాగమప్రవర్తకుండగు శాక్యసింహుండు అతని మతము నవలంబించిన యమరసింహాది జైనబ్రాహ్మణులును, వారిమతమునందుంగల చైత్యవందనము, అహింసావ్రతము, తత్త్వశిల్పారోహణము, మున్నగు బౌద్ధధర్మములవలన మ్లేచ్ఛాదులకంటె ప్రత్యేకమహాంగులు అతిశయులే. వీరలు కాలక్రమమునకు ఆర్యావర్తభూమియగు భారతవర్షమును జొచ్చి విక్రమార్కునియొక్క రాజధానియగు ఉజ్జయినియందు ప్రవేశించి అతనిని జయించుటకు ప్రయత్నించంగా విక్రమార్కుండు వారల చికాకుపఱచెను. ఆకాలమునందు గౌతమకృత న్యాయసూత్రములకు భాష్యకారులగు ఉదయనాచార్యులవారు కాశియందు వారిపండితులను శాస్త్రవాదమున నోడించిరి. అమరసింహుండు మాత్రము విక్రమార్కుని సభయందున్న నవరత్నములనందగు పండితులలో నొకండై యుండెను. అతండొనర్చిన నామలింగానుశాసనము వ్యాకరణముయొక్క విషయమంతయు గ్రహించి యొనర్చినదగుటచే దానినిమాత్రము గ్రహించిరి. తక్కిన బౌద్ధగ్రంథములకు ప్రచారము కలుగలేదు. మనయార్యావర్తమునందున్న విద్యలు, వానివ్యాపనము సంగ్రహము నిందుం దెలుపంబడెను.

ఉత్సాహశీలురును, ఉదారులునగు సత్పురుషుల ప్రాపకముచేత మనవిద్యలు, గ్రంథములు లోకమున క్రమక్రమముగ వెలయుంగాత.

సంపూర్ణము.

—

END OF TITLE